ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, డిసెంబరు 3, 2008**

**12 వ శా. స. XV స. వాల్యూం -- IX నంబరు -- 3**

**శక సంవత్సరము - 1930, అగ్రహాయణం - 12**

## WEDNESDAY, THE 3rd DECEMBER, 2008

**12 L.A. XV S. VOL-- IX No. - 3**

**12 - Agrahayan, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ  గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | ః | శ్రీ  కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ  కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ  డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచారి |
| | | శ్రీ జి.ఎల్. నవర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

————————

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( పదిహేనవ సమావేశము : మూడవ రోజు)
## బుధవారము, డిసెంబరు 3, 2008
## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)
3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
4. ప్రకటనలు
   1. శ్రీ పి. దొర, ఎం.ఎల్.ఏ రాజీనామా చేయుట గురించి
   2. శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు, శ్రీ ఎస్. రామలింగారెడ్డి మరియు శ్రీ కె.ప్రతాపరెడ్డి ఎం.ఎల్.ఏల అరెస్టు మరియు విడుదల గురించి
5. సంతాప ప్రతిపాదనలు
   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బడిస దుర్గా రావు మృతి పట్ల

2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వాసి రెడ్డి రామారావు మృతి పట్ల

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోగినేని నాగేశ్వర్ రావు మృతి పట్ల

4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మద్దికాయల ఓంకార్ మృతి పట్ల

5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సి.డి. నాయుడు మృతి పట్ల

6. ప్రభుత్వ బిల్లు

1. **2008,** ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (నాల్గవ సవరణ) బిల్లు

2. **2008,** ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)

7. ప్రత్యేక ప్రస్తావన

ముదిరాజ్ కులాన్ని బిసి ''డి'' నుండి బిసి '' ఏ '' కి మార్చుట గురించి

8. జీరో అవర్

9. ప్రత్యేక ప్రస్తావన

ప్రపంచ అంగవికలుల దినోత్సవం సందర్భంగా

10. సభా కార్యక్రమము

ముఖ్యమంత్రిగారు డా.ఎస్.జనార్థనరెడ్డి గారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యాలపై

11. లఘుచర్చ(కొనసాగింపు)

బాబ్లీ ప్రాజెక్టు గురించి

12. సభా కార్యక్రమము

సంతోష్ నగర్ చౌరస్తాలో పోలీస్ ఇంటెలిజెన్స్ కాన్‌స్టేబుల్‌పై జరిపిన కాల్పులను గురించి

13. ప్రభుత్వ బిల్లులు

1. **2008,** ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు
**(2008/ఎల్.ఎ.బిల్లు నెం.33 )**

2. **2008,** ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు
**(2008/ఎల్.ఎ.బిల్లు నెం.32 )** (ఆమోదించబడినవి)

14. వివరణః

సంతోష్‌నగర్ చౌరస్తాలో వికారుద్దీన్ అనే '' సిమి '' ఏజెంట్ పోలీసులపై జరిపిన కాల్పులను గురించి

**&&&&&&&&&&&**

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received for the day. The Adjournment Motion given notice of by Sri D. Uma Maheshwar Rao Garu and others regarding non-payment of compensation and crop insurance to the farmers due to recent heavy rains and Khaimukh and Nisha cyclones in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding non-payment of crop loans and crop insurance scheme to the farmers due to recent heavy rains and natural calamities in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding non-implementation of crop loans, crop insurance scheme to the farmers on the groundnut crop in Ananthapur District due to loss sustained during the recent heavy rains and floods has been disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the various problems of the weavers' community due to non-encouragement of the handloom industry in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the payment of compensation through Lok Adalat to the farmers who lost their lands under Sriram Sagar Project has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Gummadi Narasaiah Garu regarding non-implementation of cancellation of Government Orders pertaining to the Coastal Corridor has also been disallowed.

SRI KOMIREDDI RAMUL(Metpalli): This is about forty years old issue. The Government is more sympathetic but nothing is coming out.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Out of the six adjournment motions received today, three or four adjournment motions are common.

(INTERRUPTIONS)

Do you want a statement from the Government?

శ్రీ కె.రోశయ్య ః ఇటీవలి కాలంలో కురిసిన భారీ వర్షాలు వాయుగుండంగా మారి కలిగించిన అపారమైన నష్టాన్ని గురించి ప్రభుత్వం దాచి పెట్టుకోవలసిన అవసరం లేదు. నష్టం వివరాలను సేకరిస్తున్నాము. తమరు అనుమతించి టైమ్ కేటాయిస్తే చర్చించుకోవచ్చు కూడా. మొన్న బిఎసి లో కూడా చెప్పాను. మళ్లీ గౌరవ సభ్యులకు మరొకసారి మనవి చేస్తున్నాను. వీటికి అన్నిటికీ కావాలంటే సమగ్రంగా చర్చ పెట్టుకోవడానికి అభ్యంతరం ఏమీ లేదు. మీకు స్టేట్‌మెంట్ కావాలంటే, ప్రసాదరావు గారు బహుశ రేపు వుంటారేమో, ఫిఫ్త్ డే నాడు ఇస్తాను. మీరు ఇచ్చిన అనేక రకాలైన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను కలిపి, వాటిలో వుండే సారాంశంతో స్టేట్‌మెంట్ చేస్తాను.

SRI KOMIREDDI RAMULU: This is very important issue.

మిస్టర్ స్పీకర్ ః అది మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ గారికి సంబంధించిన ఇష్యూ. మినిస్టర్ గారు హౌజ్‌లో లేరు. మినిస్టర్ గారు వచ్చిన తరువాత ఆయనతో మాట్లాడి, మీకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః సర్, అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

MR. SPEAKER: You can raise this issue during the zero hour. Now, please sit down.

( అంతరాయం )

I have asked you to raise the matter during the zero hour.

( తిరిగి అంతరాయం )

You are a responsible member. I have advised you about the available option. You kindly avail that option. If you are not satisfied then you are left with other options. మీరు చెప్పిన అంశాన్ని జీరో అవర్‌లో రెయిజ్ చేసే అవకాశం వుంది.

( శ్రీ జి. కిషన్ రెడ్డి చే అంతరాయం )

మీరు జీరో అవర్‌లో మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సర్, జీరో అవర్‌లో మాట్లాడితే ప్రభుత్వం స్పందించడం లేదు. జీరో అవర్‌ను జీరో చేసేసారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను నేను చదివి వినిపించాను. దాని మీద ఈ హౌజ్‌లో ఏ విధంగా లేవనెత్తవచ్చునో కూడా మీకు ఆప్షన్స్ ఇచ్చాను. You can make use of the options.

SRI G. KISHAN REDDY: Sir, I request you to kindly direct the Government to make a statement on the subject.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పదలచుకుంటే జీరో అవర్‌లో చెప్పండి, ఆ తరువాత టేకప్ చేయవచ్చును.

( శ్రీ కొమిరెడ్డి రాములుచే అంతరాయం )

**మినిస్టర్ గారు వచ్చిన తరువాత** I will speak to him and inform him about the subject. Now, please sit down.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బిల్ కలెక్టర్ల అవినీతి చర్యలు

**ప్రశ్న నెం.21(9956)**

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో ముఖ్యంగా జిహెచ్ఎంసి పరిధిలలో ఆస్తి పన్ను మదింపు చేయడంలో ఇంటి యజమానులతో బిల్లు కలెక్టర్లు కుమ్మక్కయి ఎక్కువగా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) జిహెచ్ఎంసిలో ఇతర మధ్య తరగతి ప్రాంతాలతో పోల్చుకుంటే సంపన్న ప్రాంతాలైన బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ మొదలగునటువంటి వాటిలో ఆస్తి పన్నును తక్కువగా మదింపు చేస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఇ) అట్టి తప్పుడు లెక్క కట్టడం వల్ల ప్రతి సంవత్సరం రు.200 కోట్ల మొత్తాన్ని జిహెచ్ఎంసి నష్టపోతున్న విషయం వాస్తమేనా ?

(ఈ) అయినచో అందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

(అ) లేదండీ

(ఆ) లేదండీ 27-8-2007 తేదీ గల మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జిఒ ఎంఎస్ నెం 635 లో ప్రకటించిన రేట్ల ప్రకారం జిహెచ్ఎంసిలో ఆస్తి పన్నును మదింపు చేయడమవుతున్నది.

(ఇ) లేదండీ

(ఈ )  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి :  అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఎక్కడా ఎటువంటి అక్రమాలూ జరగడం లేదని చెప్పారు.  హైదరాబాదులో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసే విషయంలో బిల్ కలెక్టర్ల పాత్ర చాలా ప్రధానమైన పాత్ర.  గ్రేటర్ హైదరాబాదు అంటే, పాత హైదరాబాదే కాకుండా, రంగారెడ్డి జిల్లాలో 60 శాతం ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాదులో కలపడం జరిగింది.  12 మునిసిపాలిటీలతో కలిసి వున్న ఈ గ్రేటర్ హైదరాబాదులో బిల్ కలెక్టర్లు చేసే అవకతవకలకు ఎటువంటి అదుపూ లేకుండా పోతోంది.  దానికి ఉదాహరణలు అనేకం వున్నాయి.

ఈ రోజు కమర్షియల్ బిల్డింగ్స్ కట్టుకుంటే రెసిడెన్షియల్ బిల్డింగుల క్రింద పన్నులు వసూలు చేస్తున్నారు.  రెసిడెన్షియల్ బిల్డింగులు పేరు మీద పన్నులు వసూలు చేస్తూ వుంటే వారిని అడిగే నాధుడే లేడు.  అటువంటి పరిస్థితి వుంది.  అటువంటి పరిస్థితులలో వందల కోట్ల రూపాయలు ఈ రోజు గ్రేటర్ హైదరాబాదుకు రావలసింది, రాకుండా పోతోంది.  ఈ వ్యవహారమంతా మొత్తం అవినీతిమయమైపోయిందని చెప్పడంలో ఏ మాత్రమూ అనుమానం లేదు.  అందుకు ఉదాహరణలు కూడా చాలా వున్నాయి.

నేను మంత్రి గారిని తమరి ద్వారా అడిగేది, ఎన్ని బిల్డింగులను కమర్షియల్‌గా ఐడెంటిఫై చేసారు ?  హైదరాబాదులో వుండే బిల్డింగులలో ఎన్ని కమర్షియల్‌గా వున్నాయి, ఎన్ని రెసిడెన్షియల్‌గా వున్నాయి ?  ఎన్ని జోన్లలో ఎన్ని కమర్షియల్ బిల్డింగులు వున్నాయి, ఎన్ని కమర్షియల్ బిల్డింగులకు రెసిడెన్షియల్‌గా టాక్సులు వసూలు చేస్తున్నారనేది చెప్పాల్సిన అవసరం వుంది.

ముఖ్యమంత్రి గారు ఈ రోజు గ్రేటర్ హైదరాబాదును బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్న తరుణంలో ఈ వసూలు కాకుండా పోతున్న డబ్బులు కనుక మనకు వసూలైనట్లయితే మనం ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి రెట్టింపు అభివృద్ధి చేసుకోడానికి అవకాశం వుంటుంది.  అందువల్ల కమర్షియల్ బిల్డింగులు ఎన్ని వున్నాయి, ఎన్నిటిని రెసిడెన్షియల్ బిల్డింగుల క్రింద మార్చారు, ఎంత మొత్తం వసూలైంది అనే వివరాలపై పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బిల్ కలెక్టర్ల పాత్ర చాలా ప్రధానమైన పాత్ర.  అయితే వారు బిల్లులను వసూలు చేయడమే తప్ప, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఏ విధమైన మార్పులు, చేర్పులూ చేసే అవకాశం లేదు.  వీటికి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు ఏమైనా చెయ్యాలంటే, 3 దశలలో ఈ కార్యక్రమం జరుగుతుంది.  దానికి వేరే అధికారులు వున్నారు.
ఉ. 8.40

అందుకు ముగ్గురు అధికారులు వున్నారు.  ఒకరు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, ఇంకొకరు వాల్యుయేషన్ ఆఫీసర్, మరొకరు డెప్యూటీ కమీషనర్.  వీరందరూ చేసిన నిర్ణయం ప్రకారమే బిల్ కలెక్టర్ ఆ జాబితాను తీసుకెళ్లి, నిర్ణయించబడిన రేట్లలో డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది తప్ప అతను ఏ విధమైన మానిప్యులేషన్ చేయడానికి అవకాశం లేదు.

ఇక కమర్షియల్‌గా కలెక్ట్ చేసే ప్రాపర్టీ ట్యాక్స్‌ను రెసిడెన్షియల్ ప్రాపర్టీ టాక్స్‌గా, రెసిడెన్షియల్‌గా వసూలు చేసే ప్రాపర్టీ ట్యాక్స్‌ను కమర్షియల్ ప్రాపర్టీ టాక్స్‌గా వసూలు చేస్తున్నారని చెప్పారు. ఆ విషయంలో స్పెసిఫిక్‌గా ఏమైనా కేసులు వున్నట్లయితే, వారు మాకు తెలియజేస్తే, వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. హైదరాబాదులో 18 సర్కిల్స్ వున్నాయి. కమర్షియల్ అసెస్‌మెంట్స్ 20.40 లక్షలు వున్నాయి. ఈ విధంగా నిర్ణయించబడిన ప్రకారంగా బిల్లులు వసూలు చేయడమే తప్ప బిల్లు కలెక్టర్లు మానిప్యులేట్ చేసే అవకాశమే లేదు. స్పెసిఫిక్‌గా వుంటే చెప్పండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : సర్, గ్రేటర్ హైదరాబాదులో జరుగుతున్న అవకతవకల గురించి ప్రతి రోజూ మా నోటీసుకు వస్తుంది. మంత్రి గారు పెద్దవారు ఆయనను గట్టిగా అడిగితే మాకే బాధ అనిపిస్తుంది. మంత్రి గారిని స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. కమర్షియల్ బిల్డింగులు 20 లక్షలు వున్నాయని అన్నారు. వాటిలో 1 అంతస్తు, 2 అంతస్తులు వున్న బిల్డింగులు పట్టుకుని, ఇప్పటి వరకూ అందులో 50 శాతం కలెక్ట్ చేస్తున్నారు. 1, 2 ఫ్లోర్స్‌కు పర్మిషన్ తీసుకుని 4, 5 ఫ్లోర్స్ వేసుకుంటే కూడా ఇప్పటి వరకూ వసూలు చేసే ఆలోచన కూడా లేదు. బిల్ కలెక్టర్ల పాత్ర నామమాత్రమేనని మంత్రి గారు చెప్పారు. బిల్ కలెక్టర్లు మాత్రమే తప్పులు చేస్తున్నారని చెప్పడం లేదు. వాల్యుయేషన్ ఆఫీసర్లు కాని, డెప్యూటీ కమీషనర్లు కాని, వారేమి చేస్తున్నారనే దానికి సమగ్రమైన లెక్కలు లేవు. ఆ లెక్కలు పక్కాగా వుండి డబ్బులు వసూలైతే గ్రేటర్ హైదరాబాదు ఇంకా బాగా డవలప్ అయ్యే అవకాశం వుంది.

మా బాధ, కమర్షియల్ బిల్డింగులను పూర్తిగా రెసిడెన్షియల్ బిల్డింగుల క్రింద వసూలు చేస్తున్నారు, దానికి సమగ్రమైన లెక్కలు లేవు. కాబట్టి దాని విషయంలో ఏమైనా శ్రద్ధ తీసుకుని, కొత్తగా చేయాలనే ప్రతిపాదన వుందా లేదా ? ఒకవేళ వున్నట్లయితే ఏమి చేయాలనుకుంటున్నారు ? కనీసం రు.500 కోట్లు ఆదాయం మనకు ఎక్కువ రావడానికి అవకాశం వుంది. దానిని పగడ్బందీగా చేయాలనే ఆలోచన వుందా లేకపోతే ప్రైవేటు వారికి ఇచ్చి బిల్ కలెక్షన్లు చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, తమరి ద్వారా ఇందాకనే మనవి చేసాను. స్పెసిఫిక్‌గా ఏమైనా వుంటే, ఆ వివరాలు నాకు పంపిస్తే, నేను చర్యలు తీసుకుంటాను. మాకు ఇంతవరకూ ఎటువంటి ఫిర్యాదులూ రాలేదు. మా ఆఫీసర్స్ అంతా జాగ్రత్తగా అబ్జర్వ్ చేస్తున్నారు. మా దృష్టికి వస్తే, తప్పకుండా వారిపై యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కాని ఏ విధమైన కంప్లయింట్లూ ఇంత వరకూ మాకు రాలేదు. గౌరవ సభ్యులు చెబుతున్నారు. వారి దగ్గర సమాచారం వుంటే, మాకు తెలియజేస్తే, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. అందులో ఆలోచించవలసిన అవసరం లేదు.

అధ్యక్షా, సక్రమంగా లెక్కలు నిర్వహించడానికి జిటిఎస్ సిస్టమ్ ద్వారా రిజిస్టర్లను తయారుచేయడం జరుగుతోంది. అన్నీ సిస్టమాటిక్‌గా జరుగుతున్నాయి. రిజిస్టర్లను పెట్టాము, దానికి కావలసిన రిజిస్ట్రేషన్లను పెట్టాము. వారి ఏరియాలో కనుక కమర్షియల్ ప్రపర్టీని రెసిడెన్షియల్‌గాను, రెసిడెన్షియల్ ప్రాపర్టీని కమర్షియల్ గాను ఎవరైనా మార్చినట్లుగా గౌరవ సభ్యుల దగ్గర సమాచారం వున్నట్లయితే, బిల్ కలెక్టర్లు కాని, వాల్యుయేషన్ ఆఫీసర్లు కాని, ఎవరైనా కాని – వారి మీద స్పెసిఫిక్‌గా చెబితే తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఈ రోజు హైదరాబాదు నగరంలో ప్రాపర్టీ టాక్స్ వసూలవుతోంది. దానిని మరింతగా పెంచుకోడానికి అవకాశం వుంది. సైంటిఫిక్‌గా ప్రభుత్వం, మునిసిపల్ అధికారులు ఈ అసెస్‌మెంట్ చేసి, దానిని వసూలు చేయవలసిన అవసరం వుంది. అనేక ప్రాంతాలలో ఆ రకంగా వసూలు కావడం లేదు. బిల్డింగ్ రెగ్యులేషన్ యాక్ట్ క్రింద వసూలు చేస్తున్నామని చెప్పారు. మునిసిపల్ కార్పొరేషన్‌లో డబ్బులు లేవు, దివాళా తీసింది. రోడ్డు వేయడానికి, కమ్యూనిటీ హాల్స్ కట్టడానికి డబ్బులు లేకుండా పోయాయి. అందుచేత ప్రాపర్టీ టాక్స్‌ను మరింతగా పెంచుకోవాలంటే కోర్టులలో వున్న కేసులను సత్వరం పరిష్కారం చేయించి, ప్రాపర్టీ టాక్స్‌ను పెంచుకునేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి ః సర్, ఎవరినో ఇబ్బంది పెట్టండని మంత్రి గారికి చెప్పడం లేదు. హైదరాబాదులో అభివృద్ధి జరగాలంటే డబ్బుల అవసరం ఎంతైనా వుంది. వారు తప్పులు చేయడం లేదనే మాటను మంత్రి గారు చెబుతున్నారు. అడిషనల్‌గా ఒక్క రూపాయి కూడా టాక్స్ వేయవలసిన అవసరం లేదు. ఉన్న దానిని పగడ్బందీగా మీరు వసూలు చేయలేకపోతున్నారు. మీరు వసూలు చేస్తే కనుక అభివృద్ధి చేయడానికి బ్రహ్మాండమైన అవకాశం వుంది.

ఎంసిహెచ్ గ్రేటర్ హైదరాబాదు అయిన తరువాత ముఖ్యమంత్రి గారు కోట్లాది రూపాయలను అభివృద్ధి కోసమని ఇచ్చారు. అయినా ఇంకా చేయాలని ప్రజల నుంచి చాలా వాంటింగ్స్ వున్నాయి. నేను చెప్పిన దానికి మంత్రి గారి నుంచి ఇప్పటికీ సరియైన సమాధానం అసలు రానేలేదు. ఏ జోన్‌లో ఎన్ని కమర్షియల్ బిల్డింగులు వున్నాయి, ఎన్ని రెసిడెన్షియల్ బిల్డింగులు వున్నాయి ? అసలు కమర్షియల్ బిల్డింగుల సంఖ్య ఎంత ? ఈ రోజు వున్న కమర్షియల్ బిల్డింగులను అన్నింటినీ రెసిడెన్షియల్ బిల్డింగులుగా చూపిస్తున్న మాట నూటికి నూరు శాతం నిజం . ఆ విషయాన్ని నేను రుజువు చేస్తాను. మీ బిల్ కలెక్టర్లను పగడ్బందీగా చేయమని చెప్పండి.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు చెప్పిన విషయం కోర్టులో వుంది. మేము కూడా ఆ కోర్టు కేసును క్లియర్ చేయడానికి మా వంతు ప్రయత్నాలు మేము చేస్తూనే వున్నాము. కోర్టు నుంచి జడ్జ్‌మెంట్ రాగానే తప్పకుండా వారు చెప్పినట్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తాము. వారు చెప్పినట్లుగా మునిసిపాలిటీ దివాళా తియ్యలేదు. డబ్బులు వున్నాయి, పనులు జరుగుతున్నాయి. వారి నియోజకవర్గంలోనూ పనులు జరుగుతున్నాయి. ఆ విషయం నా చేత చెప్పించడానికే వారు అట్లా మాట్లాడుతున్నారేమో కాని, కిషన్‌రెడ్డి గారి నియోజక వర్గంలో పనులు జరుగుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు ఖర్చు పెట్టి ఈ మహానగరాన్ని ఒక ఉన్నతమైన నగరంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

మీరేమైనా స్పెసిఫిక్‌గా వుంటే మాకు చెప్పినట్లయితే చర్యలు తీసుకోడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. ఎన్ని జోన్స్ వున్నాయి, ఎన్ని సర్కిల్స్ వున్నాయని అన్నారు. వేరే ప్రశ్న వేసినట్లయితే దానికి కావలసిన వివరాలను తెలియజేస్తాను.

రెసిడెన్షియల్ బిల్డింగులను కమర్షియల్ ప్రాపర్టీగా కాని, కమర్షియల్ ప్రాపర్టీని రెసిడెన్షియల్ ప్రాపర్టీగా కాని మార్చినట్లయితే బిల్డింగ్ రెగ్యులేషన్ స్కీమ్ క్రింద రెగ్యులరైజ్ చేసి తగిన డబ్బును వసూలు చెయడం జరుగుతుంది. అది కూడా మేము ఆలోచన చేస్తున్నాము. మా దగ్గర ఒక పుస్తకం వుంది, ఎన్ని జోన్లు ఎన్ని

డివిజన్లుగా చేసారనే విషయాలన్నీ అందులో వుంటాయి. కావాలంటే మల్‌రెడ్డి రంగారెడ్డిగారికి ఇస్తాను వారు ఆ వివరాలన్నిటినీ అందులో చూసుకోవచ్చు.

**ఉ.8.50**

నా దగ్గర చాలా పెద్ద పుస్తకముంది. ఇవన్నీ ఆ పుస్తకం చూసి చెప్పాలంటేచాలా టైం అవుతుంది. అందుచేత వారు చెప్పదలచుకుంది ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పమనండి. అంతేతప్ప అక్రమాలు జరుగుతున్నాయంటే ప్రయోజనమేముంది? అక్రమాలు ఎక్కడ, ఎవరి ద్వారా జరుగుతున్నాయో స్పెసిఫిక్‌గా కావాలి.

## వ్యవసాయ రంగానికి విద్యుత్తు సరఫరా

ప్రశ్న నెం.22(9968)

Sarvasri E. Rajender(Kamalapuram), S. Ramalinga Reddy(Dommat), Kommuri Prathap Reddy(Cheriyal), Dr. K. Nagesh(Alair), V. Laxmikantha Rao(Huzurabad), K. Eshwar(Myodaram), T. Harish Rao(Siddipat) - Will the Minister for Energy be pleased to state:

a) The details of power supply provided per day for agriculture purpose in the State,; District wise;
b) Whether it has been brought to the notice of the Government that the farmers in several Telangana Districts are facing severe hardships due to non-supply of power even for seven hours per day; and
c) The manner in which the Government will provide assistance to the farmers who lost their crops due to non-supply of power and burning of transformers and motors due to low voltage of power supply?

**MINISTER FOR ENERGY (SRI MOHAMMED ALI SHABBIR):**

a) The details of power supply being maintained for agricultural sector in the state is placed on the table of the House.
b) No, sir.
c) Transformers and motors burnt due to low voltage of power supply are being replaced promptly from the existing 239 repair/replacement centers. Therefore, loss of crops due to non-supply of power does not arise.

ANSWER TO (a) IN LAQ No.996B (5) GIVEN NOTICE BY SRI E. RAJENDER & OTHER MsLA.

| | DISTRICT | Agi services existing as on 31.10.2008 (Nos) | Agricultural Consumption during 2008-09 IMU) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | April | May | June | July | August | Sept | Oct | Tota |
| | EPDCL | | | | | | | | | |
| 1 | SRIKAKULAM | 23237 | 4.15 | 4.24 | 2.10 | 3.86 | 5.76 | 5.70 | 6.70 | 32.5 |
| 2 | VIZIANAGARAM | 28042 | 4.72 | 4.96 | 3.743 | 5.04 | 6.00 | 5.63 | 6.57 | 36.6 |
| 3 | VISAKHAPA TNAM | 26635 | 5.45 | 6.99 | 5.64701 | 5.45 | 8.73 | 5.71 | 8.98 | 46.9 |
| 4 | EAST GODAVARI | 36876 | 27.68 | 32.57 | 17.451 | 27.95 | 23.97 | 31.87 | 34.16 | 195. |
| 5 | WEST GODAVARI | 69769 | 62.52 | 80.06 | 49.86 | 62.84 | 37.98 | 68.12 | 95.60 | 456. |
| | TOTAL | 184559 | 104.52 | 128.81 | 78.80 | 105.13 | 82.44 | 117.03 | 152.01 | 768. |
| | SPDCL | | | | | | | | | |
| 6 | KRISHNA | 66554 | 24.44 | 37.53 | 5.45 | 19.24 | 14.43 | 20.15 | 28.37 | 149. |
| 7 | GUNTUR | 59347 | 15.19 | 20.93 | 13.04 | 10.80 | 20.86 | 10.26 | 33.35 | 124. |
| 8 | PRAKASAM | 88977 | 29.81 | 46.79 | 38.78 | 36.74 | 30.78 | 50.58 | 57.96 | 291. |
| 9 | NELLORE | 115347 | 18.32 | 60.09 | 48.92 | 46.95 | 16.41 | 26.41 | 26.19 | 243. |
| 10 | CHITTOOR | 233223 | 111.36 | 95.46 | 89.4 | 84.67 | 96.62 | 85.75 | 61.58 | 624. |
| 11 | KADAPA | 98524 | 94.01 | 84.34 | 79.88 | 87.21 | 77.42 | 82.75 | 79.73 | 585. |
| , | TOTAL<br>CPDCL | 661972 | 293.13 | 345.14 | 275.47 | 285.61 | 256.51 | 276.90 | 287.18 | 2018<br>4 |
| 12 | ANANTAPUR | -<br>156813 | 108 | 97.65 | 74 | 83.15 | 107.10 | 105.52 | 118.00 | 693. |
| 13 | KURNOOL | 88153 | 36 | 32.00 | 22.34 | 25.06 | 25.30 | 20.24 | 30.48 | 191. |
| 14 | MAHABUBNAGAR | 176558 | 116 | 110.00 | 108 | 115.00 | 124.90 | 130.56 | 160.00 | 864. |
| 15 | NALGONDA | 228709 | 80 | 84.99 | 88 | 128.60 | 143.50 | 147.86 | 181.00 | 853. |
| 16 | MEDAK | 175097 | 132 | 95.00 | 55.82 | 92.10 | 116.30 | 117.37 | 143.50 | 752. |
| 17 | RANGAREDDY | 100#94 | 64.5 | 64.37 | 51.79 | 61.50 | 64.87 | 63.12 | 61.00 | 431. |
| 18 | HYDERABAD | 1003 | 0 | 0.00 | 0 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.0 |
| | TOTAL | 926727 | 536.5 | 484.01 | 399.95 | 505.41 | 581.97 | 584.67 | 693.98 | 3786<br>9 |
| | NPDCL | | | | | | | | | |
| 19 | WARANGAL | 237953 | 76.68 | 54.01 | 56.34 | 70.07 | 69.78 | 85.12 | 120.31 | 532. |
| 20 | KARIMNAGAR | 276564 | 63.42 | 30.82 | 23.98 | 48.82 | 68.72 | 81.49 | 93.83 | 411. |
| 21 | KHAMMAM | 84174 | 17.03 | 20.55 | 5.13 | 9.95_ | 15.28 | 20.41 | 37.30 | 125. |
| 22 | NIZAMABAD | 184102 | 95.51 | 62.69 | 59.44 | 94.55 | 95.71 | 115.71 | 114.10 | 637. |
| 23 | ADILABAD | 77698 | 35.41 | 22.01 | 13.3 | 17.73 | 27.04 | 30.32 | 46.86 | 192. |
| | TOTAL | 860491 | 288.05 | 190.08 | 158.19 | 241.12 | 276.53 | 333.06 | 412.40 | 1899<br>2 |
| | STATE TOTAL | 2633749 | 1222.20 | 1148.0<br>4 | 912.41 | 1137.27 | 1197.45 | 1310.65 | 1646.67 | 8473<br>9 |

SRI MOHAMMED ALI SHABBIR
MINISTER FOR ENERGY AND COAL, MINORITIES WELFARE, WAKF & URDU ACADEMY

డా. కెనగేష్‌: అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా బాధాకరంగా వున్నది. ఎందుకంటే మేమే కాదు మొత్తం రాష్ట్రంలోని రైతులు చెబుతున్నదేమంటే రాష్ట్రంలో ఎక్కడ రైతు ప్రోత్సాహక సమావేశాలు జరుగుతున్నా మాకు సరియైన సమయానికి, చెప్పిన ప్రకారంగా, సరిగా కరెంటు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో, మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఎక్కడికి వెళ్లినా వాళ్లు దీనిపై గొడవ చేస్తున్నారు. కాని మంత్రి గారు తమ సమాధానంలో ఏలాంటి ఇబ్బంది లేకుండా నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రం మొత్తం మీద 26 లక్షల 33 వేల 749

వ్యవసాయ కనెక్షన్లుంటే తెలంగాణాలో 15 లక్షల51 వేల 252 కనెక్షన్లుండగా అందులోకరీంనగర్ జిల్లాలో అత్యధిక కనెక్షన్లున్నాయి. ఆంధ్ర, రాయలసీమ కలిపితే మొత్తం పది లక్షల 82 వేల497 కనెక్షన్లున్నాయి. టేబుల్‌పైన పెట్టిన లిస్టు ప్రకారం ఆ అంకెలన్నీ అబద్దాలని, తప్పుడు లెక్కలని నేను భావిస్తున్నాను. ఏ జిల్లా తీసుకున్నా మీరు కరెక్ట్‌గా ఎంత శాతం ఇస్తున్నారో ఆ వివరాలు ఇచ్చినట్లయితే వాస్తవాలు తెలుస్తాయి. మా జిల్లాలో చూస్తే 12 మిలియన్ యూనిట్లు ప్రతి రోజూ ఇస్తున్నారు. అయితే మా జిల్లాలో ఎక్కువగా సిమెంటు పరిశ్రమలున్నందువల్ల పరిశ్రమల వారికి ఎక్కువ కరెంటు పోగా మిగిలిన తక్కువ కరెంట్ మాత్రమే రైతాంగానికి ఇస్తున్నారు. ఏడు గంటలకరెంటు అని చెబుతున్నా అది కూడా నాలుగైదు సార్లు కరెంటు పోవడం వల్ల నికరంగా చూస్తే రైతాంగానికి వచ్చే కరెంటు నాలుగైదు గంటల కన్నా ఎక్కువ వచ్చే అవకాశం లేదు. కాబట్టి మంత్రి గారికి అధికారులు తప్పుడు సమాధానాలు తయారు చేసి మంత్రి గారిని, ఈ శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారు. శాసనసభకు అందించే సమాచారం విషయంలోనే అధికారులు తప్పు దోవ పట్టిస్తుంటే వాస్తవంగా రైతుల పరిస్థితి, వారి బాధ ఏవిధంగా వుందో మనం అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్‌: మీరు అడగదలచుకుంది సూటిగా త్వరగా అడగండి....... హరీయప్.....

డా. కె.నగేష్‌: నేను పాయింట్స్ మాత్రమే అడుగుతాను సార్..... రైతులకు రోజుకిచ్చే కనీసం ఏడుగంటల కరెంటు సరఫరా సక్రమంగా లేనందువల్ల తెలంగాణాలోని రైతులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే మంత్రిగారు లేదన్నారు. ఇంతకంటే దారుణమేముంటుంది సార్? తెలంగాణా ప్రాంతంలోని రైతాంగం కరెంటు సరఫరా సక్రమంగా లేనందువల్ల తీవ్ర ఇబ్బందులెదుర్కొంటుంటే రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల వారు తహసీల్ ఆఫీసులు, ఆర్‌డిఒ ఆఫీసులు, కలెక్టర్ ఆఫీసుల దగ్గరకెళ్లి ధర్నాలు, రాస్తా రోకోలు చేసినా ఆ విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదంటే, ఎలాంటి ఇబ్బందులు లేవంటుంటే ఇటువంటి తప్పుడు సమాధానం అందించిన అధికారులను సెస్పెండ్ చేయాలి. సభను, మంత్రి గారిని తప్పుదోవ పట్టించే విధంగా అధి కారులు తప్పుడు సమాధానాలు ఇప్పిస్తున్నందుకు గాను వాళ్లను సస్పెండ్ చేస్తే గాని ఇకమీదట ఇలాంటి తప్పుడు సమాధానాలు ఇవ్వరు. మంత్రి గారు నిజామాబాద్ నుండి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి రబీపంటకు నీళ్లు ఇవ్వడానికి జలవిద్యుత్ ఆపేశామని అన్నారు. వరదలు ఆగిపోయినందువల్ల ఇన్‌ఫ్లో కూడా ఆగిపోయిందని అందువల్ల అవుట్‌ఫ్లో కూడా ఆపేశామని, అందువల్ల జలవిద్యుదుత్పత్తి తక్కువ చేసామని అన్నారు. ఈ విషయాన్ని మంత్రి గారు నిజామాబాద్‌లో ఒక స్టేట్‌మెంట్ ద్వారా ఒప్పుకున్నారు. ఇది వాస్తవం కాదని మంత్రి గారు చెబితే నేను ఎవిడెన్స్ ఇస్తాను.

మిస్టర్ స్పీకర్: మీరు అడగదలచుకుంది సూటిగా అడగండి. మీరు అడిగినవెంటనే మంత్రి గారు సమాధానం చెప్పాలని పట్టుపట్టడం సమంజసం కాదు. ఇతర సభ్యులందరూ అడిగిన తరువాత మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. మీరు కూర్చోండి. నెక్ట్స ..... సిహెచ్ రాజేశ్వర రావు గారూ మాట్లాడండి......

డాక్టర్ కె. నగేష్: : సార్ నా ప్రశ్న ఇంకా పూర్తి కాలేదు.

మిస్టర్‌స్పీకర్: నగేష్ గారూ, ఇప్పుడైతే మీరు కూర్చోండి. ఒకటే ప్రశ్నను రిపీటెడ్‌గా అడుగుతున్నారు. మినిస్టర్ గారు సమాధానం చెప్పిన తరువాత మళ్లీ అవకాశం ఇస్తాను అపుడు అడగండి.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులచే అంతరాయం)

మినిస్టర్ గారు మీ ప్రశ్నకు సమాధానం చెప్పారు. కూర్చోండి. మీరు మాట్లాడిన పది నిమిషాల సమయంలో అనేక విషయాలు అడిగారు. మినిస్టర్ గారు సమాధానం చెప్పారు. మిగతా సభ్యులు అడిగిన తరువాత వాటికి కూడా మినిస్టర్‌గారు చెప్పే సమాధానం విన్నతరువాత మళ్లీ మీకు అవకాశమిస్తాను.

డా. కె.నగేష్ః సార్ మినిస్టర్ గారు మేమడిగిన ప్రశ్నకు లేదంటూ తప్పుడు సమాధానం చెప్పారు.

మిస్టర్ స్పీకర్ః ఆయన చెప్పే సమాధానం కరెక్టా తప్పా అనేది మినిస్టర్ గారు ఇతరులు కూడా అడిగిన ప్రశ్నలకు చెప్పే సమాధానం విన్న తరువాత మళ్లీ మీకు అవకాశమిస్తాను. అప్పుడు అడగండి. ఇప్పుడు మీరు దయచేసి కూర్చోండి.

(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులచే అంతరాయం)

మీరు డిక్టేట్ చేస్తే ఎట్లా? మీరు చెప్పినట్లు సభను నడిపించాలా? మీరు నేను చెప్పింది అర్థం చేసుకోవాలి.

డా.కె.నగేష్: రూల్స్ ప్రకారం నడిపించండి సార్. ఉయ్ ఆర్ నాట్ ఫార్ ప్రొసీడింగ్స్...... ఉయ్ ఆర్ ఆన్సరబుల్ ఫార్ ది పీపుల్‌సార్.....

మిస్టర్ స్పీకర్: నగేష్ గారు, I will come back to you. ఛైర్‌తో పట్టింపులకు పోవద్దు. మీరు అడిగిన వాటికి మినిస్టర్‌గారు చెప్పిన తరువాత మీరు మళ్లీ అడగండి. అవకాశమిస్తాను.

ఉ.9.00

డాక్టర్ కె. నగేష్ ః అధ్యక్షా, నా బాధల్లా ఏమంటే సమాధానం తప్పుగా ఇచ్చారు కాబట్టి సరైన సమాధానం చెప్పిన తర్వాత మిగతా ప్రశ్నలు అడుగుదామనుకున్నాను. 9.30 లోపల క్వశ్చన్ పూర్తి చేయాలని అంటున్నారు కాబట్టి అవకాశం తీసుకున్నాను. ఇప్పుడు మంత్రిగారిని నేరుగా ప్రశ్నలు అడుగుతున్నాను. గతంలో defunct అయిన బావులలో అంటే ఎండిపోయిన వాటిల్లో వర్షాలు పడిన తర్వాత ఎన్నింటిలో నీళ్లు వచ్చాయి? నీళ్లు వచ్చిన బావుల క్రింద కరెంటుతో వ్యవసాయం చేస్తున్నారా? వ్యవసాయానికి ఎన్ని అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారో లెక్కలు చెప్పాలని కోరుతున్నాను. దానికి అనుగుణంగా ఎన్ని 100 కెవి సబ్‌స్టేషన్లు మంజూరు చేసి ఇన్‌స్టాల్ చేశారు? ఉన్న సబ్‌స్టేషన్లకు ఎక్కడెక్కడ అదనంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారు? నాణ్యమైన కరెంటు సరఫరా కావాలంటే 55 స్క్వేర్ యం .యం . కండక్టర్ వైర్(11 కెవి ఫీడర్స్‌కు వెళ్లే కరెంటును సప్లై చేసే వైర్) ను ఎన్ని సంవత్సరాలకు ఒకసారి మారుస్తున్నారు? ఇప్పుడు అవన్నీ కరెక్ట్ కండిషన్‌లో వున్నాయా? నాణ్యమైన కరెంటును క్యారీ చేసే పద్ధతిలో వున్నాయా? అదే విధంగా 34 స్క్వేర్ యం.యం. కండక్టర్ వైర్‌ను ఎన్ని సంవత్సరాలకొకసారి మారుస్తున్నారు? వీటిని మార్చకపోతే కండక్టర్ లాసెస్‌ను ఏవిధంగా భర్తీ చేస్తున్నారు? దాని మూలంగా రైతాంగానికి ఏ రకంగా ఇబ్బందులు కలుగుతున్నాయి? హై ఓల్టేజీ ఫ్రీక్వెన్సీ 49 మెగా హెర్ట్జ్ ను రాష్ట్ర వ్యాప్తంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారా? మెయిన్‌టెయిన్ చేసిన తర్వాత కూడా లో ఓల్టేజీ సమస్యతో కరెంటు మోటార్లు కాలిపోతున్నాయా? లెక్కలు చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా 132/33 కెవి సబ్‌స్టేషన్స్ ఎన్నింటిని ప్రతిపాదించారు? ఎన్ని గ్రౌండ్ అయ్యాయి? ఎన్ని గ్రౌండ్ కాకుండా మిగిలిపోయాయి? రెండు లేదా మూడు కరెంటు మోటార్లకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఫిట్ చేసే హై ఓల్టేజీ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను ఏర్పాటు చేయాలని మొట్టమొదటగా ప్రతిపాదించిన

ఏడు జిల్లాలలో నల్గొండ జిల్లా ఒకటి .   ఈ జిల్లాలో ఎప్పుడు దీన్ని అమలు చేస్తున్నారు? రాష్ట్ర వ్యాప్తంగా ఈ సిస్టంను అమలు చేయడానికి ఎంత బడ్జెటు అవసరమవుతుంది?   ఎంత వరకు ఎంత మొత్తాన్ని రిలీజ్ చేశారు?   రిలీజ్ చేసిన దాంట్లో ఎంత ఖర్చయింది?   ఎ.బి.స్విచ్చులు లేని ట్రాన్స్‌ఫార్మర్స్ రాష్ట్రంలో ఎన్ని వున్నాయి?   ఈ స్విచ్చులు లేకపోవడం వల్ల ప్రమాదాల బారినపడి చనిపోయిన రైతులు  ఎంతమంది వున్నారు?

మిస్టర్ స్పీకర్ :  మీరు ఈ ప్రశ్నలు వేసిన తర్వాత  ఒక డాక్టర్‌గా వారికి మీరు  ట్రీట్‌మెంటు చేసే పరిస్థితి కూడా వస్తుంది.

(సభలో నవ్వులు)

డాక్టర్ కె. నగేష్ :  ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ సెంటర్లలో ఎంత ఆయిల్ వుండాలి?   ప్రతినెలా ఆయిల్ సప్లై చేస్తున్నారా?   రాబోయే రబీ సీజన్‌కు సరిపడ ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ మీదగ్గర వుందా?   రబీ సీజన్‌కు ఈ రిపేర్ సెంటర్లను సిద్ధంగా వుంచారా?

శ్రీ కె. రోశయ్య :  అధ్యక్షా,  మిత్రులు నగేష్‌గారు బాగా చదువుకున్నటువంటి డాక్టర్, అనుభవం కూడా సంపాదించారు.  అదే విధంగా శాసనసభ్యునిగా కూడా వారు అనుభవం సంపాదించారు.   ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటి? దానికి ఉపప్రశ్నల జాబితా ఏమిటి?   నేను ఒకటి అడుగుతున్నాను, మీ ఉపప్రశ్నల జాబితా క్రింద పెట్టేసి ఒకసారి ఓరల్‌గా రిపీట్ చేయండి సాధ్యమవుతుందేమో చూద్దాం ! (సభలో నవ్వులు) అనేకమైన ఉపప్రశ్నలు అడుగుతున్నారు .   ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టారు,   వాటిల్లో ఎన్నింటికి ఆయిల్ ఇచ్చారు? insufficient గా ఇచ్చారా లేక sufficient గా ఇచ్చారా?  అని అడుగుతున్నారు.  అసలు  అనుబంధ ప్రశ్నకు సంబంధమే లేదు. Please, make it possible to have a short discussion. సమయాన్ని వృధా చేయకుండా పొదుపు చేసుకుంటే  అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు .  మీరు చెప్పిన అంశాలు ప్రధానమైనవే, కాదనడం లేదు.   కానీ క్వశ్చన్-ఆన్సర్‌లో ఇది రాదు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ :  స్పీకర్ సార్, గౌరవ సభ్యులు నగేష్‌గారు ఈ క్వశ్చన్‌కు సంబంధం లేకుండా చాలా విషయాలు అడిగారు.   మీ అనుమతితో వారిని సంతృప్తి పరచడానికి ప్రయత్నిస్తాను.   కొంచెం ఎక్కువ సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :  మెయిన్ ప్రశ్నకు రెలెవెంట్‌గా  రిప్లై ఇవ్వండి.   అదనపు సమాచారం వుంటే పాస్ ఆన్ చేయండి .

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ :   వారు అడిగిన వాటికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను. అయితే  వాటన్నింటికీ సమాధానం చెప్పాలంటే ఒక గంట పడుతుంది.   మీరు అనుమతిస్తే చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :  మెయిన్ ప్రశ్నకు సంబంధం వున్న వాటికే సమాధానం చెప్పండి .

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్  :  సార్, రైతులకు ఏడు గంటల కరెంటు ఇస్తున్నామని రిప్లై లోనే చెప్పాను. ఖచ్చితంగా రైతులకు ఏడుగంటలపాటు కరెంటు ఇస్తాం .   రాష్ట్ర వ్యాప్తంగా 26.33 లక్షల వ్యవసాయ మోటారు

పంపుసెట్లున్నాయి. అందులో 15.42 లక్షల వ్యవసాయ మోటారు పంపుసెట్లు తెలంగాణాలోనే వున్నాయి. ఇతర రీజియన్స్‌లో ఐదు లక్షల చొప్పున వున్నా 58 శాతం వరకు మోటారు పంపుసెట్లు కేవలం తెలంగాణాలోనే వున్నాయి. ఈ పంపుసెట్లకు ఏడుగంటల కరెంటు ఇచ్చాం . ఈ విధంగా ఇవ్వడం వల్ల పోయిన ఖరీఫ్‌లో బ్రహ్మాండమైన పంటలు వచ్చాయి, మంచి ధరలు కూడా వున్నాయి. మేము కూడా అన్ని గ్రామాలలో తిరుగుతున్నాం, మేము అధికారులకు స్ట్రిక్ట్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడైనా ఇంటరప్షన్స్ వస్తే, పగలు గానీ రాత్రిగానీ, ఎంతవరకు షార్ట్ ఫాల్ వస్తే అంతవరకు ఇవ్వాలని అధికారులకు స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. గౌరవ సభ్యులు అన్నట్లుగా ప్రెస్‌లో నేను చాలా చోట్ల చెప్పాను. వర్షాలు లేటుగా రావడం వల్ల ఇబ్బందైతే ఇతర రాష్ట్రాల నుంచి కరెంటును కొనుగోలు చేశాం . 2003-04 లో రూ. 1900 కోట్ల కరెంటు సబ్సిడీ మాత్రమే వుంటే, గత సంవత్సరం 2007-08 లో రూ. 5089 కోట్లను ఖర్చు చేసి కరెంటును కొనుగోలు చేశాం . ఈ సంవత్సరం పూర్తి కాక ముందే రూ. 6800 కోట్లతో కరెంటును కొనుగోలు చేసే ప్రతిపాదనలున్నాయి. నాఫ్తా మెట్రిక్ టన్ను రూ. 74వేలున్నప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి, యూనిట్‌కు రూ. 14 లు ఖర్చయినా లెక్కచేయకుండా రైతులకు ఖచ్చితంగా ఏడుగంటలపాటు కరెంటును ఇచ్చాం . ఈ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ వుంది. ఏడుగంటల పాటు కరెంటును ఖచ్చితంగా రైతులకు ఇస్తాం . మండల్ హెడ్‌క్వార్టర్స్‌లో, టౌన్లలో కరెంటును కట్ చేశాం . ఆవిధంగా చెప్పి కట్ చేశాం . అయితే ప్రస్తుతం ఎలాంటి కోత లేదు, సక్రమంగా సరఫరా చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో 2100 మిలియన్ యూనిట్లు/ 9500 మెగావాట్లు అవసరమైనా సప్లై చేయగలిగాం, రబీకి 2218 మిలియన్ యూనిట్లు/11వేల మెగావాట్ల వరకు సరఫరా చేయడానికి సిద్ధంగా వున్నాం . గత ప్రభుత్వం చేసిన పొరపాట్ల వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. వాళ్లు దర్మల్ పవర్ స్టేషన్స్ తీసుకరాకుండా గ్యాస్ బేస్డ్ పవర్ స్టేషన్‌కు వెళ్లారు. గ్యాస్ లభ్యంగా లేనందున 2వేల మిలియన్ యూనిట్లను రబీకి తయారుచేసుకోలేని పరిస్థితి వుంది. ఇప్పుడు నాఫ్తాతో తయారుచేయాలని ఉద్దేశ్యంతో రూ. 6800 కోట్ల అడిషనల్ ఫండ్స్‌కు ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇవ్వడంతో 840 మెగావాట్లను నాఫ్తా ద్వారా ఉత్పత్తి చేసి, రాబోయే రబీకి ఎలాంటి ఇంటరప్షన్స్ లేకుండా ఖచ్చితంగా ఏడుగంటల పాటు రైతులకు విద్యుత్ ఇస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇకపోతే గౌరవ సభ్యులు మాట్లాడుతూ – ఏపి రీజియన్‌లో ఎన్నెన్ని 400 కెవి సబ్‌స్టేషన్స్ పెట్టారు, 132 కెవిఏ సబ్‌స్టేషన్స్ ఎన్ని ఇచ్చారని అడిగారు. Right now the installed capacity in the State is 12423 MW. ఇందులో 3817 మెగావాట్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ తెలంగాణాలో వుంది. అంటే 40.36 % తెలంగాణాలో నే ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ వుంది. అగ్రికల్చర్ సర్వీసెస్ 15.42 లక్షలున్నాయి, ఇది రాష్ట్ర వ్యాప్తంగా వున్న అగ్రికల్చర్ సర్వీసెస్‌లో 58 శాతం వుంటుంది. రాష్ట్రంలో 100 కెవి సబ్‌స్టేషన్స్ మొత్తం 6లక్షలున్నాయి. 400 కెవి సబ్‌స్టేషన్స్ 9 వున్నాయి, అందులో మూడు ఆంధ్రలో, నాలుగు తెలంగాణాలో, రెండు రాయలసీమలో వున్నాయి. 220 కెవి సబ్‌స్టేషన్స్ 90 వున్నాయి. అందులో 40 తెలంగాణాలో, 20 రాయలసీమలో, మిగతా 30 ఆంధ్ర రీజియన్‌లో వున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో మొత్తం 132 కెవి సబ్‌స్టేషన్స్ 226 వున్నాయి. వీటిల్లో 133 తెలంగాణాలో, 48 రాయలసీమలో, మిగతా 85 ఆంధ్రలో వున్నాయి. 33/11 కెవి సబ్‌స్టేషన్స్ రాష్ట్రంలో మొత్తం 3148 వుండగా, అందులో more than 50% -1522 సబ్‌స్టేషన్స్ తెలంగాణాలో వున్నాయి, 657 రాయలసీమలో, 169 ఆంధ్ర రీజియన్‌లో వున్నాయి.

ఉ.9.10

2003-04లో టోటల్‌గా 12,636 మిలియన్ యూనిట్సు సప్లై చెస్తే 2007-08లో 15,500 మిలియన్ యూనిట్సు అంటే 21 శాతం అడిషనల్‌గా పవర్ సప్లై చేశాము. 2008-09 ఖరీఫ్‌లో 23 శాతం అదనపు ఎలక్ట్రిసిటీ కూడా సప్లై చేశాము. డబ్బులు ఎంతపోయినా సరే , ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేసి అయినా సరే, నాఫ్తా ద్వారా ప్రొడక్షన్ చేసి అయినా రైతులకు ఏడుగంటలు కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. వర్షాలు ఎక్కువ రావడం వల్ల చాలా బోర్సు రీఛార్జి అయ్యాయి. గ్రౌండ్ వాటర్ పెరగడం వల్ల బావులలో నీళ్లు పెరిగాయి. 26,33,000 కనెక్షన్సు కాకుండా అనాథరైజ్డ్ కనెక్షన్సు ఎక్కువగా ఉన్నాయి. పొద్దున లేస్తే ప్రజలు జై రాజశేఖర్ రెడ్డి, జై కాంగ్రెస్ ప్రభుత్వమని అంటున్నారు. ఒక హెచ్‌పికి రు.1000 కట్టినా లేక ఎంతిచ్చినా రెగ్యులరైజ్ చేయమని మా డిపార్ట్‌మెంట్‌కు చెప్పాము. రాజీవ్‌గాంధీ గ్రామీణ యువజన యోజన ప్రకారంగా చాలామటుకు ............

(అంతరాయం)

తెలుగుదేశం వారికి అడిగే నైతిక హక్కు లేదు. ఎందుకంటే లక్షాడెబ్బై రెండు వేల మంది రైతులను జైలులో వేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కింది. ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానికే ఉంది. ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉచిత కరెంటు ఇస్తామని అన్నాము ఆ విధంగా ఇస్తున్నాము. గత ప్రభుత్వాలు ఉచిత కరెంట్ సాధ్యం కాదని అన్నారు. భారతదేశంలో ఉచిత కరెంట్ ఇచ్చే రాష్ట్రం మనదే. 26వేల పంపుసెట్సుకు ఉచిత కరెంట్ ఇస్తున్నాము. రాబోయే రోజులలో ఇస్తామని కూడా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, తెలంగాణా ప్రజలకు కావలసింది కరెంటు, ట్రాన్స్‌ఫార్మర్స్ కాదు , కాలువలు కావాలి. మీ పాపపుణ్యముల ఫలితమే తెలంగాణా ప్రజలు బోరుబావుల మీద ఆధారపడడానికి కారణం . మంత్రిగారు ఏడు గంటలు కరెంటు ఉచితంగా ఇస్తామన్నారు. ఏ ఊరిలో అయినా ఏడు గంటలు కరెంటు ఇస్తున్నారా చూపించండి. మీరు వస్తే మేము చూపిస్తాము లేదంటే మేము వస్తాము మీరు చూపించండి. మెదక్ జిల్లా నంగనూరు మండలంలో ఐదు గ్రామాల ప్రజలు సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా చేశారు. నాలుగు గంటలు కూడా కరెంటు సరిగా ఇవ్వడం లేదని రైతులు బాధపడుతున్నారు. వేసిన నారుమళ్లు ఎండిపోతున్నాయి. శాసనసభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావుగారు కూడా చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని ఎలకతుర్తి మండలంలో రైతు ప్రోత్సాహక సభలో చెక్కులు పంచుతుంటే రైతులందరూ తిరగబడి కరెంటు సంగతి తేల్చేవరకు చెక్కులు పంచవద్దని అన్నారు. రైతులకు ఏడు గంటలు కరెంటు ఇవ్వకపోవడం వల్ల పంట ఎండిపోయి నష్టపోయిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందా? కరువు రావడం వల్ల బోర్లు, బావులు ఎండిపోయాయి. ఇప్పుడు నీళ్లు రావడం వల్ల అవి పని చేయకుండా పోయాయి. మరల వాటిని వాడుకుందామంటే లిస్టులో నుండి తీసి వేశామని చెబుతున్నారు. రు.5వేలు డి.డి. కడితేనే మరల కనెక్షన్ ఇస్తామని అంటున్నారు. గతంలో కనెక్షన్ ఉన్న రైతులకు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాను.

తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వమే ఆదర్శ రైతుల ద్వారా వరి పంట వేసుకోవద్దని ఆరుతడి పంటలు వేసుకోవాలని చెప్పిస్తుంది. రాత్రిపూట కరెంటు ఇవ్వడం వల్ల పొద్దుతిరుగుడు, మక్క పంటలు వేసిన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి ఉదయం పూట కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను. లో ఓల్టేజ్ ప్రాబ్లమ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్ కావాలని రైతులు అడిగితే రు.20లు సర్‌ఛార్జ్ కట్టాలంటున్నారు మరియు ఇంటి బిల్లులు

కట్టిన రశీదులు చూపించమని అంటున్నారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కోసం 30 రోజులు ఆఫీసు చుట్టూ తిరిగి, లంచాలు ఇస్తే కాని ఇవ్వడం లేదు. ఇంటి బిల్లులతో , సర్వీసు ఛార్జీలతో ముడి పెట్టకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాలని కోరుతున్నాము.

మహ్మద్ అలీ షబ్బీర్ : ఏడు గంటలు ఉచిత కరెంటు ఇస్తామని పదేపదే చెబుతున్నాము. అది మా గవర్నమెంట్ పాలసీ. పట్టణాలలో కరెంటు కోత విధించమన్నారు. కాని రైతులకు కట్ చేయవద్దన్నారు. హయ్యెస్ట్ ట్రాన్స్‌ఫార్మర్స్ తీసుకున్న ఘనత సిద్ధిపేటకు దక్కింది. హరీష్ రావుగారు వాస్తవాలు చెప్పండి. ఈ ప్రభుత్వం ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్, సబ్‌స్టేషన్సు తీసుకుపోయారు? మీరిలా మాట్లాడడం మాకు చాలా బాధ వేస్తుంది. సిద్ధిపేటకు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తారని ఇతర ఎమ్ఎల్ఏలు అడగడం కూడా జరిగింది. బోర్లు, బావులు రీచార్జ్ అయిన మాట వాస్తవము. డిస్‌కనెక్ట్ అయిన వారు రూల్ ప్రకారం ఒక హార్స్ పవర్‌కి రు.1000 కట్టాలి. కాని వారు ఎంత కడితే అంత కట్టించుకొని రెగ్యులరైజ్ చేయమని చెప్పాము.
రెగ్యులరైజ్ చేస్తే జిల్లా కోటా పెరుగుతుంది. ఎపిఆర్‌సి వద్ద ఫైల్ చేస్తే జిల్లాకు అదనపు కోటా పెరుగుతుంది. అనాథరైజ్డ్ కనెక్షన్సు ఉన్నవారు, డిస్‌కనెక్ట్ అయిన వారితో ఎంతో కొంత డబ్బులు కట్టి రెగ్యులరైజ్ చేయించుకోమని రైతులకు చెప్పి కట్టించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. సూపరింటెండెంట్ ఇంజనీర్‌తో మాట్లాడడం జరిగింది. ఒక వారం ఉదయం, ఒక వారం మధ్యాహ్నం, ఒక వారం రాత్రి మూడు గ్రూప్సుగా ఇవ్వమని చెప్పడం జరిగింది. అధ్యక్షా, మీ ఏరియాలో కూడా పంపుసెట్సు ఉన్నాయి? కరెంటు ఇంటరప్షన్ వస్తే తక్షణమే ఎంత తగ్గిందో చూసి నింపే కార్యక్రమం చేసి, అడిషనల్‌గా కరెంటు ఇచ్చి ఇంచ్ భూమి ఎండిపోకుండా చూసే బాధ్యత మాకుంది. ఏ రైతుకు ఇబ్బంది లేకుండా మేము చూస్తాము. రైతుల పంటలను కాపాడతామని చెబుతున్నాము.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్): అధ్యక్షా, ...........

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తే ఎలా?
ఉ 9.20

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ ప్రశ్న అయింది. ఇంకా మిగతా క్వొశ్చన్స్ వున్నాయి. ఇప్పుడు క్వొశ్చన్ లిమిటేషన్స్ చూడండి. అడిగిన ప్రశ్న ఏ విధంగా వుంది? Within the scope of the question, the Minister has replied to most of the queries. మళ్లీ దీనిని జనరలైజ్ చేయాలంటే as suggested by the Legislative Affairs Minister, it is not a Short Discussion. కానీ క్వొశ్చన్ అవర్‌లో అన్నీ రావాలంటే it is not possible.

( అంతరాయం )

యస్, ఇప్పుడు నగేష్ గారు ఇస్తున్నారు, 8 ప్రశ్నలు అడిగారు. I will come to you నరేంద్ర రెడ్డి గారూ, సారీ, మీరు అడుగుదురు కానీ కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి గురించి నేను అనుకుంది ఏమంటే ఆయన ఉర్దూలో పండితుడని, కానీ తెలుగులో కూడా పండితుడని ఆయన మాటల చతురతను బట్టి అర్థమవుతుంది. ఆయన వాదన ఎట్లా వుందంటే గోడ పెట్టినట్లుగా వుంది. అబద్ధాలకు అద్దం పట్టే పద్ధతిలో ఆయన వాదన వుంది. వాస్తవానికి 7 గంటలు సరఫరా చేస్తున్నామనేది ఎంతవరకూ వాస్తవం? మేము చేస్తున్నాము, మా బాధ్యత అని చెబుతున్నారు. ఇప్పుడు ఎక్కడికి పోతాం, ఏ గ్రామానికి పోతామో చెప్పాలి. పగలు మూడు గంటలు ఇచ్చి, 4 గంటలు రాత్రి ఇచ్చి తరువాత 4 గంటలు రాక 2 గంటలు వచ్చిన తరువాత మేము అడ్జస్ట్ చేస్తామన్నారు. అడ్జస్ట్ చేయడం లేదు. రైతులు తీవ్రమైన ఆందోళనలో వున్నారు, ఆవేదనలో వున్నారు, పంటలు నష్టమవుతున్నాయి. దుక్కిన దుక్కులు కూడా ఎండిపోతున్న పరిస్థితిలో రైతులు వున్నారు. ప్రోత్సాహక సమయంలో కూడా వారు ఎందుకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు?

( అంతరాయం )

ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తుకు సంబంధించి 238 కోట్ల రూపాయలు పెట్టామని అన్నారు. చాలా బ్రహ్మాండముగా చెబుతున్నారు. పచ్చి అబద్ధం అధ్యక్షా. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ రిపేరు చేసుకొని రైతు దగ్గరకు పోవాలంటే మూడు,నాలుగు వేలు ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి లంచాలు, ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. మంత్రిగారు చాలా బ్రహ్మాండముగా వుంది అంటున్నారు. అందువల్ల దాని పైన సరైన సమాధానం చెప్పించండి.

MR. SPEAKER: Venkat Reddy garu, you made your point. It is not a speech. Please sit down.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలోనే .......

( అంతరాయం )

గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు. నేను ఒక్కటే ఛాలెంజ్ చేయబోతున్నాను తమరి ముందు. 7 గంటలు కరెంట్ గురించి చేయడం లేదు, ఉచిత కరెంటు గురించి నేను ఛాలెంజ్ చేయడం లేదు. మరి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 220 కె.వి. సబ్ స్టేషన్‌లు అని, 133లో అని ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారు? మీరు ఇచ్చినటువంటి స్పెల్స్‌లో ఏ స్పెల్‌కు సంబంధించి ఎవైలబిలిటీ వుంటుందో మీరు చెప్పగలిగితే రైతుకు ఆటంకం లేకుండా వుందని మీరు చెప్పగలిగితే నేను మీ ముందు తల వంచి వెళ్లిపోతాను. మీరు ఎందుకు ఆత్మవంచన చేసుకుంటున్నారు? 420 కెవిలో వుండడం లేదు, 220 కెవిలో వుండడం లేదు, 133 కెవిలో వుండడం లేదు. ఎన్ని సార్లు లేకుండా పోతుందో మీకు అర్థం కాని పరిస్థితిని మీరు మాట్లాడుతున్నారు. దీని మీద మీరు ఏమైన యాక్షన్ తీసుకుంటారా, లేదా? 7 గంటలు, 3 గంటలు, 4 గంటలని చెబుతున్నారు. ఏనాడూ లేనన్ని ఊరుకి 50 నుండి 100 డీజిల్ మోటార్లు తయారైనాయి. మన రైతు రాజ్యంలో డీజిలు వాడుకుంటున్నారు. రైతు రాజ్యం గొప్పగా వుంది. మీ ఫ్రీక్వెన్సీ చెప్పండి. గ్రిడ్ నుండి పోతుందా, మీ నుండి పోతుందా? రైతుకు అందకపోవడానికి కారణం ఏమిటి?

( అంతరాయం )

MR. SPEAKER: Any one please from TDP. Any one of you.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): రాయలసీమ రైతుల కష్టాలు కూడా వినండి.

శ్రీ వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్): సార్, మంత్రిగారు రైతులకు 7 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి అంటున్నారు. వాస్తవమైన పరిస్థితి ఏమిటనేది ఫీల్డ్ మీదకు వస్తే తెలుస్తుంది. వారు ఇచ్చిన జవాబులు ఒకసారి చూడండి. 26 లక్షల 33 వేల పంపులకు కరెంటు ఇస్తే ..........

( అంతరాయం )

ఎన్ని మిలియన్ యూనిట్స్ ఏ జిల్లాకు ఇచ్చారు? ఒక్కటే నేను అడుగుతున్నాను. 1 లక్షా 84 వేల యూనిట్స్ వున్న నిజామాబాద్ జిల్లాకు 637 మిలియన్ యూనిట్స్ ఇస్తే మరి 2 లక్షలా 76 వేలు వున్న కరీంనగర్‌కు 411 వున్నాయి. వరంగల్‌కు రెండు లక్షలా ముప్ఫయి ఏడు వున్నాయి. ఒక పంప్‌కు 7 గంటలు కరెంటు ఇస్తే ఎంత పడుతుంది? మీరు ఇచ్చే 7 గంటలు కరెంటు లోపల ఇది టెక్నికల్‌గా ఒకసారి చూడండి. 2 లక్షల 70 వేలు వున్న చోట తక్కువ కరెంటు ఇస్తారు. 1 లక్షా 80 వేలు వున్న చోట ఎక్కువ కరెంటు ఇస్తారు. అసలు పంపులకు 7 గంటలు కరెంటు ఇచ్చేది వుంటే ఎంత కరెంటు ఇస్తారో ఒకసారి లెక్క చెప్పమనండి. రెండవదేమంటే ఈ రోజు సబ్ స్టేషన్‌లలో, ఎక్కడైతే సబ్ స్టేషన్‌లు వున్నాయో అక్కడ కొన్ని చోట్ల 3.15 మెగా ట్రాన్స్‌ఫార్మర్స్ వున్నాయి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కటే వుంది కాబట్టి రెండు పెడితే బాగుంటుంది. వాస్తవమైన పరిస్థితి చాలా భయంకరంగా వుంది. రేపు రబీలో అసలు పవర్ వుండే పరిస్థితి లేదు. ప్రాక్టికల్‌గా ఒకసారి వచ్చి చూడమనండి. దీనికి జవాబు చెప్పమనండి. టెక్నికల్‌గా జవాబు చెప్పమనండి మినిష్టరు గారిని.

మహమ్మద్ ఆలీ షబ్బీర్ : స్పీకర్ సర్, అప్పటి నుండి తమరు కూడా వింటున్నారు. గౌరవ సభ్యులు 7 గంటలు రావడం లేదు, రావడం లేదు అని అంటున్నారు. గౌరవ ఫ్లోర్ లీడర్ వెంకట రెడ్డి గారు రండి అన్నారు. నేను రెడీగా వున్నాను కానీ స్పెసిఫిక్‌గా ఎక్కడా, ఎవరూ ఒక్కరూ కూడా ఫలానా ట్రాన్స్‌ఫార్మర్‌లో, ఫలానా సబ్ స్టేషన్‌లో, ఫలానా ప్రాంతములో మరి 7 గంటలు రాలేదని ఎక్కడా కూడా చెప్పలేదు. మరి స్పెసిఫిక్‌గా ఇవ్వమనండి. మేము ఎంక్వయిరీ చేస్తాము. అక్కడ ఎందుకు దేని వల్ల ఇబ్బంది వచ్చింది? ఒకవేళ వుంటే తప్పనిసరిగా రెక్టిఫై చేస్తాను. నన్ను ఇన్‌వైట్ చేస్తే తప్పనిసరిగా మీ ప్రాంతాలకు వస్తాను. ఎవరెవరు ఇన్‌వైట్ చేస్తారో, నేను స్వయంగా మీ దగ్గరకు వచ్చి అప్పుడు రెక్టిఫై చేస్తాను. గౌరవసభ్యులు చెబుతున్న 3.5 యం.యు 5 యం.యుగా ఎక్కడైనా చేయాలంటే అలాంటివి రాసి పంపండి. తప్పనిసరిగా 3.5కు ఇన్ అడిషన్ గానీ, ఇంకొకటి 3.5కు కావాలంటే ఇస్తాను. లేకుంటే 3.5ను అప్‌గ్రేడ్ చేసి 5 యం.యు అంటే 5 యం.యు చేసేందుకు సిద్ధముగా వున్నాను. ఈ రోజు 6,800 కోట్ల రూపాయలతో మన దగ్గర పవర్ తక్కువగా వుంటే ఇతర రాష్ట్రాల దగ్గర నుండి నాఫ్తా చేసి ఈ రోజు రైతులకు ఇచ్చాము. రైతులకు ఖచ్చితంగా ఇస్తాము. ఎక్కడైనా ఇబ్బంది వుంటే నా నాలెడ్జ్‌కు తీసుకురమ్మనమని చెప్పండి. నేను వాళ్ల నియోజక వర్గమునకు వచ్చేందుకు సిద్ధముగా వున్నానని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: If specific instance ఏదైనా వుంటే మినిష్టరు గారు చేస్తామని చెబుతున్నారు. ఈ టీ–బ్రేక్‌లో గానీ లేకుంటే రేపు అయినా మినిష్టరు గారు, మీరు కూర్చోని any specific complaint you bring to the notice of the Minister. He is willing to come. Now, let us leave it here.

(అంతరాయం )

శ్రీ వి. నరేందర్ రెడ్డి : స్పెసిఫిక్‌గా జవాబు చెప్పమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, Minister has been very categorical. గవర్నమెంటు రిప్లయ్‌లో 7 గంటలు ఖచ్చితంగా ఇస్తున్నామని ఎక్కడైనా చెప్పి, అనౌన్స్ చేసిన టైమింగ్స్‌లో అంతరాయం అయితే 24 గంటలలోపల కాంపెన్‌సేట్ చేస్తామని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. మా ప్రాంతములో రావడం లేదని స్పెసిఫిక్‌గా అడగండి, మేము ఎంక్వయిరీ చేస్తామని అన్నారు. మీరు పిలిస్తే వస్తామని అన్నారు. నా సజెషన్ ఏమంటే you can take the course of action which you want. That is entirely for you. My suggestion is that the Government has come forward.

( అంతరాయం )

ఉ.9.30

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఫ్లోర్‌లీడర్స్ తో ఒక మీటింగ్ కండెక్ట్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేస్తారా?

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: తమరు ఎటువంటి ఆదేశాలిస్తే ఆ ఆదేశాలను శిరసావహించడానికి రెడీగా ఉన్నాను. అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం లేదని, ఫలానా చోట లో ఓల్టేజ్ ఉందని వారి నాకు రాసిస్తే అక్కడికి అధికారులను పంపిస్తాను లేదూ మీరే రావాలి అని నన్నంటే ఏ నియోజకవర్గానికి రావడానికైనా సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్: ఆయన మీటింగ్ పెడతానని చెప్పారు. We have taken enough time. It is already 9.30 AM.

(INTERRUPTIONS)

ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ కండెక్ట్ చేయమని అన్నారు. అందుకు ఆయన ఒప్పుకున్నారు. Minister will call the meeting. You have the Floor Leaders meeting.

(INTERRUPTIONS)

We will have the Floor Leaders meeting tomorrow.

(INTERRUPTIONS)

Tomorrow the Minister will call the Floor Leaders.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, తమరి దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాము. ~~ఈ~~ ప్రశ్నకు సంబంధించి మంత్రి గారు రిపీటెడ్‌గా చెప్పారు. చివరికి జనరల్ ఉపన్యాసం చేశారు. రాజకీయ రంగు కూడా పులిమారు. నేను ఆ విషయాలలోకి పోవడం లేదు. Actualగా, ఏడు గంటల విద్యుత్‌ని తెలంగాణా రైతులకు ఇవ్వడం లేదు, రాయలసీమ రైతులకు కూడా ఇవ్వడం లేదు. మాకు అనుభవం ఉంది. సిస్టమ్ ఇంప్రూవ్‌మెంట్ జరగకపోవడమే దానికి కారణం. సిస్టమ్‌లో పై నుండి క్రింది వరకూ ఇంప్రూవ్‌మెంట్ జరగడం లేదు. పెట్టుబడి సరిగ్గా పెట్టడం లేదు. అధికారులు సరిగ్గా పనిచేయడం లేదు. ఆ లోపాల వల్ల కాకపోవచ్చు,

జనరల్‌గా జనరేషన్ లోపం కూడా ఉండొచ్చు. వారు అన్నట్లుగా ఏడు గంటల కరెంట్ ఇవ్వడం లేదు. 24 గంటలలో కాంపెన్సేట్ చేస్తామని చేయడం లేదు. పంటలు ఎండిపోతున్నాయి, రైతులు బాధపడుతున్నారు. అపోజిషన్ లీడర్స్ చెప్పారు. మంత్రిగారు కంప్లైయింట్స్‌ఉంటే చెప్పండి అనడం కాదు. హౌస్ కమిటీని వేయమనండి. మేము జిల్లాకు ఒకటి, రెండు కేంద్రాలను ఇన్‌స్పెక్ట్ చేసి రిపోర్ట్ మీకు ఇస్తాము. మీరే కరెక్ట్ చేయండి. ప్రూవ్ చేయండి.

మిస్టర్ స్పీకర్: రాజేశ్వరరావు గారూ, ఈ విషయంలో one suggestion came from the opposition. They wanted a Floor Leaders meeting. The Government has come forward.

SRI CH. RAJESWARA RAO: Sir, on behalf of the Opposition I am having right. I can safely say that nobody wanted Opposition Leaders meeting. We want inspection of the sites.

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అంటే ఏమిటి? ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కూర్చున్న తరువాత whatever you feel fit then you can come to decision.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీని వేయండి. పదిహేను రోజులలో రిపోర్ట్ ఇస్తాము.

మిస్టర్ స్పీకర్: మీరు రకరకాల అభిప్రాయాలు చెబుతున్నారు. Your leader wanted the Floor Leaders meeting.

(INTERRUPTIONS)

Rajeswara Rao garu, kindly bear with me. ..... హౌస్‌లో difference of opinion వచ్చింది. 7 గంటల కరెంట్ ఇస్తున్నామని మినిస్టర్ గారు చెబుతున్నారు. ఏడు గంటలు ఇవ్వడం లేదని మీరు అంటున్నారు. To so rt out this matter there are two options given ఒకటి, ఏమిటంటే, మినిస్టర్ గారు ఏమన్నారంటే, స్పెసిఫిక్‌గా కంప్లైయింట్స్ ఇస్తే I will come personally లేదంటే, విజిట్ చేద్దామని చెప్పారు. ఇంకా రిలేటెడ్ ఇష్యూస్ ఉన్నాయని ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమని చెప్పారు. దానికి he has agreed. Now, the question here is ఇప్పుడు మనం క్వశ్చన్ అవర్‌లో ఉన్నాము. To end the matter the Minister has agreed to call for the Floor Leaders meeting on this matter. ఈ అంశం పై మాట్లాడడానికి ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: తమరు సమస్యను పరిష్కరించే ప్రయత్నంలో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అంటున్నారు. తమరు అంటున్నారు, ఎవరూ అడగ లేదు.

మిస్టర్ స్పీకర్: ఎవరు అడిగారు? వెంకట్‌రెడ్డి గారూ, ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టమని మీరు అడిగారు కదా!

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: విజిట్ చేద్దామని అన్నారు. దయచేసి మా అభిప్రాయాన్ని గౌరవించండి, అర్థం చేసుకోండి.

MR. SPEAKER: What is the confusion? What do you want?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: రాష్ట్రంలో తెలంగాణా, రాయలసీమ ఇలా అన్ని ప్రాంతాలకు ఫ్లోర్ లీడర్స్‌ని ప్రతి జిల్లాకు పంపించండి. రైతులతో మాట్లాడితే వాస్తవాలు చెబుతారు. For inspection and report అలాంటి కమిటీని వేయండి.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: స్పీకర్ గారూ, నేను చాలా స్పెసిఫిక్‌గా, క్లియర్‌గా చెప్పాను. వారికి ఎక్కడైనా ఇబ్బంది ఉందని అనిపిస్తే, రాసి పంపించండి అని చెప్పారు. మా అధికారులను అక్కడికి పంపిస్తానని చెప్పారు. లేదూ, నన్ను రమ్మన్నా నేను రావడానికి రెడీగా ఉన్నాను. రాజేశ్వర రావు గారి నియోజకవర్గం, మా నియోజకవర్గానికి పెద్ద దూరమేమి కాదు. మా దగ్గర నుండి నేను ఒక అర కిలోమీటర్ వెళ్తే సిరిసిల్ల నియోజకవర్గం వస్తుంది. నాకు తెలియని ఊర్లు ఏమీ లేవు. సిరిసిల్లలో 132 కె.వి సబ్‌స్టేషన్, 32 కె.వి సబ్‌స్టేషన్ శాంక్షన్ చేశారు. రాజేశ్వర రావు గారు ఎక్కడికి రమ్మన్నా నేను రావడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 9986 ........

(INTERRUPTIONS)

I am sorry. You have to come to a conclusion. You should have some sense of responsibility. Now, you want to register your protest. Who wants to register protest? Yes, Chandrababu garu kindly register your protest.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, నేను ఒక ప్రశ్న అడుగుతాను, దానికి మినిస్టర్ గారు సమాధానం చెప్పనంటే, నేను ప్రొటెస్ట్ చేస్తాను. ఇప్పుడే మా నరేందర్‌రెడ్డి గారు చెప్పారు. మేము బ్రహ్మాండంగా సప్లై చేస్తున్నామని, సమస్య ఎక్కడా లేదని చెబుతున్నారు. సమస్య లేనిది ఎక్కడో చెబితే మేము ఆ ప్రదేశానికి రావడానికి సిద్ధంగా ఉన్నాము. ఏడు గంటలు కరెంట్ ఇచ్చిన ట్లు,, ఎక్కడైనా ఉందా అని అడుగుతున్నాను. మేము ఏ ఊరికి రావడానికి అయినా సిద్ధంగా ఉన్నాను. మీరు ఆల్‌పార్టీ మీటింగ్ పెడతామని అంటున్నారు. మేము విజిట్ చేద్దామని అంటున్నాము. కడపలో 98,524 సర్వీసెస్ ఉన్నాయి. ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకూ 585 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. చిత్తూరులో 2,33,223 సర్వీసెస్ ఉన్నాయి.

MR. SPEAKER: This was asked. You cannot continue like this. What is this?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీకెందుకండీ బాధ?

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మీరు వినాలి. If you want to continue like this I cannot go on. ఈ ప్రశ్నపై అన్ని పార్టీల సభ్యులూ మాట్లాడారు. మళ్లీ ఇప్పుడు రిపీట్ చేస్తున్నారు. I have the responsibility to the House. మీరు అడిగారు. ఫ్లోర్‌లీడర్స్‌తో మీటింగ్ పెట్టించండని అడిగారు. He has agreed. ఏ ప్రాంతానికి రమ్మంటే ఆ ప్రాంతానికి వస్తానని ఆయన అన్నారు.

ఉ.9.40

If you are not satisfied, you can register your protest అని చెప్పాను. Minister's reply is final. The Government has replied for two things. You listen Gafoor saab, first you wanted the Floor Leaders meeting. తరువాత ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ కాదు, ఫ్లోర్ లీడర్స్ విజిట్స్ కావాలన్నారు. You wanted

floor leaders visit. The Minister said wherever there is a problem you can tell to me then, I can come to that area అని చెప్పారు. If you can point out. ఫలానా ఏరియాకు వెళతామని మీరు చెప్పండి. He is willing to come forward. That is what he has agreed. మరలా కన్ఫ్యూజన్ ఎందుకు? It has already been decided now. మీరు దయచేసి వినండి. Let me set the record straight. Any specific areas you mention he is willing to come. Whether it is with the floor leaders or with the respective MLAs The option is yours. ఆ పర్టిక్యులర్ ఏరియాను మీరు మెన్షన్ చేయండి. స్పెసిఫిక్ ఏరియా గురించి చెప్పండని అడిగారు. Now, leave it here. మీకు, వారికి మధ్య ఒక అండర్‌స్టాండింగ్ వచ్చింది. You kindly continue that. మీరు కంటిన్యూ చేయండి. If you have any problem you can come back. Yes, Minister garu Kindly leave it here. ఆ తరువాత మీకు ఫరదర్ ప్రాబ్లమ్ ఉంటే............. మీరు ఒక అవగాహనకు వచ్చారు.

(తెలుగు దేశం సభ్యులు డా.నాగం జనార్ధనరెడ్డిగారు వారి నాయకులను మాట్లాడనివ్వాలని స్పీకర్‌ను కోరసాగారు)

జిల్లాలవారీగా కోటా ఎంత ఉందని అడిగారు. చంద్రబాబు నాయుడుగారు ఒక ప్రపోజల్ ఇచ్చారు. దానిపైన.........

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

(అంతరాయం)

Please, go back to your seats. You come to an understanding.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీద్వారా ఒక స్పెసిఫిక్ ప్రశ్నను ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తున్నాను. ఈరోజు కడపలో.......................

డా.కె.రోశయ్య : అధ్యక్షా, ఒకే ప్రశ్నపై ఎక్కువ సమయం తీసుకుంటే ఈరోజు అజెండాలోని మిగిలిన ప్రశ్నలు వేసినవారికి సమాధానాలు కూడా తృప్తికరమైన పద్ధతిలో రావాలా? వద్దా? ఇది ఏమి పద్ధతి? పైపెచ్చు వారు వాడే భాష కూడా ఆఫ్‌కోర్సు నేను కూర్చుని మాట్లాడానని వారు అనుకోవచ్చు గానీ........ వారిని (నాగం జనార్ధనరెడ్డిని ఉద్దేశించి) ఎవరైనా బియ్యంరెడ్డి అంటే వారికి కష్టం కలుగుతుంది. ఆ పేరు మాట్లాడకుండా ఏదైనా మాట్లాడితే బాగుంటుంది. కానీ వారు అసలు వినడానికి కూడా వీలులేని భాషలో మాట్లాడుతున్నారు. చంద్రబాబునాయుడుగారు బాగా అనుభవమున్న ప్రతిపక్ష నాయకులు. వారు మాట్లాడడానికి ఈయన సపోర్ట్ ఏమిటో నాకు అర్థం కావడంలేదు. ప్రతిపక్ష నాయకులు చేయి ఎత్తి ఉంటే మీరు అనుమతిస్తున్నారు. అధ్యక్షా, ఆహా, యా......... ఏదో జబ్బు వచ్చినవాడిలాగా అంటున్నారు.

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, వారు నా పేరు ప్రస్తావించారు. నేను రోశయ్యగారికి సమాధానం చెప్పాలి.

MR.SPEAKER: Please leave it now. He said it was wrong.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు కూడా రోశయ్యగారు మాట్లాడుతూ, నేను చేయి పైకి ఎత్తగానే నాకు మాట్లాడడానికి మీరు అవకాశమిచ్చారని చెప్పారు. ఈ మైక్ తీసుకోవడానికి మావారు ఎంత పోరాడారో ఆయనే చూస్తున్నారు. వారు ఎంత అసత్యాలు చెబుతున్నారో ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. వారికి ఎంతో అనుభవముంది. కానీ ఆ అనుభవాన్ని మంచి పనికి ఉపయోగించకుండా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారు తప్ప ఇంక దేనికీ ఉపయోగించడంలేదు. నేను రోశయ్యగారిని ఒకటి అడుగుతున్నాను. లేదా ముఖ్యమంత్రిగారిని అయినా సమాధానం చెప్పమనండి. ఏప్రిల్‌నుంచి అక్టోబరు వరకు జిల్లాలవారీగా విద్యుత్ సరఫరా విషయంలో కడపలో 95,524 సర్వీసు కనెక్షన్లు ఉంటే 585 మిలియన్ యూనిట్లు, చిత్తూరు జిల్లాలో 2,33,223 కనెక్షన్లు ఉంటే కడపలో ఇచ్చిన రేషియో ప్రకారం 1200 పైచిలుకు మిలియన్ యూనిట్లు ఇవ్వాలి, కానీ ఇచ్చినది 624 యూనిట్లు మాత్రమే. నిజామాబాద్‌లో 1,64,102 కనెక్షన్లు ఉండగా 637 మిలియన్ యూనిట్లు, కరీంనగర్ జిల్లాలో 2,76,664 కనెక్షన్లు ఉండగా ఇచ్చినది 414 మిలియన్ యూనిట్లు ఇచ్చారు. అంటే అక్కడ కరెంటు అవసరం లేదా? ముఖ్యమంత్రి జిల్లాకు, విద్యుత్ శాఖమంత్రిగారికి ఇచ్చారు సంతోషమే. కానీ మిగిలిన గుంటూరు లాంటి జిల్లాలకు ఇవ్వలేదు. ఆ రెండు జిల్లాలకు ఎన్ని సర్వీసు కనెక్షన్లు ఉంటే అంత కరెంటు ఇచ్చారు, మిగిలిన జిల్లాలకు అదే దామాషాలో ఎందుకు ఇవ్వలేకపోయారు? మీరు మాత్రం మీ జిల్లాకు వెళ్లినపుడు అక్కడ ప్రజలు వ్యతిరేకించకపోతే సరిపోతుంది. మీకు అధికారం ఉంది కాబట్టి మిగతా జిల్లాలపట్ల వివక్ష చూపుతున్నారు. మీరు రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడం సరికాదు.

ఇప్పటివరకు రాష్ట్రంలో 2600 మంది విద్యుత్ షాక్‌కు గురై చనిపోయినా మీరు ఒక్క రూపాయి కూడా వారికి పరిహారంగా ఇవ్వలేదు. విద్యుత్ పంపిణీకి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఇవ్వలేదు. రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా చేయడంవలన పొలాలకు నీరందించడానికి వెళ్లి పాము కాటుకు గురై 322 మంది రైతులు చనిపోయారు. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా కూడా, అంతా బ్రహ్మాండంగా 7 గంటల విద్యుత్ ఇస్తున్నామని రాష్ట్రంలో ఎక్కడైనా చూపిస్తామని అంటున్నారు. మీరు ఎక్కడా కూడా నిరంతరాయంగా ఏడు గంటల సమయం విద్యుత్ ఇవ్వడంలేదని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారి ఊరికి, విద్యుత్ శాఖ మంత్రిగారి ఊరికి ఇచ్చారేమోగాని మిగిలిన చోట్ల ఇవ్వడంలేదు. ర్యాండమ్‌గా ఏ గ్రామానికైనా ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్‌కు వెళదాం . ఈరోజు మధ్యాహ్నం తరువాత మేం క్షేత్ర సందర్శనకు రావడానికి సిద్ధంగా ఉన్నాం . మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా? అన్ని శాసనసభ పక్షాల నాయకులు కలిసి పక్కనున్న రంగారెడ్డి జిల్లాగానీ, నిజామాబాద్ జిల్లా గానీ, మెదక్ జిల్లా గానీ, నల్గొండ జిల్లాగానీ, మహబూబ్‌నగర్ జిల్లాకు అయినా రావడానికి సిద్ధంగా ఉన్నాం . అందుకు మీరు సిద్ధంగా ఉన్నారా? నేను మంత్రిగారికి ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ చంద్రబాబు నాయుడుగారు విద్యుత్ సంస్కరణలు తానే తీసుకొచ్చానని ఎపుడూ చెబుతుంటారు. ఆ విషయం ఆయనకు, మనకు కూడా తెలుసు. నేనే సంస్కరణలు తెచ్చానని చెప్పేవారు. ఆయన హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పడిందనే విషయం ఆయన మరిచిపోయినట్లున్నారు. ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఈరోజు ఈ విధంగా మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యం కలుగుతుంది. ఏ ఏ జిల్లాలకు ఎంత విద్యుత్ అవసరమో చూసి కేటాయించేది ఎలక్ట్రిసిటీ అథారిటీ కాదు. ఆర్ఈసీ డిసైడ్ చేస్తుంది. ఆయా

డిస్కంలు జిల్లాలవారీగా ఎంత విద్యుత్ కావాలో, వారి వినియోగాన్ని బట్టి కోటా డిసైడ్ చేసేది డిస్కంలు చేయలేవు, ఎస్‌ఈలు కూడా చేయలేరు. చివరికి మంత్రి కూడా చేయలేడు. ఆ కమీషన్‌కు జ్యుడిషియల్ అధికారాలున్నాయి. ఆ కమీషన్ ఏ జిల్లాలకు ఎంత సరఫరా చేయాలో నిర్ణయిస్తుంది. చంద్రబాబు నాయుడుగారూ, విద్యుత్ సంస్కరణలు మీరే తీసుకవచ్చారు కాబట్టి తెలుసుకోండి.

శ్రీ కడియం శ్రీహరి (ఘనాపూర్): అధ్యక్షా, మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు వారిని వినమని చెప్పండి. వారికి ఎందుకు ఆవేశం వస్తుంది? వారు మాట్లాడుతున్నప్పుడు నేను కూర్చుని విన్నాను. నేను పూర్తిగా సమాధానం ఇస్తాను, వినమని చెప్పండి. మీరు ఎందుకు తొందరపడుతున్నారు? మీకు వినే ఓపిక లేదా?

SRI KADIAM SRIHARI: Speaker Sir, He is misleading the House. అలాట్‌మెంట్ అంటే ఏమిటో, వినియోగమంటే ఏమిటో ఆయనకు తెలియదు.

MR.SPEAKER: Srihari garu, you please sit down.

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, రాత్రిపూట కరెంట్ ఇచ్చే విషయం. 2003వ సంవత్సరంలో వారు అధికారంలో ఉన్నప్పుడు రాత్రిపూట కరెంటు సరఫరా చేసిన విషయం ఈ సభలో చాలా సార్లు చర్చకు వచ్చింది. మా ముఖ్యమంత్రిగారు అప్పటి ప్రభుత్వం జారీచేసిన జీవో కాపీని సభలో చూపించారు. అప్పుడు ఏపీ ట్రాన్స్‌కో ఆ ఉత్తర్వు ఇచ్చింది. తమరు సమయమిస్తే ఆ కాపీని మరొకసారి వారికి పంపిస్తాను. వారు అధికారంలో ఉన్నప్పుడే రాత్రిపూట విద్యుత్ సరఫరా చేసేందుకు ఏపీ ట్రాన్స్‌కో ద్వారా ఉత్తర్వులిచ్చారు. కావాలంటే ఆ కాపీని సభకు సర్క్యులేట్ చేస్తాను.

(అంతరాయం)

స్పెసిఫిక్‌గా ఎక్కడైనా కరెంట్‌కు ఇబ్బంది వస్తే , ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిలైతే, ఏదైనా బ్రేక్‌డౌన్ ఉంటే, టెక్నికల్ ప్రాబ్లమ్ ఉంటే రెక్టిఫై చేయమన్నాం .

ఉ.9.50

టెక్నికల్ సమస్యలేమన్నా ఉంటే మా ఆఫీసర్లను పంపిస్తాను. ఎనర్జీ మినిస్టర్‌గా మీరు ఎక్కడకు రమ్మంటే నేను అక్కడకు వస్తాను. మీ నియోజక వర్గాల్లో ఎక్కడన్నా ఇబ్బంది ఉంటే నేను స్వయంగా వచ్చి తక్షణమే రెక్టిఫై చేస్తానని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER : Now that's enough. Now leave it. That's ok. The primary concern ఇక్కడ ఏముందంటే మీరు విజిట్స్ అన్నారు. He is willing to come. He can sit and sort it out. Now leave it. Next question Minister for Rural employment.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Give me a letter where you want to go I will put before the Minister. బయట పవర్ ఇంటరప్షన్స్ ఏమో గానీ ఇక్కడ నాకు ఇంటరప్షన్స్ ఏర్పడుతున్నాయి. మినిస్టర్ గారూ కూర్చోండి. They want to register protest. After registering protest the matter will be closed. Now Chandrababu Naidu garu...

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఈనాడు దేశంలో చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఏ రాష్ట్రంలో చేయని విధంగా రిఫార్మ్స్ తీసుకు వచ్చింది తెలుగుదేశం పార్టీ. మంత్రి గారు మాట్లాడుతున్నారు. తాతకు దగ్గులు నేర్పించినట్లు మంత్రి గారు రిఫార్మ్స్ గురించి నాకు నేర్పిస్తున్నారు. అయ్యా రిఫార్మ్స్ నువ్వు ఎప్పుడు నేర్చుకున్నావు? నేను తెచ్చిన రిఫార్మ్స్ కూడా నువ్వు సరిగా అమలు చేయలేక పోయావు, ఆ విషయం నువ్వు గుర్తు పెట్టుకోవాలి. మంత్రిగా మీరెందుకున్నారో నాకైతే అర్థం కావడం లేదు. రెగ్యులేటరీ కమీషన్ ఎలాట్‌మెంట్ ఇస్తుంది. రెగ్యులేటరీ కమీషన్ పికప్ చేసింది నేనయ్యా, నువ్వు కాదు అది గుర్తు పెట్టుకోవాలి నువ్వు. చేతకాకపోతే నేర్చుకో. నేర్చుకోకుండా ఏదంటే అది మాట్లాడితే ఎలాగ? (శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌ను ఉద్దేశించి అన్నారు).

(శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌చే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు కూర్చోండి. ఆయన మాట్లాడుతున్నారు. Chandrababu Naidu garu, kindly register your protest.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఆయన మాట్లాడమేమిటి, నాకు నేర్పిస్తున్నాడు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను. మీ మాదిరిగా భోంచేయలేదు. రాష్ట్రాన్ని మీ మాదిరిగా దోపిడీ చేయలేదు. ముఖ్యమంత్రి దగ్గరి నుంచి అందరు కూడా. నేనడిగిన ప్రశ్న ఏమిటి?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులచే సభకు అంతరాయం)

I am not yielding.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారూ మీరు పూర్తి చేయండి. Now please register your protest on the subject.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : సబ్జెక్ట్ మీదనే మాట్లాడుతున్నాను. ఆయన సబ్జెక్టే మాట్లాడి ఉంటే నేను కూడా సబ్జెక్ట్ మీదనే మాట్లాడి ఉండేవాడిని. అంటే ఇక్కడ మమ్మల్ని కూర్చోపెట్టి వాళ్ల చేత తిట్టించుకోవడానికి వచ్చామా? ప్రజా సమస్యలు అడిగాం, అడిగినప్పుడు మంత్రి గారు ఇది అవును, కాదని చెప్పాలి. అది చెప్పకుండా మమ్మల్ని విమర్శించడానికి వాడుకున్నాడు తప్ప ఆయన సమస్య పరిష్కారం మాత్రం చెప్పలేదు. రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. పేదలందరికీ ఉచిత విద్యుత్ బల్బు ఇస్తామన్నారు. ఆక్వా రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఎత్తిపోతల పథకాలకు ఉచిత విద్యుత్ అన్నారు. 24 గంటలూ కరెంట్ ఇస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారూ, ఇప్పుడు కేవలం మీరు నిరసన తెలియచేయాలి. ఇది క్వశ్చన్ అవర్.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : హామీలేవీ అమలు చేయలేదు దీనికి నిరసన తెలుపుతున్నాను. నేను ఒక స్పెసిఫిక్ క్వశ్చన్ అడిగాను, అదేమంటే ఈరోజు రెగ్యులేటరీ అథారిటీ పవర్ ఎలకేట్ చేస్తారు. కానీ పవర్ ఎలకేషన్‌కి, నిజంగా కరెంటు ఇచ్చిన దానికి తేడా ఉంది. కన్సంప్షన్ తేడా ఉంది. నేను కన్సంప్షన్ గురించి చెప్పాను. ఎలకేషన్ గురించి మాట్లాడలేదు. మీరు ఎలకేషన్ ఇస్తే అప్పుడు రెగ్యులేటరీ కమీషన్ గురించి మనం మాట్లాడుకుందాం. మీరు మీకుండే అధికారం ఉపయోగించుకొని ఎక్కడ కరెంటు ఇవ్వాలో అక్కడ ఇవ్వకుండా మీ ఇష్ట ప్రకారం కరెంటు ఇస్తున్నారు. ఆ విధంగా కన్సంప్షన్ పెరిగింది. నేను మిమ్మల్ని అడుగుతున్నాను, ఈ రోజు రాష్ట్రంలో ఎపి రెగ్యులేటరీ కమీషన్ ఎలకేషన్ ఎంతిచ్చారు? మీరు యాక్చ్యువల్‌గా కన్సంప్షన్ ఎంతిచ్చారు అది చెప్పాల్సిన అవసరముంది. అది చెప్పనందుకు నిరసన తెలియచేస్తున్నాను. తరువాత ఏడు గంటలు కరెంటు అన్నారు. ఎక్కడా ఏడు గంటలు అమలు కావడం లేదు. జిల్లాల వారీగా నా దగ్గర ఉంది. శ్రీకాకుళం 5 గంటలు కరెంటు ఇస్తున్నారు. విజయనగరం 5 గంటలు, నల్గొండ 4 నుంచి 5 గంటలు, అదిలాబాద్ 4 గంటలు, కరీంనగర్ 4 గంటలు, నిజామాబాద్ కూడా 5 గంటలు ఇస్తున్నారు. అంటే ఎక్కడా మీరు కరెంటు సక్రమంగా ఇవ్వడం లేదు. దీనికి నిరసన తెలియచేస్తున్నాను. లో వోల్టేజీ వల్ల రాష్ట్రం మొత్తం పంపుసెట్లు కాలిపోతున్నాయి. దీని వల్ల విపరీతమైన సమస్యలు వస్తున్నాయి. అంతే కాకుండా కరెంటు తీగలు ఎక్కడ చూసినా చాలా భయంకరంగా ఉన్నాయి. కరెంటు షాక్ కొట్టి 2600 మంది రైతులు చనిపోయారు. పాము కాటుతో 322 మంది చనిపోయారు. మీరిచ్చే ఉచిత కరెంటు పేరుతో రైతుల ప్రాణాలు తీస్తున్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు, చాలా సమస్యలు వస్తున్నాయి. మంత్రి గారిని ఒకటే అడిగాను, మేము వస్తాం, మనం వెళ్లి ఒక గ్రామంలో చూద్దామంటే దానికి కూడా ఒప్పుకునే పరిస్థితిలో లేరు. మీరు చెప్పేవి ఎక్కడా అమలు కావడం లేదు. మీరు చెప్పే విషయాలు రికార్డు పరంగానే ఉంటున్నాయి. కాబట్టి రైతులకు ఏడు గంటల విద్యుత్ ఇవ్వనందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సభ్యులం వాకౌట్ చేసున్నాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

డా.కె.నగేష్ : అధ్యక్షా, ఈరోజు రైతులకు కరెంటు ఇచ్చే విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకుంటూ సరైన సమాధానం చెప్పడం లేదు కాబట్టి దీనికి మేము నిరసన తెలియచేస్తున్నాం. ఎందుకంటే తెలంగాణా జిల్లాల్లో కరెంటు ఎంత అత్యవసరమో......

మిస్టర్ స్పీకర్ : ఇవన్నీ చర్చలు అయిపోయాయి. మీరు దయచేసి నిరసన వ్యక్తం చేయండి.

డా.కె.నగేష్ : మా తెలంగాణా ప్రజలు కోరుకునేది ఒక్కటే. మాకు ఎట్లాగూ కాలువల ద్వారా నీళ్లు రావడం లేదు. లిఫ్టుల ద్వారానో, బోర్ల ద్వారానో వ్యవసాయం చేసుకుంటున్నాం. వ్యవసాయానికి కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదు. గోదావరి నది మీద గ్రావిటీ ద్వారా వచ్చే SRSP మీద 12 ప్రాజెక్టులు కట్టారు. మాకు నీళ్లు రాకుండా ఆగుతున్నాయి. ఆ రకంగా వ్యవసాయం లేకుండా అవుతున్నది. 1964 నుంచి ఇప్పటి దాకా నీళ్లు రాలేదు. అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రబీ సీజన్ కోసం ప్రాజెక్టులలో నీళ్లు విడుదల చేయకుండా హైడ్రో ఎలక్ట్రిసిటీని ఆపి ఆయకట్టు కింద నీళ్లు నిలువ చేయడానికి కాపాడుతున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలోని 10 జిల్లాల్లో కూడా లిఫ్టు ఇరిగేషన్ మీదనే వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఉంటుంది

కాబట్టి, రాబోయే రోజుల్లో మాకు హైడ్రో ఎలక్ట్రిసిటీ ఆగిపోతుంది. పై నుంచి నీళ్లు రాకుండా ఆగిపోతాయి. కాబట్టి తెలంగాణా రైతులు విద్యుత్‌ను నష్టపోతారు. 7 గంటల కరెంటు ఏ గ్రామంలో కూడా ఇచ్చే పరిస్థితి లేదు. నా నియోజక వర్గంలోని ఏడు మండలాలలోని 220 గ్రామాలకు తీసుకు వెళతాను ఎక్కడా సాధ్యం కాని పరిస్థితి ఉంది. మాకు నీళ్లిచ్చే పరిస్థితి లేదు, తయారయ్యే కరెంటు కూడా ఇచ్చే పరిస్థితి కూడా లేదు కాబట్టి నిరసనగా టిఆర్ఎస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

ఉ. 10.00

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను చాలా సూటిగా ప్రభుత్వానికి చెప్పినప్పటికీ, మంత్రి గారు మాత్రం అటువైపు ఆలోచించడానికి సిద్ధపడలేదు. అసలు గ్రిడ్ నుంచి 220 గాని, 133 గాని పర్టిక్యులర్‌గా సప్లై లేకుండా ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుమారుగా 5 నుంచి 6 గంటల వరకు సప్లై వుండటం లేదు మహాప్రభో అందుకనే, వాడు సప్లై ఇద్దామన్నా లేకుండా వుంటే ఎక్కడి నుంచి ఇస్తారు? మీరు ట్రాన్స్‌ఫార్మర్లు, మెషినరీలు పెట్టిన మాట నిజం. మరి వాటిని చూస్తూ మురుసుకుంటూ వుంటే అవుతుందా అని మంత్రి గారికి చెబితే కనీసం ఆ ఆలోచన లేదు. గ్రిడ్ నుంచి సప్లై ఎందుకు ఆపుతున్నారు అనేది అడగడానికి కూడా సిద్ధపడటం లేదు. అంటే ఇది అత్యంత రైతు వ్యతిరేక విధానం తప్ప మరొకటి కాదు.

ఇంకొకటి అత్యంత బాధాకరమైనదేమంటే ఎం.ఆర్.ఐ.లు. ప్రతి సబ్‌స్టేషన్ దగ్గర ఒక ఎమ్మారై ని పెట్టారు. వాడు మొత్తం 15 రోజుల్లో ఎంత విద్యుత్తు వాడారు అనంటే, మీటరు అడ్డగోలుగా పనిచేసినా సరే, 7 గంటల కంటే ఎక్కువ వాడినావు అని ఏ.ఇ.లను, అక్కడుండే లైన్‌మెన్‌లను, ప్రైవేట్‌గా పనిచేసే వర్కర్లను టీజ్ చేస్తున్నారు. మీరు మాత్రం మీ చిత్తూరుకు సంబంధించి 2 లక్షల పైచిలుకు వుంటే, 624 మిలియన్ యూనిట్లు, కడపకు లక్షలోపు వుంటే 585 మిలియన్ యూనిట్లు. మరి ఆ రకంగా మాకు రెండు లక్షల పైచిలుకున్నాయి. దాన్ని బట్టి చూస్తే, మాకు వెయ్యికి పైన వుండాలి కానీ 800 మాత్రమే వుంది. ఇవి కొంతమందికి మాత్రమేనా? ఎమ్మారైలు పెద్దలకు మాత్రమే వున్నాయా? ఎందుకట్లా? మేం పండించేది ఒడ్లు కాదా? ఇది అత్యంత దుర్మార్గంగా ఈ వేరియేషన్‌తో రైతులను నాశనం చేస్తున్న పరిస్థితి వుంది. విద్యుత్ అవసరాలు ఎక్కువ వున్నవాడికేమో తక్కువ మిలియన్ యూనిట్లు, అన్ని రకాలుగా ఎక్కువ వున్నవాడికేమో, తక్కువ మిలియన్ యూనిట్లు ఇంతకంటే పక్షపాతమైన రైతు పరిపాలన వుంటుందా? అందుకని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పొచ్చు గాక. ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు. ఇయ్యలేదని ఎవరైనా అంటున్నారా? ఇచ్చారు గాని.... అసలు లేకుంటే ఏం చేస్తారు సార్? అప్పుడొక రెండు గంటలు, అప్పుడొక రెండు గంటలు వస్తే ' పట్టిన మడే మళ్లీ పడుతుంది '. అందుకోసమనే ముఖ్యమంత్రిగారికి నేను మనవి చేసేదేమంటే గ్రిడ్ నుంచి పవర్ సప్లై అవ్వడం లేదు, దానివల్ల మాకు ఇచ్చేటువంటి సప్లై రావడం లేదు. ఉదయం నాలుగు గంటలు సప్లై ఇస్తామన్నారు. ఆ నాలుగు గంటల్లో కూడా ఎన్నిసార్లు ... అప్పుడింత, అప్పుడింత వస్తుంది, రోజూ అదే పరిస్థితి సార్. పొలాల్లో రైతులు అల్లాడుతున్న పరిస్థితి వుంది. ఇది సరిచేయడానికి మంత్రి గారు ఒప్పుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎమ్మారైలు పెట్టి అనవసరంగా హింసిస్తున్నటువంటి దానికి వ్యతిరేకంగా ఎన్నిసార్లు చెప్పినా ఆలోచించే పరిస్థితి లేదు. ఆయిల్ ఇంజన్లు పెరిగిపోతున్నాయి మహాప్రభో... ముఖ్యమంత్రి గారూ... మీరు అన్ని రకాలుగా 'రాజ్యం' తెస్తామని చెప్పి.. ఆయిల్ ఇంజన్లు పెరిగిపోతే మీకేం పేరు? ఊరుకు వంద ఆయిల్ ఇంజన్లు అయినాయి. ఇంతకముందు

మొబైల్‌గా మోటార్లు తగిలించుకుని అప్పటికప్పుడు నీళ్లు పెట్టుకొనేవాళ్లు. అసలు మీకు కరెంటు వుండే పరిస్థితి లేకపోవడం వల్ల, మొబైల్ మోటార్లు తీసుకొచ్చుకుని, ఆయిల్ ఇంజన్లకోసం రు. 30, 40 పెట్టి డీజిల్ వాడుకుంటుంటే, రైతు రాజ్యంలో పాతకాలం మోట కట్టుకునే కాలం జ్ఞాపకం వస్తుందనేది అర్థం చేసుకోకపోవడం అత్యంత బాధాకరంగా తెలియజేస్తున్నాం. ఏది ఏమైనాసరే కరెంటు తీగల మీద బట్టలు ఆరేస్తారని అప్పుడన్నది నిజం. ఆ మధ్యకాలంలో ఆ పరిస్థితి కూడా వచ్చిందనేది మీకు తెలుసూ, మాకు తెలుసూ, అందరికీ తెలుసు. ఇప్పటికైనా గ్రిడ్ నుంచి కరెంటు సప్లై ఇచ్చి, రైతులను ఆదుకోకపోవడంలో అందరు ఫ్లోర్ లీడర్లను తీసుకువెళ్లండయ్యా మహాప్రభో అని మంత్రి గారిని తమరి ద్వారా అడిగితే, పిలిస్తే వస్తానంటున్నాడు. పిలిస్తే, ఎప్పుడైనా మంత్రి గారి దగ్గర బిర్యానీ తినడానికి మేము సిద్ధంగా వుంటాం. మనం బిర్యానీ తినడానికి కాదు సార్. అసలు ఆ రైతుల సంగతేమిటో చూసొద్దామని అంటే.... దానికి కూడా మీరు ఇష్టపడకపోవడాన్ని మేము నిరసిస్తూ, సీపీఎం పార్టీగా మేము వాకౌట్ చేస్తున్నాం సార్.

(అనంతరం సీపీఎం పార్టీ గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు. )

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి : అధ్యక్షా, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు సంబంధించి నేను మొదటే చెప్పినట్లు 7 గంటలు ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఇంటరప్షన్స్ చాలా వస్తున్నాయి, సరిగ్గా సప్లై కావడం లేదు. మరి విద్యుత్ శాఖామంత్రి గారేమో ఇంటరప్షన్స్ ఏవైతే వస్తున్నాయో, దాన్ని అడ్జస్ట్ చేస్తున్నామని చెబుతున్నారు. కానీ అడ్జస్ట్ చేయడం లేదు. అందువల్లనే ప్రతిచోటా రైతాంగం ధర్నాలు చేస్తున్నారు, సబ్ స్టేషన్లు ముట్టడిస్తున్నారు, పికెట్లు చేస్తున్నారనేది నగ్న సత్యం. ఫ్లోర్ లీడర్లను మీటింగ్ కు పిలిచి విజిట్ పెట్టుకుందామనంటే – మీరు పిలిస్తే వస్తాం, మీరు లెటర్ వ్రాసి పంపిస్తే మేము విజిట్ చేస్తాం అనేటువంటి పద్ధతి కరెక్టు కాదు. ఫ్లోర్ లీడర్స్‌ను మీటింగ్‌కు పిలిచి, విజిట్ చేయడానికి వారు సిద్ధంగా లేకపోవడంపట్ల మేము నిరసన తెలుపుతున్నాం. అలాగే, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లకు సంబంధించి చాలా మంది రైతులు చెబుతున్నారు. మేము ఎన్నో వేల రూపాయలు లంచాలు ఇచ్చుకోవాల్సి వస్తుంది, మూడు వేలు, నాలుగు వేలు. ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యంగా తిప్పుకుని, తిప్పుకుని రైతులను ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి వుంది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వాడికి శాపంలా మారిన పరిస్థితి వుంది. మూడు నుంచి నాలుగు వేలు చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి వుంది. మూడు, నాలుగు రోజులైనా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. ఈ రకమైనటువంటి అనేక వైఫల్యాలు జరుగుతున్న పరిస్థితికి నిరసనగా, అలాగే విద్యుత్ సరఫరాలో కూడా వేరియేషన్ వుంది. ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క రకమైన పరిస్థితి వుంది. మరి దానికి కూడా మంత్రి గారు సమాధానం చెప్పకపోవడానికి నిరసనగా సీపీఐ పార్టీ వైపు నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(అనంతరం, సీపీఐ పార్టీ గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు) : అధ్యక్షా, ఈ కరెంటు విషయంలో నేను ప్రత్యేక సాక్షిని. ఎందుకంటే మాకున్నటువంటి రెండెకరాలకు నీళ్లు పెట్టాలంటే మోటార్ పెట్టుకుని నడిపించుకోవాలి. విద్యుత్ సరఫరా పగలు నాలుగు గంటలంటున్నారు, రాత్రి మూడు గంటలంటున్నారు . ఈ మూడు గంటల్లో ముప్పై సార్లు, నాలుగు గంటల్లో నలభై సార్లు ట్రిప్ అవుతుంది. ఈ ట్రిప్ సంగతేమిటని, నేను ఇంటి దగ్గరున్నప్పుడు ఏ.ఇ.కి, ఏ.డీ.ఇ.కి ఫోన్ చేస్తే – ఇన్‌కమింగ్ లేదంటారు, బ్రేకర్ ఫెయిల్ అయిందంటారు, లేకపోతే ఎక్కడో జంపర్ తెగిందంటారు. ఈ పద్దతుల్లో సమాధానం చెబుతుంటారు. మన మంత్రిగారేమంటున్నారంటే ఎక్కడికైనా పిలిస్తే వస్తానంటున్నారు. ఒక్కసారి ఆఫీసర్లకి, డిపార్టుమెంటుకి ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా వచ్చి, ఒక రెండు గంటలు మా ఇంటి ఎదురుగా కూర్చోమని చెప్పండి సార్. అప్పుడు పరిస్థితి వారికీ అర్థమవుతుంది, దాన్ని రెక్టిఫై

చేసుకోవడానికి వీలుంటుంది. దీన్ని కనీసం అర్థం చేసుకోకుండా మీరు అంతా బాగుందనే పద్దతి ఏదైతే వుందో అది చాలా తీవ్రమైనదిగా భావిస్తున్నాను.

నాకున్న రెండెకరాలను మోటారుతో పండించుకోవడానికి, నేను ఇంటిదగ్గరున్నప్పుడు 24 గంటలూ మా పోరగాళ్లని ఉరకండ్రా, ఉరకండ్రా అని కరెంటు పోయింది, మళ్లా వచ్చింది పొండ్రా, పొండ్రా అని చెప్పాల్సి వస్తోంది. ఎంత ఇబ్బంది పడుతున్నామంటే, అంత ఇబ్బందిపడుతున్నాము. రాత్రుళ్లు పోయేవాళ్లని పాములు కరుస్తున్నాయి, కరెంటు తీగలు పట్టుకుని కిందపడిపోతున్నారు. ఈ పద్దతుల్లో వుంటే మంత్రి గారు చెప్పిన సమాధానంలో అసలు అర్థం లేదు. అప్పుడప్పుడు మీటింగ్‌లలో ఈ ఉచిత కరెంటు సంగతేమిటని అంటే – మీ వాళ్లే నన్ను అంటుంటారు సార్. ' వాళ్లు డబ్బులు ఇచ్చిననాడూ ఏడు గంటలే ఇచ్చారు, మేము ఇచ్చిననాడు ఏడు గంటలే ఇస్తున్నాము. మేము పుణ్యానికిస్తున్నాం, వాళ్లు డబ్బులు తీసుకుని ఇస్తున్నారు ' అని అంటున్నారు. వాళ్లు డబ్బులు తీసుకుని ఇచ్చినా, మీరు పుణ్యానికే ఇచ్చినా మా బాధలు మాత్రం తప్పడం లేదు. మా బాధలు పోవాలంటే గవర్నమెంట్ కాస్త ఆలోచించి, ముందుచూపుతో దాన్ని రెక్టిఫై చేసుకునే పద్దతిలో వుండాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, దీనికి నిరసనగా సీపీఐ (ఎంఎల్) పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(అనంతరం సిపిఐ (ఎంఎల్) పార్టీ గౌరవ సభ్యులు శ్రీ గుమ్మడి నర్సయ్య గారు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికీ, ప్రభుత్వం దాని మీద దృష్టిని కేంద్రీకరించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించి కేంద్రం నుంచి గ్యాస్ తీసుకురావడంలో గాని, ప్రైవేట్ పరిశ్రమలను ప్రోత్సహించడంలో గాని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మన ఆంధ్రప్రదేశ్‌కు సహకరించని పరిస్థితుల్లో, మన రాష్ట్ర ప్రభుత్వం తన పరపతిని ఉపయోగించి కేంద్రం నుంచి గ్యాస్‌ను తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. కాగా, ఈ రోజు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో మీరు ఇస్తామని చెప్పిన ఆ ఏడు గంటల కరెంటు రానటువంటి పరిస్థితి వున్నది. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి హైదరాబాదులో వుంది. కాబట్టి, ఈ సందర్భంగా నేను కోరేదొక్కటే. ప్రభుత్వం ఈ విద్యుచ్ఛక్తికి సంబంధించి పంపిణీలోగాని, ఉత్పత్తిలో గాని వైఫల్యం చెందినందుకుగాను నేను నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీవ్రమైన విమర్శలు చేసి, సభ నుంచి వాకౌట్ చేసి వాళ్లంతా వెళ్లిపోయారు. ఇవాళ రాష్ట్ర ప్రజలను ఎవరిని అడిగినా గాని, ఏ రిఫరెండమ్ పెట్టినా గాని, ఏ ఓపీనియన్ గాని, ఏ సర్వే చేసినా గాని అప్పటి చంద్రబాబు నాయుడు గారి హయాములో ఇచ్చిన కరెంటుకు, ఇప్పటి కరెంటుకు లక్ష రెట్ల మేలైన కరెంటు ఈ ప్రభుత్వం ఇస్తోందని ప్రజలు అంటున్నారని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, అప్పుడు కరెంటు లేకుండానే వుండేది. కేవలం చంద్రబాబు నాయుడు గారు విమర్శ చేయడం కోసమే విమర్శించి వాకౌట్ చేస్తే, వాళ్లతో ఫాలో అయ్యి మా కమ్యూనిస్టు మిత్రులు, టీఆర్ఎస్ మిత్రులు అందరూ కూడా సభ నుంచి వెళ్లిపోవడం జరిగింది. కానీ, ఇవాళ ఎక్కడా ఏ ఇంప్రూవ్‌మెంట్ రావడమే కాకుండా, గ్రామ గ్రామాన ఎక్కడికిపోయినా గాని మార్పు కనిపిస్తున్నది. అందరూ కూడా రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత, ఉచిత విద్యుత్‌తోబాటు నాణ్యమైన కరెంటు ఇవ్వడం, అందరికీ అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేసిందనేది ప్రజలందరి భావన, నా

భావన కూడా. అప్పుడు, చంద్రబాబు నాయుడు గారు ఏమన్నారు? కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పి అన్నారు. ఇప్పుడేమని చెబుతున్నారు, ఇంతమంది చనిపోయారని చెప్పని అంటున్నారు. ఈయనని నమ్మినోళ్లెవరైనా బట్టలు ఆరేసుకొని చచ్చిపోయారా సార్? రాజశేఖర్ రెడ్డి గారు ఇప్పుడు చేస్తున్న రిఫార్మ్స్ గాని, షబ్బీర్ అలీ గారు చెప్పిన విధానంలో గాని నిజంగా కూడా ఎలక్ట్రిసిటీ మీద ప్రజలందరూ సంతోషంగా వున్నారు.

ఉ.10.10

ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెడతామని, గ్రామాలకు కూడా వస్తామని కూడా మంత్రి గారు చెప్పారు. మెట్‌పల్లి నియోజక వర్గానికి రండి, ఏ విధంగా ఇంప్రూవ్‌మెంట్ వున్నదో ఐ విల్ షో ది ఇంప్రూవ్‌మెంట్ అని ఇంతకు ముందు కూడా చెప్పాను. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పోవడానికి, రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం రావడానికి కొత్తపల్లి సుబ్బరాయుడు గారి మరియు చంద్రబాబునాయుడు గారి పాత్ర వున్నది. కరెంట్ లేదనే ప్రజలందరినీ, కనిపించిన వారందరిని జైలుకు పంపించడం జరిగింది. మా విషయంలో ఐతే మా ప్రజలు సంతోషంగా వున్నారు. అక్కడున్న ఎస్.ఇ నరిసింగరావు గారు కూడా ఏ పని చెప్పినా వెంటనే జరిగిపోతుంది. ఎక్కడా కూడా ప్రజలకు ఇబ్బంది లేదని అనుకుంటున్నాను. ఒకవేళ ఏదైనా ఇబ్బంది వున్నట్లయితే మంత్రిగారు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు పెడతామన్నారు, అధికారులను గ్రామాలను సందర్శించమని చెబుతామన్నారు. దీని మీద ఒక నోట్ కూడా మంత్రి గారికి పంపించాను. చంద్రబాబునాయుడు గారు, వారి పార్టీ వారి వాకౌట్‌కు నిరసనగా నేను నిరసనను తెలియచేస్తున్నాను. Thank you very much.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, నేను సమస్యను ప్రస్తావించడానికి గాని, జవాబు చెప్పడానికి కాని ప్రయత్నించడం లేదు. ముఖ్యమంత్రి గారు, ఇతర మంత్రివర్యులు దానికి సంబంధించి మాట్లాడతారు. 30 వ తేదీన జరిగిన బీఏసీలో అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు పెట్టండి, 20 రోజులు పెట్టండి నాలుగు రోజులు ఏమి సరిపోతుందని ప్రతిపక్షాల వారన్నారు. కానివ్వండి ,సభా సమయాన్ని వృథా చేసుకోకుండా సవ్యంగా వాడుకుంటే ఎన్నో సమస్యలు చర్చించుకోవచ్చు, తరువాత ఆలోచిద్దామనుకున్నాం. కాని, నిన్న ఈ రోజు జరిగిన పరిస్థితులను చూస్తుంటే రెండో ప్రశ్న దాటి మూడవ ప్రశ్నకు వెళ్ళడం లేదు. వాళ్ళు బయట ఐక్యమయ్యారు, వచ్చే ఎన్నికలలో కలిసి పోటి చేస్తారో లేదో అనేది వేరే విషయం. సభలోనైనా ఒక పద్ధతి లేకుండా ఏది పడితే అది మాట్లాడి, ఏ ప్రశ్నకు ఏ సప్లిమెంటరీ ఉదయిస్తుందో అనే ఆలోచన పెద్దలు,దేశ నాయకులు, ప్రపంచ నాయకులు చంద్రబాబునాయుడు గారికి లేకపోతే ఎట్లా? మాకైతే చదువు, సంధ్యలు లేవు. పెద్దగా చదువుకోలేదు. సంస్కరణల గురించి మాకు తెలియవు. ఆయనంటే ప్రపంచ దశ, దిశ మార్చడానికి ఆలోచించే పెద్ద మనిషి. కాబట్టి ఏ సమస్య మీద ఏ ఉప ప్రశ్న వేయవచ్చనే ఆలోచన లేకుండా ప్రతి దానిపై ఉప ప్రశ్న పేరుతో ఉపన్యాసం చెప్పితే ఎట్లా? ఒకరం కాదు, ఇద్దరం కాదు ఇక్కడ రెండు వందల పైగా వున్నాము. అచేతనంగా, నోరు మూసుకొని కూర్చుంటున్నాం. ఏ విధంగా సభ నడుస్తుందో తెలియడం లేదు. సభ పెట్టేంతవరకు కూడా శాసనసభను పెట్టండి డొక్క పగలకోస్తాం, బట్టలు చీల్చేస్తామన్నారు. సభ పెట్టిన తరువాత బట్టలు చించుకొని బయటకు వెళ్ళి పోతున్నారు. బాబ్లీ ప్రాజెక్ట్ మీద చర్చ పెట్టి సభలో ప్రభుత్వ అంతు తేలుస్తామన్నారు. ఒక రోజు కాదు అధ్యక్షా, ఎన్ని రోజులు ఇలా కూర్చోవాలి? మొదటి రోజు ఐతే కండొలెన్స్ క్రింద పోయింది. మనం చేయగలిగింది ఏమీ లేదు. ఒక మహోన్నతమైన నాయకుడు చనిపోయారు. ముంబాయి సంఘటనలు జరిగాయి. రెండో రోజు అయినా సభ సవ్యంగా నడిచిందా అంటే అదీ లేదు. కిషన్‌రెడ్డి గారు నిన్న, ఈ రోజు చూస్తుంటే కొంచెం పద్ధతిగా ఆలోచించి వాళ్ళంతా కలిసి

పోతున్నారు కాబట్టి వాళ్ళతో కలవడం ఎందుకులే అని, కొంచెం జాగ్రత్తగా, దూరంగా వుంటున్నారు. అలా వుండడం మంచిది. నాకు సంతోషంగా వుంది. స్నేహితుడుగా నేను ఆయనను అభినందిస్తున్నాను. తమరు ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటే తప్ప ఈ సభ సక్రమంగా నడువదు. అలా కాని పక్షంలో గవర్నమెంట్ చేసే ప్రయత్నమంతా వృథా అవుతోంది. సభ పెట్టుకున్నది దేనికంటే చట్టాలు చేయడానికి, ప్రజాసమస్యలు చర్చించడానికి, ప్రజా సమస్యలు చర్చించి కొన్నింటినైనా పరిష్కారం అందించేందుకు కాని ఇలా ఆచేతనంగా కూర్చొని ప్రతిపక్షం వాళ్ళు ఇష్టం వచ్చినట్లు హైజాక్ చేస్తుంటే ఏమి చెప్పలేనటువంటి ధైన్య స్థితిలో వుండడం మంచిది కాదు అధ్యక్షా. మా మొర ఆలకించండని తమకు సిన్సియర్‌గా అపీల్ చేస్తున్నాను. సభను సవ్యంగా నడపండి. రోజు ఇదే పద్ధతి ఐతే ఎట్లా? రెండో ప్రశ్న కాగానే అటు మాట్లాడుకొని, ఇటు మాట్లాడుకొని వాకౌట్ చేయడం మంచిది కాదు. రేపటి నుండి రెండవ ప్రశ్న కాగానే చెప్పండి, రిజల్యూషన్ మూవ్ చేస్తాం. వాళ్ళకు అంత శ్రమ ఎందుకు? వాళ్ళను బయటకు పంపించి సభను సజావుగా నడుపుకుందాం. వాళ్ళకు సభా కార్యక్రమాల పట్ల ఆసక్తి లేదు. సభలో ప్రజా సమస్యలను లేవనెత్తాలనే ఆలోచన ఇసుమంత కూడా లేదు. వాళ్ళకు కావలసింది సభ జరగాలి కాని గందరగోళం సృష్టించాలి. బయటకు వెళ్ళి టీ.వీ కెమేరాల ముందో, గడపల మీదో కూర్చొని ఫోటోలు తీయించుకోవాలి. రేపు ప్రతికల్లో మొదటి పేజీలో రావాలి. ఇంతకు మించి వారికి వేరే ఆసక్తి లేదు. రెండు చేతులతో నమస్కరిస్తూ ఛైర్‌గా మిమ్ములను రిక్వెస్ట్ చేసేదేమిటంటే సభను నడిపించడానికి మాకు ఏదైనా మార్గం చూపండి. లేకపోతే ప్రభుత్వ ధనం, సమయము రెండు వృథా అవుతాయి. నిర్మాణాత్మకమైన పనులు చేయడం గురించి ఆలోచించడానికి కూడా వీలు లేదు. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానాలు చెప్పే దానికి అధికారులను ఈ వరండాలో నిలబెట్టి వాళ్ళ దగ్గర బ్రీఫింగ్ తీసుకొని మరల రేపటికి అనడం, మరుసటి రోజు మరల బ్రీఫింగ్ తీసుకోవడం జరుగుతోంది. అది చర్చకు రాదు, చావదు. ఈ గొడవతోనే సరిపోతుంది. తమరేదో నిర్ణయం చేయాలి అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, ప్రశ్నకు జవాబు చాలా క్లియర్‌గా వుంది. ఈ అగ్రికల్చర్ పంపుసెట్లకు ఎట్లా విద్యుత్ సప్లయ్ చేస్తున్నామో రాత పూర్వకంగా స్టేట్‌మెంట్ రూపంలో జిల్లా వారీగా డిస్కమ్ వైజ్ వివరాలు ఇవ్వడం జరిగింది. దాని తరువాత మీ ద్వారా ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టడానికి కూడా అంగీకరించాను. ఎక్కడ ఇబ్బంది వుందో అక్కడకి వస్తామని నా తరపున కూడా చెప్పాను. ప్రభుత్వం ఇంత క్లియర్‌గా ముందుకు వచ్చి జవాబు ఇచ్చిన తరువాత కూడా గౌరవ ప్రతిపక్షనాయకుడుగా లేచి కడప, నిజామాబాద్ జిల్లాలు అని మొదలు పెట్టారు. నేను ఏమి అన్నానంటే " నేనే రిఫార్మ్స్ తెచ్చాను. రిఫార్మ్స్ తెచ్చింది నేనే అని ఎప్పుడూ చంద్రబాబునాయుడుగారు అంటుంటారని " అన్నాను. ఏపీఈఆర్‌సీ అనే ఒక స్వతంత్ర సంస్థ వుందని ఆయనకు తెలియదా? ఆ సంస్థే వాళ్ళ సిస్టమ్‌లో వున్న పద్ధతి ప్రకారమే ఏ జిల్లాకు ఎన్ని పంపు సెట్లు వున్నాయి? వాటిలో ఎన్నింట్లో లోపాలున్నాయనే దానిని బట్టి సరఫరా పొజిషన్ వుంటుందనే మాట చెప్పగానే ఆయన un-parliamentary భాషలో అడ్డంగా, నిలువుగా ఏమేమో మాట్లాడి నన్ను కించపరచారు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఇంత దిగజారి మాట్లాడడం అనేది ఆయనకే వదిలి వేస్తున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వ్యవసాయం దండగ అని ఆయనే అన్నారు. ఉచిత కరెంట్ ఇవ్వకూడదు. ఉచిత కరెంట్ ఇస్తే ఈ వ్యవస్థ కూలిపోతుంది. అభివృద్ధి ఆగిపోతుంది. ఉచిత కరెంట్ ఇవ్వడం సాధ్యం కాదన్నారు. సాధ్యం చేసి ఉచిత కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అంటే తీగల్లో కరెంట్ వుండదన్నారు. బట్టలు ఆర వేసుకోవడానికి పనికివస్తాయి కాని విద్యుత్ సరఫరాకు పనికిరావన్నారు. ఇంకా ఎన్నెన్ని మాటలు మాట్లాడారో ఆయనకే తెలియాలి. ఈ రోజు కరెంట్ షాక్ తగిలి చనిపోయారంటున్నారు. ఈ రోజు 26 లక్షల పంపు సెట్లకు మేము ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇన్ని లక్షల

పంపుసెట్లకు ఉచితంగా కరెంట్ ఇవ్వడం అనేది లేదు. గౌరవ ముఖ్యమంత్రుల సమావేశాన్ని గౌరవ ప్రధానమంత్రి గారు నిర్వహించినప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రి గారు మన ముఖ్యమంత్రి గారితో ఉచిత కరెంట్ మేము కూడా ఇస్తున్నామని అన్నారు. వాళ్ళు ఇచ్చేది 2,60,000 పంపుసెట్లకు అయితే ఈ ప్రభుత్వం ఇచ్చేది 26,00,000 ల పంపుసెట్లు. భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలోకూడా ఇన్ని లక్షల పంపుసెట్లకు ఉచిత కరెంట్ ఇవ్వడం లేదు. ఈ విధంగా ఇస్తుంటే, ఉచిత కరెంట్ ఇవ్వడం సాధ్యం కాదని చెప్పిన వ్యక్తికి రైతుల పక్షాన నిలబడి మాట్లాడేందుకు హక్కు ఎక్కడుంది? ఉచిత కరెంట్ అనే కాన్సెప్ట్ ఎందుకు వచ్చిందంటే గౌ. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షనాయకుడుగా పాదయాత్ర చేసేటప్పుడు నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి ప్రాంతంలోని రైతులు వచ్చి చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారంటే కరెంట్‌కు డబ్బులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియచేశారు. అప్పుడు ఎవ్వరైనా రైతులు డబ్బులు చెల్లించక పోతే ఆ ఏరియాలోని ట్రాన్స్‌ఫార్మర్‌కే కాకుండా ఆ ఊరికే కరెంట్ బంద్ చేసేవారు. ఊర్లకు ఊర్లే కరెంట్ లేకపోవడం వల్ల డబ్బులు కట్టిన రైతులంతా కరెంట్‌కు డబ్బులు కట్టని రైతుల ఇళ్ళ మీదకు పోయి దాడి చేసి మీరు డబ్బులు కట్టకపోవడం వల్ల అందరికి విద్యుత్ సర ఫరా లేకుండాపోయింది కాబట్టి పంటలన్నీ ఎండిపోతున్నాయి కాబట్టి నీవు డబ్బులు కట్టి తీరాలని ఒత్తిడి తీసుకువస్తే ఆ రైతులు మా దగ్గర డబ్బు లేవంటే వాళ్ళ భార్యల దగ్గరున్న పుస్తెలను అమ్మి అయినా కట్టండని ఒత్తిడి తీసుకువచ్చేవారు. అలాంటి పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, అప్పుడు ఈ ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత కరెంట్ ఇస్తామన్నారు. ఈ రోజు ఆ మాటను నిలబెట్టుకున్న ఘనత ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రిగారికి వుందని తమరి ద్వారా సభకు తెలియచేస్తున్నాను. వాళ్ళ ప్రభుత్వ హయాంలో 22 లక్షల పంపు సెట్లు వుంటే ఈ రోజు రాష్ట్రంలో సుమారు 27 లక్షల పంపుసెట్లున్నాయి. ఇప్పుడు వర్షాలు బాగా పడుతున్నాయి. గ్రౌండ్ వాటర్ బాగా పెరిగింది కాబట్టి రాత్రికి రాత్రే బోరు వేసుకొని మరుసటి రోజు ఉదయానికే తయారుచేసుకొని కరెంట్‌ను వాడుకుంటూ జై రాజశేఖర్ రెడ్డి, జై కాంగ్రెస్ పార్టీ అంటున్నారు. కొత్తగా బోర్లు వేసుకునే వాళ్ళకు విద్యుత్ సరఫరా నిలిపివేద్దామంటే ముఖ్యమంత్రిగారు నో, నో అంటున్నారు. రైతులు 9 సంవత్సరాలు కరువు తరువాత ఇప్పుడిప్పుడే వర్షాలు చూస్తున్నారు. ఇప్పుడిప్పుడే వాళ్ళకు పంటలు బాగా పండుతున్నాయి కాబట్టి వాళ్ళను ఏమీ ముట్టుకోవద్దు డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు.

ఉ.10.20

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న హయాంలో రు.1900 కోట్ల రూపాయలు సబ్సిడీ ఉంటే ఈ సంవత్సరం రు.6800 కోట్ల రూపాయల సబ్సిడీకొరకు కరెంటు కొనుగోలు చేసిన ఘనత మా ప్రభుత్వానిది. రైతులకు ఒక్క అడుగు భూమి కూడా ఎండకూడదు, ఎంత ఎక్కువైనా సరే కరెంటును కొనుగోలు చెయ్యండని గౌరవ ముఖ్యమంత్రిగారు మాకింత బాధ్యత పెడుతుంటే ప్రతిపక్షం వారు చాలా వేగ్‌గా పంట ఎండిపోయిందని మాట్లాడుతున్నారు. ఎక్కడ ఎండిపోయిందో చూపించమనండి. ఏ ప్రాంతానికైనా సరే, ఎవరి నియోజకవర్గమైనా సరే, నేను వస్తాను. ఈ ప్రభుత్వాన్ని బదనామ్ చెయ్యాలని చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు బిల్లు కట్టకుంటే జైలు శిక్ష వేశారు. ఇవాళ మేము మా యొక్క నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఏ ఒక్క రైతు మీద ఒక్క కేసు పెట్టలేదు. అటువంటి ఘనత మాది. అధ్యక్షా, పోయిన ఇదే సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో విజిలెన్స్ అధికారులు కొందరు రైతులను ఇబ్బంది పెడితే గౌరవ ముఖ్యమంత్రి గారు విశాఖపట్టణం నుండి నాకు టెలిఫోన్ చేశారు. తరువాత, రైతులను కించపరచిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేసిన ఘనత మా ప్రభుత్వానిది. కాబట్టి చంద్రబాబు నాయుడుగారికి ఇటువంటి మాటలు మాట్లాడే

నైతిక హక్కు లేదు. మళ్లీ కూడా చెబుతున్నాను రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా మాకు రాసి పంపించండి, దానిని మేము అధికారులకు పంపిస్తాము, ఎక్కడికంటే అక్కడకు నేను స్వయంగా వస్తానని మరీ మరీ చెబుతున్నాను. ఎంత డబ్బు ఖర్చయినా సరే రైతులను ఆదుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. నాఫ్తా ఆధారిత విద్యుత్ ప్లాంటును తీసుకురావడం చంద్రబాబునాయుడుగారి పుణ్యమే. బొగ్గు ఆధారిత లేదా, గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తికి సంబంధించి ఒప్పందం చేసుకుని ఉంటే ఈ రోజు ఇటువంటి పరిస్థితి రాకపోయి ఉండేది. దాదాపు రు.6000 కోట్ల రూపాయల కరెంటు కొనే పరిస్థితి మనకు లేకపోయి ఉండేది. ఆయన చేసిన పాపం మేము మోయవలసి వస్తోంది. ఆయన ప్రైవేటీకరణ అని మొత్తం ప్రైవేటుకు అమ్మేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టం. రాష్ట్రంలో ఎన్ని ప్రాజెక్టులు తెచ్చామో అందరికీ తెలుసు. జెన్‌కో ద్వారా మరియు ప్రభుత్వ కంపెనీల ద్వారా 1500 మెగావాట్ల విద్యుదుత్పత్తిని అదనంగా చెయ్యబోతున్నామని మనవిచేస్తూ ఈ ప్రభుత్వం ఖచ్చితంగా వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 7 గంటల పాటు విద్యుత్తునిస్తామని తమ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మొత్తం మీద ఈ రోజు అసెంబ్లీ సమావేశం యొక్క మొదటి రెండు గంటల సమయంలో కేవలం ఒక్క పాయింట్‌ను స్ట్రెస్ చేసి చూపించడానికి ప్రతిపక్షం ప్రయత్నం చేసింది. అదేమంటే – ఈ నాలుగున్నర సంవత్సరాల కాంగ్రెస్ వ్యవసాయదారులను ఇబ్బందిపెట్టే పరిపాలన. అంతకు ముందు చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో వ్యవసాయ రంగం చాలా సుభిక్షంగా ఉంది. ఈయన గారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో రైతాంగం చాలా సంతోషంగా ఉన్నారు, మేమధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రైతులకు కరెంటు ఇవ్వడంలేదు, ప్రాజెక్టులలో నీళ్లు లేవు, ప్రతి సంవత్సరం కరువు వచ్చినా పట్టించుకోవడం లేదు, మేమందరం రైతులకు వ్యతిరేకం అని ఎత్తి చూపించడానికి ప్రయత్నం చేశారు. సుదీర్ఘమైన తొమ్మిది సంవత్సరాలలో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తొమ్మిదేళ్లలో ఏడు సంవత్సరాల పాటు వరుసగా కరువు పరిస్థితి నెలకొంది. బహుశః 2000 –01 అనుకుంటా నాకు సరిగ్గా గుర్తులేదు గానీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి కేవలం 108 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గింది. అంత తీవ్రమైన కరువులో రైతు ఉన్నాడు. ఈయన చెప్పినట్లు పనులు చేసే వాజపేయి గారి ప్రభుత్వం కేంద్రంలో ఉన్నారు, అక్కడున్న ఎన్‌డిఏ ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడుగారు ఆల్‌మోస్ట్ ఆరాధ్యదైవం వంటి వారు. ఈయన యొక్క దయాదాక్షిణ్యాలపైన వారు ఆధారపడి బ్రతుకుతున్నారు. అటువంటి పరిస్థితులలో కూడా రైతులకు వారికి సంబంధించిన రుణాలను మాఫీ చెయ్యండని అడగాలన్న ఆలోచన కూడా వారికి రాలేదు. ఇవాళ మా ప్రభుత్వం ఆరోజు కంటే ఈ రోజు రైతు పరిస్థితి ఎంతో మెరుగైనప్పటికినీ, రైతులకు సంబంధించిన గిట్టుబాటు ధరలు గాని, పంట రుణాలపై వడ్డీ తగ్గించడమైతేనేమి, ఇవన్నీ చేసి కూడా రైతులకు మరింత మేలు చెయ్యాలని ఈ సంవత్సరంలోనే 63 లక్షల మంది రైతులకు సంబంధించిన రు.11,350 కోట్ల రూపాయల బకాయి పడ్డ రుణాలను మాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానిది.

(అధికార పక్ష సభ్యులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు. )

మరో 33లక్షల మంది రైతులు బకాయిలు కట్టారు. వాళ్ల దగ్గర సొమ్ములు ఉండి కట్టలేదు అక్కడో, ఇక్కడో అప్పులు చేసి బకాయిలు కట్టారు కాబట్టి, వాళ్లకు కూడా ఎంతో కొంత మేలు చెయ్యాలనే ఉద్దేశ్యంతో రైతు ప్రోత్సాహకాలకు గాను ఒక్కొక్కరికీ రు.5000లు ఇచ్చినటువంటి పరిస్థితి భారతదేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ లేదు.

(అధికార పక్ష సభ్యులు  హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు. )

ప్రతి విషయంలోనూ రైతులను అన్నింటిలోనూ ఆదుకున్నాము ఒక్కటి కాదు రెండు కాదు రైతులకు సంబంధించిన ప్రతి ఇబ్బందిని మేము గమనించి ఆదుకున్నాము. చంద్రబాబునాయుడు గారు అధికారంలో ఉన్న 9 సంవత్సరాల పాలనలో రైతులకు సంబంధించిన కనీస మద్దతు ధరలు ఏవిధంగా పెరిగాయో ఆలోచించండి. వారి పాలనలో వరి ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతుధర క్వింటాలుకు రు.500 నుండి రు.580లకు అంటే తొమ్మిది సంవత్సరాలలో రు.80లు పెరిగింది. అధ్యక్షా మేము వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో ఎంత పెరిగింతో ఒక్కసారి చెబుతాను. రు. 580ల నుండి రు.930 లకు పెరిగింది. అంటే రు.350లు పెరిగిందన్నమాట. ఇవాళ రైతు ఎంతో సంతోషంగా ఉన్నాడు. చిత్తశుద్ధితో మా ప్రభుత్వం పని చేస్తోంది కాబట్టే ప్రతి సంవత్సరం వర్షాలు సక్రమంగా పడుతున్నాయి. గడచిన 30, 40 సంవత్సరాలలో 5 సంవత్సరాలుగా వరుసగా వర్షాలు పడిన సందర్భం ఇంతకుముందు చూడలేదని ఆ మధ్య ఎవరో పెద్దాయన చెప్పాడు. ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవాలని భగవంతుడు కూడా కరుణించి వర్షాలు కురిపిస్తున్నాడు. ఫెర్టిలైజర్లు సరఫరా చెయ్యలేదు అని అంటున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు కేవలం రు.30,000కోట్ల రూపాయల ఫెర్టిలైజర్ సబ్సిడీ ఉండేది. గత సంవత్సరం వరకు కూడా అలాగే ఉంది.ఈ ఒక్క సంవత్సరంలోనే లక్షా ముప్పైవేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వచ్చినా కూడా కేంద్ర ప్రభుత్వం భయపడలేదు.

ఉ.10.30

ఎంత కావాలంటే అంత కూడా ఇప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది రైతుకు సంబంధించిన ప్రభుత్వం, రైతు పక్షపాతి ప్రభుత్వం కాబట్టి జరుగుతున్నాయి. ఇన్ని మేళ్లు చేశాము కాబట్టే 2003 వరకు ఈ రాష్ట్రంలో కేవలం 136 లక్షల టన్నులు ఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి ఇవాళ 200 లక్షల టన్నులు అంటే 2 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పతి జరిగింది. There is a proverb 'Proof of putting is in eating.' వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు పరిస్థితి ఏమిటి? ఈ 4 సంవత్సరాల పరిస్థితి ఏమిటి అనేది ఆహారధాన్యాల ఉత్పత్తిని బట్టే అర్థం అవుతుంది. ఉత్పత్తులు ఒక వైపు పెరిగాయి, మరోవైపు ధరలు పెరిగాయి. ఆఖరికి పంట రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లు తగ్గాయి, బకాయిలు మాఫీ అయ్యాయి, ఏమి చేయలేదు. కరెంటు అనే విషయానికి వస్తే వాళ్లు అధికారంలో ఉన్న 2003-04 చివరి సంవత్సరంలో కూడా ఆ రోజు ఇప్పుడు కంటే చాలా తక్కువ వర్షాలు పడుతున్నా తీవ్రమైన కరువు వచ్చినా కరెంటు ఎంత వీలుంటే అంతా వాడుకొనే పరిస్థితులలో రైతులు ఉన్నారు. ఆ రోజు కూడా వాళ్లు వ్యవసాయానికి సంబంధించిన కరెంటు ఇచ్చింది కేవలం 12 బిలియన్ల యూనిట్లు , పోయిన సంవత్సరం 16 బిలియన్ల యూనిట్లు ఇచ్చాము. వర్షాలు బాగా పడ్డా ప్రతిరోజు మోటార్లు వేసుకోవలసిన అవసరం లేకపోయినా అన్ని విధాలుగా రైతులను ఆదుకున్న ప్రభుత్వం మా ప్రభుత్వం, ఒకటి దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. ఆయనగారు ఏవో లెక్కలు చూపించి కడప జిల్లాకు ఎక్కువ కరెంటు ఇచ్చారు, చిత్తూరు జిల్లాకు తక్కువ కరెంటు ఇచ్చారు అన్నారు. చంద్రబాబునాయుడుగారికి చిత్తూరు జిల్లా అంటే ఎంత ప్రేమ అనేది మాకు ఇంకొకరు చెప్పవలసిన పనిలేదు. ఈయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చిత్తూరు జిల్లాను అసలు ఎప్పుడు పట్టించుకోలేదు ఆఖరికి తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఇళ్లు కట్టే కార్యక్రమం మేము అధికారంలోకి వచ్చిన తరువాత కట్టాము. అసలు ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇవ్వాలనే ఆలోచన నేను చిత్తూరు జిల్లాలో పర్యటన సందర్భంగా కుప్పంలో ఉన్నప్పుడు అక్కడి రైతులు అడిగితేనే ఆ రోజు మొట్టమొదటగా ఒప్పుకున్నాము.

ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే రైతుల కరెంటు బిల్లులకు సంబంధించిన 19 కోట్ల రూపాయలు మేము అధికారంలోకి వచ్చిన మొట్టమొదట రోజునే రద్దు చేశాము. మేము అధికారంలోకి వచ్చినప్పుడు 70,80 వేల మంది రైతుల మీద కేసులు ఉన్నాయి అనుకుంటా ఆ కేసులు మొత్తం ఎత్తి వేయడం జరిగింది. ఆయన కడప జిల్లాకు, నిజామాబాదు జిల్లాకు ఎక్కువ కరెంటు ఇస్తున్నారు, చిత్తూరు జిల్లాకు తక్కువ ఇచ్చారని చెప్పి అంటున్నారు. కరెంటు ఎక్కడ అవసరం అనేది కోటా - quota will be decided by Electricity Regulatory Commission, కాని ఆ కోటా ఎంత అవసరమో, ఎంత లేదో అనేది ఒక వేళ వర్షం వచ్చింది అనుకోండి రైతు కరెంటు వాడడు. కోటా ఇచ్చాము కాబట్టి అవసరం వున్నా లేకపోయినా మోటారు స్విచ్ ఆన్ చేసుకుంటామా, ఒకటి దయచేసి గమనించండి. మేము ఎన్నో రకాలైన ఇబ్బందులు పడ్డాము. కాని 4 1/2 సంవత్సరాలలో 26, 27 లక్షల మంది రైతులకు సంబంధించిన పంపు సెట్లకు ఒక్క అర ఎకరం పైరు ఎండి పోకుండా కరెంటు సరఫరా చేసిన ఘనత మాది అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ఈ 4 1/2 సంవత్సరాలలో ఎక్కడైనా ఏ రైతు అయినా నాకు అర ఎకరం పొలం ఎండి పోయింది అని చెప్పి ఎప్పుడైనా చెప్పారా? ఈయన అంటాడు పాములు కుట్టి రైతులు చచ్చిపోతున్నారని చెప్పి. ఆయన అధికారంలో వున్నప్పుడు రాత్రులు కరెంటు ఇవ్వలేదా? రైతులు పొలాల్లోకి కరెంటు కోసం రాత్రులు పోవడం అనేది ఇవాళ జరగడంలేదు. నేను చిన్నప్పుడు మొట్టమొదట కరెంటు వచ్చిన రోజుల నుంచి చూస్తూనే వున్నా గడచిన 40,45,50 సంవత్సరాల నుంచి నేను చూస్తున్నాను. రాత్రులు రైతులు మోటార్లతో నీరు తోడుకోవడం కొత్తగా జరుగుతుందా ఏమిటి? టార్చిలైట్లు వేసుకొని పోతాము, రైతు అన్నవాడు కష్టపడతాడు పాపం ,టార్చిలైట్లు వున్న ఇంకొటి వున్నా ఎక్కడో రాత్రిపూటలో, అర్ధరాత్రో, అపరాత్రో పురుగు కుట్టడానికి అవకాశాలు కూడా వుంటాయి, కాదనడంలేదు. నేను అంటున్నాను ఏమంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత రాత్రులు కరెంటు ఇస్తున్నాము, ఆయన అధికారంలో వున్నప్పుడు రాత్రులు కరెంటు ఇవ్వలేదు అనే పద్ధతిలో మాట్లాడుతున్నాడు. ఈ రాత్రులు వ్యవసాయానికి కరెంటు ఇవ్వడము అనేది ఎప్పటి నుంచో వస్తూనే వున్నది. ఎప్పటి నుంచో ఇస్తునే వున్నారు. ఆయన అధికారంలో వున్న 9 సంవత్సరాలలో కూడా వ్యవసాయానికి సంబంధించి రాత్రి పూట కరెంటు ఇచ్చారు. ఒకటే తేడా ఆయన డబ్బులు తీసుకొని కరెంటు ఇచ్చాడు, మేము డబ్బులు లేకుండా కరెంటు ఇచ్చాము. మరో చాలా ముఖ్యమైన విషయం ఏమంటే ఎప్పుడు వీలుంటే అప్పుడు అల్లా అంతకుముందు ఆయన అధికారంలో వున్నప్పుడు 9 గంటలు కరెంటు ఇచ్చాడు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 7 గంటలకు తగ్గించామని చెప్పి అసత్యాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అలవాటుగా తయారు అయిపోయింది. ఈయనకు సత్యదూరాలు అలవాటుగా మాట్లాడడం మామూలు అయిపోయింది. ఇంతకు ముందు కూడా ఇదే హౌస్‌లో చెప్పాము 2003 సంవత్సరం జనవరి నెల నుంచి 7 గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారు అనే విషయాన్ని కాదని అనడానికి ధైర్యం చేస్తారా అని చెప్పి అంటున్నాను. ఎటువంటి కమీషన్‌కు అయినా ఎంక్వైరీకైనా సిద్ధంగా ఈ ప్రభుత్వం వున్నది. 2003 సవంత్సరంలో ముఖ్యమంత్రిగా ఎవరు వున్నారు? 2004 సంవత్సరం మే నెల వరకు అధికారంలో ఎవరు వున్నారు? ఆయన అధికారంలో వున్న చివరి సంవత్సరం అంతా కూడా 7 గంటలే క రెంటు ఇచ్చింది. ఆయన అయితే మేము ఏదో అధికారంలోకి వచ్చిన తరువాత అంతకుముందు ఆయన 9 గంటలు కరెంటు ఇస్తే మేము 7 గంటలకు తగ్గించామని బుకాయించే ప్రయత్నాలు చేస్తున్నాడే ఇది ఏమాత్రం క్షమించ రానిది. కేవలం మోసాలు చేసుకొని బ్రతకాలనే ప్రయత్నం తప్ప మరొకటి కానేకాదు. ఎంత అన్యాయంగా మాట్లాడుతారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి ఒక మైనారిటి మంత్రిని ఇప్పుడు మీ అందరి కళ్లముందు ఎంత అన్యాయంగా మాట్లాడాడు. షబ్బీరుకు ఉన్న పేషన్స్ కాని ఓపిక కాని నిజంగా మెచ్చుకోవాలి. ఒక పెద్ద మనిషి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న మనిషి అంత అన్యాయంగా ఒక మైనారిటి సోదరడిని , కొలీగును, నీకు అసలు ఏమి తెలియదు అన్నట్లుగా, నీకు

చదవురాదు అన్నట్లుగా, నీవు పనికిరావు అన్నట్లుగా ఇంత చండాలంగా అసెంబ్లీలో మాట్లాడిన మనిషిని నేను ఎక్కడ చూడలేదు. కాని ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడు మేము అర్థం చేసుకోగల్గుతాము. ఆయన 4 1/2 సంవత్సరాల క్రితం వరకు అనుకున్నాడు తాను ఈ రాష్ట్రానికి 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిని అని చెప్పి అనుకున్నాడు. 2020, 420, whatever it is. ఏదో అనుకున్నాడు వీలు కాలేదు. ఆయన ఓడిపోయిన దానికి కూడా ఎవరు కారణం అంటే ఈ రోజు వరకు కూడా ప్రజలే కారణం అంటాడు. ఆయన ఓడిపోవడానికి ఆ రోజు ఆయన అధికారంలో వుండి ప్రభుత్వం చేసిన తప్పులు కాదు అట. ప్రజలు తప్పు చేశారు అనుకుంటాడు. ఈ 4 1/2సంవత్సరాలలో రోజు ఎక్కడ పడితే అక్కడ అసలు మేము ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టినా కూడా లంచాలు కోసం, అవినీతి కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టడం చేస్తున్నామని చెప్పి రోజు మాట్లాడి, మాట్లాడి చాలా కష్ట పడ్డాడు. తీరా 4 1/2సంవత్సరాల తరువాత ఎక్కడ చూసినా ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రజలు ముందు కనపడుతావుంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల బాగా ప్రభావితం అవుతావుంటే అధ్యక్షా, నిజంగా మనవిచేస్తున్నాను.

ఉ.10:40

నేను గడిచిన 30 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాలలో వున్నా, అంతకు ముందు స్టూడెంట్‌గా వున్నప్పుడు కూడా అంతో ఇంతో రాజకీయాలు తెలుసు. 1971వ సంవత్సరంలో అనుకుంటా ఆ రోజు జరిగినటువంటి ఎన్నికలలో నేను స్టూడెంట్‌గా వున్నా, ఇందిరా గాంధీ గారున్నప్పుడు ఎన్నికలలో ఆ రోజు చూశాను, అంతా పాజిటివ్ ఓటు. అంతకంటే ఎక్కువ పాజిటివ్ ఓటు వుంది, ఈ రోజు ప్రభుత్వం పైన. దీనికి కారణం ఏమిటంటే ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకున్నాం. వాడిన ఒక మాట పొల్లు పోలేదు. ప్రతి విషయంలోనూ ఎవరికి ఏ వర్గానికి, ఎక్కడెక్కడ ఏ రంగానికి చెయగలుగుతామనుకొని, టార్చిలైట్లు పెట్టి, భూతాద్దాలు పెట్టి వెతికి వెతికి మేము చేశాం. కాబట్టి ఇంత మంచి అభిప్రాయం ఈ రోజు ప్రభుత్వం పైన వుంది. మా ప్రభుత్వం పైన మంచి అభిప్రాయాలు పెరిగే కొద్దీ, ఆయన కూడా సర్వేలు చేయించుకుంటున్నారు. పాపం, సర్వేలలో అన్యాయంగా రిపోర్టు వచ్చేసరికి దిక్కుతోచడం లేదు, చంద్రబాబు నాయుడు గారికి ఫ్రస్ట్రేషన్ వస్తు వుంది. ఎవరిని పడితే వారిని కోపగించుకుంటున్నాడు. అట్లా కోపగించుకోవడం తప్పు అధ్యక్షా, ఒక మైనారిటీ సోదరుని పట్టుకొని ఇంత అన్యాయమైన మాటలు మాట్లడడం తప్పు. షబ్బీర్ తెలుగు నా మాదిరిగా మాట్లాడలేడు. మీ మాదిరిగా మాట్లాడ లేడు. తెలుగు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాడు కదా, అందుకు సంతోష పడవద్దా. నీకు తెలుగు మాట్లాడడానికే రాదు. నీవు పనికి మాలిన వాడివి అనే పద్ధతిలో మాట్లాడడం, ఇది ఏమి పద్ధతి అధ్యక్షా? నీకు చదువే రాదు అనడం తప్పు అధ్యక్షా, ఈ వేళ ఎన్నికలు వస్తున్నాయి.

(సభలోకి తెలుగు దేశం పార్టీ సభ్యులు ప్రవేశించి, తమ తమ స్థానాల వద్ద కూర్చొన్నారు.)

డా. నాగం జనార్ధన్ రెడ్డిః ముఖ్యమంత్రి గారు గంటలు గంటలు ఏమి మాట్లాడతాడు. ఇదేమైనా గాంధీ భవనా? సీయల్పీ భవనమా? ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి '' ఇది ఏమీ రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం'' అనే నినాదాలు చేసారు.)

డా. వై.ఎస్. రాజ శేఖర రెడ్డిః అధ్యక్షా, I am really happy. I have brought them back. బయటకి పోయిన వాళ్లు నేను చెప్పే మాటలు టీవీలలో కాకుండా, నేరుగా వినాలని మళ్లీ హౌస్‌లోకి వచ్చారు. I am glad about it. చాలా సంతోషం అధ్యక్షా, they have come back. తీరా ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి ఆయన గారి పరిస్థితి చాలా భయకరంగా వుందనే ఉద్దేశంతో ఇష్టం వచ్చినటువంటి ప్రామిసులు చేస్తున్నాడు. ఎవరూ ఏది అడిగినా చేస్తానని అంటున్నారు.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

డా. వై.ఎస్. రాజ శేఖర రెడ్డిః అధ్యక్షా, ఆయన అధికారంలో వున్నప్పుడు రాత్రి పూట, పగటి పూట రెండు విడతలుగా 7 గంటల కరెంటు ఇచ్చినటువంటి పెద్ద మనిషి, ఈ వేళ ఎన్నికలు దగ్గరికి వచ్చేసరికి నేను 12 గంటల కరెంటు ఇస్తానని అంటున్నారు, పగటి పూట కూడా ఇస్తానని అంటాడు. పగటి పూట ఇస్తాడంటా, 12 గంటల కరెంటు ఇస్తాడంటా, పగటి పూట ఇస్తాడంటా అది ఉచితంగా ఇస్తాడంటా. అధ్యక్షా, గుర్తుకు తెచ్చుకోమని కోరుతున్నాను. ఆయన అధికారంలో వున్నప్పుడు, నేను ప్రతిపక్షంలో వున్నప్పుడు మేము ఉచితంగా కరెంటు ఇస్తామంటే, ఏమన్నాడంటే ఆ పెద్ద మనిషి ఉచితంగా కరెంట్ ఇస్తే కరెంట్ తీగలలో కరెంటు వుండదు. కేవలం బట్టలు ఆరవేసుకోవడానికే పనికి వస్తాయని వారు అనలేదా? అనలేదా? ఆ రోజు కరెంట్ తీగలలో కరెంటు వుండదని చెప్పిన పెద్ద మనిషి, ఈ వేళ నాలుగున్నర సంవత్సరాలుగా ఎంత కష్టమైనా, ఎంత నష్టమైనా లెక్క పెట్టకుండా, అధ్యక్షా, ఒకొక్క యూనిట్ కరెంట్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడ దొరికితే అక్కడ కొంటున్నాము. రూ. 10, రూ. 12, రూ. 14 అయిన కూడా వదలి పెట్టడం లేదు. మా రైతుకు సంబంధించిన అర ఎకర పొలం కూడా ఎండిపోకూడదని ఎంత ఖర్చు అయిన పెడుతున్నాము. ఇంతకు ముందే చెప్పారు, మా షబ్బీర్ ఈ సంవత్సరం 6, 500 కోట్ల రూపాయలు కేవలం కరెంటు కొనడానికే వాడుతున్నారు. రూపాయి కాదు, రెండు రూపాయలు కాదు. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి అన్ని ఫ్రీ అంటే, మా కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు పేరు మార్చి ఆల్ ఫ్రీ బాబు అని చెప్పి చేయాలని, అధ్యక్షా, మీరు ఆల్ ఫ్రీ అని అనండి. ఇంకొకటి అనండి. ఎవరూ ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ''ఇది ఏమీ రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం'' అనే నినాదాలు చేసారు.)

న్యాయంగా చెప్పు జనార్ధన్, నీవు న్యాయంగా చెప్పు. 1994వ సంవత్సరములో ఈ రాష్ట్రంలో ఆ రోజు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాదు అని, తెలుగు దేశం పార్టీని తీసుకొని రావడానికి ప్రధానమైన కారణం ఆ రోజు రామా రావు గారు వాగ్దానం చేసిన 50 రూపాయల హార్స్ పవర్ కరెంట్, రెండు రూపాయలకు కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం అవునా కాదా చెప్పు. జవాబులు చెప్పే సత్తా లేదు మీకు. జవాబులు చెప్పలేరు మీరు. జవాబులు చెప్పలేక ఈ స్లోగన్స్ ఇస్తున్నారు మీరు. వాస్తవాలను వినడానికి ధైర్యం కూడా వుండాలి జనార్ధన్, వాస్తవాలను వినడానికి ధైర్యం వుండాలి. మీకు ఎక్కడ వుంది ధైర్యం? మీరు దేనికి పనికి వస్తారు? 1994వ సంవత్సరములో ఈ మూడు ప్రధానమైన వాగ్దానాల పైన ఆ రోజు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిందా? లేదా? అధికారములోకి వచ్చిన 9 మాసాలలోనే సొంత మామను వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబు నాయుడిది అవునా? కాదా? మామను వెన్నుపోటు పొడిస్తే మాకు సంబంధం లేదని అనుకున్నాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ''ఇది ఏమీ రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం'' అనే నినాదాలు చేసారు.)

అధ్యక్షా, 8 కోట్ల ఆంధ్రులను కూడా వెన్నుపోటు పొడిచావే, 50 రూపాయల హార్స్ పవర్ కరెంటును రూ. 350, రూ. 450 చేశావే, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పూర్తిగా గండికొట్టావే, అంతేకాదు, రెండు రూపాయల కిలో బియ్యాన్ని రూ. 3.25 పైసలు చేశావు. రూ. 3.50 పైసలు చేశావు. రూ. 5.25 పైసలు చేశావు. నీవు కాదా? ఆ రోజు ఏమో రెండు రూపాయల కిలో బియ్యాన్ని రూ. 5.25 పైసలు చేసి, మళ్లీ ఈ రోజు ఎన్నికలు వచ్చేసరికే రూ. 5.25 పైసలు వద్దు. రెండు రూపాయల కిలో బియ్యం వద్దు. ఉచితంగా ఇచ్చి వేస్తాం, ఉచితంగా ఇచ్చి వేస్తాం అని మీరు మాట్లాడుతుంటే, జనం నవ్వి పోతున్నారు. మీ ముఖాలు చూసి నవ్వి పోతున్నారు. మీరు అధికారంలో వున్నప్పుడేమో రెండు రూపాయల కిలో బియ్యాన్ని రూ. 5.25 పైసలు చేసిన వారు, ఈ వేళ ఎన్నికలు వచ్చాయి కాబట్టి, రెండు రూపాయలు అవసరం లేదు కాబట్టి, ఉచితంగా ఇస్తామని మాటలు చెబుతారా? ఎవరూ అండి ఇట్లా మాటలు నమ్మేది? చిత్తశుద్ధి మీకు వుంటే, ఆ రోజు ప్రజలు ఎంత అన్యాయానికి గురి అయ్యారో, ఎంత ఇబ్బంది పడ్డారో ప్రజలకు తెలుసు.

శ్రీ కడియం శ్రీహరిః ఇది ఏమి సార్, ఇది శాసన సభ సార్.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

DR. Y.S. RAJASEKHAR REDDY: The House is in a state of confusion. Plese bring the House in order.
ఉ . 10 . 50

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా అల్లరి జరుగుతుంటే హౌస్ కన్ఫ్యూజన్ కావడానికి అవకాశం ఉంది . మీరంతా మాట్లాడారు . The right to reply is an established practice. దాని ప్రకారంగా మాట్లాడారు తప్పు సిఎం గారు పూర్తిచేసిన తరువాత then we can take up the next agenda. Please sit down.

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

మీరు నిరసన తెలిపి వాకౌట్ చేశారు . The Hon'ble Chief Minister is responding to it. మీరు కూర్చోండి . మీరు మళ్లీ వచ్చారు . ఈ ఇస్యూ క్లోజ్ అవుతుంది . లేకపోతే ఇట్లాగే కంటిన్యూ అవుతుంది . దయచేసి కూర్చోండి . మీరు నిరసన తెలిపి వాకౌట్ చేశారు . The Government has got a right to reply. Reply is yet to be over now. Then we can take up the next item. Please be patient. మీకు రెండు గంటల ముందే చెప్పాను . వినకపోతే ఇటువంటి పరిస్థితి వస్తుంది . దయచేసి కూర్చోండి . Kindly cooperate.

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడి "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం'' అని నినాదాలు చేయసాగారు )

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఏమి రాజ్యమో ప్రజలకు పోయి చెప్పు . మీటింగులు పెట్టి చెప్పు . ఆ రోజు ఉన్నది ఎటువంటి రాజ్యమో, ఈ రోజు ఉన్నది ఎటువంటి రాజ్యమో ప్రజలకు పోయి చెప్పు . రేపు ఎలక్షన్లు వస్తాయి కదా, ఎలక్షన్లు పెద్ద దూరం లేవు .

మిస్టర్ స్పీకర్ : ఒక రెండు నిముషాలు ఓపిక పట్టండి ఐపోతుంది .

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : సార్, పాయింటాఫ్ ఆర్డర్ .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : క్వశ్చనవర్‌లో పాయింటాఫ్ ఆర్డర్ ఎట్లా ఉంటుంది ?

శ్రీ కడియం శ్రీహరి : క్వశ్చనవర్‌లో పాయింటాఫ్ ఆర్డర్ ఉండదు . గంటల కొద్దీ క్వశ్చనవర్‌లో మాట్లాడవచ్చా ?

MR.SPEAKER: What is this? The matter will end now. We can go on to the next item in the agenda. Please sit down. We will take up the next agenda. Please take your seat. మీరు రెండు నిముషాలు ఓపిక పడితే ఐపోతుంది . సిఎం గారిది ఐపోగానే, జనార్ధన రెడ్డిగారూ, the matter will be closed and we will take up the next item listed in the agenda. రెండున్నర గంటలు ఒక ప్రశ్న అయింది . అందరూ మాట్లాడారు . నిరసన తెలిపి వాకౌట్ చేశారు . వాకౌట్ చేసిన తరువాత, the Government has got the right to reply. రిప్లయి ఐపోయిన తరువాత ఇంకొక ఐటంకు పోదాము .

(INTERRUPTIONS)

There is no confusion. The matter is very clear. After you staged a walk out, the Government as a convention has got a right to reply to the allegations levelled. That is why the Minister as also the Chief Minister is replying. Please sit down.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి : గవర్నరు స్పీచ్ మీద రిప్లయ చెబుతున్నారా లేక బడ్జెట్ మీద రిప్లయి చెబుతున్నారా ?

మిస్టర్ స్పీకర్ : ఒక్కనిముషం వినండి . My appeal is to see the whole proceedings. ఏదీ రహస్యంగా నడవడంలేదు . These are all open proceedings. కావాలంటే after you go back, you watch the entire proceedings. You are in a fit of emotion now . You are not in a position to understand. When you go back home, మీరు ప్రొసీడింగ్స్ అంతా చూడండి . Then you come back and tell me where we have gone wrong. I will appreciate that. But this is not the way. ఈ పట్టింపులతో ఏమిచేస్తారు ? We will take up the next item once the Chief Minister's reply is over. Please sit down now. You will not succeed in anything now. ఆ విధంగా ఉండాలి . ప్రతి ఒక్కటి కూడా మేము చెప్పిందే నడవాలనేవిధంగా ఉండద్దు . ఎవరూ మాట్లాడినా కుదరదు . మీరు మాట్లాడారు, వారు మాట్లాడుతున్నారు . We will go on to the next item. Then you will be given an opportunity. This is not good. ఎవరి పట్టింపు వారికి ఉంటే ఎట్లా నడుస్తుంది ?

డా . ఎన్ . జనార్ధన రెడ్డి ః అన్నింటికీ ఆవుకథ చెబితే ఎట్లా సార్ ?

MR.SPEAKER: We have adopted a little bit of flexibility. Kindly bear with me. If you want something more, you have opportunities. You can avail the same. But not like this. Let us not be so stubborn in our approach. Have a sense of flexibility. The House will be in order. Or else, the ultimate losers would be the people. Let us not allow that. Kindly bear with me.

(INTERRUPTIONS CONTINUED)

This is an open House. You have expressed your view. The Government is expressing its opinion. Kindly bear with me. Please sit down. We will close the matter. We will close this issue. The matter is almost over. సిఎం గారు మాట్లాడుతారు . After that, we will take up the next agenda.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, మొత్తం ఈ సమస్యకు కారణం ఏమిటి ?

(INTERRUPTIONS FROM SRI N.DIWAKAR RAO)

MR.SPEAKER: Yes Diwakar Rao Garu, please sit down. దివాకర రావుగారూ, ప్లీజ్, బాబ్లీ కూడా తీసుకుందాము.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY)

I am appealing from the Chair. The matter will be over now. Please be seated. Lot of issues are there. You have to discuss on Babli Project. Please be seated. ఇట్లా అయితే ఎట్లా? బాబ్లీ ఏమోగానీ, నామీద బొబ్బిలియుద్ధంలాగా వస్తున్నారు . Please sit down.

డా . ఎన్ . జనార్ధన రెడ్డి ః సార్, ఆవుకథ వినడానికి మేము సిద్ధంగా లేము . మైక్ ఇవ్వండి సార్ .

MR.SPEAKER: We will take up the matter. I am requesting you. You have regitered your protest and staged a walk out. There are established conventions. You have walked out. వాకౌట్ అయిన తరువాత ఎవరు ఏమి మాట్లాడగలుగుతారు అనేది ఛైర్‌నుండి స్పష్టమైన రూలింగ్స్ ఉన్నాయి . Kindly understand. I am trying to bring the House into order. But if you are so persistent and insisting on disrupting the House, then it is not right. Please sit down. ఇప్పటివరకు ఐపోతుంది . You are a Senior Member. Kindly cooperate. We will take up Babli project.

డా . ఎన్ జనార్ధన రెడ్డి ః ఆవు కథ వద్దు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, బాబ్లీపైన తప్పకుండా సమాధానం చెబుతాము . ఏ విషయంలోనయినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము . డిస్కషన్ కానివ్వండి తప్పకుండా చెబుతాము . ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎప్పుడైనా సమాధానం చెప్పడానికి భయపడ్డామా ? ఎట్లా కనపడుతున్నాము జనార్ధన్ ?

(INTERRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY CONTINUED)

MR.SPEAKER: Mr.Janardhan Reddy, this is not the way. Please be seated now. I request the Senior Members to advise him. Enough is enough.

(AT THAT STAGE, MEMBERS FROM TDP RUSHED TO THE PODIUM AND STARTED ARUGING WITH THE CHAIR)

The issue is not closed. Please go back to your seats.

ఉ.11.00

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అందరూ మీ మీ సీట్లలోకి వెళ్లండి...

(MEMBERS BELONGING TO TDP WENT TO THEIR RESPECTIVE SEATS AND STARTED RAISING SLOGANS LIKE " రైతులకు సక్రమమైన కరెంటు ఇవ్వాలి, ఇవ్వాలి " అని నినాదాలు చేయసాగారు'. )

మీరు కరెంట్ ఇష్యూ మీద ఆల్‌రెడి మీ నిరసన వ్యక్తపరచారు. మీరు ప్రొటెస్ట్ చేశారు. మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేశారు. మీరు చెప్పారు. కూర్చోండి

( అంతరాయం )

ఇక మీకు ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః వారికి సాంప్రదాయం వద్దు. ఒక అంశం మీద వాకౌట్ చేసిన తరువాత ప్రభుత్వానికి సదరు అంశానికి సంబంధించి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంది. ప్రజలకు చెప్పే సమయంలో మళ్లీ వారు లోపలికి వచ్చి కూర్చుంటే మాకు అభ్యంతరం లేదు. వచ్చి డిస్టర్బ్ చేస్తూ ఉంటే అది మంచి సాంప్రదాయం కాదు. వారికి సమాధానం వద్దు. వారు ఫ్రస్టేషన్‌తో ఉన్నారు. ఇది మంచి పద్ధదా? ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత వేరే బిజినెస్‌కి వెళదాము. సాంప్రదాయానికి వ్యతిరేకంగా వాకౌట్ చేసి తరువాత లోపలికి రావద్దు. ప్రభుత్వం వారి సమాధానం పూర్తి అయ్యేవరకూ లోపలికి రావద్దు. దానికి వ్యతిరేకంగా లోపలికి వచ్చారు. మళ్లీ స్లోగన్స్ చేస్తున్నారు. మంచి చెడ్డలు ఆలోచన చేసుకొని వారు వాకౌట్ చేసిన తరువాత మళ్లీ రావడం అనేది సాంప్రదాయం కాదు. అటువంటిది, మరీ మైక్ ఇవ్వవలసిన అవసరం అంతకన్నా లేదు. ముఖ్యమంత్రిగారు పూర్తి చేసిన తరువాత, తదుపరి కార్యక్రమానికి వెళదాము.

MR.SPEAKER: The Chief Minister will reply. After that, we will take up other business. The matter is very clear. Even the Chief Whip has expressed his opinion. ఇప్పుడు ఒక ప్రశ్న మీద షుమారు రెండు గంటల చర్చ జరిగింది ఆ తరువాత నిరసన తెలుపి వాకౌట్ చేశారు. అన్ని పార్టీలు, ఎవరయితే వాకౌట్ చేశారో , there is a clear direction from the Chair. ఇది నేను ఇచ్చిన డైరెక్షన్ కాదు. 1997-98లో ఇచ్చింది, జరిగింది. మీరు వాకౌట్ చేసిన తరువాత Government has got a

right to reply to the allegations and to rebut the allegations. That is what is happening. మీరు మధ్యలో వచ్చారు. మీరు కూర్చొని వినాలంటే వినండి. Nobody is objecting. But you cannot re-open the issue. After the Government's reply, the curtain will fall on the subject. No more on that. If you feel that you want to add something more, you always have an occasion but not on the same issue at the same time. మళ్లీ ఈ అంశం మీద మీరు మాట్లాడాలంటే you can raise the matter in a different form. But not today and not right now. The matter is clear. దీనిలో ఆంబిగ్విటి ఏమీ లేదు. If you want to continue, you please be seated. We will take up the next item. We will take up the Babli Project immediately. Let us not waste any further time.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః కూర్చోండి, కూర్చోండి తమ్ముడూ. కూర్చో, కూర్చో. కూర్చోమ్మా, కూర్చోమ్మా ( నిలబడి ఉన్న తెలుగుదేశం శాసనసభ్యులను ఉద్దేశిస్తూ) ఏమిటి ఈ పద్ధతి? అది పద్ధతి కాదు.

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డిః రోశయ్యగారు మాట్లాడారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఎంత మంది?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః దయచేసి ఒక విషయం వినమంటున్నాను. ఈ రోజు రాష్ట్రంలో కరెంటు కోత ఉండడానికి ముఖ్య కారణం, అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు చేసిన తప్పు నిర్ణయాలు తప్ప మరొకటి కాదు. ఈ రాష్ట్రంలో ఈ రోజున దాదాపు 2,000 మెగావాట్ల పవర్ జనరేట్ చేసే స్టేషన్స్ పూర్తిగా నిర్వీర్యంగా ఉన్నాయంటే, దానికి కావలసిన కోల్ లేక నాఫ్తా అధిక ధరలకు కొనలేక పూర్తిగా నిరర్ధకంగా పడిఉన్నాయంటే, దానికి కారణం వారి చంద్రబాబునాయుడు కాదాఅని అడుగుతున్నాను.

( అంతరాయం )

ఏమి లేదు. వారిని కూర్చోమనండి.

( గౌ.వ సభ్యులు శ్రీ బి.సి.గోవిందప్ప నుండి తీవ్ర అభ్యంతరాలు )

ఇది పిచ్చితనం నాయనా, అలా మాట్లాడకూడదు. వాస్తవాలు వినకుండా నేను మాట్లాడిన తరువాత మళ్లీ వారికి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. మళ్లీ మాట్లాడమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః గోవిందప్పగారూ, మీరు మీ మీ సీట్లలో కూర్చోండి. Govindappa garu, please go back to your seat. మీ మీ సీట్లలోకి వెళ్లండి. డెఫీషియన్సీ ఎంత అవసరం ఉందో, ఏమిటో చెబుతున్నారు. మీరు మీ మీ సీట్లలోకి వెళ్లండి. This is not the right type of behaviour and the right type of attitude. What is the practice? నేను ప్రాక్టీసెస్, కన్వెన్షన్స్, రూల్స్ చాలా స్పష్టంగా చెప్పాను. Whatever options are available, I have given it to you. But in spite of that, when the Leader of the House is responding to an important issue, definitely this is not the way you treat. If you are serious on the matter, kindly be seated. వినండి, కూర్చోండి, వినండి. లేదూ, దీని మీద ఇంకా మాట్లాడాలంటే వేరే రూపంలో నోటీస్ ఇవ్వండి. మాట్లాడండి. You can definitely raise it in a different form. మాకు ఏదైనా అభ్యంతరాలు ఉన్నాయని మీరు అనుకుంటే వేరే రూపంలో రండి. సభను పదే పదే అడ్డుకోవాలంటే ఇది మంచి పద్ధతి కాదు. ఈ సబ్జక్ట్ క్లోజ్ అయింది. కరెంటు రావడం లేదని వాకౌట్ చేశారు.

మళ్లీ ఎందుకు వచ్చారు? మళ్లీ కరెంటు కావాలని అంటున్నారు. నిరసన తెలిపారు. దానికి ప్రభుత్వం తరఫున రిప్లై వస్తోంది. మీరు వినండి. విన్న తరువాత ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే under a different form, you can avail the option. This is the practice.

( అంతరాయం )

You are testing everyone's patience.
ఉ.11.10

( అంతరాయం )

Govindappa garu, you are stalling the House. ఈ రోజు ఇంక సభలో ఏమీ జరగవద్దని అంటున్నారు. That is what I am feeling. In spite of my request all the options available. We have important subjects. We have to take up Babli issue. దానికి రిప్లై రావాలి.

( కాంగ్రేస్ పార్టీ నుండి కొందరు సభ్యులు తమ తమ స్థానాలలో " నిలబడి సభా సాంప్రదాయం కాపాడాలి" కాపాడాలిఅని నినాదాలు చేయసాగారు )

డా. కె. రోశయ్య: అధ్యక్షా, ఒక్క సభ్యుడు ప్రొసీడింగ్స్‌ని ఎలా భంగపరుస్తున్నారో చూడండి. తమరు నిబంధనల ప్రకారంగా ఆ సభ్యుడిని బయటకు పంపించి సభా కార్యక్రమాలను సజావుగా నడిపిస్తే ప్రజలు హర్షిస్తారు. లేకుంటే, 294 మందిలో ఒక మనిషి అడ్డుగోలుగా మట్లాడి పెద్ద గొంతుతో నినాదాలు చేస్తూ కార్యక్రమానికి భంగకరంగా ప్రవర్తించడం సబబు అయిందికాదు. కార్యక్రమాలను నడుపుకునే తీరు ఇది కాదు. ఇప్పుడు వారు ఇంత ఆవేదన పడుతున్నారుకదా. అసలు ప్రశ్నలు, ఉప ప్రశ్నలు వేసేటప్పుడు సంయమనం ఉంటే ఉప ప్రశ్నలు వేస్తే ఇదంతా వస్తుందా? ఎన్ని ప్రశ్నలు వేశారు. గౌ.న జనార్ధనరెడ్డిగారు మంత్రిగారు మాట్లాడారు, రోశయ్యగారు మాట్లాడారు, ముఖ్యమంత్రి మాట్లాడాలాఅని అంటున్నారు. వారి వైపు నుండి ఎంత మంది మాట్లాడాలి? ఎన్ని ఉప ప్రశ్నలు వేస్తారు. నోటికి వచ్చినట్లు మాట్లాడవచ్చా? మేము దానికి జవాబు చెప్పడానికి వీలు లేదా? మాట్లాడేటప్పుడు ఆలోచించకుండా మాట్లాడకూడదు. జవాబు వినే ఆత్మ స్థైర్యం , మనో నిబ్బరం కావాలి మనము వెళదామంటే కాదు. వారు వాకౌట్ చేసినప్పుడు ప్రభుత్వం వివరణ ఇస్తున్నప్పుడు మధ్యలో రావడం సాంప్రదాయం కాదు. అలా మధ్యలో వచ్చి కార్యక్రమాలను భంగపరుస్తూ సభా సమయాన్ని వృధా చేస్తున్నారు కాబట్టి తగిన చర్య తీసుకొని కార్యక్రమాలను సజావుగా నడిపించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Now, my appeal to all the Members please sit down. You are breaking the practise. You are entitled kindly be seated. After that we will take up. You are stalling the House.

డా. నాగం జనార్ధనరెడ్డి: మా ఆవేదనను వినండి. వారు మాట్లాడుతున్నారు......

మిస్టర్ స్పీకర్: ఎవరు మాట్లాడినా, ఫైనల్ రిప్లై ..... మీరు మాట్లాడుతూ బయటకు వెళ్లారు. ముఖ్యమంత్రిగారి రిప్లై అవుతుంది. ఆ తరువాత we will take it up.

( అంతరాయం )

డా. నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సబ్జక్టే మాట్లాడాలి. వారు డీవియేట్ కాకూడదు. సబ్జక్ట్ నుండి ప్రక్కకు పోతే మాట్లాడనివ్వము.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈరోజు ఈ రాష్ట్రంలో కరెంటు వృథాకు కారణం నూటికి నూరు పాళ్లు ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారుతప్ప మరెవ్వరు కారణం కాదు. 2,000 మె.వాట్లకు సంబంధించిన కరెంటు ఉత్పత్తి కేంద్రంలో .....

( సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి నుండి తీవ్ర అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ః జనార్ధనరెడ్డిగారూ....

( అంతరాయం )

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు కొందరు తమ స్ధానల వద్ద నిలబడి డా.నాగం జనార్ధనరెడ్డిగారిని సస్పెండ్ చేయాలని అనసాగారు )

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈరోజు ఈ రాష్ట్రంలో కరెంటు వృథాకు కారణం నూటికి నూరు పాళ్లు ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాలు అధికారం చేసిన ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబునాయుడుగారుతప్ప మరెవ్వరు కారణం కాదు.

( గౌరవ కాంగ్రెస్ పార్టీ వైపు కొందరు సభ్యులు బల్లలు చరిచారు )

రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా పణంగా పెట్టారు. 2,000 మె.వాట్లకు సంబంధించిన కరెంటు ఉత్పత్తి కేంద్రాలలో ఎవరయినా కూడా దానికి సంబంధించిన ఇంధన వనరులు కావలసినవి ఏర్పాటు చేసుకోకుండా ఈ విధంగా ఉత్పత్తి కేంద్రాలను పెట్టడం ఏ మాత్రమూ క్షంతవ్యం కాని నేరం కాదా? భారత దేశంలో కాబట్టి ఇటువంటి అన్యాయాలు చేస్తూ ఉన్నా. ఊరుకుంటూ పోతోంది ప్రజాస్వామ్యం. నిజంగా, చైనాలాంటి దేశాల్లో చాలా తీవ్రమైన చర్యలు తీసుకుని ఉండవలసినదే. ఒక్కటే దయచేసి గమనించాలని కోరుతున్నాను. ఎక్కడయినా కోల్ బేస్డ్ పవర్ ప్రాజెక్ట్‌లో కోల్ లింకేజ్ ప్రాజెక్ట్‌ని తీసుకుంటారు. అది బేస్ చేసుకొని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. జెన్కో లేదా ప్రైవేట్ పవర్ ప్రొడ్యూసర్ కావచ్చు. ఎప్పుడయినా, కోల్ ఇవ్వవలసిన కంపెనీ సింగరేణి కావచ్చు, మరొక కంపెనీ కావచ్చు. ఒకసారి ఇస్తామని అంగీకరించి కోల్ లింకేజ్ చేసుకుని అగ్రిమెంట్‌లో ఎంటర్ అయిన తరువాత ఇవ్వకపోతే ఇవ్వని నేరానికి వారు పెనాల్టీ కట్టాలి. ఒకవేళ ఎప్పుడయినా ఈ కరెంట్ ఉత్పత్తి కేంద్రం వారు చేసిన కోల్‌ని తీసుకొని పోలేకపోతే వీరు పెనాల్టీ కట్టాలి.

**ఉ.11.20**

కాని, అధ్యక్షా, చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఏర్పాటైన ఈ విద్యుదుత్పత్తి కేంద్రాలకు సంబంధించిన అగ్రిమెంట్లు ఒకసారి చూసినట్లయితే మామూలుగా, సాధారణంగా ఆలోచన చేయగలిగిన ప్రతిఒక్కరూ ముక్కుమీద వేలు వేసుకోకతప్పదు. షబ్బీర్ అలీని అది చేయలేదు, ఇది చేయలేదు. ఏమీ తెలియదు అన్నాడు.

ఆయనకు అన్నీ తెలిసీ అటువంటి అగ్రిమెంట్లు ఎంటరయ్యాడంటే ఆయన స్వంత లాభానికైనా చేసి వుండాలి. తెలిసి చేసి వుంటాడని నేను కూడా అనుకుంటున్నాను.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం)

ఈ అగ్రిమెంట్లకు సంబంధించి కరెంటు ఉత్పత్తిదారులకు గ్యాస్ సరఫరా విషయంలో అటు గెయిల్ చేయాలి. లేకపోతే ఒఎన్‌జిసి అయినా చేయాలి. అలా చేయకపోతే గెయిల్‌పైన కాని, ఒఎన్‌జిసి పైన కాని ఎటువంటి పెనాల్టీ క్లాజులు లేవు. ఎందుకు ఈ విధమైన అగ్రిమెంట్లు ఎంటరయ్యాడనేది..........

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం)

వుండవయ్యా........ వారి దగ్గర నుండి ఏ విధమైన గ్యారంటీలేకుండా అటువంటి అగ్రిమెంట్లు ఏర్పాటు చేసుకున్నాడు. అలాంటి అగ్రిమెంట్లు బేస్ చేసుకొని కరెంటు ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసి, అటువంటి కేంద్రాలు పూర్తిగా కట్టబడ్డ తరువాత...... కరెంటు ఉత్పత్తి చేసే కేంద్రాలేమో కట్టా రు. కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కరెంటు ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పిన తరువాత మనకి గ్యాస్ ఇవ్వమంటే గెయిల్‌కాని, ఒఎన్‌జిసి కాని పూర్తిగా చేతులెత్తితే, దీనివల్ల మనకు కరెంటు రాకపోగా వాళ్లు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కరెంటు ఉత్పత్తి కేంద్రాలు కట్టారు కాబట్టి దానికి సంబంధించి వడ్డీలు, ఫిక్స్‌డ్ ఛార్జీలు మనం కట్టాల్సొస్తుంది. సంవత్సరానికి రు. 1200 కోట్లు కేవలం ఫిక్స్‌డ్ ఛార్జీలను ఆయనగారు చేసిన అగ్రిమెంట్ల వల్ల ఈ ప్రభుత్వం చెల్లించవలసిన దుర్భరమైన పరిస్థితికి కారకుడు కేవలం చంద్రబాబు తప్ప మరొకడు కానే కాదు.

మేం వచ్చాక ఏదో కష్టాలు పడి రోశయ్య గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి ఆ కమిటీలోని వాళ్లందరూ చాలా కష్టపడి ఆ కరెంటు ఉత్పత్తిదారులను ఒప్పించి రు. 12 కోట్లు వాళ్లకు పెనాల్టీగా కట్టకుండా ప్రభుత్వానికి సంబంధించిన డబ్బులు ఆదా చేయగలిగాం. కాని ఇవ్వాల్టికి కూడా ఆ రెండువేల మెగావాట్లకు సంబంధించి కరెంటు ఉత్పత్తి కేంద్రాలు పని చేయడం లేదు. అధ్యక్షా, నిజంగా ఆ అగ్రిమెంట్లను చూస్తే...... ఎంతభయంకరమైన అగ్రిమెంట్లంటే ఇంత తెలివిగల చంద్రబాబు నాయుడు గారు ఎంత భయంకరమైన అగ్రిమెంట్లు ఏర్పాటు చేసుకున్నాడంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని దోపిడీ చేయగల ఇటువంటి భయంకరమైన అగ్రిమెంట్లు ఏర్పాటు చేసుకోగలిగాడంటే దీనికి కారణం కేవలం అవినీతి తప్ప మరొక కారణం వుంటానికి వీలే లేదు. ఇంత నిర్లజ్జగా ఇంత దోపిడీ చేసిన వ్యక్తిని మరొకరిని మనం చూడలేం. ఇటువంటి మనిషి ఇవ్వాళ ఎన్నెన్ని రకాలైన మాటలు మాట్లాడుతున్నాడు? ఈయన అధికారంలో వున్నప్పుడు ఇంత అన్యాయమైన, ఇంత దుర్మార్గమైన అగ్రిమెంట్లు చేసిన ఈయన అధికారంలో వున్నప్పుడు ఆ రోజున కాంగ్రెస్ పార్టీ ఉచితంగా కరెంటు ఇస్తామంటే ....... 1999 ఆగస్టు 30న ఉచిత విద్యుత్ సాధ్యం కాదన్నాడు. 1999 సెప్టెంబర్ ఆరున ఉచిత విద్యుత్ ఇవ్వటానికి పదివేల కోట్ల రూపాయలు ఎక్కడ నుండి తెస్తారంటూ బాబు గారి ప్రశ్న. 1999 సెప్టెంబర్ పదిన బాబు గారు మళ్లీ పత్రికల్లో అన్నారు...... ఉచిత విద్యుత్ బూటకం........ అంటే కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఉచిత విద్యుత్ బూటకం...... ఆడలేం మేం దొంగాటకం......

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం)

ఉండవయ్యా....... అది కూడా చెబుతాను. మీరున్నప్పుడు ఎన్ని గంటలిచ్చారన్నది ఇంతకుముందే చెప్పాను. మీరు వినకుండా పోతే నేనేం చెయ్యను? 1999 సెప్టెంబర్ 11న చంద్రబాబు నాయుడు గారు చీకటికి సిద్ధపడితే ఉచిత విద్యుత్ నేనూ ఇస్తానన్నాడు. 2003 డిసెంబర్ 12 నాడు కొత్తపల్లి సుబ్బారాయుడు విద్యుత్ శాఖ మంత్రిగా వుండి ఆ రోజున ఉచిత విద్యుత్ సాధ్యం కాదన్నాడు. 2003 ఫిబ్రవరి 17న చంద్రబాబు నాయుడు గారు ఉచిత

విద్యుత్ ఇస్తే అప్పులు పుట్టవు కాబట్టి ఇవ్వలేమన్నాడు. 2004 మార్చి 25న ఎన్నికల ప్రచారం సందర్భంలో ఉచిత విద్యుత్‌ను ప్రజలు కోరటం లేదన్నాడు. 2004 మార్చి 28న ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ఉచిత విద్యుత్ నయవంచన అన్నాడు. 2004 మే 15న మేం అధికారంలోకి వచ్చిన తొలిరోజే ఉచిత విద్యుత్‌కు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం పెట్టాం. ఆరోజున అన్నాడు..... మమ్మల్నిఊబిలో దిగామన్నాడు. ఏంజరుగుతుందో చూద్దామన్నాడు..... 2004 సెప్టెంబర్ 3న ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉచిత విద్యుత్ వల్ల రైతులకు ఉపయోగం లేదన్నాడు.

అసలు చంద్రబాబు నాయుడు గారి మనసు చాలా గొప్ప మనసు. ప్రపంచాన్నే మార్చే మనసు. ఆయన అధికారంలో వున్నప్పుడు మనసులో మాట అని ఒక పుస్తకం రాసుకున్నాడు. ఆ పుస్తకం తెలుగు వర్షన్‌లోని పేజి నెంబర్లు 31, 120, 89 లలో ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాసుకున్నదేంటంటే ...... నా ప్రత్యర్థులు ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసినప్పుడు ఉచిత విద్యుత్‌కావాలో ...... నిరంతర విద్యుత్ కావాలో ఎంచుకోమని ఓటర్లకు చెప్పాను. ఎన్నికల రాజకీయాల్లో భాగంగా సరఫరాల కాలం దాటి పోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను కొన్ని దశాబ్దాల పాటు ఇటువంటి రాజకీయాల్లో చూశాం ..... ప్రభుత్వ లోటును తగ్గించటం, ఆదాయాన్నిపెంచుకోవాలంటే కఠినమైన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఓటర్లు మొత్తంగా తిరస్కరించకుండా అంగీకరించేటట్లు చేయటమే రాజకీయ కళ. ఉచిత సేవల కాలం పోయింది. ప్రజల నుంచి డబ్బులు సేకరించాలి. ఉచిత విద్యుత్ ఎన్నికల్లో లాభాలు తేవటం లేదు. పైగా నష్టదాయకమౌతుందన్నాడు. రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి కూడా తన మనసులో మాటలో రాసుకున్నాడు.

(డా.ఎన్.జనార్ధన రెడ్డి నుంచి అంతరాయం )

తన మనసులో మాట పుస్తకంలో పేజి నెంబర్లు 118, 119ల్లో రెండు రూపాయలకు కిలో బియ్యం గురించి రాసుకున్నాడు. 1980వ దశకంలో తెలుగుదేశం పార్టీ తెలుగు ఆత్మగౌరవం మీద, దారిద్ర్య రేఖకు దిగువన వున్నవారికి కిలో బియ్యం రెండు రూపాయలిస్తామన్న వాగ్దానం మీద అధికారంలోకి వచ్చింది. ఇటువంటి సబ్సిడీని నిర్వహించడం కష్టం. ఆర్థికంగా మెరుగైన స్థితిలో వున్నవారుకూడా సబ్సిడీ బియ్యం కోసం పరుగు పెట్టడం వల్ల ఈ వాగ్దానం దీర్ఘకాలంలో చాలా ఖరీదైన వాగ్దానమైంది. నేను అధికారంలోకి వచ్చిన తరువాత ఈఖర్చు భరించరానిదిగా భావించి మూడున్నర రూపాయలకు ధరలు పెంచాము. సబ్సిడీని ఉపసంహరించుకోవడంతో ప్రభుత్వ పాపులారిటీ దెబ్బ తింటుంది, సామాన్యునిపై భారం పడుతుంది కాని వాస్తవమేమిటంటే సబ్సిడీ వల్ల రాజకీయ ప్రయోజనాలు నష్టపోతాయి. అధ్యక్షా, ప్రభుత్వోద్యోగలపైన కూడా చంద్రబాబు నాయుడుగారు కొన్ని వ్యాఖ్యలు చేశారు. కొన్ని ప్రవచనాలు ప్రవచించాడు. ప్రభుత్వోద్యోగులపైన తన మనసులో మాట పుస్తకంలోని పేజి నెంబర్లు 63,64,78లలో అన్నాడు ...... ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేయడం వృధా. ప్రభుత్వోద్యోగం అనేది శాశ్వతం, భద్రం అనే భావన ప్రభుత్వోద్యోగులను పని చేయకుండా చేస్తున్నది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల వల్ల ప్రభుత్వం అప్పుల వలలో చిక్కుకుపోయే పరిస్థితికి దారితీసింది. ఉద్యోగుల పెరుగుదలతో వారి సామర్థ్యం పెరగడం లేదు. రాష్ట్రంలో ఉద్యోగుల కొరత లేదు. ఇప్పటికేవివిధ శాఖలలో లక్ష ఉద్యోగాలు అదనంగా వున్నాయి.
ఉ.11.30

సిబ్బంది పెరుగుదలను నియంత్రించే ప్రయత్నంలో భాగంగా 1994 లోనే ఒక చట్టం తీసుకొచ్చాం . ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్లు, విశ్వవిద్యాలయాలు, స్థానిక సంస్థలు నియామకాలు చేపట్టకుండా ఈ చట్టం నిరోధిస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇదేమి అన్యాయం అధ్యక్షా? మీ(తెలుగుదేశం పార్టీ) నాయకుడు మాట్లాడిన మాటలనే మేము వల్లెవేస్తుంటే మీరు వినడానికి ఇంత బాధపడిపోతే ఎలా? మీ చంద్రబాబు నాయుడుగారు మాట్లాడిన మాటలు, కాదు కాదు సుభాషితాలను ప్రవచించారు కదా, ఆయన ప్రవచించిన సుభాషితాలను మేము వల్లెవేసే ప్రయత్నం మాత్రమే చేస్తున్నాం కదా ! ఆయన మాటలు కూడా మీరు వినకపోతే ఎలా నాయనా ! పద్ధతి కాదు జనార్ధనా ! కొంచెం ఆలోచన చేయండి. మీ నాయకుడు తన రూములో కూర్చొని అన్నీ వింటూనే వుంటాడు, మీరు ఆయన మాట్లాడిన మాటలు కూడా వినకపోతే బాధపడిపోతాడు . అధ్యక్షా, మొత్తం మీద ఈరోజు ప్రతిపక్షాలు చాలా కష్టపడి ఇదేదో రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగా రైతులు గత నాలుగన్నర సంవత్సరాలుగా తెలుసుకున్నారు . నాలుగున్నర సంవత్సరాలుగా అధికారంలో వుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూలమైన ప్రభుత్వమా లేక గతంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వమా అని వారు బాగా బేరీజు వేసుకున్నారు. పోదా పదండి రైతుల దగ్గరికి . వచ్చే ఏప్రిల్‌లోనే ఎన్నికలు వస్తాయి అంతకు ముందే జరగపోతే . రైతులు జవాబు చెబుతారు. కోటి మంది రైతులు, రుణ మాఫీ గానీ లేక రైతులకు సంబంధించిన ఇన్సెంటివ్స్ తీసుకున్న వారే జవాబు చెబుతారు మీకు. వరి ధాన్యానికి సంబంధించి రూ. 580 లు కాదు, రూ. 930 లు తీసుకున్న రైతులు, వరి ధాన్యాన్ని పండించిన రైతులు మీకు జవాబు చెబుతారు. క్వింటాలుకు రూ. 2వేలు కాదు, కనీస మద్దతు ధర రూ. 3వేలు తీసుకున్న పత్తి రైతులు మీకు జవాబు చెబుతారు. మీరు అధికారంలో వున్నపుడు బ్యాంకుల దగ్గర 13 శాతం, 15 శాతానికి పంట రుణాలు తీసుకుని ఇబ్బందులు పడి, ఈరోజు పావలా వడ్డీకే పంట రుణాలు తీసుకున్న రైతులు మీకు జవాబు చెబుతారు. ఉచిత కరెంటును పొందుతున్న 26 లక్షల మంది రైతులు రేపు మీకు జవాబు చెబుతారు. మీదా రైతుల ప్రభుత్వం? మాదా? రా రేపు , జనార్ధన్ ! ఏప్రిల్ మాసంలో జరగబోయే ఎన్నికలలో నువ్వు గానీ నీ వెనకాల కూర్చున్న వారిలో ఎంతమంది గెలుస్తారో నేను చూస్తాను జనార్ధన్ .

MR. SPEAKER: The rest of the questions are deemed to have been answered. (అనుబంధము -1) All the papers listed in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy in each of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2007-2008, as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956 and

2. A copy of the 37th Annual Report & Accounts of the Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year 2005-06, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

## ప్రకటనలు

### 1. శ్రీ పి. దొర, ఎం.ఎల్.ఏ రాజీనామా చేయుట గురించి

MR SPEAKER: (1) I am to announce to the House that Sri P. Dora Babu, Member elected from 46-Pithapuram Assembly Constituency has resigned to his seat in the Assembly on 02.12.2008.

The resignation of Sri P. Dora Babu is accepted by me under Rule 186 (2) of the Assembly Rules.

## 2. శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు, శ్రీ ఎస్. రామలింగారెడ్డి మరియు శ్రీ కె.ప్రతాపరెడ్డి ఎం.ఎల్.ఏల అరెస్టు మరియు విడుదల గురించి

MR SPEAKER: (2) I am also to announce to the House that Sri Nara Chandrababu Naidu, Leader of Opposition, Sri S. Ramalinga Reddy and Sri K. Pratap Reddy, M.L.As., were arrested at 1200 Noon on 02.12.2008 in Crime No. 1118/2008 under Section 151 Cr.P.C. of Panjagutta Police Station, when they gathered at MMTS Railway Station, Necklace Road and ingress into Raj Bhavan. Later, the Hon'ble Members were released on personal Bond at 1300 Hours on the same day.

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బడిస దుర్గా రావు మృతి పట్ల

(1) "This House places on record its deep sense of sorrow at the demise of Sri Badisa Durga Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Badisa Durga Rao represented from Polavaram Assembly Constituency of West Godavari District during 1985-89 and 1989-93. He rendered enormous services for the development of his Constituency.

He expired on 3rd October, 2008.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వాసి రెడ్డి రామారావు మృతి పట్ల

(2) "This House places on record its deep sense of sorrow at the demise of Sri Vasireddy Rama Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Vasireddy Rama Rao represented from Kanchikacherla Assembly Constituency of Krishna District during 1952-56. He rendered enormous services for the development of his Constituency.

He expired on 13th October, 2008.

### 3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోగినేని నాగేశ్వర్ రావు మృతి పట్ల

(3) "This House places on record its deep sense of sorrow at the demise of Sri Gogineni Nageswar Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Gogineni Nageswar Rao represented from Ponnur Assembly Constituency of Guntur District during 1978-83. He was Minister for Agriculture and Endowments in the Cabinets of Sri T. Anjaiah, Sri Kotla Vijaya Bhaskar Reddy and Sri Bhavanam Venkatram Reddy. He rendered enormous services for the development of his Constituency.

He expired on 13th October, 2008.

4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మద్దికాయల ఓంకార్ మృతి పట్ల

(4) "This House places on record its deep sense of sorrow at the demise of Sri Maddikyala
Omkar, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Maddikyala Omkar represented from Narsampeta Assembly Constituency of Warangal District during 1972-78; 1978-83; 1983-84; 1985-89 and 1989-94.

He started Tribal Welfare Movement and fought for the problems of Girijans in the surrounding areas of Narsampeta during 1948-49. He played a prominent role in the agitations of Agriculture Labour Unions. He worked as State Leader to the Ryoth, Agriculture Labour and Labour Unions. He was Deputy Floor Leader and Floor Leader in the Legislative Assembly. He had focused many public problems in Assembly and brought them to the notice of the Government. He rendered remarkable services for the development of his Constituency and also for the upliftment of downtrodden and weaker sections in the Society.

He expired on 17th October, 2008 and

5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సి.డి. నాయుడు మృతి పట్ల

(5) "This House places on record its deep sense of sorrow at the demise of Sri C.D. Naidu, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri C.D. Naidu represented from Chittoor Assembly Constituency of Chittoor District during 1967-72. He rendered enormous services for the development of his Constituency.

He expired on 19th October, 2008.

Let us obseve two minutes silen ce for the respect of the departed souls.

(The House then observed two minutes silence in respect of the departed Souls)

MR SPEAKER: The house is adjourned for 15 Minutes for Tea Break

(The House then adjourned at 11.37 a.m.)

**(After Tea-break the House met at 12.03 p.m. with the Hon'ble Speaker in the Chair.)**

MR.SPEAKER: We will start with Zero Hour. But before taking up the Zero Hour, we will take up introduction of two Bills.

## ప్రభుత్వ బిల్లు

### 1. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (నాల్గవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONERU RANGA RAO: Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

### 2. 2008, ఆంధ్రప్రదేశ్ విద్య ( సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SMT.SABITA INDRA REDDY (Deputising the Hon'ble Minister for School Education): Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Andra Pradesh Education (Amendment) Bill, 2008.."

MR.SPEAKER: Motion moved. The question is:

"    That leave be granted to introduce the Andra Pradesh Education (Amendment) Bill, 2008.."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## ప్రత్యేక ప్రస్తావన

## ముదిరాజ్ కులాన్ని బిసి ''డి'' నుండి బిసి '' ఏ '' కి మార్చుట గురించి

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఇది జీరో అవర్‌లో ప్రస్తావించవలసిన అంశం కాకపోయినా ప్రభుత్వం ఈ అంశం పట్ల స్పందిస్తుందని తెలియచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ముదిరాజ్, ముతరాసి కులానికి సంబంధించిన వారు దాదాపు 90లక్షల మంది ఉన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, వరంగల్ లాంటి జిల్లాల్లో అత్యధికంగా ఈ కులం వారున్నారు. వీరికి ఎక్కడా భూములు లేవు. వారు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సాంస్కృతిక పరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారు . షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ బ్రతుకులు ఎంత దీనంగా ఉన్నాయో వారు కూడా అలాగే ఉన్నారు. మెట్‌పల్లి నియోజక వర్గంలో కుంట భూమి లేక చేద్దామంటే పని లేక దుబాయ్ బ్రతుకులు బ్రతికేవారున్నారు. చాలా సంవత్సరాలుగా , మా బ్రతుకులు బాగలేవని, మమ్మల్ని ముందుకు తీసుకుపోండని కులపెద్దలంతా అనేక ప్రభుత్వాలను కోరడం జరిగింది. రాష్ట్రపతిగా ఉన్న వి.వి.గిరి హయాం నుండి ఈనాటి ముఖ్యమంత్రిగారి వరకు బాగు చేయమని అడగడం జరిగింది. వీరిని బిసి-డి నుండి బిసి-ఎకు మార్చాలని వేడుకోవడం జరిగింది. జి.ఒ.98 తే.22 జూన్ 1964లో వచ్చింది. చేపలు పట్టే కులం కాబట్టి వారిని గంగ పుత్రులుగా గుర్తించాలని జి.ఒ. ఇచ్చారు. వారు కొన్ని చోట్ల పండ్లు, పూలు అమ్ముకుంటున్నారు. చాలా ప్రాంతాలలో చేపలు పట్టుకొని బ్రతుకుతున్నారు. సాంఘిక సంక్షేమం, సాధికారిత ప్రకారం వారిని బిసి-డి నుండి బిసి-ఎకు మార్చాలని కాంగ్రెసు పార్టీ 2004 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టింది. జడ్చర్ల, దొమ్మాటలో అనేక ప్రాంతాలలో జరిగిన సమావేశాలలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మీకు అన్యాయం జరిగిందని, మీ డిమాండ్ సరైందేనని అన్నారు.

( ఈ దశలో వారి గురించి అనౌన్స్‌మెంట్ చేస్తున్నప్పుడు అపూర్వ స్పందన వచ్చిందని పేపర్ క్లిప్పింగ్ సభకు చూపించారు. )

చాలా రాష్ట్రాలలో ఈ కులం ఎ గ్రూప్‌గా ఎస్‌టి గ్రూప్‌గా ఉంది . జగన్ ముదిరాజ్ నాయకత్వంలో వేలాది మంది ఇందిరాపార్క్ వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. నేను , నారాయణగారు అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి వద్ద ఈ విషయమై చర్చించడం జరిగింది. బిసి కమీషన్, మండల్ కమీషన్, పుట్టుస్వామి కమీషన్, మురళీధరన్ కమీషన్‌లు రికమండ్ చేసినా అమలు కాలేదు. వీరిని ఇప్పటికైనా బాగుచేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ముఖ్యమంత్రిగారికి అన్ని విషయాలు తెలుసు. వారిని బిసి-డి నుండి బిసి-ఎకు మార్చాలని కోరుతున్నాను.

# జీరో అవర్

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ): అధ్యక్షా , కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా మూడు లక్షల మంది మత్స్యకారులు కొల్లేరు మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత కొల్లేరు చెరువులు ధ్వంసం చేయడం జరిగింది. జి.ఒ.120 ప్రకారం 77వేల 138 ఎకరాలు ధ్వంస చేయవలసి ఉంటే 86 వేల ఎకరాలను ధ్వంసం చేయడం జరిగింది. కృష్ణా జిల్లా రెవిన్యూ రికార్డుల ప్రకారం 7,500 ఎకరాలలో ఉన్న చెరువులను కొట్టివేశారని వార్తలు వచ్చాయి. అటువంటి వారికి ప్యాకేజి విషయంలో కాని కొల్లేరు చెరువులు అక్రమంగా కొట్టి వేసిన విషయంలో కాని పేద మత్స్యకారులంతా బయట ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. వాళ్ల గురించి అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారు. 7,500 ఎకరాలు తిరిగి పేదవారికి ఇవ్వకపోవడం వల్ల, వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల గోదావరి జిల్లాలో, కృష్ణా జిల్లాలోని మత్స్యకారులంతా పెద్దయెత్తున ఆందోళన చేస్తున్నారు. కొల్లేరు చెరువు వల్ల ముంపు వస్తుందని ధ్వంసం చేయడం మొదలు పెట్టారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి వాటిని ధ్వంసం చేశారు. మత్స్యకారులను పేదవారిని ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారికి ప్యాకేజి ఇవ్వాలి. పేద మత్స్యకారులకు 7500 ఎకరాలు ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీ తరపున ఆందోళన చేసి వారిని ఆదుకుంటామని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబందిత మంత్రిగారికి తెలియచేసి సమాధానం పంపించడం జరుగుతుంది.
మ 12.10

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావన చేసినటువంటి ఈ యొక్క ముదిరాజ్ ముత్తరాసి కులాలకు సంబంధించినటువంటి విషయాలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి గౌరవ సభ్యుల యొక్క ప్రస్తావనను తీసుకు వెళ్లడం, తరువాత తదుపరి చర్యలు తీసుకున్నని వారికి తెలియజేయడం జరుగుతుందని చెప్పి తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నటువంటి అంశం అప్రెంటీస్ సర్వీసు రెండు సంవత్సరములకు నోషనల్ ఇంక్రిమెంటు మంజూరు చేస్తామనే దానికి సంబంధించినటువంటి అంశం. వీళ్లకు సంబంధించి ఈ రెండు సంవత్సరములు సర్వీసు వున్న వాళ్లకు పెన్షనరీ సర్వీసెస్ క్రింద పరిగణించాలని చెప్పి, దాని తరువాత అసలు ఈ కాంప్రెహెన్సివ్ విధానానికి సంబంధించినటువంటి విధానం తప్పు, వెంటనే ఉపసంహరించాలని చెప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అనుకున్నాము. పెద్దలు రాజశేఖర రెడ్డి గారు ఇటువైపు వున్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ఉపాధ్యాయులు సరస్వతీ తల్లిదండ్రుల లాంటి వారు, ఖచ్చితంగా మేము అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పారు. కానీ తీరా పరిస్థితి చూస్తే వారు ముఖ్యమంత్రి గానీ, పెద్దలు రాజ్యలక్ష్మి గారు లేరు. వారు విద్యామంత్రిగా వున్నప్పుడు వారు వచ్చి చెప్పారు. ఈ సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పారు. వారు చెప్పడమే కాదు, ఖచ్చితంగా అమలు చేయించి తీరతామని ముఖ్యమంత్రి గారు మరొక సందర్భములో

చెప్పారు. రాజ నరసింహ గారు ఎప్పుడు మాట్లాడినా నేను ఇది చేయకుండా దిగిపోనని చెప్పి అంటున్నారు. దిగిపోయే కాలం దగ్గరకు వచ్చింది. అంటే అధ్యక్షా, అందరినీ మోసం చేయవచ్చు కానీ ఉపాధ్యాయులను కూడా మోసం చేస్తే జరిగేటటువంటి ట్రీట్‌మెంట్ ఎంత ఇదిగా వుంటుంది అంటే బూత్‌కు ఇద్దరు వుంటారు వీళ్లు. ప్రతి పోలింగ్ బూత్‌కు ఇద్దరు వుంటారు. వాళ్లకున్నటువంటి అసమ్మతి, అసహనాన్ని మీ యెడల మంటలు రగిలిస్తే అంతా, ఇంతా కాకుండా పోయే ప్రమాదం అవుతుంది. ఇదేమైనా సరే, వాళ్లు న్యాయంగా అడుగుతున్న దానిని, మీరు ఒప్పుకున్న దానిని, ప్రతిపక్షంలో ఒప్పుకొని, ప్రభుత్వ పక్షంలో చేస్తామని చెప్పి ఒప్పుకొని చేయకపోవడం పైగా విభజించి పాలించేది చాలా గొప్ప అంశమని వీళ్లకు తెలుసు. పెద్దలు రోశయ్య గారికి ఆర్థికపరమైన భారం పడేది లేదు. రోశయ్య గారికి తెలుసు ఎన్ని ఓట్లు ఎట్లా తగ్గుతాయి, ఏ రకంగా ఓటమి ఎదురవుతుందో ఆయనకు తెలుసు. ఆయన చాలా అనుభవజ్ఞుడు. అందుకని ఇప్పుడైనా సరే, వారి ఖజానా మీద భారం ఏమీ పడదు. వాళ్ల సమస్యలను మీరు ఒప్పుకున్నారు. మీరు చేస్తామని అన్నారు, చేయడం లేదు. ఈ రోజు ఒక కోటి మంది విద్యార్థులకు వాళ్లు చదువు చెబుతున్నది. కోటి మంది విద్యార్థులకు సంబంధించి సుమారుగా ఈ ఉపాధ్యాయ రంగం అంతా చెబుతున్న చదువు ఎవరికి సార్? యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీ పిల్లలకు, పేదల పిల్లలకు చదువులు చెప్పే పంతుళ్ల గురించి వాళ్ల ట్రెయినింగ్ పీరియడ్‌కు సంబంధించి ఇప్పిస్తే ఏమవుతుంది సార్. అందుకనే ఆర్థిక మంత్రిగారికి స్పష్టంగా దీని గురించి తెలుసు. రేపు వెనుక వున్న వాళ్లు ముందు వున్న వాళ్లను ఊడగొడతారని ఇప్పుడే నేను బయట విన్నాను. కానీ మిమ్ములను మాత్రం ఈ పంతుళ్లు పేరు, పేరునా ఓడియ్యడం ఖాయం. అందుకని మీరు ఇప్పటికైనా ఆలోచించి చేస్తారా, లేదా అనేది ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

( అంతరాయం )

డా.యన్. జనార్థన రెడ్డి : రోశయ్య గారు ఎంఎల్‌సి గా వెళుతున్నారు.

శ్రీ నోముల నర్శింహయ్య : నేను అనేది ఏమంటే సార్, రోశయ్య గారిని ప్రాధేయపడే అంశం ఏమంటే మీకు బాగా తెలుసు. మీరు ఎంఎల్‌సిగా పోతున్నారని మీ మిత్రుడు యన్. జనార్థన రెడ్డి గారు చెబుతున్నారు. నేను అట్లా అనను కానీ ఈ రోజున ఉపాధ్యాయులు పెద్దయెత్తున ర్యాలీగా వచ్చి వున్నారు. కనీసం వారికున్నటువంటి ఆందోళనను అర్థం చేసుకోమని చెప్పి కోరుతున్నాను. ఫైనాన్స్ మంత్రిగారు ఏదైనా ఒక ఎస్యూరెన్స్ ఇస్తే మంచిగా వుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : గౌరవనీయులు నర్శింహయ్య గారు ప్రస్తావన చేసినటువంటి ఈ యొక్క అప్రెంటీషిప్ నోషనల్ ఇంక్రిమెంట్ అంశాన్ని తప్పకుండా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, సమస్యను పరిష్కరించే దిశలో వారికి అన్ని సమాచారాలు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలలో, గ్రేటర్ హైదరాబాదు ప్రాంతాలలో ఇళ్ల స్థలాల కోసం భూపోరాటం చేసిన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే అంశం. గత మూడు, నాలుగు సంవత్సరములుగా రాష్ట్రంలో, గ్రేటర్ హైదరాబాదు ప్రాంతములో సిపిఐ పార్టీ నాయకత్వంలో పేద ప్రజలు ఇళ్ల స్థలాల కోసం అనేక ప్రాంతాలలో పోరాటాలు చేయడం జరిగింది. ఈ పోరాటంలో వేల మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలకై పోరాటంలో పాల్గొన్న సందర్భంలో ప్రభుత్వం ఈ పేదలు వేసుకున్న గుడిసెలను నిర్ధాక్షిణ్యంగా తొలగించారు. ఇప్పటి వరకూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వని పరిస్థితి వుంది. పేదలు వేసుకున్న గుడిసెలు పీకి వేసిన తరువాత అందులో ఇవాళ కొంతమంది దళారులు ఆ స్థలాలను కాజేసి చిన్న,చిన్న ప్లాట్లుగా

ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. పేద వాళ్లకు నేటికీ ఇళ్ల స్థలాలు చూపించనటువంటి పరిస్థితి కనబడుతూ వుంది. పేద వాళ్లకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని చెప్పి, పట్టాలను ఇవ్వాలని చెప్పి గతంలో సిపిఐ పార్టీ నాయకత్వంలో పేద ప్రజల సమక్షంలో కూడా అనేక సందర్భాలలో రెవిన్యూ అధికారులను, జిల్లా కలెక్టరు గారి దృష్టికి తీసుకువెళ్లినా కూడా ఫలితం శూన్యంగా కనబడుతూ వుంది. అనేక సందర్భాలలో ఈ రాష్ట్రంలో చూస్తే ఎల్.బి నగర్ సర్కిల్‌లో చూస్తే గ్రేటర్ హైదరాబాదు ప్రాంతములో వున్నటువంటి ఆదివాసి నగర్‌లో గత పది సంవత్సరాలుగా వున్న పేద వాళ్లకు, ఫతుల్లాగూడాలో అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకున్న వాళ్లకు 166 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వవలసి వున్నా నేటికి వారికి ఇవ్వనటువంటి పరిస్థితి వుంది. ఇవాళ రంగనాయకులగుట్ట సర్వే నెం.60/1లో కూడా లబ్ధిదారులకు పట్టాలు ఇస్తామని చెప్పి వాగ్దానం చేసి నేటికీ వారికి పట్టాలు ఇవ్వనటువంటి పరిస్థితి కనబడుతూ వుంది. అదే కాకుండా సైదాబాద్ మండలంలో సరళాదేవినగర్ మరియు నీలం రాజశేఖరరెడ్డి నగర్ గత 25 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని, కాపురాలు చేసుకుంటున్న పేదవాళ్లను క్రమబద్ధీకరించడంలో కూడా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. అదే కాకుండా గ్రేటర్ హైదరాబాదులో వున్న సింగరేణి కాలనీలో వున్నటువంటి వారికి ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి 1700 మందికి మాత్రమే ఇళ్లు కట్టించి మిగతా రెండు వేల మందికి వదిలివేశారు. వారికి నేటికీ పక్కా ఇళ్లు కట్టించలేదు అనేది ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇవాళ చూస్తే కాప్రా సర్కిల్‌లో సర్వే నెం.199లో భవన నిర్మాణ కార్మికులకు పట్టాలు ఇస్తామని చెప్పి SES సర్వే జరిపి కూడా పది సంవత్సరములు గడిచినప్పటికీ నేటికి వారికి పట్టాలు ఇవ్వలేదు. అదే విధంగా శేరిలింగంపల్లి మండలం సర్వే నెం.80లో గుడిసెలు వేస్తే చితకబాది గుడిసెలను పీకివేసి అమాయకులైన పేద ప్రజలపై కేసులు బనాయించడం జరిగింది. మరి అదే స్థలాలలో ఇవాళ దళారులు చక్కగా ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న పరిస్థితి కనబడుతుంది. ఈ విషయంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.కె. నారాయణ గారు నిరాహారదీక్ష చేస్తే ఆ భూములను కాపాడతామని చెప్పి హామీ ఇచ్చారు తప్పితే ఆ భూములను ఈ రోజు వరకు కూడా కాపాడకుండా వుంది. ఈ రకంగా ఈ రాష్ట్రంలో వున్నటువంటి ప్రభుత్వ భూములను పేద ప్రదలకు, ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు ఆ స్థలాలు ఇచ్చి, పట్టాలు ఇచ్చే దానికి ప్రభుత్వం వైపు నుండి ఏ విధమైన చర్యలు తీసుకోకుండా వున్నందున కబ్జాలకు గురైవుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి మరి ఏదైతే ఈ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలలో, గ్రేటర్ హైదరాబాదు ప్రాంతాలలో స్థలాలు లేని పేదలకు, భూపోరాటాలు చేసిన పేదలకు పక్కా ఇళ్లు కావాలని చెప్పి పోరాటాలు చేశారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ఇళ్ల స్థలాలు లేని పేదలకు పట్టాలు ఇవ్వాలని చెప్పి ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితారెడ్డి ః అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు పరిధిలో వున్న పేద వాళ్లకు ఇళ్లు కట్టించే కార్యక్రమం గానీ, అర్హులైన వారందరికీ కూడా, హైదరాబాదు పరిధిలో లేని వారందరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమం గ్రేటర్ హైదరాబాదు పరిధిలో జరుగుతుంది. ఇప్పటికే కన్‌స్ట్రక్షన్ చేసిన హౌసెస్ గానీ, ఎక్కడెక్కడ అలాట్ చేశామనే టోటల్ లిస్ట్ గానీ గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది. అలా అర్హులైన వాళ్లు ఇంకా ఎక్కడైనా వున్నా కూడా తప్పకుండా వాళ్లందరికీ కట్టమని ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాము.

جناب محمد معظم خاں: اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت آندھراپردیش سے یہ کہنا چاہتا ہوں کہ اردو جونیئر لکچررس کی تقریبا گیارہ سو جائیدادیں مخلوعہ ہیں جن کو پر کیا جانا باقی ہے۔ لیکن حکومت آندھراپردیش ان میں سے صرف 28 مخلوعہ جائیدادوں کو پر کررہی ہے۔ اگر آپ ان گیارہ سو کے حساب سے اس کا فیصد نکالیں تو وہ 0.2% ہوگا۔ آندھراپردیش کے تقریبا تمام اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا، لیکن جب عمل آوری کا وقت آیا اور اس کے تحت آج جب نوکریاں نکل رہی ہیں، حکومت آندھراپردیش ساری ریاست میں اردو لکچررس کی صرف 28 جائیدادوں کو ہی پر کررہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ جتنے زیادہ ہوسکے آپ اردو لکچررس کی جائیدادوں کو پر کیجئے۔ تقریبا گیارہ سو میں سے صرف 28 جائیدادیں پر کرنا کوئی معنی نہیں رکھتا۔ جہاں تک شہر حیدرآباد کا سوال ہے، اس میں عربی لکچررس کی 23 جائیدادیں ہیں۔ دوسری زبان عربی، اردو یا کوئی اور زبان ہوتی ہے۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ یہاں شہر حیدرآباد میں عربی لکچررس کی جو جائیدادیں پر کی جاتی ہیں، وہ 23 ہیں، جن میں صرف تین کو پر کیا جارہا ہے۔ آپ خود دیکھیں کہ ہمارے فلور لیڈر، جناب اکبرالدین اویسی صاحب نے پچھلے ہفتہ متعلقہ وزیر اقلیتی بہبود کو ایک لیٹر بھی لکھا تھا۔ میں گذارش کروں گا کہ آپ جتنی جائیدادیں پر کررہے ہیں، ان میں زیادہ سے زیادہ اردو و عربی کے طلباء کو موقع دیجئے۔ میں آپ کے ذریعہ مجلس اتحادالمسلمین کی طرف سے یہ کہنا چاہتا ہوں کہ آپ عربی لکچررس کی جملہ 23 جائیدادوں میں سے صرف تین کو پر کررہے ہیں، اور تقریبا گیارہ سو جونیئر لکچرارس میں سے صرف 28 اردو لکچررس کی جائیدادیں پر کررہے ہیں، جو صرف 0.2 فیصد ہے۔ میرا حکومت سے یہ مطالبہ ہے کہ آپ ریاست میں تمام مخلوعہ اردو و عربی جونیئر لکچررس کی جائیدادوں کو پر کیجئے۔

جناب محمد فریدالدین: اسپیکر صاحب! معزز رکن، جناب معظم خاں صاحب نے جو کہا میں، میں نے اس کو نوٹ کرلیا ہے۔ متعلقہ وزیر سے کہہ کر اس پر ایکشن لیا جائے گا۔

మ. 12.20

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయ్యింది. ఈ నాలుగున్నర సంవత్సరాలుగా చేనేత కార్మికుల సమస్య మరింత పెరిగింది. వ్యవసాయం తరువాత అత్యధిక జనాభాకి ఉపాధి కలిగించేది చేనేత రంగం. చేనేత వృత్తికి ప్రోత్సాహం తగ్గింది. చేనేత కార్మికులు అప్పులకు గురవుతున్నారు. వారు ఆర్థిక ఇబ్బందులకు గురై, అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకోలేక పెద్దఎత్తున ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఒక్క జూలై నెలలోనే మన రాష్ట్రంలో ముప్పై ఆరు వేల మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే, ఈరోజు సమస్య ఎంత తీవ్రంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. చేనేతకు ఉపయోగించే నూలు, రంగుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. వారు తయారు చేస్తున్న వస్త్రాలకు సరైన గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఏర్పడింది. రోజువారి కూలీ కూడా నేతకార్మికులకు అందక నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల నడ్డి విరుగుతుంది. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినందు వల్ల ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. పావలా వడ్డీకి చేనేత కార్మికులకు రుణాలు ఇస్తామని చెప్పారు. ఆ విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. రోశయ్య గారి నేతృత్వంలో చేనేత కార్మికులకు సంబంధించి ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ 36 అంశాలపైన సిఫారసు చేసింది. అందులో ఎన్నింటిని అమలు చేస్తున్నారు? వాటి పరిస్థితి ఏమిటో చెప్పవలసిన అవసరం ఉంది. చేనేత కార్మిక సహకార సంఘాలకు సంబంధించి 336 కోట్ల రూపాయలు మాఫీ

చేస్తామని చెప్పారు. అనేక వర్గాలకు సంబంధించిన అప్పులు మాఫీ చేస్తున్నప్పుడు, ఆత్మహత్యలకు గురవుతున్నటువంటి చేనేత కార్మికులకు సంబంధించిన అప్పులను మాఫీ చేస్తామనే విషయాన్ని ఈ ప్రభుత్వం తప్పకుండా పరిశీలించాలని కోరుతున్నాను. ప్రభుత్వం 90 శాతం సహాయాన్ని పవర్‌లూమ్స్‌కి అందిస్తుంది. హ్యాండ్‌లూమ్స్‌కి అందించడం లేదు. వారికి కనీస వేతనం దొరకడం లేదు. ముఖ్యమంత్రి గారు ఇటీవల పోచంపల్లికి, సిరిసిల్లకి వెళ్లి చేనేత కార్మికులకు అండగా నేనున్నాను, ఇచ్చిన మాట మీద నిలబడతానని చెప్పారు. చేనేత కార్మికుల విషయంలో ఇచ్చిన మాట మీద నిలబడండని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. వారి ఆత్మహత్యలను అరికట్టాలని, వారిని ఆదుకోవాలని, వారి రుణాలను మాఫీ చేయాలని, వారికి పావలా వడ్డీకి రుణాలను ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత ఇంద్రారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయంపై ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా అప్పుల మాఫీ పై ముఖ్యమంత్రి గారు నల్గొండ, సిరిసిల్లలో మాట్లాడారు. ఇప్పటికే చర్యలు మొదలయ్యాయి. వేతనాల పెంపు విషయంలో, పావల వడ్డీకి రుణాలు ఇప్పించే విషయంలో అదే విధంగా రోశయ్య గారి కమిటీ చేసిన సిఫారసులన్నీ అమలుచేస్తున్నాము. పూర్తి నివేదిక గౌరవసభ్యులకు పంపిస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇది శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి సంబంధించి ముంపుకు గురైన గ్రామాలకు కాంపెన్సేషన్ పేమెంట్ చేసే విషయం. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నలభై సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పుడు మీ నియోజకవర్గం నుండి కొన్ని గ్రామాలు అదే విధంగా నిజామాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాలైన రత్నాపూర్, సంఘం శ్రీరాంపూర్, కుస్తాపూర్ వంటి గ్రామాలను మా మెట్‌పల్లి నియోజకవర్గంలో కలిపారు. నలభై సంవత్సరాల నుండి వారికి కాంపెన్సేషన్ పే చెయ్యలేదు. వారి భూములకు సంబంధించి ఇంకా సర్వే పూర్తి కాలేదు. ఆ విషయమై తమరు మీ ఛేంబర్స్‌లో రెండు సార్లు సమావేశాలు నిర్వహించారు. ఉదయం వాయిదా తీర్మానాలపై మాట్లాడాము. మా జిల్లా ఇంఛార్జ్ మంత్రి, పొన్నాల లక్ష్మయ్య, రెవెన్యూ మినిస్టర్ గార్లతో ఒక కమిటీ వేసి మీ ముందు డిస్కస్ చెయ్యాలని కోరుతున్నాను. వారి సమస్యలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఆ విధంగా చేస్తే వారికి డబ్బు తొందరగా వస్తుంది. తమరు కూడా స్పందించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారి భూములను సర్వే చేయించాలని అదే విధంగా ఆర్.ఆర్ ప్యాకేజ్‌కి సంబంధించి కొన్ని వర్క్స్ ఉన్నాయి, వాటిని పూర్తి చేయించాలని కోరుతున్నాను. మెట్‌పల్లిలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ ఉండేది ప్రస్తుతం లేదు దానిని మళ్లీ మెట్‌పల్లికి వాపసు ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా వారికి సరైన సమాధానాన్ని పంపించడం జరుగుతుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఇల్లెందు): అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖకు సంబంధించిన విషయం. రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. రైతులు పంటలు వేసినప్పుడు బాగానే వర్షాలు పడ్డాయి. అదే విధంగా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు పడి పంట నాశనం అయ్యింది. తడిసిన గింజలను కొనాలని గవర్నమెంట్ ఒక పక్క చెబుతుంది. మంచి గింజలలో కూడా తేమ ఉందని అతి తక్కువ ధరకి

కొనుగోలు చేస్తుంది. క్వింటాల్ పత్తి ని మూడు వేల రూపాయలకు, ధాన్యాన్ని ఎనిమిది వందల నుండి తొమ్మిది వందల ముప్పై రూపాయలకు కొనాలని గవర్నమెంట్ మొన్న ప్రకటించినా సి.సి.ఐ వారు మాత్రం పత్తికి రెండువేల రూపాయల నుండి రెండు వేల అయిదు వందల రూపాయలకు, ధాన్యాన్ని ఆరు వందల నుండి ఏడు వందల రూపాయలకు కొంటున్న పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా లేదా? పత్తిలో తేమ ఉందని, గింజలలో తేమ ఉందని ధాన్యం రేటును తగ్గిస్తున్నారు. గవర్నమెంట్ ఈ విధంగా కొనుగోలు చేస్తూ ప్రజలను కొల్లగొడుతున్నారంటే చాలా బాధాకరమైన విషయం. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. వర్షాలు పడి పత్తి దిగుబడి తగ్గిపోయింది. వివిధ జబ్బులు వచ్చి వరి పంట దిగుబడి కూడా తగ్గిపోయింది. రైతులను ఆదుకుంటామని, గిట్టుబాటు ధర పెంచుతామని చెప్పి వారిని ఇబ్బందులు పెట్టడం, దోపిడీ పద్ధతిని వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. ఈ విషయంలో ప్రభుత్వం రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వారికి సమాధానం తెలుపుతాము.
మ.12.30

శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి (హన్మకొండ): నేను ప్రస్తావిస్తున్న అంశానికి ఆర్థికశాఖామంత్రి రోశయ్యగారు సమాధానం చెబితే బాగుంటుంది. వరంగల్ జిల్లాలోని కాకతీయ మెడికల్ కళాశాల స్వర్ణోత్సవాలు వచ్చే జనవరిలో జరగనున్నాయి. తెలంగాణ ప్రాంతంలోని వరంగల్ జిల్లాలోని కాకతీయ మెడికల్ కళాశాలకు ఉన్న ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. స్వర్ణోత్సవాల సందర్భంలో ఆ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు తెలంగాణ ప్రాంతంవారే కాకుండా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంవారు ప్రస్తుతం దేశంలోనే గాక, విదేశాల్లో డాక్టర్లుగా ఉన్నారు. వారందరూ దాదాపు మూడు కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చి ఒక్క భవనం కట్టించారు. ఒక పూర్వ విద్యార్థి సొంతంగా కోటీ యాభై లక్షల రూపాయల వ్యయంతో విమెన్స్ హాస్టల్ కట్టించారు. ఇపుడు స్వర్ణోత్సవాల సందర్భంగా మా డిమాండ్ ఏమంటే ఆ కళాశాలలోని భవనాలు సుమారు యాభై, అరవై సంవత్సరాల క్రితం నిర్మించినవి కావడంతో ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని రెనోవేట్ చేయాల్సిన అవసరముంది. అందుకొరకు జిల్లా శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులందరం కలిసి ఉమ్మడిగా ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం జరిగింది. ఇపుడు ఆ అంశం ఆర్థికశాఖ మంత్రి రోశయ్యగారి దృష్టిలో, సంబంధిత అధికారుల దృష్టిలో ఉంది. రోశయ్యగారు దయచేసి కరుణ చూపి ఆ ఫైలును ఆమోదిస్తే కాకతీయ మెడికల్ కళాశాల స్వర్ణోత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతాయి. లేకపోతే స్వర్ణోత్సవాలకు చాలా ఇబ్బందులు వస్తాయి. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో ఇదే తరహాలో నిధులిచ్చిన విధంగా కాకతీయ మెడికల్ కళాశాలకు కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, పెద్దలు సత్యనారాయణరెడ్డిగారు ప్రస్తావించిన కాకతీయ మెడికల్ కళాశాలకు భవనాల పునర్నిర్మాణం విషయం సంబంధిత ఆరోగ్య శాఖమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, దానిపై తీసుకున్న నిర్ణయాన్ని వారికి తెలియజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట): అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం అగ్నిమాపక శాఖకు సంబంధించిది. మా నియోజకవర్గంలోని గీసుకొండ మండలంలోని గొర్రెకుంట, జానపాక, జాన్‌పిరేలు,

స్తంభంపల్లి గ్రామాల పరిధిలో దాదాపుగా మూడు వందల ప్రత్తి జిన్నింగ్, ప్రెస్సింగ్ మిల్లులున్నాయి. అక్కడ ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే దాదాపు కోట్ల రూపాయలలో ఆస్తి నష్టం జరుగుతుంది. ఆ మండలం వరంగల్‌కు సుమారు పదిహేను నుంచి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉంది. అగ్నిప్రమాదం సంభవించినపుడు వరంగల్ నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చేటప్పటికి పూర్తి ఆస్తి నష్టం జరుగుతున్నది. ఈ విషయమై గతంలో హోంశాఖమంత్రి జానారెడ్డిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకరావడం జరిగింది. అక్కడున్న సమస్య తీవ్రత గుర్తించి గతంలో అనేకసార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. స్థానికులు అక్కడ అగ్నిమాపక కేంద్ర స్థాపనకు ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించి, అక్కడ అవసరాన్ని గుర్తించి వెనువెంటనే ఫైర్ స్టేషన్ మంజూరు చేసినచో సమస్య పరిష్కారమవుతుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యురాలు శ్రీమతి సురేఖగారు వారి నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ విషయాన్ని హోంశాఖమంత్రిగారి దృష్టికి తీసుకవెళ్ళి, వారికి ఆ సమాచారాన్ని అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-1): అధ్యక్షా, నా నియోజకవర్గంలో 147 పడకల సామర్థ్యంతో విక్టోరియా ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్ ఉంది. ఆ హాస్పిటల్ దాదాపు ఉత్తరాంధ్ర జిల్లాల గర్భిణీ స్త్రీలకు దేవాలయంగా ఉంది. కానీ ఇప్పుడు ఉత్తరాంధ్రలో జనాభా విపరీతంగా పెరగడంతో అక్కడ దాదాపు యాభై నుంచి వందల పడకలు అదనంగా కల్పించవలసిన అవసరముంది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగారు ఆ ఆసుపత్రికి అదనపు భవన నిర్మాణం మరియు అదనపు పడకలతో బాటు ఆధునిక వైద్య పరికరాలు కూడా కల్పించవలసిందిగా కోరుతున్నాను. గతంలో హెచ్‌పీసీఎల్‌వారు హాస్పిటల్‌ను సందర్శించినపుడు తమ సంస్థనుంచి యాభై అదనపు గదులకు సరిపడ భవన నిర్మాణం చేసేందుకు వీలుగా కోటి రూపాయలు ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వంనుంచి వైద్య, ఆరోగ్య శాఖమంత్రిగారు కూడా కోటి రూపాయలు మ్యాచింగ్ గ్రాంటుగా మంజూరు చేస్తే, రెండు కోట్ల రూపాయలతో భవనాలు నిర్మిస్తే అదనంగా గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు చక్కనైన వైద్య సదుపాయం కల్పించడానికి అవకాశం ఉంటుంది. కావున సంబంధిత మంత్రిగారు వెంటనే స్పందించి అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావుగారు చెప్పిన విధంగా విక్టోరియా ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్‌లో అదనపు వసతి, అదనపు పడకల ఏర్పాటు విషయంలో సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి, ఆ సమాచారాన్ని వారికి అందించడం జరుగుతుంది.

## ప్రత్యేక ప్రస్తావన

## ప్రపంచ అంగవికలుల దినోత్సవం సందర్భంగా

MR. SPEAKER: Today being the World Disabled Day, Ms. Christine Lazares will make a mention.

MS. CHRISTINE LAZARES: Mr. Speaker Sir, the entire World is celebrating the World Disabled day today. First or all, I would like to thank our Hon'ble Chief Minister for sanction of a whopping sum of Rs.5.00 crores towards pensions for disabled irrespective of age. Earlier it was Rs. 50/- and thereafter enhanced to Rs. 200/-. Today every disabled person will get Rs.500/- or Rs.1000/- depending upon severity.

Planning Commission, WHO and NSS have recognized that 10 per cent of our population are disabled. 70 per cent of these disabled are below poverty line and we need to look at them. Literacy rate among these 70 per cent is only 20 per cent. So, there is a grave need for us to look at issues of education, training and employment. The disabled people have many dreams. There is an Act called 'Disabilities Act, 1955' and if it is implemented in its letter and spirit, it would greatly benefit the disabled.

There is a need to enhance the present reservation from 3 per cent to 6 per cent because many of the disabilities have been included in the law meant for reservation and I am sure that it is a very important issue for them. There is also a need to implement reservation in promotions also for disabled. They are deserving for the same and in fact the Act of 1985 provides for it. They should also be given medical certificate. Earlier there has been a proposal for issuance of Multi-purpose Identity Cards. This needs to be looked into. This is my 25th year of my service for disabled. It is very difficult for teachers to teach the disabled in Sign language. The teachers and other persons working in Government offices need training in Sign language and I am sure, the Government will definitely provide to them. The benefits under various schemes like Housing, Education etc., should be extended to the disabled also. Still, many of them don't have ration cards thereby they are losing many facilities. I request the Government to ensure that all the disabled received ration cards.

Many illiterate disabled people are there. There is a need to see that they are trained and employed. I request the Government and Governmental Agencies to please ensure that small jobs like house-keeping, cleaning etc., are made available to them.

I thank you so much for giving me this opportunity.

MR. SPEAKER: Even the House wishes all of them the World Disabled Day. I am sure, the Hon'ble Minister will look into them as suggested by you.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ః అధ్యక్షా, వరల్డ్ డిజేబుల్డ్ డే సందర్భంగా క్రిస్టిన్ లాజరస్‌గారు డిజేబుల్డ్ గురించి ప్రస్తావించారు. మీరు కూడా ఈ సభద్వారా వారికి శుభాభినందనలు తెలియజేశారు. వారు చేసిన అనేక సూచనలను ప్రభుత్వం గుర్తించి తగిన సమాచారాన్ని వారికి అందించడం జరుగుతుంది.

మ.12.40

MR.SPEAKER : Now the calling attention listed is being postponed. We have to take up the short discussion on Babli Project. What is your submission Janardhan Reddy Garu?

## సభా కార్యక్రమము

## ముఖ్యమంత్రిగారు డా.ఎస్.జనార్ధనరెడ్డి గారిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యాలపై

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ఎలక్ట్రిసిటీ గురించి ప్రశ్నించిన సందర్భంలో సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇస్తూ కడకు వారు అన్న మాటలను వారి మాటల్లోనే నేను చదివి వినిపిస్తున్నాను. వారు చివరగా ఏమన్నారంటే "రా, రేపు ఏప్రిల్ మాసంలో జనార్ధన్, నువ్వు గానీ నీ వెనుక ఉన్న వాళ్లు గానీ ఎంత మంది గెలుస్తారో నేను చూస్తాను ఎన్నికల్లో "

సార్, మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేకపోతే ఇదేమన్నా ఫ్యూడల్ వ్యవస్థా? నేను ఈ ముఖ్యమంత్రిగారికి ఒక విషయం తెలియచేయదలచుకున్నాను. ఇవాళ నేను గానీ మా వెనుక ఉన్న వాళ్లుగానీ ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాల మీద అభివృద్ధి మీద, ఈ ప్రభుత్వ అసమర్ధత మీద మేము పోరాడుతున్నాం గానీ మా బాధ్యత మేము నిర్వహిస్తున్నాం. హిట్లర్ చరిత్ర మీకు తెలియంది కాదు. దురంహకారంతో విర్రవీగిన హిట్లర్ పరిస్థితి చివరకు ఏమైంది?

MR.SPEAKER : If you have any objections to that is spell it out కానీ .....

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : చివరకు హిట్లర్ ఉరేసుకొని చనిపోయాడు. అహంభావం, ఇంకా ఫ్యాక్షన్ బుద్ధులు పోకపోవడం బాధాకరం. సార్ నేను ఒక్కటే చెబుతున్నాను. ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొంటారు. నేను ప్రజల దయాదాక్షిణ్యం మీద, వారి ఆశీర్వాదం మీద ఉన్నాను. నా సేవలు వారు గుర్తించి వారు నన్ను గెలిపిస్తారు గానీ ఈ ముఖ్యమంత్రి అక్రమంగా ఆర్జించిన డబ్బుతోనో.......

MR.SPEAKER : Yes, now leave it. That's enough. Now again you are converting. Janardhan Reddy garu, you wanted to make a mention, మీరు ఒక్క నిముషం వినండి.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, ఈ ముఖ్యమంత్రి గారు ధనబలంతో ఏమన్నా చేద్దామనుకుంటున్నారేమో? ప్రజా బలం నాకుంది. నా ప్రజలు వీళ్ల ఆటలు సాగనీయరు. అదే విధంగా ఈ ముఖ్యమంత్రి గారి అక్రమాలు, అవినీతి నిన్నే కాదు, నీ వెనుక ఉన్న మొత్తం కాంగ్రెస్ పార్టీ వాళ్లను తుదముట్టిస్తుంది, ఎన్నికల్లో మీరంతా ఓడిపోవడం ఖాయం. మీకు డిపాజిట్లు కూడా రావు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రశాంతంగా మొదలు పెట్టి పాపం వారు ఎంత ఆవేశంగా మాట్లాడారో చూశాం. అధ్యక్షా, తమరు కూడా నోటీస్ చేశారో లేదో ......

(శ్రీ కె.అచ్చన్నాయుడుచే సభకు అంతరాయం)

మీకిదేమలవాటు. ఎక్కడ నేర్చుకొచ్చారు? అచ్చన్నాయుడు గారు మీ సీట్లో మీరు కూర్చుని మాట్లాడటం మర్యాద. రన్నింగ్ కామెంటరీ మానివేయండి. మీకు మంచిది కాదు. మీరు మీ సీట్లో లేరు.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ఆయన ఎక్కడ కూర్చుంటే మీకెందుకు?

శ్రీ కె.రోశయ్య : ఎక్కడబడితే అక్కడ కూర్చుంటారు. ఇక్కడ కూర్చుంటారు. బయట కూర్చుంటారు. మీ ఇష్టం వచ్చిన చోట కూర్చోటానికి కాదు ఇది. అధ్యక్షా, నేను ఒక్క మాట చెబుతున్నాను. వారు అనుమతి తీసుకొని ఏదో మెన్షన్ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి గారు "రా" అన్నారు అని అంటున్నారు. అసలు ఈ సభ మొదలైన తరువాత ఖబడ్దార్ అని మీరు ఎన్నిసార్లు అన్నారు. అంటే ఏమిటి దానర్థం?

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : రికార్డులు తీయండి.

శ్రీ కె.రోశయ్య : ఊరుకోవయ్యా, మనుషులమై పుట్టిన తరువాత నీతి మీద నిలబడాలి. ఒక మాట అంటే నేనన్నాను అని చెప్పే ధైర్యం ఉండాలి. అన్న మాట నేననలేదు అని అంటారా?

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : ఇప్పుడు కూడా అంటాను ఖబడ్దార్ అని.

శ్రీ కె.రోశ య్య : నేను కూడా అదే చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు, మీరు నిత్యం అయిపోయింది, ఆరు మాసాలు ఆగండి, నాలుగు మాసాలు ఆగండి నేను ముఖ్యమంత్రిని అవుతాను, నేను ముఖ్యమంత్రిని అవుతానని పిచ్చిగా మాట్లాడుతుంటే దానికి జవాబు చెప్పారు. మీరు మాట్లాడుతున్న పిచ్చి మాటలకు జవాబు చెప్పారు. దానికెందుకు ఉలికి పడతారు. మీరు ఎవరూ ఓడించలేరని ఇప్పుడు చెప్పారు.

(అంతరాయం)

నాకు సభ్యత తెలుసు. స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను. మీరు నన్ను కూర్చోమని, నిల్చోమని రెండూ చెప్పక్కర లేదు. ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు వారు అక్కడే ఉన్నారు. ఏమీ జవాబు చెప్పలేదు. బయటకు వెళ్లి రాసుకొని వచ్చి ఇప్పుడు జవాబు చెబుతున్నారు. సార్ నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ సభలో ఎవరు తొందరపడుతున్నారు. సభా కార్యక్రమాలు ఎలా విఘాతం కలుగుతున్నాయి? దేశమంతా చూస్తున్నారు, కనుక న్యాయనిర్ణేతలు ప్రజలు. మీరు చెబుతున్నారు, ప్రజలు ఓడించడం గానీ, గెలిపించడం గానీ చేస్తారు. దీంట్లో రెండు లేవు కదా. మీకొకటి, మాకొకటి లేవు కదా. ప్రజలు మీ వెంట ఉన్నారు కాబట్టే ఒకరితో సాధ్యం కాదని రెండు, మూడు, నాలుగు జత కట్టుకొని వస్తున్నారు. బయట ఉన్న వాళ్లను, లోపల ఉన్న వాళ్లను దించుకొంటున్నారు. బలం బాగా ఉంది కాబట్టి.

MR.SPEAKER : Now discussion will continue on Bably project.

## లఘుచర్చ(కొనసాగింపు)
## బాబ్లీ ప్రాజెక్టు గురించి

శ్రీ ఈటెల రాజేందర్ : స్పీకర్ సార్, బాబ్లీ ఇస్యూ అంటేనే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఇస్యూ అన్నట్లు లెక్క. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ గురించి మీకు మాకంటే ఎక్కువ అనుబంధం, అనుభవం ఉన్న విషయం తెలుసు. ముఖ్యమంత్రి గారిని మొన్న కలిసిన సందర్భంలో తప్పకుండా ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య ఇది రాజకీయం కంటే పరిష్కారానికి నోచుకోవాల్సిన సమస్య అని చెప్పి వారు మాట్లాడినప్పుడు

అమలవుతుందేమోనని మేము సంతోషపడ్డాం. కానీ 30 వ తారీఖు నాడు అఖిల పక్షాన్ని పిలిచి అసెంబ్లీలోనే ఒక అవగాహనకొద్దామని వారన్నారు. కానీ అది జరగలేదు.  అంటే ప్రభుత్వానికి ఈ సమస్య పట్ల ఎంత నిజాయితీ ఉందో ఆ ఒక్క సందర్భంలోనే అర్థమైంది. నిన్న మా మిత్రులు శ్రీధర్‌బాబు గారు బాబ్లీ ప్రాజెక్టు మీద మీకు ఎంత చిత్తశుద్ధి ఉందని అన్నారు. వాస్తవంగా వారు అధికార పార్టీలో ఉన్నారు కాబట్టి మాట్లాడకపోవచ్చు గానీ జిల్లాలో SRSP ప్రాజెక్ట్‌కి సంబంధించిన అంశం వచ్చినప్పుడు రైతాంగం అంతా వచ్చి చివరి గ్రామాలకు నీళ్లు రావట్లేదని వారు మొర పెట్టుకున్నప్పుడు, మేము పడుతున్న తపన, మేము చెందుతున్న ఆవేదన ఇంతా అంతా కాదు. అదృష్టమేమంటే ఈ SRSP ప్రాజెక్ట్ కిందనే ఇరిగేషన్ శాఖ మంత్రి గారు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారున్నారు. గౌరవనీయులు రత్నాకరరావు గారున్నారు. మా జీవన్‌రెడ్డి గారు కూడా ఉన్నారు.  అనేక సందర్భాల్లో ఏమి చేయాలా అని తలకాయ పట్టుకొని ఏదో పద్ధతిలో దీన్ని సాల్వ్ చేసుకోవాలని ఆలోచించిన సందర్భాలు అనేకం ఉన్నాయి కాబట్టి నేను దీన్ని రాజకీయం కోణం కంటే కూడా ఇది తెలంగాణా ప్రజల జీవన నాడి కాబట్టి, ఇది బ్రతుకు సమస్య కాబట్టి, ఆకలి సమస్య కాబట్టి వెనుకపడున్న తెలంగాణా ప్రాంత కన్నీటి బాధ కాబట్టి దీని పట్ల అన్నీ పార్టీలు ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచించాలని చెప్పి తెలంగాణా బిడ్డగా నేను అప్పీల్ చేస్తున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు, ఈ ప్రాజెక్టు 1963లో ఆనాటి ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా భూమి పూజ చేయబడింది. మీకు తెలుసు. ప్రపంచంలోనే ఈ దేశంలో ఒక ప్రాజెక్టుకు భూమి పూజ చేయబడి పూర్తి కాకుండా ఉన్న ప్రాజెక్టు 45 సంవత్సరాలు గడచి పోయినా కూడా పూర్తి కాకుండా ఉన్నటువంటి ఏకైక ప్రాజెక్టు SRSP ప్రాజెక్టనే విషయాన్ని మనం మరచి పోకూడదు.  ఎన్‌టిఆర్ గారు అధికారంలోకి వచ్చిన రోజుల్లో ఆనాడు మద్రాసుకు త్రాగు నీరివ్వాలని తెలుగు గంగ ప్రాజెక్టు మొదలు పెడితే 450 కిలోమీటర్ల కాలువను 10 సంవత్సరాల కాలంలోపూర్తి చేసి నీళ్లిచ్చిన సందర్భం ఉంటే ఇవాళ SRSP ప్రాజెక్టు మొత్తం కలిస్తే కూడా 360 కిలోమీటర్లు మాత్రమే.

మ. 12.50

ఆ 360 కిలోమీటర్ల ప్రాజెక్టుకు , 45 సంవత్సరాలు గడిచినా కాలువలు కూడా పూర్తి కాలేదంటే తెలంగాణా ప్రాజెక్టు కాబట్టే, ఇది పూర్తిగా వెనుకబడిన ప్రాంతం కాబట్టే.  సమైక్య రాష్ట్రంలో తెలంగాణా ప్రజానీకానికి న్యాయం జరగదు కాబట్టే,  ఇవాళ ఈ ప్రాజెక్టు పూర్తి కాలేదనడానికి సజీవ సాక్ష్యం అధ్యక్షా. దీనికంటే, ఎక్కువగా ఆ ప్రాజెక్టు గురించి చెప్పాల్సిన అవసరం లేదు.  మా బాధంతా ఏమిటంటే, ఇవాళ ఇదే ఏ ఆంధ్రా ప్రాంతానికో నీళ్లిచ్చే  ప్రాజెక్టైతే, దీనిపట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండేది, దీనిపట్ల ప్రభుత్వానికి తపన ఉండేదనే విషయం అర్థమైపోయింది.

ఇవాళ మా తెలంగాణా ప్రాంతంలో, ఎస్‌ఆర్‌ఎస్పీ ప్రాజెక్టు క్రింద నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం మొదలైన 6 జిల్లాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు ఇది. అధ్యక్షా, మీకు తెలుసు నిజామాబాద్‌కైతే చాలా తక్కువ.  ఒక సరస్వతీ కాలువ కావచ్చు...

మిస్టర్ స్పీకర్ ః నిజామాబాద్ లక్ష్మీ కాలువ.

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, మొత్తం కలిపితే కూడా చాలా తక్కువ. మా ప్రాంతంలో కరీంనగర్ జిల్లాకు దాదాపు 5,68,000 ఎకరాల భూమికి నీరందించాలని స్టేజ్ – 1 క్రింద నిర్ధారించబడింది. కానీ, కరీంనగర్ జిల్లాలో నిర్దేశించుకున్న ఆయకట్టు చివరి గ్రామాలకు ఒక కమలాపూర్ నియోజకవర్గమే కాదు, మంథని నియోజకవర్గం గాని, చొప్పదండి నియోజకవర్గం గాని, అలాగే మన గౌరవ మంత్రివర్యులు శ్రీ జె. రత్నాకర్‌రావు గారి కాన్‌స్టిట్యూయెన్సీ బుగ్గారం కానివ్వండి, చివరి గ్రామాలకు ఏనాడూ కూడా నీళ్లు పోలేదు. అంతేగాకుండా, ఇవాళ ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు క్రింద ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారంగా స్టేజ్–1 మరియు స్టేజ్ – 2 క్రింద 14,40,000 ఎకరాలకు నీళ్లిస్తున్నామని చెబుతున్నారు. మొన్న మన గౌరవనీయులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు స్వయంగా చెబుతున్నదేమంటే – స్టేజ్ – 1 కైతే పూర్తి స్థాయిలో ఇప్పటికే 9,64,000 ఎకరాలకు నీళ్లిస్తున్నామని చెప్పారు. స్టేజ్ – 2 కి కూడా నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కాలువలు పూర్తి చేయబడ్డాయి, ఈ సంవత్సరం నుంచే నీళ్లు కూడా ఇస్తున్నామని స్వయంగా ప్రకటించారు. కానీ ఈనాటికి కూడా మా లెక్క ప్రకారంగా 9,64,000 ఎకరాలకు నీళ్లు రావడం లేదు. కేవలం 6 నుంచి 7 లక్షల ఎకరాల కంటే నీళ్లు ఎక్కువ రాలేదు. ఇవాళ వరంగల్ జిల్లాకు సంబంధించి మా మంత్రి గారు స్వయంగా చెప్పారు. వారి లెక్కల ప్రకారం స్టేజ్ – 1 క్రింద 3,60,000 ఎకరాలకు నీళ్లొస్తున్నాయని చెబుతున్నారు. నేను అడుగుతున్నాను. వరంగల్ జిల్లాకు కనీసం ఈనాటి వరకూ లక్షన్నర ఎకరాలకన్నా నీళ్లిచ్చిన సందర్భాలున్నాయా? అనేది మంత్రిగారు లెక్కలు చెప్పాలని అడుగుతున్నాను. ఈ రోజు మొత్తం స్టేజ్ – 1 గాని, స్టేజ్ – 2 గాని కావచ్చు, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గావచ్చు, గుత్ప అలీ సాగర్, నిజాంసాగర్ క్రింద మళ్లీ టేల్‌ఎండ్ ప్రాంతాలకు నీళ్లు రాకపోతే స్థిరీకరించుట కావచ్చు, ఇలా మొత్తం కలిస్తే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలి. అలా ఇవ్వాలంటే, మన లెక్క ప్రకారం చూసినా, లేకపోతే మొన్న మంత్రిగారే స్వయంగా ప్రకటించారు – పోలవరం ప్రాజెక్టు క్రింద ఒక్క టిఎంసికి 3,600 ఎకరాలకు నీళ్లు పారతాయని చెప్పారు. అంతకాకపోయినా, ఎస్ఆర్ఎస్పీ క్రింద ఈ ప్రభుత్వం చెప్పినట్లు ఒక టిఎంసి వాటర్‌కి 10 వేల ఎకరాలు పారుతుందనుకున్నా కూడా రెండు పంటలు కలిపి మాకు కనీసం నాలుగు వందల టిఎంసిలు వస్తేనే తప్ప, ఈ ఆయకట్టు పారే ఆస్కారం లేని విషయాన్ని మంత్రిగారు గుర్తుపెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

( గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

మీకు తెలుసు అధ్యక్షా. మొన్న ఇంత పెద్ద ఎత్తున వర్షాలుపడుతున్నా కూడా, మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల నీళ్లు రాలేదు. మొన్నటిసారి నిజాంసాగర్ ప్రాజెక్టు మొట్టమొదటిసారి నిండి, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుకి నీళ్లు వస్తున్నాయే తప్ప, మన ఎస్ఆర్ఎస్పీ మత్తడి పడే పరిస్థితి వచ్చిందంటే, ఇవాళ మహారాష్ట్రలో వాళ్లు ఏవిధంగా చెరువులు, కుంటలు తవ్వుకున్నారో పరిస్థితి మీకు అర్థమవుతుంది అధ్యక్షా. ఇవాళ మహారాష్ట్ర లెక్కల ప్రకారమే చిన్న నీటి వనరులతోటి, చెరువులు, కుంటలుతోటి 5 వేల చెరువులు, కుంటలను అభివృద్ధి చేసుకున్న చరిత్ర అక్కడున్నది. అంతేకాదు ఎస్ఆర్ఎస్పీపైన వాళ్లకేదైతే బచావత్ అవార్డు ప్రకారంగా 1985 లో 65 టిఎంసిల నీళ్లు అలకేట్ చేసారో, ఆ అలకేషన్‌లో దాదాపుగా 5 ప్రాజెక్టులు అంటే విష్ణుపురి, మంజీరాలాంటివి కట్టుకుని ఇప్పటికే 60 టిఎంసిల నీళ్లు వాడుకుంటున్న విషయం మీకు తెలుసు. ఇవాళ బాబ్లీ, బాబ్లీ అని ప్రచారమైంది. కానీ బాబ్లీతోబాటుగా 12 ప్రాజెక్టులు... దాదాపు అన్నింటి విషయంలో కూడా డిజైన్ ఒక్కటే వుంది. ఒక్కొక్క ప్రాజెక్టులో కనీసం ఎంతలేదన్నా మూడు టిఎంసిల నీటిని అట్టిపెట్టుకునే కెపాసిటీ మాత్రమే కాకుండా, గతంలో ఏవిధంగానైతే ఈ విష్ణుపురిగాని, దూద్రా గాని, మంజీరా లాంటి ప్రాజెక్టుల మీద, లిఫ్ట్

ఇరిగేషన్లు పెట్టుకుని, త్రాగేనీళ్ల పేరిట, సాగు నీటి పేరిట చెప్పుకున్న 60 టిఎంసిల నీటి కంటే కూడా దాదాపు 30 టిఎంసీలు, 40 టిఎంసీల నీటిని ఎక్కువ వాడుకున్న చరిత్ర ఇప్పటికే వుంది. అనేకమార్లు మేం చెప్పాం. ఒకవేళ మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాదిరిగా, 60 టిఎంసీలే వాడుతున్నారా, లేక ఎక్కువ వాడుతున్నారా అనే దాని మీద పరిశీలన చేసేందుకు కేంద్ర జలవనరుల సంఘానికి ఫిర్యాదు చేసాం. అది పరిశీలించకపోగా, ఇవాళ త్రాగే నీళ్ల పేరిట, కేంద్ర జల సంఘానికి తెలియజేయకుండా, కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండా, కనీసం 6 రాష్ట్రాలతో సంబంధమున్న నదిమీద, ఆ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కన్సల్ట్ చేసి ఏ ప్రాజెక్టులు కట్టుకోవాల్నో ఆ ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచి, ఆ నార్మ్స్ అన్నీ తుంగలోకి తొక్కి, ఆ నష్టాలన్నీ పక్కకు సెట్టి కేవలం 9 టిఎంసీల నీటిని త్రాగే నీటి కోసం వాడుకుంటున్న పేరిట ఇవాళ ప్రభుత్వం 12 ప్రాజెక్టులను కడితే, ఇవాళ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వుంటున్నదంటే ఈ ప్రభుత్వం యొక్క బాధ్యత ఏంది? ఈ ప్రభుత్వం యొక్క తీరుతెన్నులేమిటో దీన్నిబట్టే అర్థమవుతుంది.

అధ్యక్షా, మా బాధంతా కూడా ఏదో ప్రభుత్వాన్ని ఎండగట్టడం కాదు. మా బాధంతా కూడా ఇప్పటికే స్టేజ్ – 1 కే నీళ్లు రానటువంటి ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు. ఇవాళ ఫ్లడ్ ఫ్లో కెనాల్ కొన్ని వేల కోట్ల రూపాయలు పెట్టి తవ్వుకుంటున్నాము. స్టేజ్ – 2 క్రింద మా తుంగతుర్తి ఎమ్మెల్యే దామోదర్‌రెడ్డి గారితో కలిసి మొన్న ఆ కాలువ దగ్గరకుపోయి చూస్తే అందులో పల్లేరులు మొలిచాయి, జిల్లేళ్లు మొలిచాయి. అక్కడి వాళ్లంటున్నారు – మీ వరంగల్‌కే నీళ్లు రాకపోతే, మా ఖమ్మంకి, నల్గొండకి నీళ్లెట్లా వస్తాయని ప్రశ్నించే పరిస్థితి దాపురించింది. అందుకని మేము ఒక్కటే కోరుతున్నాం. ఈ ప్రభుత్వం కోర్టుకు తెలియజెప్పినప్పుడు, ఎంత సమాచారం లేకుండా, ఎంత బాధ్యతారహితంగా చెప్పిందో అందుకు కోర్టు చివాట్లు పెట్టిన సందర్భాలున్నాయి. మా తెలంగాణ రాష్ట్ర సమితికి సంబంధించినటువంటి ఎం.పి. ఒకరు, కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ ఎంపి, మధుయాష్కీ గారు, టిడిపికి చెందిన గౌరవ ఎంపి దయాకర్‌రావు గారు కోర్టులో ఇంప్లీడ్ అయ్యి ' ఇది అన్యాయమైంది, ఈ ప్రభుత్వం ఒకటే ప్రాజెక్టుపైన కేసు వేసింది, అట్లా కాదు మొత్తం 12 ప్రాజెక్టులను కూడా మీరు ఆపాలి ' అని చెప్పి వారు కోరితే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరైతే అడ్వకేట్‌గా వున్నారో ఆ పరాశయుడు గారు ఏమన్నారంటే – ఇది రాష్ట్రాలకు సంబంధించిన సమస్య, మీది కాదు, మీరు ప్రైవేట్ వ్యక్తులు వేయాల్సిన అవసరం లేదు, దీన్ని డిస్మిస్ చేయాలని చెప్పిన సందర్భంలో ఎంత నిస్సిగ్గుగా, ఎంత బాధాకరమైన విషయం అధ్యక్షా. ఆ జడ్జెస్ పాపం ఏమన్నారంటే – మీరు ఏ పక్షాన వాదిస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. మీరు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం తరపునుంచి వచ్చారా, ఆంధ్ర ప్రాంత ప్రజల కన్నీళ్లు తుడవడానికి వచ్చారా? మహారాష్ట్ర పక్షాన వకాల్తా పుచ్చుకోవడానికి వచ్చారా? అని చెప్పి, కేవలం ఇద్దరు జడ్జీలు రవీందర్ గారు గాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కృష్ణన్ గారు కూడా చాలాసార్లు మందలించడం జరిగింది.

ఇవాళ ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. మీరు తక్షణమే ఈ 12 ప్రాజెక్టులూ ఆపే ప్రయత్నం చేస్తారా, లేదా? ఒకవేళ ఆపనట్లైతే, ఇవాళ మొత్తం ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు క్రింద నీళ్ల చుక్క రాకపోతే, ఇప్పటికే నీటి అవసరాలేమిటో మీకు తెలిసిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా మనం చూస్తున్నాము. ఈ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు పుట్టుకే నీళ్ల దగ్గర పుట్టింది కాబట్టి నీళ్ల అవసరమేమిటో, నీళ్లకున్న ప్రాముఖ్యతేమిటో మనకు తెలుస్తోంది. ఇవాళ కంప్యూటర్లు కాదు మనకు కావాల్సింది. ఇవాళ అశేష ప్రజానీకాన్ని అక్కున చేర్చుకుని, అన్నం పెట్టగలిగే గొప్ప గుణమున్న తల్లి భూమాతే కాబట్టి, ఇవాళ ఆ గుక్కెడు నీళ్లకు భూమి తల్లి నోచుకోకపోతే, తెలంగాణ ప్రాంత ప్రజల కళ్లల్లో మట్టికొట్టినట్లు కాదా? అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించదలుచుకున్నాను. అందుకనే అధ్యక్షా, ఒకటి... ఇవాళ మా ఎంపీలెవరైతే ఇంప్లీడై సుప్రీంకోర్టులో

వాదిస్తుంటే, మొన్న 24 వ తారీకునాడు ఎంత బాధ్యతలేకుండా అంటే.. వాళ్లు దాన్ని రాకుండా చేసే ప్రయత్నం చేసారు. కనీసం ఇది చాలా తీవ్రమైనటువంటిది, ఇది చాలా అవసరమైంది, ఇది వెంటనే రావాల్సింది అని అడిగే నాథుడు లేడంటే, ఈ ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టులపైన ఎంత నిబద్ధత వుందో దాన్ని బట్టి అర్థమవుతోంది.

మ.1.00

పోలవరం ప్రాజెక్టు క్రింద వున్న భూములలో రెండు పంటలు పండించిన తరువాత కూడా మూడవ పంట పండించుకోవడం కోసం అనుమతి లేకపోయినా ఆఘమేగాల మీద మాలాంటి వాళ్ళను ఆడిపోసుకొని అయినా ప్రాజెక్టులు కడుతున్నారు. అలాసే పులిచింతల ప్రాజెక్టు కట్టవద్దని మేము ఆపడానికి ప్రయత్నం చేసినా, అనుమతులు లేకపోయినా ఆదరబాదరాగా కట్టుకుంటున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలకు వున్న ఏకైక ఆశ, ఏకైక శ్వాస అయినటువంటి ఎస్ఆర్ఎస్పి విషయంలో మాత్రం మీకు నోళ్ళు ఎందుకు పెగలడము లేదో, మీకు చేతులు ఎందుకు రావడం లేదో ఈ సందర్భంగా అడుగుచున్నాను. సమైక్య రాష్ట్రంలో ఇప్పటికి 52 సంవత్సరాలు గడచినా కూడా తెలంగాణ ప్రాంతానికి నీళ్ళు రానివ్వరని, ఇక్కడ వున్న ప్రజలకు ఉద్యోగాలు రావని అర్థమైపోయింది. అభివృద్ధి రానివ్వరని అర్థమైపోయింది. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు అన్నట్లుగా ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని తక్షణమే అఖిల పక్ష పార్టీని తీసుకుని ఢిల్లీకి వెళ్ళి మాట్లాడి మహారాష్ట్ర ప్రభుత్వం కడుతున్న 12 ప్రాజెక్టులను ఆపే ప్రయత్నం చేయకపోతే తెలంగాణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి వుండదు. ఈ ప్రభుత్వంలో చాలా మంది మంత్రులు అధికారపార్టీలో వున్నందున ఈ రోజు మాట్లాడకపోవచ్చు కాని, ఈ బాధ చాలా తీవ్రమైందిగా అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో వేరే ప్రాజెక్టుల క్రింద ఎక్కడా లేని వారబంది ప్రోగ్రాం ఒక్క ఎస్ఆర్ఎస్పిలో మాత్రమే వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద కుడి కాలువను తీసుకోండి, లేకపోతే గోదావరి క్రింద వున్న ప్రాజెక్టులను తీసుకుంటే ఎక్కడా కూడా కరెంట్ పోల్స్ కాని, వైర్లు కాని, బోర్లు కాని, బావులు కాని వుండవు. ఒక్క ఎస్ఆర్ఎస్పి లో మాత్రమే బోర్లు లేకుండా, బావులు లేకుండా, చెరువులు నిండకుండా వ్యవసాయం నడవడం లేదంటే ఈ ప్రాజెక్ట్ మాకు ఎంత నమ్మకాన్ని కలుగచేస్తుందో, ఈ ప్రాజెక్ట్ మాకు అసలు నీళ్ళు ఇస్తుందో, లేదో అనే దానిని బట్టే మీరు పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వారబంది ప్రోగ్రాంలో మిగతా ప్రాజెక్టుల క్రింద వున్న ఆయకట్టుకు ఒకసారి నీళ్ళు ఇస్తామని ప్రభుత్వం నోటిఫై చేస్తే నాలుగు నెలలకు సరిపడా నీళ్ళు వస్తాయి. కాని ఎస్ఆర్ఎస్పి క్రింద 10 రోజులు నీళ్ళు వస్తే ఏడు రోజులు నీళ్ళు రాని పరిస్థితి వుంది. మొగుళ్ళపల్లి, వరంగల్ లాంటి చివరి గ్రామాలకు కాలువ స్టార్ట్ అయిన ప్రదేశానికి ఐదు రోజులకు నీళ్ళు వస్తే కాలువ చివరికి వచ్చేటప్పటికి చుక్కనీరు కూడా రాని దౌర్భాగ్యకరమైన పరిస్థితి వుంది. ఈ అనుభవం మా వాళ్ళందరికీ తెలుసు. శ్రీధర్ బాబు గారేమో ముఖ్యమంత్రి గారి వద్ద ఇన్ఫ్లూయన్స్ చేసుకొని వారి ప్రాంతంలోని చివరి గ్రామాలకు వేరే విధంగా నీళ్ళు తెచ్చుకోవడానికి లేక వేరే విధంగా గోదావరికి లిఫ్ట్ ఇరిగేషన్ తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్న సందర్భం తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే తెలంగాణ ప్రాంత ప్రజలు చాలా మంది దుబాయి మొదలైన ప్రాంతాలకు వలసలు పోతున్నారు. తెలంగాణ ప్రాంత రైతాంగం బావుల పేరిట, కరెంట్ మోటార్ల పేరిట లక్షలాది రూపాయలు అప్పులు చేసి వాటిని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వుంటే, ముఖ్యమంత్రి గారేమో ప్రభుత్వం ఎక్కడైతే బాధ వుందో అక్కడ వుంటుందని, మా ప్రేయారిటీ అణగారిన వర్గాల అభివృద్ధని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధని చెపుతున్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతంలో ఎక్కడైనా కొత్త ఆయకట్టుకు నీళ్ళు ఇచ్చిన సందర్భాలున్నాయా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. గుత్ప, అలీసాగర్లకు నిజాంసాగర్ క్రింద నీళ్ళు పారకుండా హైదరాబాద్కు నీళ్ళు తెచ్చుకొని వాటిని ఎండబెడితే, ఆ ప్రాజెక్టుల క్రింద ఎక్కడైతే నీళ్ళు రావడం లేదో ఆ పంట పొలలాకు మాత్రం నీళ్ళు ఇస్తున్నారు తప్ప అదనంగా

ఒక్క ఎకరానికి కూడా ఈ నాటి వరకు తెలంగాణ ప్రాంతానికి నీళ్ళు ఇచ్చిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో 50 శాతం బడ్జెట్‌ను తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఖర్చు పెడుతున్నామని చెప్పడం అంకెల గారడి తప్ప ఈ ప్రభుత్వానికి నిజాయితీ లేదనే విషయం స్పష్టంగా అర్ధమౌతోంది. ఇలాంటి పరిస్థితే కనుక కొనసాగితే గౌరవ మంత్రి గారి స్వంత జిల్లా వరంగల్‌లోని మహబూబాబాద్‌కు గాని, ములుగు ప్రాంతాల్లో కాని వున్న పంట కాలువలకు నీళ్ళు ఇచ్చే ఆస్కారం వుందా అని ప్రశ్నిస్తున్నాను? నాకు తెలిసి ఏ నాడు కూడా ఆ కాలువలలో నీరు పార లేదు. ఒకవేళ నీరు పారుతున్నదంటే అక్కడున్న చెరువులను , కుంటలను నింపుకోవడానికే తప్ప ఏ నాడు కూడా నీరు పారలేదు. ఇది 6 జిల్లాలకు సంబంధించిన ఆత్మఘోష కాబట్టి, వెనుకబడిన తెలంగాణ ప్రాంత ప్రజలకు సంబంధించిన అంశం కాబట్టి ఈ ప్రాంత ప్రజల కన్నీళ్ళు తుడవవలసిన బాధ్యత తెలంగాణ మంత్రిగా వారి మీద వుంది కనుక తక్షణమే కేంద్ర జలసంఘానికి ఈ విషయాలపై నివేదిక పంపించాలని మంత్రి గారిని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వంలోను, మహారాష్ట్రలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే వున్నాయి. ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వంతో కాంగ్రెస్ పార్టీ కుమ్మక్కైందా, ఏమైనా మాచ్ ఫిక్సింగ్ చేసుకుంటున్నారా లేక తెలంగాణ ప్రాంతాన్ని ఏమైనా నట్టేటా ముంచడానికి ప్రయత్నిస్తున్నారా అని అనుమానపడే పరిస్థితి వుంది కాబట్టి దీని నుండి బయట పడాలంటే మీరంతా ఇన్‌ఫ్లూయన్స్ చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపుచేయించాలి. మహారాష్ట్ర ప్రభుత్వానికి కాని, మహారాష్ట్ర ప్రజలకు కాని మేమేమి వ్యతిరేకం కాదు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం మహారాష్ట్రకు నిజంగా, న్యాయపరంగా నీళ్ళు వచ్చే ఆస్కారం వుంటే వాడుకోనివ్వండి. కాని కేటాయింపులు లేకపోయినా కూడా అక్రమంగా, దొడ్డి దారిన త్రాగే నీటి కోసం 12 ప్రాజెక్టులు కట్టుకుంటే, వాటి మీద లిఫ్టులు పెట్టుకొంటే 8 టిఎంసీల నుండి 10 టిఎంసీల వరకు నీళ్ళు వాడుకునే ప్రమాదం వుంది. బాబ్లీ ప్రాజెక్ట్ ఫోకస్ కావడానికి కారణం ఏమిటంటే మన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్ల రూపాయల చిల్లర ఎస్ఆర్ఎస్‌పి క్రింద మహారాష్ట్ర లోని ముంపుకు గురైన గ్రామాల్లోని ఏ పొలాలకైతే నష్టపరిహారం ఇచ్చిందో ఆ భూములన్నీ మనకు సంబంధించినవి. ఈ వేళ ఎఫ్ఆర్ఎల్ అంటున్నారు. ఎస్ఆర్ఎస్‌పి ఎఫ్ఆర్ఎల్ 1090 అడుగులు అయితే బాబ్లీ ప్రాజెక్టు యొక్క ఎఫ్ఆర్ఎల్ 1070 అడుగులు మాత్రమే. ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండితే దాదాపు 20 ఫీట్లకు పైన నీరు బాబ్లీ దగ్గర వుంటుందని నేను అనుకుంటున్నాను. దేశంలో వున్న ప్రాజెక్టులలో ఒకే ఒక్క రివర్స్‌బుల్ ప్రాజెక్టు ఇది కావచ్చు. నీళ్ళ భారం గేట్లమీద పడితే ఆ గేట్లు ఆటోమాటిక్‌గా తెరచుకొని ఎస్ఆర్ఎస్‌పిలో వున్న నీళ్ళన్నీ కూడా మరల బాబ్లీకి పోయే ప్రమాదముందనేది మా అనుమానం. మా బాధ అంతా ఏమిటంటే ఒక దుర్మార్గమైన పద్ధతిలో ప్రాజెక్టులు కడుతున్నారు. బాబ్లీ నుండి నీళ్ళు తోడడం అంటే ఎస్ఆర్ఎస్‌పి గర్భం నుండి నీళ్ళు తోడడమే అవుతుంది. బాబ్లీ ప్రాజెక్ట్ నుండి నీళ్ళు తీసుకుంటున్నారంటే తెలంగాణ ప్రాంతానికి నీళ్ళు రాకుండా చేయడమే అవుతోంది. నిబంధనలకు నీళ్ళు వదలి గర్భంలో నుండి నీరు తీసుకుంటున్నారని నేను అనుకుంటున్నాను. ఎక్కడ కూడా ఇటువంటిది జరగదు కాబట్టి గర్భంలో ప్రాజెక్టు కట్టే దుర్మార్గమైన చర్యకు వాళ్ళు ఒడికడుతుంటే దానిని చూస్తూ వుండడం మనంత తెలివి తక్కువ తనం మరొకటి వుండదు కాబట్టి దానిని ఆపవలసిన అవసరముంది. తెలంగాణ ప్రజలకు న్యాయం చేయవలసిన అవసరముంది. 18 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చేటటువంటి తెలంగాణ ప్రాంత జీవ నది అయినటువంటి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టును కాపాడమని, మహారాష్ట్రలో కడుతున్న 12 ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో ఆపేయాలని తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన డిమాండ్ చేస్తూ ఈ అవకాశం కల్పించిన మీకు నమస్కారములు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు(మంథని): మేడమ్, డెప్యూటి స్పీకర్ గారు, ఈ రోజు ప్రత్యేకంగా స్పీకర్ గారి అనుమతితో తెలంగాణ ప్రాంతానికి సంబంధించి ఒక ప్రధానమైన అంశాన్ని చర్చకు తీసుకురావడానికి ఇటు అధికార పక్షంలో వున్న మేము గాని, అక్కడ ప్రతిపక్షంలో వున్న ఇతర గౌరవ శాసనసభ్యులు గాని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రాంతానికి రాబోయే కాలంలో జరిగే విపత్తును ఎదుర్కొనేందుకు అందరం కలిసి దీనిని ఆపు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో భాగంగా పెద్దలు కడియం శ్రీహరి గారు మాట్లాడారు. మిత్రులు శ్రీ ఈటెల రాజేందర్ గారు కూడా మాట్లాడం జరిగింది. చాలా సున్నితమైన అంశాన్ని దయచేసి రాజకీయం చేయకండని ఈ సందర్భంగా కోరుతున్నాను. భారత దేశం ఒక రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం నడుస్తోంది. ఆ వ్యవస్థ ద్వారా మనకు ఏ ఇబ్బందులు వచ్చినా, ఎన్ని విపత్తులు వచ్చినా ఒక ప్రక్రియ ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని మీ అందరికి తెలుసు. ఆ నాడు ఆలమట్టి విషయంలో కూడా ప్రత్యేక ప్రస్తావన వచ్చినప్పుడు ఆ నాడు కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నాయకుడుగా వున్న స్వర్గీయ పి. జనార్ధనరెడ్డి గారు, అదే విధంగా మరో 25 మంది శాసనసభ్యులు, గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా కలసి మాట్లాడం జరిగింది.

మ.1.10

అనేక సంవత్సరాలు రాజకీయాలలో ఉన్న వారికి రాజ్యాంగం గురించి బాగా తెలుసు. సెంట్రల్ ప్రొసీజర్ ప్రకారం పని చెయ్యాల్సి ఉంటుంది అని అనాడు కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి గారు గానీ, శశిధర్ రెడ్డి గారు గానీ అనాడు ప్రతిపక్షంలో ఉన్న అనేక మంది గౌరవ శాసనసభ్యులు ఈ ప్రస్తావన తీసుకువచ్చినప్పుడు, ఒక ప్రొసీజర్ ఉంటుంది, దాని ప్రకారం మనకున్న ఫెడరల్ పాలసీలో మన సమస్యలను పరిష్కారం చెయ్యవచ్చు అని తీర్మానం పెట్టడం జరిగింది. అందుకు విరుద్ధంగా ఈనాడు కేవలం రాజకీయం చేద్దామనే ఆలోచనను ఆపు చెయ్యవలసిందిగా కోరుతున్నాను. రాజకీయ లబ్ధి గురించి మీరు ఏం మాట్లాడినా, మాట్లాడకపోయినా మీరు ప్రచురించిన అనేక విషయాలలో కూడా తప్పులుతడకలు ఉన్నాయి. ఇది చాలా సెన్సిటివ్ విషయం. రాబోయే కాలంలో మా తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన రైతుసోదరులకు సంబంధించిన అంశాన్ని మీరు ఇష్టారాజ్యంగా, రాజకీయ పరంగా వాడకుంటామంటే మేము సహించేది లేదు. నేను ఖచ్చితంగా చెబుతున్నదేమంటే తెలంగాణాలోని ఆరు ప్రాంతాలకు సంబంధించిన ప్రత్యేక అంశాన్ని రాష్ట్రంలో రాజకీయం చెయ్యవద్దు. ఈ రోజు మాట్లాడిన కడియం శ్రీహరిగారికి ప్రాజెక్టుకు సంబంధించిన ఈ విషయాలన్నీ తెలుసు. నిజామాబాదుకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మొట్టమొదటిగా 11.05.2005 నాడు బాబ్లీ ప్రాజెక్టును సందర్శించామని చెప్పారు. అప్పటివరకు ప్రభుత్వం నిద్రపోయిందా? నిఘా సంస్థలు ఏమైపోయాయి. నిఘా సంస్థలు నిద్రపోతున్నాయా? సిగ్గు చేటుగా ఉంది అని అన్నారు. అసలు నాకు అటువంటి మాటలు మాట్లాడడమంటేనే కష్టంగా ఉంది. కానీ, ఈ రోజు మేము చెబుతున్నాము 9.05.2005 వ తేదీన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు మహారాష్ట్ర ప్రభుత్వానికి కఠినమైన లేఖ వ్రాయడం జరిగింది. మొన్నటివరకు మన శాసన సభ్యులుగా ఉన్న శ్రీ ఇంద్రకరణ్ రెడ్డిగారు ఇప్పుడు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారు. 2004 చివరిలో బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. తరువాత శాసనసభ్యులుగా ఉన్న కూనప్పగారు, గడ్డన్న గారు ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చెయ్యడం జరిగింది. నా ఉద్దేశ్యమేమంటే బాబ్లీ ప్రాజెక్టు విషయాన్ని కాంగ్రెస్ నేతలు ప్రజలందరికీ తెలిసేలా ఆనాడే ప్రయత్నం చేశారు. ఇంకా ముఫ్ఫై సంవత్సరాల పాటు రాజకీయాలలో ఉండవలసిన యువ రాజకీయనాయకులను మేమొకటే కోరుతున్నాము 1975 లో బచావత్ తీర్పు ప్రకారం మనం చేసిన ప్రస్తావనను ఆలోచిస్తే మనం ఏ దారిలో

పెడుతున్నామో అవగతమవుతుంది. ఆంధ్రప్రదేశ్ గోదావరి నదీ జలాల్లో 1480 టి.ఎమ్.సి నీళ్లపైన హక్కు ఉన్నది. 25 సంవత్సరాలు గడిచాయి. మేము ధైర్యంగా ఒప్పుకుంటున్నదేమంటే ఆనాడు ఉన్న ఇతర కారణాలవల్ల మేము చెయ్యలేకపోయాము. కానీ, 25 సంవత్సరాలలో 12 సంవత్సరాలపాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది దాదాపు 1980 టి.ఎం .సి నీళ్లు ఉపయోగించుకునే హక్కు మనకు ఉంది. కానీ, మనం 200 టి.ఎం.సి లకంటే తక్కువగా ఉపయోగించుకుంటున్నామని గుర్తించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రత్యేకించి చాలా విషయాలను పెద్దలు ప్రస్తావించడం జరిగింది. ఆ రోజున్న ప్రభుత్వం, నిఘా సంస్థలు నిద్రపోయాయా? మరి ఈనాడు ఉన్న ప్రభుత్వం మరియు నిఘా సంస్థలు నిద్రపోతున్నాయా అనేది బేరీజు వేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. నిఘా సంస్థ గురించి మాట్లాడారు కాబట్టి ఇప్పుడొక విషయాన్ని చెప్పవలసిన అవసరముంది. మార్చి, 1995 వ సంవత్సరంలో31 కోట్ల 37 లక్షల రూపాయల వరకు అంచనా వేసి ఆరోజు మహారాష్ట్ర గవర్నమెంట్ 1012/35/90-93wra జీవో విడుదల చేసినా తెలుసుకోలేని స్థితిలో అప్పుడు నిఘా సంస్థలు పనిచేశాయని తమకు గుర్తుచేస్తున్నాను. 2001 మే నెలలో ప్రాజెక్ట్ డిజైన్ ఇవ్వవలసిందిగా మహారాష్ట్ర సెంట్రల్ డిజైన్ ఆఫీసర్ వివిరాలు పంపితే నిఘాసంస్థలు ఎంతవరకు పనిచేశాయి? అదేవిధంగా, 2001 జూన్ 27 కల్లా టెంపరరీ డిజైన్స్ అప్రూవ్ చేశారు. అప్పుడేమి చెయ్యగలిగారు? 2003 లో టెండర్లు పిలవడం జరిగింది. ఆ విషయం కూడా నిఘా సంస్థలకు తెలియలేదు. అధ్యక్షా, ఈనాడు కడియం శ్రీహరిగారు నిఘా సంస్థలగురించి ప్రస్తావన తీసుకువచ్చారు కాబట్టి నేను చెప్పవలసి వస్తోంది. మరొక విషయం ఏమంటే ఆ తొమ్మిది సంవత్సరాల పాటు బాబ్లీ ప్రాజెక్ట్ కడదామని సంకల్పించి, కార్యాచరణ రూపొందించి, బడ్జెట్‌ను ఇచ్చి రివైజ్డ్ ఎస్టిమేట్స్ కూడా మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న తరుణంలో అదృష్ట వశాత్తు మా ప్రభుత్వం వచ్చింది. వెంటనే మా ఇంద్రకరణ్ రెడ్డి గారు ప్రాజెక్ట్ ను సందర్శించిన తరువాత అధికారులు ఏ మాత్రం విస్మరించకుండా ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వం తెలంగాణా జిల్లాలకు సంబంధించి ఈ అంశాన్ని లేఖల ద్వారా అధికారులు, సంబంధిత మంత్రులకు తెలియచెప్పే ప్రయత్నం చెయ్యడం జరుగుతోంది.

మ.1.20

ఇంకా ఏవైనా చిన్నచిన్న లోపాలు ఉన్నా ఏదైనా వారు సవరణ చేసుకోవాలన్నా, ముఖ్యమంత్రిగారి దగ్గరకు ప్రతిపక్ష సభ్యులందరు కూడా పోయి మాట్లాడినప్పుడు తప్పకుండా ఇది ప్రధానమైన అంశం దీనిని ఆపుచేసే ప్రయత్నం చేయాలని మీ అందరి ముందు చెప్పిన మాటలు వారే చెప్పడం కూడా జరిగింది. మేము ఎందుకు చెబుతున్నాము అంటే దీనిని దయచేసి రాజకీయం చేయకండి. రాజకీయ లబ్ది కోసం తెలంగాణాలో 6 జిల్లాల పరంగా ఉన్న ఈ ప్రధానమైన అంశాన్ని రాజకీయం చేసి రాజకీయ లబ్ది పొందుదామని ఆలోచన దూరం చేస్తే ఈసమస్యను మనందరం కలిసి కూర్చొని సమస్య పరిష్కారం చేయవచ్చునని ఆలోచనా విధానాన్ని మీకు తెలియచేస్తున్నాను. ఈ నాడు ప్రత్యేకంగా కూడా చెప్పారు. అనేకమైన అంశాలతో ఈ క్రానలాజికల్ ఆర్డర్ ద్వారా మా మంత్రివర్యులు కూడా పూర్తి స్థాయిలో వివరంగా చెబుతారని అనుకుంటున్నాము. అదే విధంగా ఈ నాడు సుప్రీం కోర్టు పరంగా, సుప్రీం కోర్టు అన్ని విధాలైన రిప్రజంటేషన్సు తరువాత మహారాష్ట్ర ప్రభుత్వం ఏనాడు అయితే పెడచెవిన పెట్టిందో సి.డబ్ల్యు.సి. ఇచ్చిన అబ్జర్వేషన్ కాని సి.డబ్ల్యు.సి. ఇచ్చిన ఆర్డరును కాని అదే విధంగా ప్రధాన మంత్రిగారు ఇద్దరు ముఖ్యమంత్రులతో మాట్లాడనిచ్చి, ఆ మాట్లాడిన తరువాత మహారాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు చెప్పిన అనేకమైన అంశాలను కూడా మహారాష్ట్ర

ముఖ్యమంత్రిగారు వినకపోతే సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించింది ఈ రాష్ట్ర ప్రభుత్వం అని కూడా నేను మీకు మనవిచేస్తున్నాను. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ముఖ్యమంత్రిగారు దీని గురించి పట్టించుకోవడంలేదు, ముఖ్యమంత్రిగారు దీని గురించి స్పందన చేయడంలేదు అని చాలామంది పెద్దలు చెబుతావున్నారు. మేము చెబుతున్నాము దీనిని ఆపు చేసే ప్రయత్నంలో భాగంగానే మేము ఈ నాడు తప్పకుండా ముందుకుపోవాలని ఈ తెలంగాణా జిల్లాలకు సంబంధించిన మా గౌరవ శాసన సభ్యులు మా పార్టీ పరంగా ఉన్నవారు అదే విధంగా ఇతరులు కూడా మనం చేసే ప్రయత్నంలో మీరు ఒక దారిలో చేస్తావుంటే మేము కూడా అదే దారిలో ప్రయత్నం చేస్తావున్నాము అనే మాటవారికి గుర్తు చేస్తున్నాను. పెద్దలు శ్రీహరిగారు నిన్న నాపేరు, జీవన్‌రెడ్డిగారి పేరు, లక్ష్మయ్యగారి పేరు, ముఖ్యమంత్రిగారు పేరు తీయడం జరిగింది. ఆ నాడు బాబ్లీ ప్రాజెక్టు విషయంలో పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు మాట్లాడే తీరును నాలుగు పేపర్లు నాలుగు తీర్లుగా రాశాయి. ఒక ప్రధానమైన పత్రిక మాత్రం మేము ఏవో మాట్లాడినట్లు మాకు ఏదో సంబంధంలేనట్లు వారి చెప్పిన మాటలు దానిలో నుంచి చెప్పడం జరిగింది. మేము ఈ రోజు కూడా అన్ని విధాలా తెలియచేస్తున్నాము. మీకు కూడా పంపించడం జరుగుతుంది (ఛైర్‌లో ఉన్న డెప్యూటి స్పీకర్‌గారికి). ఆ రోజు బాబ్లీ ప్రాజెక్టు విషయంలో మహరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు తప్పకుండా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనిపెళతాము. దానిని ఏ విధంగా అయినా ఆపుచేసే ప్రయత్నం చేస్తామని ఏదైనా చిన్నదో, పెద్దదో ఆనకట్ట వుంటే మన ఆయకట్టుకు సంబంధించి ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ప్రయత్నం చేయడం జరుగుతుందని చెప్పాము. 4 వార్తా పత్రికల్లో ఖచ్చితంగా వేరువేరుగా రావడం జరిగింది. ఒక ప్రధానమైన వార్తా పత్రికలో వచ్చిన అంశాన్ని పెద్దలు శ్రీహరిగారు చెప్పడం జరిగింది. నా మంథిని నియోజకవర్గం టెయిల్‌ఎండు ప్రాంతంలో వుంటున్న నియోజకవర్గం స్థిరీకరణ కోసం ఆలోచన చేసి ఈ రోజు మిత్రులు రాజేందర్‌గారు చెప్పిన విధంగా రాబోయే కాలంలో ఆలోచన చేసి ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసే విధంగా ఈ నాడు మేము కూడా రెండు ప్రాజెక్టు లు చేపట్టి, రాబోయే కాలంలో ఏదైనా విపత్తు వచ్చినా దానికి సప్లమెంటేషన్ ఉంటుంది. దాదాపు 50 వేల ఎకరాలను సాగులోకి తీసుకొని వస్తున్నాము. పనులు కూడా మొదలు అవుతున్నాయి. అలాంటి అంశాలను నేను నిజంగా చెబుతున్నాను. అనుభవజ్ఞులైన శ్రీహరిగారు ఖచ్చితంగా ఇంకా 10 సలహాలు ఇస్తారని అనుకున్నాను. మనం పోరాటం చేసేది తప్పకుండా బాబ్లీ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతోటి పోరాటం చేయవలసిందే. చివరిగా గౌరవ డిప్యూటి స్పీకర్‌గారి అనుమతితో నేను ఒక పత్రిక ద్వారా వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రుల సంభాషణ చదివి వినిపిస్తానని చెబుతున్నాను. '' ఈరోజు మీరు మాట తప్పారు మహారాష్ట్ర సి.ఎం .తో వైఎస్ వాగ్వివాదం . మా రాష్ట్రానికి చెందిన కొంతమందిపై మా భూభాగంలోకి చొచ్చుకువచ్చి దురుసుగా ప్రవర్తించి లాఠీ చార్జీ వరకు వెళ్లారు. ఈ సంఘటన ఖండిస్తున్నాను. మా రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి మేము అంతా ఒకటే బాబ్లీని కలసికట్టుగా అడ్డుకుంటాము, విలాస్‌రావుజీ మీరు మాటలు నిలబెట్టుకోలేదు మరొసారి స్పష్టం చేస్తున్నానని చెప్పి ,ఈ స్థితిలో మీరు నాకు ఇచ్చిన మాట ను ప్రక్కన పెట్టి బాబ్లీ నిర్మాణం చేయడం ఎంతవరకు సబబు, మీకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఎలా వుంటుంది మీకు. మీ రాష్ట్ర ప్రయోజనాల ఎంత ముఖ్యమో మాకు అంతే ఎవరైనా ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలి. వ్యక్తిగతంగా ఎవర్నీ తూలనాడే అలవాటు నాకు లేదు అని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ నాడు నాకు కావలసింది అంతా ప్రాజెక్టు ఆపడమే తెలంగాణా ప్రయోజనాలు నాకు ముఖ్యం . రెండు టిఎంసిలు అయినా సరే వదిలేది లేదని స్పష్టంగా గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా సరే స్పష్టం అయిన వ్యాఖ్యలతో వారికి కఠినంగా కూడా చెప్పడం జరిగింది." ఇంతకన్నా ఏమి నిదర్శనం . ఈ రాష్ట్ర ప్రయోజనాలు చాలా ముఖ్యమని దీనికి నేను ఉధాహరణగా చెప్పడం జరిగింది. ఈ

రోజుకూడా చెబుతున్నాను,   ఆ నాడు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ శాసన సభ్యుల పైన మహారాష్ట్ర పోలీసులు లాఠీ చార్జీ చేస్తే ముఖ్యమంత్రిగారి స్పందన కూడా ప్రధానమంత్రికి రాసిన లేఖలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని సందర్శించడానికి వెళ్లిన టిడిపి ఎంఎల్ఎలపై మహారాష్ట్ర పోలీసులు అమానుషంగా ప్రవర్తించి లాఠీ చార్జీ చేయడాన్ని  ఖండిస్తూ ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్‌గారికి ముఖ్యమంత్రిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు లేఖ రాశారు.

(బిజెపి శాసన సభ్యుని  నుంచి అంతరాయం)

కాదు, కాదు  హిమాయత్‌నగర్‌లో వుంటున్న ఎంఎల్ఏ క్వార్టర్సులో వుంటున్న కిషన్‌రెడ్డిగారి ఆఫీసుకి పంపించారు.  ఇది ఒక సీరియస్ టాపిక్ మాట్లాడుతూ వుంటే అంతా ఇస్యూ  తెలంగాణా 6 జిల్లాలు అంటే అంతా ఆషామాషిగా వుంది. కిషన్‌రెడ్డికి హైద్రాబాదులోవుంటే నేను మాట్లాడేది ఉన్న సెన్సిటివ్ ఇష్యూ మీద లేదా మీరు మాట్లాడండి. I respect whatever you talk.  కాని మేము ఇంత సీరియస్‌గా  తీసుకొన్న అంశాన్ని మీరు పోస్టు చేశారా లేకుంటే మీరు డబ్బాలో వేశారా లేదండి ఇది మీరు సిటిలో వుంటున్న ఎంఎల్ఏలు అండీ. The Hon'ble Deputy Speaker Madam wants to give you an opportunity to speak.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా,  మన ప్రభుత్వ ఉత్తరాలకు పరిమితమైనది, కాగితాలకు పరిమితమైనది. మహారాష్ట్ర ప్రభుత్వం సిమెంటుతోటి కాంక్రీటితో కడతావున్నది. మీరు చెబుతారు . వీళ్లకు అసలు చిత్తశుద్ధి వుందా? ఉత్తరాలు రాశారట ఉత్తరాలు రాస్తే అక్కడ పరిష్కారం అవుతుందా?  అక్కడకు పోతే మమ్ములను లాఠీ చార్జీ చేసి మా రక్తం కారుతుంది అక్కడ..  మహారాష్ట్రకు సంబంధించి,ఈ రకమైన విషయం వుంటే గుజరాత్ ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో ధర్నా చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగారు ధర్నా చేసి రాష్ట్ర హక్కులకు కాపాడారు. మీరు ఏమి చేశారండి. మేము మంచి ఉపన్యాసాలు చెప్పాము. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌కు ఏ రకంగా  ఏమేమి చేసింది ఏ రకంగా అన్యాయం చేసింది  మేము చెబుతాము.

SRI D. SRIDHAR BABU:  Madam Deputy Speaker, i have highest respect for my colleague M.L.As., He has greatest oratary skills. రాజకీయ ప్రసంగం చేయాలంటే మీకంటే బాగా చేస్తామని చెప్పారు. I definitely appreciate it.  I will try to learn from you.  We are all young. ఇంకా రాబోయే కాలంలో రాజకీయాల్లో వున్నంతవరకు మంచి చేయాలనే ప్రక్రియను ఎక్కడ వున్నా మేము ఆలోచన చేసి దానిని నేర్చుకొనే ప్రయత్నం చేస్తాము.   ఈ రోజు కూడా నేను ఇక్కడ  నిలబడి మాట్లాడుతున్నాను. మేము ఎందుకు చెప్పేది సి.ఎం .గారి పరంగా కాదు ఈ నాడు ఎందుకు చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ శాసన సభ్యులు లాఠీ చార్జీ జరిగిన ఈ నాడు స్పందన జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.  దాని వరకే ఊరుకోలేదు ఏదో లెటరు రాసి ఊరుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రత్యేకమైన ఇంటరెస్టుతో 17 మంది పార్లమెంటు సభ్యులను ప్రధానమంత్రి దగ్గరకు, జలవనరుల మంత్రివర్యుల దగ్గరకు వెళ్లి  మన తెలంగాణాకు సంబందించిన అంశాన్ని ప్రత్యేకమైన దృష్టితో మీరు సహకరించి దీనిని ఆపుచేయాలని కోరడం జరిగింది. నిన్న మధుయాష్కి, మా పార్లమెంటు సభ్యులు స్పెషల్ లీవ్ పిటీషన్ వేసినప్పుడు దాని తరువాత ఇంప్లీడ్ అయిన తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు కాని అదే విధంగా వారి పార్టీ పరంగా ఇతర పార్టీలకు సంబంధించిన వారు అందరు కూడా ఇంప్లీడ్  అయినప్పుడు మేము అనుకున్నాము తప్పకుండా దీనికి ఫలితం వుంటుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆర్డర్ పరంగా, సుప్రీంకోర్టు ఏమి చెప్పింది. ఈ రోజు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని ఆనాడు మేము

చెబుతావున్నాము. సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాది అయిన పరాశరన్‌గారు అది మేము మొట్టమొదటసారి పెట్టలేదు. పరాశరన్‌గారు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అనేక అంశాలను కూడా పరాశరన్ సీనియర్ కౌన్సిల్‌గా కూడా పనిచేయడం జరిగింది.

ము.1:30

వారి ప్రొఫెషనల్ స్కిల్స్ గురించి ఈనాడు భారత దేశంలో ఎవరూ కూడా అనుమానం ప్రకటింపజేయనవసరం లేదు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మేము న్యాయ పోరాటం చేస్తున్న అంశాన్ని, ఈనాడు ఎక్కడ కూడా కాంప్రోమైజ్ కాకుండా, ముఖ్యమంత్రి గారు అక్కడ వున్న న్యాయ కౌన్సిల్ పరంగా గాని, ఇక్కడ కూర్చొని పని చేస్తున్న మా అధికారులకు కూడా స్పష్టంగా చెప్పి, వారికి ఈనాడు స్టే ఆర్డర్ పరంగా కూడా మరి మీరు, మేము రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అంశంగా తీసుకున్న ఈ అంశాన్ని గేట్లు నిర్మాణం చేయకుండా ఆపుచేయడం అనే మాట వాస్తవమా కాదా అనేది ఒకసారి మీరు బేరీజు చేసుకోవాలి. పెద్దలు శ్రీహరి గారు నిన్న ఆర్డర్‌ను విన్పించడం జరిగింది. మేము కూడా మరొకసారి విన్పించదల్చుకున్నాం. "Though the State of Maharashtra may go ahead with the construction of Babli Barriage, it shall not install the proposed thirteen gates until further orders."

(INTERRUPTIONS)

I am coming to the second clause also. "As the State of Maharashtra is permitted to proceed with the construction at its own risk, I want to specifically tell that it will not claim any equity by reason of construction." అని క్యాటగారికల్‌గా సుప్రీం కోర్టు పరంగా మధ్యంతర ఉత్తర్వు ఇవ్వడం జరిగింది. దానితో రాష్ట్ర ప్రభుత్వం సంతోషంగా వుంది. బాబ్లీ ప్రాజెక్టు గాని, ఇంకా ఎగువ ప్రాంతములో కడుతున్న 11వ ప్రాజెక్టు విషయంలో సంతృప్తికరంగా వుందని చెప్పడం లేదు. ఇది ఆపు చేయ్యాలి. ఒకమారు సి.డబ్ల్యు.సి., ఇచ్చిన డైరెక్షన్ వల్ల మహారాష్ట్ర ప్రభుత్వం ఆపు చేసిన అంశాన్ని మరల తాత్కాలికంగా ఆపు చేసి, మరల తిరిగి మొదలు పెట్టగానే, ఆ ప్రభుత్వంపైన నమ్మకం పోయింది. ఆ నమ్మకం పోవడం వల్ల కూడా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రత్యేకమైన అంశంగా తీసుకొని కూడా దానిని ఎక్కడ కాంప్రోమైజ్ కాకుండా పోరాటం చేయాలనే పట్టుదలతో వున్నారు. దయచేసి అర్థం చేసుకోండి. ఈ రోజు మేము ప్రభుత్వంలోకి రాగానే 2004వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకున్న జలయజ్ఞం కార్యక్రమములో భాగంగానే ఈ రాష్ట్రంలో ఏ ఒక ఎకరం కూడా బీడు భూమిగా వుండకూడదనే ఒక అంశాన్ని ప్రత్యేకంగా తీసుకొని నడుస్తున్న వైనాన్ని మనం గుర్తిస్తే, ఆయకట్టు గురించి కూడా మేము ఇప్పుడే చెప్పాం. ఈనాడు ఎస్.ఆర్.ఎస్.పి., ద్వారా పొచ్చపాడు నుంచి నీళ్లు వచ్చే కార్యక్రమములో భాగములో మా రాజేంద్రర్ గారు చెప్పారు, ఒక ఎకరం భూమికి కూడా అదనంగా నీళ్లు ఇవ్వ లేదని, గుత్ప ఆలీసాగర్‌ను కంప్లీట్ చేసి ఆయకట్టు నీరు అందించే కార్యక్రమములో భాగముగా మొన్ననే నీటిని కూడా అక్కడ వున్నటువంటి రైతులకు డెడికేట్ చేసిన మాట వాస్తవం కాదా? దాని వల్ల ఒక సంవత్సరంలోనే అక్కడ వున్న రైతు సోదరులు అందరూ కూడా అనేక కోట్ల రూపాయల మేరకు సేద్యం చేసి రూ. 100 కోట్ల నుంచి రూ. 120 కోట్ల వరకు అక్కడ పంట తీయడం

వాస్తవం కాదా? ఒకసారి మనం కూడా బేరీజు చేసుకుందాం. మేము కూడా అంటున్నాము. మేము కూడా తెలంగాణ ప్రాంతములో మారుమూల ప్రాంతమునకు సంబంధించిన వాళ్లం. నేను కూడా బాబ్లీ ప్రాజెక్టు కట్టే

విషయంలో అందరి కంటే ఎక్కువ ఈ రోజు ప్రాజెక్టులో 87 టి.ఎం.సి.లు స్టోరేజ్ వున్నా, నీరు రాని ప్రధానమైన అంశాలతో ఎన్నోమారులు కూడా నేను అప్పుడు మంత్రివర్యులుగా వున్న కడియం శ్రీహరి గారి దగ్గరికి పోయి, మేము ప్రతిపక్ష సభ్యులుగా వుండి అడగడం కూడా జరిగింది. అడుగుతా వున్న సమయములో టెయిలెండ్ ప్రాంతాలకు నీరు రాదు. నీరు వచ్చే సమయంలో ఎగువ వున్న రైతు ఆ రైతు పరంగా కూడా ఆ రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎగువన వున్న రైతు నీరు తీసుకుంటాడు. ఆ విషయంలో ఇంకా బాబ్లీ ప్రాజెక్టు కడితే, మాకు పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లుతుందని ప్రత్యేకంగా, మా వ్యక్తిగతంగా మా నియోజక వర్గానికి సంబంధించినటువంటి నా రైతు సోదరుల ఆకాంక్షను కూడా కాపాడుకోవాలనే ఉద్దేశం మాకు కూడా వుంటుంది. ఆ ఉద్దేశముతోనే ఈనాడు బాబ్లీ ప్రాజెక్టును ఆపు చేయాలని ఏ విధంగా అయితే మేము అందరము ప్రయత్నం చేస్తున్నామో, దానిలో ఎక్కడ కూడా ఏ ఒక అంశాన్ని కూడా వదిలిపెట్టకుండా ముందుకు తీసుకొని పోయే విధానంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాలు అవి. ఈ తెలంగాణ ప్రాంతానికి సంబంధించి మీరు మొదలు పెట్టిన దేవాదుల ప్రాజెక్టు. ఆ దేవాదుల ప్రాజెక్టుల విషయంలో మీరు నీళ్లు ఇవ్వలేకపోయారు. 2001వ సంవత్సరములో దేవాదుల ప్రాజెక్టు మొదలు పెట్టారు. దాని పరంగా ముందుకు పోలేదు పనులు, మరి ఏ కారణాల వల్ల ముందుకు పోలేదో, అవి కేవలం ఎలక్షన్స్ వరకే మిగిలిపోయిందో, ప్రజలందరికి కూడా తెలుసు. కాని, ఈ రోజు దేవాదుల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ఫేస్-I నిర్మాణం అయి, ఫేస్- II నిర్మాణం పూర్తి అయ్యే దిశలో, ఫేస్- III నిర్మాణ కార్యక్రమాలు కూడా మొదలు పెట్టడడం జరిగింది. ఇంకా రాబోయే కాలంలో ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానం, మేము కూడా పేపర్లలో చూడడం జరిగింది. కాంతాలపల్లి వద్ద ఒక ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాన్ని చేపట్టి, ఆనాడు ఎస్.ఆర్.ఎస్.పి., ఫేస్- II ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఈనాడు విటిలోని అన్ని అంశాలను కూడా, నీరు వచ్చిన దానిని సప్లిమెంటేషన్ చేసే కార్యక్రమము మొదలు పెట్టనున్నారని చూస్తే, నాకు సంతోషంగా అనిపించింది. నిన్న సీఎల్పీ సమావేశంలో కూడా మాట్లాడుతున్నప్పుడు ఎక్కడైతే నీరు అందక, ఎక్కడైతే ఇబ్బందులు వున్నవో, ఆ నీరు అందించడానికి కూడా సప్లిమెంటేషన్ ప్రాజెక్టులు చేపట్టుతామని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం కూడా జరిగింది. నేను ఉదాహరణగా చెబుతున్నాను, ఎప్పుడు కూడా ఊహించలేదు. నా నియోజక వర్గానికి సంబంధించి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా ఈనాడు మేము 40 వేల ఎకరాలు అదనంగా సాగు చేసుకొనే కార్యక్రమము మొదలు పెట్టాము. పనులు మొదలు అయిపోయినాయి. అదే విధంగా ఎస్.ఆర్.ఎస్.పి., టెయిలెండ్ ప్రాంతాలకు నీరు ఏ విధంగా వస్తోందనే క్రమములో ముఖ్యమంత్రి గారు ప్రత్యేకముగా కూడా ఈనాడు శ్రీపాదసాగర్ (ఎల్లంపల్లి ) నుంచి 2 టి.ఎం.సి., వాటర్‌ను అదనంగా కేటాయింప చేసి, రూ.100 కోట్లలతో ఈనాడు సప్లిమెంటేషన్ ప్రాజెక్టు ప్లస్ అదనంగా ఇంకా 15 వేల ఎకరాలను సాగు చేసుకునే కార్యక్రమము ఆ ప్రాంతములో చేపట్టడం మేము కళ్లరా చూస్తున్నాము. ప్రాణహిత - చేవెళ్ల కార్యక్రమం ద్వారా, ఈనాడు అదనంగా ఎస్.ఆర్.ఎస్.పి.,

సప్లిమెంటేషన్‌తో పాటు అదనంగా మెదక్ జిల్లా గాని, రంగా రెడ్డి జిల్లా గాని, హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన ఇతర కార్యక్రమాలు కూడా నీరు అందించే ప్రక్రియ ఈనాడు ఈ కార్యక్రమాల ద్వారా చేపట్టుతున్నాము. మేము ఎందుకు చెబుతున్నామంటే, ఈ రోజు ఈ కార్యక్రమాల ద్వారా అన్ని చేస్తున్నాము. దీని రాజకీయ లబ్ది పొందుదామనే ఆలోచన మీరు చేస్తే, మన రాష్ట్ర ప్రయోజనాలు, ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం వుంది. మీ వల్ల ఈ విధంగా కావద్దు అని మా అభిప్రాయం, మా ఆలోచన, మా సజెషన్ అని నేను మీ అందరికి మనవి చేసుకుంటున్నాను. ఈ రోజు ఏ కార్యక్రమాల ద్వారా గాని, మేము ఎవరము నిద్రపోతున్నామో, మీరు నిద్రపోతున్నారో అవి అన్ని విషయాలను ప్రక్కన పెట్టుదాం.

9 సంవత్సరాల పాటు అనాడు జీఓలు ఇచ్చినా, శాంక్షన్‌లు ఇచ్చినా, టెండర్లు అయిపోయినా, ఆ నిఘా సంస్థలు నిద్రపోయినా, ఆనాడు ప్రభుత్వాలు నిద్రపోయినా, ఈనాడు నిద్రపోకుండా, నిఘా సంస్థలు గాని, ఈ రోజు ప్రభుత్వ యంత్రాంగము గాని, ఈనాడు మా దగ్గర స్పష్టంగా వున్నాయి. కిషన్ రెడ్డి గారికి కూడా చెప్పదల్చుకున్నాము, లెటర్ల వరకే పరిమితం కాలేదు. అనేక మార్లు గౌరవ భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఢిల్లీకి కూడా వెళ్లి, ఈ అంశాన్ని కేంద్ర జలవనరుల కమీషన్ వారికి చెప్పి, ఆ సంబంధితి శాఖ పై ప్రత్యేకంగా ఒత్తిడి తీసుకొని వచ్చే కార్యక్రమము చేయడం జరిగింది. ఇది వాస్తవం కాదా అని మనవి చేస్తున్నాను. ఈ సభా వేదిక ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ కార్యక్రమము, మీరు చేస్తున్నా కృషి, ఇంకా ఏ విధానముతోనైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చే ప్రయత్నంలో భాగంగానే ముందుకు పోవాలని, ఇంకా కూడా దానిని ఆపు చేసే భాగంలోనే ఆ ఎగువ ప్రాంతములో వుంటున్న 11 ప్రాజెక్టుల గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడడం లేదని చెబుతున్నారు.

మ . 1 . 40

నాకున్న సమాచారం ప్రకారం ఎగువ ప్రాంతానికి సంబంధించిన మిగతా 11 ప్రాజెక్టుల విషయంలో ఈ రాష్ట్రప్రభుత్వం ఎప్పుడూ కూడా చూస్తూ వూరుకుండలేదు . పూర్తిస్థాయిలో ఎక్కడికక్కడ విషయాలను ప్రస్తావించి బచావత్ ఆవార్డు ద్వారా 60 టిఎంసి వాటర్ మహారాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఉపయోగిస్తున్నది . ఇంకా కొత్త ప్రాజెక్టులు ఏ విధంగా కడుతున్నారు, ఇంకా ఏ విధమైన కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారనే విషయం సి డబ్ల్యుసి ద్వారా కూడా గౌరవ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్యగారు వెళ్లడం, లెటర్లద్వారా కూడా పూర్తిస్థాయిలో సమాచారం తీసుకునే ప్రయత్నం చేయడం జరిగింది . 11 ప్రాజెక్టులకు సంబంధించి వారికి మాకు అందరికీ ఉన్న అనుమానాలు తొలగాలంటే, ఆల్‌పార్టీ మీటింగ్ కాల్ చేసి, వారికి ఉన్న అభిప్రాయాలు, అనుమానాలు తెలుసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, మా మంత్రివర్యులను తమద్వారా కోరుతున్నాను . రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో టెయిలెండ్ ప్రాంతానికి సంబంధించిన రైతు సోదరులను ఏ విధంగా ఆదుకుందామనే ఆలో చన ప్రక్రియను ప్రారంభించే ఆలోచనలో మరింతగా ఉండాలని మేము కోరుతున్నాను . జలయజ్ఞం ద్వారా ప్రతి ఎకరానికి, ఏ ఒక్క ఎకరం బీడుభూమిగా ఉండకూడదనే మీ ఆలోచనావిధానం విధానం ఏదైతే ఉందో, ప్రతి చుక్క నీరు ఆ ప్రాంతాలన్నింటికీ చేరువ చేయాలని మీరు ఖర్చుపెట్టే 55 శాతం నిధులు, ఇందాక రాజేందర్‌గారు చెప్పారు, తెలంగాణా ప్రాంతానికి బడ్జెటులో 55 శాతం ఖర్చుచేస్తున్న నిధులను, చుక్క నీరు కూడా సప్లిమెంటేషన్ చేసే కార్యక్రమంలో మనమంతా కూడా ముందుండాలని అన్ని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను . రాజకీయం చేయకుండా మనమందరం కలిసి చేస్తున్న , ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతంలో రైతు సోదరుల విషయంలో మనమందరం కలిసి ఎదుర్కుందాము . మహారాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో ఏ ఒక్క కోణంలో కూడా సంశయం లేకుండా మనమందరం పోరాటం చేసి, ఆపుచేసే ప్రయత్నం పూర్తిగా చేద్దామని దానికి ముఖ్యమంత్రిగారు గానీ, మా ప్రభుత్వం గానీ, ఎప్పుడూ ముందుంటుందని మీద్వారా వారికి తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ఇక్కడ సభలో ప్రత్యేకించి బాబ్లీ ప్రాజెక్టుపైననే చర్చ ఎక్కువగా జరుగుతున్నది . నేను అన్ని రాజకీయపార్టీలను కోరేది ఏమిటంటే, గోదావరి నదిపైన మహారాష్ట్ర

ప్రభుత్వం అక్రమంగా 12 ప్రాజెక్టులు నిర్మాణం చేస్తున్నది . ఆ 12 ప్రాజెక్టులు కూడా – ఇపుడు శ్రీధర్‌బాబు గారు నాపేరు నాలుగయిదు సార్లు తీసుకున్నారు . వారికి నేను చెప్పాల్సిన అవసరం ఉంది . ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మాణం చేస్తున్న 12 అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోడానికి రాష్ట్రప్రభుత్వ పరంగా ప్రయత్నం చేయాలి, ఒక బాబ్లీ గురించి ఆలోచించడం సరైనది కాదని చెప్పదలచుకున్నాను . రెండవది, మహారాష్ట్ర ప్రభుత్వం 2004, ఏప్రిల్ వరకు కూడా కూడా అన్ని పరిపాలనా పరమైన అనుమతులు, డిజైన్స్, టెండర్లు మాత్రమే పిలుస్తూ, కాగితాల వరకు పరిమితం అయింది . ఈ సమాచారం మనకు చేరలేదు . కాని ఆగష్టు, 2004 లో భుమిపూజ జరిగింది, జనవరి, 2005 లో పనులు ప్రారంభించారు . ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అవుతున్నది . ఇప్పటివరకు నిర్మాణం చేస్తున్న సమాచారం సేకరించలేకపోయాను . దానిని గుర్తించాలి . బాబ్లీకి సంబంధించి సుప్రీంకోర్టులో ఏదైతే కేసు ఉందో దాని విషయంలో మన వాదన సరిగా, సమర్థవంతంగా వినిపించలేదని చెప్పాను . ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మాణం చేస్తున్న అన్ని ప్రాజెక్టులను అడ్డుకుందాము . ఎస్ఆర్ఎస్‌పిని కాపాడుకుందామని చెప్పాను . ముఖ్యమంత్రిగారికి మాపార్టీ వైపునుండి, మా వైపు నుండి పూర్తి మద్దతు ఉంటుంది, ఈ ప్రాజెక్టులు వెంటనే నిలిపివేయాలని చెప్పాను . ఇందులో రాజకీయం లేదు . ఎవరన్నా మాట్లాడదలచుకున్నపుడు రాజకీయం చేయకుండా ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఏమి చేస్తారో చెప్పండి . గోదావరి నదిపై నిర్మాణం చేస్తున్న అక్రమప్రాజెక్టులపై చర్చ జరుగుతున్నపుడు, ఈ ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకోబోతున్నదని ప్రజలు ఈ చర్చపై దృష్టి సారిస్తున్నారు . దయచేసి దీనిని ఎట్లా నిలువరిస్తాము, ఎట్లా అడ్డుకుంటామనే దానిపైన మీ సమాధానం ఉండాలని కోరుకుంటున్నాను .

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m., today.

(Then the House adjourned at 1.45 p.m., to meet again at 4.30 p.m., on Wednesday the 3rd December, 2008)

## ( సభ తిరిగి సాయంత్రం 4.30 గంటలకు సమావేశమైనది )
## (గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

----

MADAM DEPUTY SPEAKER: Now, the Minister for Finance and Legislative Affairs will move the Motion for taking into consideration of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 (LA. Bill No. 33 of 2008).

### సభా కార్యక్రమము

### సంతోష్‌నగర్ చౌరస్తాలో పోలీస్ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై జరిపిన కాల్పులను గురించి

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేడమ్, జస్ట్ ఒక చిన్న మెన్షన్ చేస్తాను. ఈ రోజు హైదరాబాదులోని సంతోష్‌నగర్ చౌరాస్తాలో పోలీసు ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ మీద కాల్పులు జరిగాయి. వికారుద్దీన్ అనే సస్పెక్టెడ్ ఐఎస్ఐ యాక్టివిస్ట్‌ను పట్టుకోవడం కోసం పోతే ఆయనకు సంబంధించిన వ్యక్తులు వచ్చి రాజు అనే ఆ కానిస్టేబుల్ మీద కాల్పులు జరపడం జరిగింది. అతని కడుపులోకి బులెట్స్ వెళ్లాయి, జాఫర్ అనే కానిస్టేబుల్ చేతికి దెబ్బ తగిలింది. ముంబయ్‌లో మారణకాండ జరిగిన నేపధ్యంలో దీనిని చాలా సీరియస్ ఇష్యూగా పరిగణించి, హోమ్ మినిస్టర్ గారిని పిలిపించి స్టేట్‌మెంట్ ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, సంతోష్‌నగర్‌లో జరిగిన ఈ సంఘటనపై ప్రభుత్వం స్పందించి ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. శాసనసభ సమావేశమయినపుడు బయట ఏదైనా అటువంటి సంఘటన జరిగినపుడు సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వం ఇప్పటికిప్పుడు కాకపోయినా, మరి కొద్దిసేపయిన తరువాత so that the House is kept informed of the incident that has taken place.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, మేమందరం ఏదో మాట్లాడెయ్యాలనే క్రేజీగా వుండి కాదు. తమరికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, మొత్తం సంఘటనను టివిలో చూసాము. మనవారు నిరాయుధులుగా వుండి ఇబ్బంది పడుతున్నారని పదే పదే చెబుతున్నాము. ఆ దుర్మార్గులను పట్టుకోవడానికి కాని, మట్టు పెట్టడానికి కాని కావలసిన సపోర్ట్, పరిపాలనకు సంబంధించి, రక్షణకు సంబంధించి కావలసిన సపోర్ట్ వుండడం లేదని మరోసారి ఋజువైంది. ఇప్పుడున్న పరిస్థితి చూస్తే, చాలా అద్వాన్నంగా వుంది. వేలాది కోట్ల రూపాయల మేరకు ముంబయ్‌లో నష్టం జరిగింది, విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగింది. ఇప్పుడు జరిగిన సంఘటనను చూస్తే కనుక మనం ఎంత పటిష్టంగా వున్నామో మనకు అర్థమవుతుంది. అసలు వాడు తప్పించుకున్నాడు, ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రభుత్వం దీని మీద స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : మేడమ్, కిషన్‌రెడ్డి గారు, రామకృష్ణుడు గారు, నరసింహయ్య గారు మెన్షన్ చేసిన ఇష్యూకు సంబంధించి కమీషనర్ ఆఫ్ పోలీసు సంఘటన జరిగిన వెంటనే అక్కడకు వెళ్లారు. వారు పూర్తి వివరాలతో ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టబోతున్నారు. హోమ్ మినిస్టర్ గారు వచ్చిన తరువాత ఆ ఇన్‌ఫర్మేషన్‌ను సభకు సమర్పించాలని మేము లోపలకు రాకముందు అనుకున్నాము.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.33 ) (ఆమోదించబడినది)

SRI K. ROSHAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved.

శ్రీ వై. రామకృష్ణుడు : అసలు ఎందుకు ఈ బిల్లును తీసుకు వస్తున్నారో మంత్రి గారు సాలియంట్ ఫీచర్స్‌ను గురించి చెప్పాలి.

శ్రీ కె.రోశయ్య : యాక్చువల్‌గా ఎఫ్‌ఆర్‌బిఎం కండిషన్స్ ప్రకారం మనం 2005లో చట్టం చేసుకున్నాము. ఈ చట్టంలో ప్రధానమైన అంశాలు ఏమిటంటే, మనం ఆర్థిక రంగంలో క్రమశిక్షణను తెచ్చుకోవడం . ఆర్థిక క్రమశిక్షణ తెచ్చుకోవడమంటే, ఫిస్కల్ డెఫిసిట్‌ను జిఎస్‌డిపి రాష్ట్ర స్థూల ఉత్పత్తి మీద 2010 మర్చి 31 నాటికి 3 శాతానికి వచ్చేటట్లు, అట్లాగే రెవిన్యూ డెఫిసిట్‌ను 2010 మార్చి 31 నాటికి ' జీరో ' శాతానికి రావాలని మనం చట్టం చేసుకున్నాము. కాని దరిమిలా కేంద్రప్రభుత్వం 12వ ఆర్థిక సంఘాన్ని నియమించడమైనది, ఆ రిపోర్టు కూడా రాబోతోంది. దానికి కొలాబొరేటరీగా వుంటే బాగుంటుంది, ఒక సంవత్సరం ముందే, అంటే 2009 మార్చి 31 నాటికే మీరు పెట్టుకున్న నియమాలను అచీవ్ చేసేటట్లుగా చూడాలని కూడా వారు సలహా ఇవ్వడం జరిగింది.

దాని ప్రకారంగా కలసి రావాలని అంటే సభలో ఒక అమెండ్‌మెంట్ చేసుకుని, 2009 మార్చి 31 నాటికి ఈ టార్గెట్స్ అచీవ్ చేసుకోవాలని పెట్టుకున్నాము. చాలా సక్సెస్‌ఫుల్‌గా ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌కే, 2009 మార్చి 31 నాటి వరకూ రెవిన్యూ డెఫిసిట్ లేకుండా చేసుకోవడం జరిగింది. 2006-07 లోనే మనం రెవిన్యూ సర్‌ప్లస్‌ను సాధించుకోగలిగాము. ఫిస్కల్ డెఫిసిట్ పారామీటర్ల లోపల వుండేటట్లుగా వ్యవహారం చేస్తున్నాము.

ఈ సంవత్సరం శాసన సభకు సమర్పించిన బడ్జెట్ అంచనాలలో భూముల విక్రయం కాని, డిజ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కాని, ప్రజల మీద ఏ విధమైన అదనపు భారం మోపకుండా గతంలో వున్న పన్నుల శాతాన్ని పెంచకుండా చేయడం జరిగింది. 2002, అంతకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఒక జి.ఒ.ను ఇష్యూ చేసింది. ప్రభుత్వం దగ్గర కొంత నిరర్థకమైన, అన్యాక్రాంతమైన భూములు వున్నాయి. వాటిని అమ్మివేయాలని 2002లోనే ప్రభుత్వం జిఒను ఇవ్వడం జరిగింది. ఆ జిఒను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రజల మీద పన్ను భారాన్ని మోపకుండా, అక్కడక్కడ వున్న భూములు అన్యాక్రాంతం చేస్తూ వుంటే, అట్లా కాకుండా, దానిని ఆక్షన్‌కు పెట్టి, ట్రాన్స్‌పరెంట్‌గా దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని కలుపుకుని వ్యవహారాలను నిర్వహించవచ్చుననే ఉద్దేశ్యంతో రు.12000 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేశాము కాని, దురదృష్టవశాత్తు, ఈ సంవత్సరం మార్కెట్‌లో రియల్ ఎస్టేట్ ధరలు బాగా తగ్గుముఖం పట్టడం, ఒక రకమైన అనిశ్చిత స్థితి ఏర్పడడం జరిగింది. ఇది మన రాష్ట్రం లోనే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా తగ్గు ముఖం పట్టాయి. పెరుగుతున్న వాతావరణం నుంచి ఒక మార్పు వచ్చింది. అది ప్రపంచం మొత్తం మీద వచ్చిందా అనేది తరువాత ఆలోచిద్దాము.

సా. 4.40

ఇటువంటి పరిస్థితిలో మనం ఏదో ఒక ధరకి, త్రోఅవే ప్రైస్‌కి అందరికి అమ్మినా ఒక్క రూపాయికి వస్తే ఒక్క రూపాయి, 5 పైసలు వస్తే 5 పైసలకు అమ్ముదామనే భావంతో కాకుండా సరైన మార్కెట్ ధర మనం ఊహించినంతగా రానప్పుడు వాటిని ప్రిజర్వ్ చేసుకుని మనం వ్యవహారం నడపాలి. అలా చేయాలంటే అక్కడ రు.10,000 కోట్లు, ఆదాయంలో తగ్గినప్పుడు ఆ మేరకు ఖర్చులు తగ్గించుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ విషయం అందరికి తెలుసు. భారత రాజ్యాంగంలోనే ఒక అవకాశం పెట్టారు. తొలుతొలుతే, రాజ్యాంగ నిర్మాతలయిన పెద్దలు ఇటువంటి పరిస్థితులు వస్తే సప్లిమెంటరీ డిమాండ్స్ పేరుతో సంవత్సరాంతానికి సవరించిన బడ్జట్‌తో శాసనసభ ముందుకు వెళ్లి, ఢిల్లీ అయితే లోక్‌సభ ముందుకు వెళ్లి సప్లిమెంటరీ డిమాండ్స్ ప్రజెంట్ చేసి సరిదిద్దుకోవచ్చుననే అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున కొన్నిసార్లు తక్కువతక్కువగా ప్రతి సంవత్సరం ఆల్‌మోస్ట్ సప్లిమెంటరీ డిమాండ్స్ లేని సంవత్సరం నాకు గుర్తు

ఉన్నంతవరకూ ఒక సంవత్సరం కూడా లేదు. పద్దులు ఊహలతో అంచనా వేసుకుని చెబుతాము. బడ్జటరీ ఎస్టిమేట్స్ అంటే అందరికి తెలిసినదే. స్థిరంగా అని కాదు. అంచనా వేసినప్పుడు ఇంత వస్తుంది. దానికి ఇంత ఖర్చు పెట్టాలి, దీనికి ఇంత ఖర్చు పెడతామని ఆశించి ఆలోచించి పెట్టినా, సంవత్సర మధ్య కాలంలో ఏమయినా మార్పులు వస్తే, ఒక చోట పెట్టవలసిన ఖర్చు మరొక చోట పెట్టినా బడ్జట్‌లో లేని ఖర్చు ఏదైనా పెట్టినా, ప్రకృతి వైపరీత్యం వచ్చినా, ఏమి వచ్చినా సర్దుబాటు చేసుకోవడానికి వీలుగా సప్లిమెంటరీ డిమాండ్స్ ఉన్నాయి. అవి ఎవరి కన్నుకప్పి చేసేవి కాదు. శాసనసభ సమయంలో వచ్చే సంవత్సరం బడ్జట్ ప్రవేశపెట్టినప్పుడు సప్లిమెంటరీ డిమాండ్స్ ఈ శాసనసభ ముందు పెడతాము. మేము ఆలోచిస్తున్నది ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాము. ఇదివరలో ఎన్నడూ లేనంత పెద్ద ఎత్తున చేపట్టాము. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని సమర్ధవంతదిశలో తీసుకువెళ్లాలనే పని చేస్తున్నాము. గత మూడు సంవత్సరాల్లో 2005లో చట్టం చేసాము. 2005-06, 2006-07, 2007-08 ఈ మూడు సంవత్సరాల్లో కూడా మనం ఎఫ్ఆర్‌పియం., కండీషన్స్ ప్రకారంగా ప్లానింగ్ కమీషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఏ సంవత్సరం మన రాష్ట్ర స్థితి, ఆదాయవ్యయాలను చూసి మనకు ఉన్న శక్తిని చూసి రీ-పేమెంట్ గురించి ఆలోచన చేసి ఒక శాస్త్రీయ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం వారి సొంత రెవెన్యూ కానీ, కేంద్రప్రభుత్వం నుండి వచ్చే డివల్యూషన్స్‌కాని, అదీకాకుండా ఇంత వరకూ లోన్స్ తీసుకోవచ్చునని నిర్ధారణ చేస్తారు. లోన్ షుమారుగా రు.10,000 కోట్లు తీసుకోవచ్చునని అన్నాకూడా కళ్లు మూసుకుని మనకు అనుమతి ఉంది, తెచ్చుకుందామని ఎప్పుడూ ఎప్పుడూ ప్రయత్నం చేయలేదు. మూడు సంవత్సరాలు కూడా పర్మిటెడ్ లెవెల్‌కి లోనింగ్‌కి వెళ్లకుండా కొంచెం తక్కువగానే తెచ్చి వ్యవహారాలన్నీ సమర్ధవంతంగా చేసాము. గత మూడు సంవత్సరాలు చాలా సవ్యంగా గర్వకారణంగా నిర్వహించగలిగామని చెబుతున్నాను. ఇప్పుడు ఈ సవరణ చేయడం ద్వారా గత మూడు సంవత్సరాలుగా మేము పర్మిటెడ్ లెవెల్‌లోకి వెళ్లకుండా కొంత మిగిల్చి తక్కువ అప్పు చేశాము. ఆ బ్యాలెన్స్ అమౌంట్‌ని క్యుములేటివ్‌గా ప్రస్తుత పరిస్థితిలో అవసరం అవుతుంది. మాకు తెచ్చుకోవడానికి అవకాశం కల్పించమని అడిగాము. ఈ బిల్లులో ఉన్న ప్రధానమైన అంశం. ఇది రాష్ట్ర చట్టం. దీనిని మనందరం పాస్ చేసుకొన్న తరువాత కేంద్రం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని రిజర్వ్‌బ్యాంక్ తెలియపరిస్తే మనం దీనిలో మూడు సంవత్సరాలకు కలిపి ఏ మేరకు అప్పు చేయలేకపోయామో ఈ సంవత్సరం పర్మిట్ రేట్ బ్యాలెన్స్ ఎంత ఉందో మొత్తం కలిపి రు.6,000 కోట్ల లోపల మనం అప్పు తెచ్చుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ఇది సభ ముందు ఉంచి సభ ఆమోదం తెలపాలని సభలో ప్రవేశపెడుతున్నాము. ఇది ఐదు రోజులు జరుగుతున్న సభ. ఈ సభను కన్నుకప్పి, సభని అడ్జర్న్ చేసిన తరువాత ఏ ఏడవ తారీఖో, ఎనిమిదవ తారీఖో ఆర్డినెన్స్ ఇచ్చుకుందాము, లేకుంటే, సభలో ఈ చర్చ ఎందుకు అనే ఆలోచన లేకుండా, ప్రతీ మాట సభ్యులందరికి చెప్పుకుందాము, సభ్యులకు సందేహం లేకుండా విశదపరచి సభ ఆమోదం తీసుకుందామనే ఉద్దేశ్యంతో సభ ముందుకు వచ్చాము. ఇది వాస్తవంగా పెద్ద అమెండ్‌మెంట్ కాదు. చాలా చిన్న అమెండ్‌మెంట్. అయినా దీని మీద మాట్లాడే మిత్రులు అపార పరిజ్ఞానం కలిగిన వారు ఉన్నారు. వారందరి మాటలు బయట వింటుంటాము, బయట నేను కూడా జవాబు చెబుతానే ఉంటాను. అయిన కూడా చట్ట సభలో వారి వాదన విని నేను జవాబు చెబుతాను. దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ బిల్లు అమెండ్‌మెంట్ చూడడానికి చిన్నగా కనిపించినా చాలా ప్రమాదకరమయిన పరిస్థితి మనం ఎందుర్కొంటున్నాము. ఈ బిల్లులో ఉన్న అమెండ్‌మెంట్ అలా సూచిస్తోంది . దానిలో వివరాలలోకి వెళ్లేముందు పెద్దలు రోశయ్యగారు చెప్పారు. సప్లిమెంటరీ డిమాండ్స్

తెచ్చుకుంటామన్నారు. రాజ్యాంగపరంగా మనకు ఉన్న హక్కును వినియోగించుకొని సప్లిమెంటరీ గ్రాంట్స్ మన ప్రభుత్వంలోకానీ, సెంట్రల్ గవర్న్మెంట్ ద్వారా తెచ్చుకునే అవకాశం ఉంది. కానీ ఎఫ్ఆర్బిఎం. ఆక్ట్, సప్లిమెంటరీ గ్రాంట్స్ రెండూ వేరు వేరు. సప్లిమెంటరీ గ్రాంట్స్ తెచ్చుకోవడానికి రాజ్యాంగం అనుమతి ఇచ్చింది. దానితో వేరే వాదన లేదు. ఆలోచన లేదు. ఎఫ్ఆర్బిఎం., ఆక్ట్కి సంబంధించినంతవరకూ ఇది ఒక ఫిస్కల్ ప్రుడెన్స్కి సంబంధించిన ఇష్యూ. దీనిలో ఫిస్కల్ ప్రూడెన్సీ సాధించాలి. ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వంకానీ, రాష్ట్ర ప్రభుత్వాలుకానీ ఈ ఫిస్కల్ పారామీటర్స్లో అబ్సర్వ్ చేయకపోతే రాబోయే రోజులలో చాలా ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉంటాము. ప్రభుత్వాలు దివాలా తీసే పరిస్థితి వస్తుంది . ప్రభుత్వంలో ఏదయితే ఫిస్కల్ ప్రూడెన్సీ మెయిన్టైన్ చేయవలసిన బాధ్యత ఉందనే ఉద్ధేశ్యంతో ఆ రోజు ఉన్న కేంద్ర ప్రభుత్వాలు, అప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఆలోచన చేసిన తరువాత ఫిజికల్ రెస్పాన్సిబిలిటి ఇన్ బడ్జట్ మేనేజ్మెంట్ బిల్లు తీసుకురావాలని ఆ రోజు ఆలోచించాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పాస్ చేశారు. సప్లిమెంటరీ గ్రాంట్స్ వేరు. ఎఫ్ఆర్బిఎం., వేరు. ఎఫ్ఆర్బిఎం.,ప్రత్యేకంగా ఫిస్కల్ పారామీటర్స్కి సంబంధించింది. సాధించడానికి సాధించిన తరువాత ఎలా మెయిన్టైన్ చేయాలి? ఎప్పుడయినా ఏమయినా డీవియేషన్స్ ఉంటే మళ్లీ శాసనసభకి రావలసిన అవసరం ఉందని చట్టం చెబుతోంది ఎఫ్ఆర్బిఎం.,కి సప్లిమెంటరీకి సంబంధం లేదు. ఎఫ్ఆర్బిఎం., రోశయ్యగారు తీసుకువచ్చారు. అంతకుముందు బిల్లు మా టైమ్లో తయారుచేశాము. ఈ ప్రభుత్వ హయాంలో పాస్ అయింది. ప్రభుత్వ హయాంలో రెండవది ఆర్డినెన్స్ తీససుకురావడానికి స్కోప్ ఉండదు. ఎందుకంటే, ఇది క్వైట్ డిఫిరెంట్. చట్టంలో ఉన్న ప్రధానమైన విషయం, ఎప్పుడయినా అడిషనల్ బారోయింగ్స్ తీసుకోవాలన్నా దానిలో ఉన్న ఫిజికల్ ఇండికేటర్స్ మనం పొందుపరచామో, అది డీవియేషన్స్ వచ్చినప్పుడు తప్పకుండా లెజిస్లేచర్కి వచ్చి అనుమతి తీసుకోవాలనేది అందులో ఉన్న ప్రధాన అంశం. ఆర్డినెన్స్ చేసి మొత్తం తతంగం అయిన తరువాత లెజిస్లేచర్ అనుమతి కాదు. దీనిలో కొంచెం తేడా ఉంది మిగతా రెగ్యులర్ బిల్స్కి దీనికి తేడా ఉంది. ఆర్డినెన్స్ తీసుకురాలేరు కానీ తీసుకవచ్చేవారేమే. తప్పకుండా లెజిస్లేచర్ అనుమతి తీసుకోవాలి. పోస్ట్ ఫాక్టో అప్రూవల్కి తీసుకోవాలి. ఆర్డినెన్స్ పాస్ చేసినప్పుడు అనుమతి అయిన తరువాత అప్పుడు మిగతా యాక్షన్ తీసుకోవాలి. అది తెలుసు. ఏదయితే బిల్లు తెచ్చారో, దీనిలో ముఖ్యమైన అంశం రోశయ్యగారు చెప్పారు. దీనిలో ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు మీడియం టైమ్ ఫిస్కల్ ఫ్రేమ్వర్క్ తయారుచేశాము. ప్రభుత్వం కూడా ఫాలో అవుతోంది. ఆ రోజు తయారుచేసి ఎఫ్డి ఎంత ఉండాలి, ఆర్డి ఎంత ఉండాలి, డెడ్ స్టాక్ ఎంత ఉండాలనే విషయాన్ని జిఎస్డిపిలో ఎంతెంత భాగమోఅనే దాని మీద ఉండాలనే వాటిని ఎలా జరపాలని తీసుకురావడం జరిగింది.

**సా.4.50**

దానికి అనుగుణంగా పెరామీటర్స్ను వర్కౌట్ చేయడానికి, ఆ పెరామీటర్స్కి, టార్గెట్స్కి అనుగుణంగా భవిష్యత్తులో వుండడానికి ఈ బిల్లు చట్టం రూపంలో తీసుకురావడం జరిగింది. ఇది తీసుకువచ్చిన తరువాత ఈ రోజున మనం చూస్తే ఇక్కడ ఏ ఇన్ఫర్మేషనూ పెట్టలేదు. ఎఫ్ఆర్బిఎమ్ చట్టం వచ్చిన తరువాత ఆ మేరకు మీడియం టర్మ్ ఫిస్కల్ ఫ్రేం వర్క్లో పెరామీటర్స్ వున్నప్పుడు, ఆపెరామీటర్స్కి అనుగుణంగా ఏ విధంగా టార్గెట్స్ ఫిక్స్ చేస్తామో, ఆ టార్గెట్స్కు అనుగుణంగా మన ఎచీవ్మెంట్స్ ఎట్లా చేశామో మాకు ఇన్ఫర్మేషన్ పెట్టి వుండాలి మంత్రి గారు. మాకు అనఫిషియల్గా ఇన్ఫర్మేషన్ వుంటే వుండొచ్చు. కాని ప్రభుత్వం కూడా బిల్లు పెట్టేటప్పుడు దాని బ్యాక్గ్రౌండ్ పేపర్స్ పెట్టాల్సిన అవసరముంటుంది. దానికి సంబంధించిన ఒరిజినల్యాక్ట్ కూడా ఇవ్వాల్సిన అవసరముంది. అయితే

మీడియం టర్మ్ ఫిస్కల్ పెరామీటర్స్, టార్గెట్స్ ఫిక్స్ చేసేటప్పుడు ఆర్‌డి ఎంతుండాలి? ఎఫ్‌డి ఎంతుండాలి? డెట్ స్టాక్ ఎంతుండాలి? మిగతా ప్రైమరీ డెఫిసిట్ ఎంతుండాలి? వాటన్నిటికి సంబంధించిన టార్గెట్స్, పెరామీటర్స్ ఆల్‌రెడీ ఫిక్స్ చేసివున్నారు. ఫిక్స్ చేసిన దానిలో ఎంత అచీవ్ చేశారు? ఇంకా ఎంత అచీవ్ చేయాలి? ఎంత డీవియట్ అయ్యారు? వాటన్నింటికి సంబంధించి ఒక పేపర్ ఇచ్చి వుంటే బాగుండేది. అది ఇవ్వలేదు. ఇప్పటికైనా ఇస్తారని నేననుకోవడం లేదు. ఇక రెండోది ఎఫ్‌ఆర్‌బిఎమ్ ప్రకారం ఈ శాసనసభకి రాష్ట్ర ఎకానమీ గురించి, ఫిస్కల్ పెరామీటర్స్‌గురించి, టార్గెట్స్ గురించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరముంటుంది. ముఖ్యంగా ఇటువంటి అమెండ్‌మెంట్ తెచ్చిన సందర్భంలో అయినా ఇచ్చుండాలి అది. అది కూడా ఇవ్వలేదు. ఎంచేతంటే మేం స్టడీ చేసుకోవడానికే. పైగా ఈ బిల్లులో పొందుపరచడానికి అది మాండేటరి. ఈ రోజు స్టేట్ ఫైనాన్సెస్ ఎట్లా వున్నాయి? అదేవిధంగా స్టేట్ ఫైనాన్షియల్ పెరామీటర్స్, ఎకనమిక్ పెరామీటర్స్ ఏవిధంగా వున్నాయో ఈ బిల్లులో పొందుపచాల్సిన అవసరముంటుంది. వీటికి సంబంధించి ప్రతి అర్ధ సంవత్సరానికి, త్రైమాసికానికి శాసనసభలో ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాల్సుంటుంది. అది కూడా ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదు. అది ఇచ్చి వుంటే స్టడీ చేయడానికి, కంపేర్ చేయడానికి అనవకాశముండేది. ఇక రెండో ఇస్యూకు సంబంధించి అమెండ్‌మెంట్ చేశారు. The amount less drawn than for each year can be borrowed gradation during the year 2008-09 otherwise permitted to the deficit as above. ఇప్పుడే ఫైనాన్స్ మినిస్టర్ రోశయ్య గారు చెప్పారు. గత సంవత్సరాలలో అప్పులను ఏవైతే పూర్తిగా ఉపయోగించుకోలేదో ఆ బ్యాలన్సులన్నీ కలుపుకొని ఈ సంవత్సరం డ్రా చేసుకోవడానికి, అప్పుగా తెచ్చుకోవడానికి పర్మిషనివ్వమని లెజిస్లేచర్ ముందుకొచ్చారు. ఇది చాలా విచిత్రంగా కనిపిస్తున్నది. అకౌంట్లు కాని బడ్జెట్‌లు కాని ఏసంవత్సరానికి ఆ సంవత్సరం ఫైనలైజ్ అయిపోతాయి. ఆర్‌బిఐ రికన్సిలేషన్‌చేస్తారు. అదేవిధంగా సిఎజి వారు రికన్సిలేషన్ చేస్తారు. ఉదాహరణకు ఏదైనా ఒక సంవత్సరంలో బడ్జెట్ ఎంత పెట్టారు, ఎంత ఖర్చుపెట్టారు, ఎంత అప్పు తెచ్చారు అనేవన్నీ ఆ సంవత్సరానికే వుంటాయి. అదే సంవత్సరంలో రికన్సిలేషన్ అయిపోతాయి ఒకేసారి. ఆ సంవత్సరంలోని మిగులు అనేది రాబోయే సంవత్సరానికి క్యారీఫార్వర్డ్ అయ్యే పరిస్థితి వుండదు. ఈ సూత్రాన్ని ఎక్కడ కనుక్కున్నారో మరి రోశయ్య గారు చెప్పాల్సిన అవసరముంది. ఏ ప్రభుత్వాలు ఫాలో అయ్యాయో, సెంట్రల్ గవర్నమెంట్ ఫాలో అయ్యిందో లేక ఏ దేశాలు ఫాలో అవుతున్నాయో తెలియదు. ఏ సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ ఆ సంవత్సరమే ఫైనలైజ్ చేసుకొన్న తరువాత రెండు సంస్థలు రికన్సిలేషన్ చేస్తారు. ఆ సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ పూర్తిగా క్లోజ్ చేస్తారు. గత సంవత్సరంలో వంద రూపాయలు అప్పుగా తీసుకొని అందులో 90 రూపాయలు మాత్రమే ఆ సంవత్సంలో వినియోగించుకున్నాను కాబట్టి మిగిలిన పది రూపాయలు ఈ సంవత్సరంలో తీసుకుంటానంటే ఎట్లా వీలవుతుందో నాకు అర్థం కావడం లేదు. దానిని ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన అవసరముంది. అది సరియైన విధానం కూడా కాదు.

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

మీ ఇష్టమంటే మరి బిల్లు తేకుండా అన్నీ మీరే చేసుకోవలసివుండేది. ఇది సిస్టంను కొలాప్స్ చేయడమే. ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా ఫిస్కల్ పెరామీటర్స్, టార్గెట్స్ తీవ్రంగా దెబ్బ తిన్నాయి. దానిని నేను అంగీకరిస్తున్నాను.కాదనడం లేదు. ఆరోజున ఫిఫ్త్ పిఆర్‌సి కావడం కాని అడిషనల్‌గా కొంత బర్డెన్ రావడం వల్ల కాని అవి దెబ్బతిన్నాయి. అటువంటి పరిస్థితుల్లో మీడియం టర్మ్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్ తయారు చేసుకోవాలి. ఆరోజున నేషనల్ లెవెల్లో అన్ని రాష్ట్రాలను కూర్చోబెట్టి మీడియం టర్మ్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్ తయారు చేసుకోవాలని, దానికి సంబంధించి పెరామీటర్స్, లిమిట్స్ పెట్టుకోవాలని, టార్గెట్స్

పెట్టుకోవాలని, దానికి సంబంధించిన పేపర్స్ తయారు చేసుకోవాలని, వాటిని అందరూ ఫాలో కావాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఒక ఎం ఒ యు కూడా కుదుర్చుకోవడం జరిగింది. ఆ ఎమ్ఒయు తరువాత ఇది తీసుకురావడం జరిగింది. ఇది తీసుకొచ్చిన తరువాత మేం బడ్జెట్ రిఫార్మ్స్, ట్యాక్స్ రిఫార్మ్స్ తీసుకొచ్చి వాటిని ఇంప్రూవ్ చేసి ఫిస్కల్ పెరామీటర్స్ కూడా 2003-04 బడ్జెట్ వచ్చేనాటికి పెట్‌రైట్ చేసి ఇచ్చాం. ఇంచుమించు ఫిస్కల్‌టార్గెట్స్‌లో ఒకప్పుడు మన రాష్ట్రానికి సదవస్థానమో, పన్నెండవ స్థానమో వుంటే ఈ మీడియం టర్మ్‌ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్ తయారు చేసుకున్న తరువాత ఫస్ట్ ఫైవ్ స్టేట్స్‌లో కొన్ని పెరామీటర్స్ విషయంలో నెంబర్ వన్‌లో వుండేవాళ్లం. సరే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బడ్జెట్‌లు ప్రవేశపెడుతున్నారు. ఫిస్కల్‌పెరామీటర్స్ ఫాలో అవుతున్నామంటున్నారు రోశయ్య గారు. మాకు ఆ ఇన్‌ఫర్మేషన్ ఇస్తే మేం కంపేర్ చేసుకోవడానికి అవకాశముంటుంది. అయితే ఈ సంవత్సరానికొచ్చేటప్పటికి బడ్జెట్‌లో దాదాపు తొమ్మిది వేల కోట్ల పైచిలుకు అప్పు తేవడానికి పెట్టారు. ఈ రోజు ఈ విధంగా మళ్లీ ఎంత అప్పు తెస్తారో చెప్పడం లేదు. కాని అప్పు తేవడానికి లెజిస్లేచర్‌ను పర్మిషన్ ఇవ్వండని అడుగుతున్నారు. ఇవ్వాళ అదనంగా ఎంత అప్పు తెస్తారో పేపర్లలో పత్రికల్లో చెప్పడం తప్ప రోశయ్యగారి నోటిలో ఆ మాట ఇక్కడ రావడం లేదు. గత సంవత్సరాల్లో మిగులు బ్యాలన్సులన్నీకలుపుకొని తెస్తామంటున్నారు తప్ప బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా తొమ్మిది వేల కోట్లకు అదనంగా ఎంత తీసుకొస్తారో, అలా తీసుకొచ్చిన తరువాత మీ జిఎస్‌డిపి పర్సెంటేజ్ ఎంత వస్తుందనేది చాలా కేటగిరికల్‌గా చెప్పాల్సిన అవసరముందని నేను గౌరవ మంత్రి గారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అప్పు తేవడమనేది చిన్న విషయం కాదు. మాకు రావలసిన ట్యాక్స్ రెవిన్యూస్ రాలేదు కాబట్టి, మేం అమ్మాలనుకున్న భూములను అమ్మలేకపోయాం కాబట్టి, మాకు రెవిన్యూస్ కొరత వచ్చిందని, ఎక్స్‌పెండిచర్ కూడా ఎక్కువగా అయ్యింది కాబట్టి there is no other way out. అనే రీతిలో చెబుతున్నారు. ఆరోజున మీరు బడ్జెట్ పెట్టినప్పుడేచెప్పాము. మీరు ఓవర్‌గా బడ్జెట్ బూస్టప్ చేశారు. ఓవర్‌గా రెవిన్యూస్ బూస్టప్‌చేశారు. దాని వల్ల ప్రమాదమైన పరిస్థితి వస్తుందని చెప్పాము. అది ఒక భాగం. ఈ రోజు మీరు ఏదైతే అప్పు తెస్తామంటున్నారో దాని వల్ల మీ ఎకానమీ పడిపోతుంది. మీ ఎకానమీ గత సంవత్సరం ఫస్టాఫ్‌చూసినట్లయితే 10.2 శాతం వుంటే ఈ సంవత్సరం అది 4.8 శాతం వుందని మీ సాక్షి పేపర్లోనే వచ్చింది. వాటికి సంబంధించిన ఫిగర్స్ మీరు ఇవ్వమంటే ఇవ్వడం లేదు కాబట్టి మీ పేపర్‌లో పేర్కొన్న దానినే నేను కన్సిడరేన్‌లోకి తీసుకుంటున్నాను. లాస్టియర్‌ఫస్టాఫ్‌లోచూస్తే మీ అగ్రికల్చర్ సెక్టార్‌లో 10.2 శాతం వుంటేఈ సంవత్సరానికి అది 4.8 శాతానికి పడిపోయింది. అట్లాగే ఇండస్ట్రియల్ సెక్టార్‌లో రెండు శాతం ప్లస్ పడిపోయింది. అట్లాగే సర్వీస్ సెక్టార్‌లో కూడా దగ్గర దగ్గర రెండు శాతం పడిపోయింది. జిఎస్‌డిపిలో ఈవిధంగా డిఫరెన్స్ రావడం వల్ల మీ ఎకానమీ కొలాప్స్ అయిపోతుందని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా మీరేదో అగ్రికల్చర్ సెక్టార్ విషయయలో చాలా బ్రహ్మాండగా చేశామని చెప్పుకుంటున్నారు. అది కరెక్ట్ కాదు. నేను ఇందాకే చెప్పినట్లు మీ అగ్రికల్చర్ సెక్టార్‌లో ఎకానమీ రేటు గత సంవత్సరంలోని ఫస్టాఫ్‌లో 10.2 శాతం నుండి ఈ సంవత్సరం వచ్చేసరికి 4.8 శాతానికి పడిపోయింది. అంటే ఇంచుమించు ఆరు శాతం మేరకు ఈనాడు అగ్రికల్చర్ సెక్టార్ ఎకానమీ డౌన్ అయ్యింది.

సా.5.00

ఎకానమీ సైడ్ చూస్తే ఒక ప్రమాదం, ఫైనాన్షియల్ పేరామీటర్స్ చూస్తే మరొక ప్రమాదం వుంది. ఈనాడు అప్పులు తీసుకొస్తామంటున్నారు. ఈ చట్టంలోని పేరామీటర్స్ ప్రకారం ఈ సంవత్సరం ఎంత పర్సేంటేజీ జియస్‌డిపిలో అప్పు ఉండాలన్నది మంత్రిగారు చెప్పాలి. ఆ పర్సేంటేజీ పెరిగినట్లయితే మీ fiscal

prudence పోయినట్లే లెక్క . ఫైనాన్షియల్ సిస్టం దెబ్బతిన్నట్లే లెక్క . రూ.9వేల కోట్ల పైచిలుకుతో ఈ ఇండికేటర్స్ పెట్టారు. మీరు అడిషనల్‌గా రూ. 16వేలకోట్ల అప్పు తీసుకొస్తున్నట్లుగా పేపర్లలో చూశాం . అది ఎంతవరకు నిజమో నాకు తెలియదు, రోశయ్యగారే చెప్పాలి . ఆ సమాచారమంతా శాసనసభలో పెట్టివుంటే దాన్ని బేస్ చేసుకుని మాట్లాడడానికి అవకాశం వుండేది. పెట్టలేదు కాబట్టి బయట చూసి చెబుతున్నాం . ఇంచుమించు రూ. 20వేల కోట్ల పైన అప్పు తెచ్చే అవకాశం వుంది, పాతది ఇప్పటిది కలిపి . ఇంత అప్పు తేవడం వల్ల జియస్‌డిపి లో డెడ్ స్టాక్ పర్సేంటేజీ విపరీతంగా పెరుగుతుంది. దాని వల్ల ఫిస్కల్ డెఫిసిట్ దెబ్బతింటుంది, డెడ్ స్టాక్ పేరామీటర్ దెబ్బతింటుంది. ఈ రెండు కలిపితే రెవెన్యూ డెఫిసిట్ పేరామీటర్ దెబ్బతింటుంది. దాని వల్ల ప్రైమరీ డెఫిసిట్ పేరామీటర్ దెబ్బతింటుంది. ఈ చట్ట ప్రకారం ఫిస్కల్ పేరామీటర్స్ ఎంతైతే వుండాలో అంత లేకుంటే భవిష్యత్తులో రాష్ట్రంలో ఫిస్కల్ ప్రుడెన్స్ అంతా దెబ్బతింటున్నట్లుగా మనకు సూచనప్రాయంగా కనిపిస్తోంది. ఆరోజు మేము బడ్జెట్ రీఫార్మ్స్, ట్యాక్స్ రీఫార్మ్స్ అంతా సెట్‌రైట్ చేసి పెడితే, ఈ నాలుగన్నర సంవత్సరాలలో మీరు ఎక్కువగా unproductive expenditure చేసినట్లుగా క్లియర్‌గా కనిపిస్తోంది. ఎందుకంటే mobilization advances ఇస్తున్నారు, అవినీతికి ఎక్కువగా పాల్పడుతున్నట్లుగా బయట చూస్తున్నాం . ఎప్పుడైతే economic parameters పడిపోయాయో, అప్పుడు individual economy పడిపోతుంది. Individual economy పడిపోతే purchasing power పడిపోతుంది. దీంతో మనీ మార్కెటులో రొటేట్ గాకుండా మనకు రెవెన్యూ ట్యాక్సెస్ పడిపోయే ప్రమాదం వుంది. ఇదంతా ఒక సైకిల్ సిస్టం . మీరు చేసిన experiments వల్ల రెవెన్యూస్ రూ. 44వేల కోట్ల వరకు ఈ నాలుగున్నర సంవత్సరాలలో వచ్చాయి. అదే విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాలలో దగ్గరదగ్గర రూ. 63 వేల కోట్ల అప్పులు తీసుకరావడం జరిగింది. అంటే లక్ష కోట్ల రూపాయలకు పైగా రెవెన్యూ గానీ అప్పు గానీ పెరిగితే ఈ డబ్బంతా ఎక్కడికి పోయింది? డెవలప్‌మెంటు కనిపించడం లేదు . గవర్నమెంటు సమాచారమే కాదు, ఆర్‌బిఐ కొత్త రిపోర్టులు కూడా వున్నాయి. మీరు సోషల్ సెక్టార్‌కు ఎంత ఖర్చు పెట్టారు? డెవలప్‌మెంటు ఏమీ ఖర్చు పెట్టలేదు. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే, మన పొజిషన్ ఎలా వుందో దీంట్లో కనబడుతోంది. మన స్టేటులో డెవలప్‌మెంటు సరిగా జరగలేదు. రెండు సంవత్సరాలలో కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఐదు సంవత్సరాలలో మరి కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మీరు గతంలో చెప్పారు. ఇప్పటి వరకు ఏ ప్రాజెక్టులు కూడా పూర్తి కాలేదు. మా నియోజకవర్గంలో పుష్కర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. ఒక్క సెంటు భూమికి కూడా నీరు ఇవ్వలేదు. ఫస్ట్ ఫేజులో అక్కడెక్కడో నీళ్లిచ్చినట్లుగా కనబడుతోందే తప్ప అసలు ఒర్జినల్‌గా దాదాపు 1.83 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వవలసి వుంటే ఇవ్వలేదు. అది కూడా ఇన్‌కంప్లీట్‌గా వుంది. అదే విధంగా 11 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు కూడా అసంపూర్తిగా వున్నాయి. కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు టేకాఫ్ పరిస్థితుల్లో వున్నాయి. 2004-05 వ సంవత్సరంలో మీరు బడ్జెటు పెట్టినపుడు రెండు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. మరి కొన్ని ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పినవి దగ్గరదగ్గర ఐదు సంవత్సరాలైనా పూర్తి కాలేదు. ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నవి అసలు ఒక కొలిక్కే రావడం లేదు. ఏదైతే ఎక్కువ ఖర్చు పెట్టామని చెబుతున్నారో అది కాంట్రాక్టర్ల చేతుల్లోకి, కమిషన్స్ రూపేణా , మోబిలైజేషన్ అడ్వాన్సెస్ రూపేణా ఈ డబ్బంతా పోయిందే తప్ప గ్రౌండ్ లెవెల్‌లో ప్రాజెక్టులేవీ కంప్లీట్ కాలేదు. ఈరోజు గ్రామాలలో రోడ్లన్నీ పాడైపోయాయి. తాగునీటి పథకాలు చేపట్టిన పరిస్థితులు లేవు. సోషల్ సెక్టార్‌లో వెల్ఫేర్ స్కీములు కుంటుపడ్డాయి. కొన్ని స్కీములను రద్దు చేశారు. పేదవారికి ఒక్క వెల్ఫేర్ స్కీము కూడా చేపట్టలేదంటే చాలా దురదృష్టకరమైన విషయం . 2008-09 లో పెట్టిన బడ్జెటు వల్ల ఎవరికి ఉపయోగం జరిగిందో వారే చెప్పాలి. ప్రజలకైతే ఉపయోగం జరగలేదు. వ్యక్తులకు ప్రయోజనం చేకూరి

ఉండవచ్చును గానీ ప్రజలకు మాత్రం లేదు. రాష్ట్రంలో ఎటువంటి డెవలప్‌మెంటు జరగలేదు. అటువంటి పరిస్థితుల్లో ఈ worldwide financial crisis వచ్చింది. అయితే దానికి దీనికి సంబంధం లేదు. ఇది మన స్టేట్ గవర్నమెంటు చేతులారా చేసుకున్న financial crisis. Over estimates తో ఎక్కువగా unproductive expenditure చేశారు. ఈరోజు యాడ్స్‌కు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. బిసి స్కాలర్‌షిప్స్ కు సంబంధించి నేటికీ ఏ కాలేజీకి కూడా రియాంబర్స్‌మెంటు చేయలేదు. ఇటువంటివి అనేకమైన ఇన్సిడెంట్స్ వున్నాయి. ఈ బిల్లు తేవడం వల్ల రేపు మీకు జియస్‌డిపిలో డెడ్ స్టాక్ పర్సేంటేజీ విపరీతంగా పెరుగుతుంది. Percentage of Fiscal Deficit, percentage of Revenue Deficit విపరీతంగా పెరుగుతుంది, ఇవన్నీ కూడా cumulative effect తో ఈ రాష్ట్రంలో fiscal prudence లేకుండా పోయే ప్రమాదం వుంది. పరిస్థితి కంట్రోల్ తప్పే ప్రమాదం వుంది. అధికంగా మేము అప్పులు తీసుకరావలసిన పరిస్థితి వుందని ఈ బిల్లులో వున్న wording చెబుతోంది. ఉన్నటువంటి రెవెన్యూస్ ఏమయ్యాయి? ప్రజల ఆస్తులు అమ్మే ప్రయత్నం చేశారు. ప్రజల ఆస్తులను అమ్మడానికి ఎవ్వరూ ఒప్పుకోలేదు. అయినప్పటికీ కూడా రూ. 2వేల కోట్లవరకు వచ్చిందని చెప్పారు. ఇంకా రూ. 10వేల కోట్లు రావాలని చెబుతున్నారు. ప్రజల ఆస్తులు అమ్మేసి, రాష్ట్రానికి ప్రాపర్టీస్, అసెట్స్ లేకుండా చేయడం సరైన విధానం కాదు. ఆరోజు మేము ట్యాక్స్ రీఫార్మ్స్ తీసుకొచ్చాం . వ్యాట్ వల్ల మనం ట్యాక్స్ వేయకుండానే ట్యాక్సేషన్ వస్తుంది. దాంతో అదనంగా డెవలప్‌మెంటు చేయవచ్చని చెప్పాం . Tax reforms వల్ల taxation పెంచుకోవడం జరిగింది ఆనాడు . ఈరోజు ట్యాక్స్ రెవెన్యూస్ రూ. 44వేల కోట్లకు పెరిగింది ఈ నాలుగున్నర సంవత్సరాలలో . మేము ఆనాడు సంవత్సరానికి రూ. 4వేల కోట్ల నుంచి రూ. 5వేల కోట్ల వరకు అప్పులు తెచ్చేవాళ్లం . కానీ మీరు ఈరోజు సంవత్సరానికి రూ. 8వేల కోట్లకు పైగా ఈ నాలుగున్నర సంవత్సరాలలో అప్పులు తెచ్చారు. ఎంత వ్యత్యాసం వుందో చూడండి. ట్యాక్స్ రెవెన్యూస్ పెరిగాయి, పైగా అప్పులు కూడా తెచ్చారు . ఈవిధంగా ఎంత ఎమౌంటు వచ్చినప్పటికీ కూడా ఫర్‌దర్‌గా లోన్లు తేవడానికి ప్రయత్నం చేస్తున్నారంటే మన ఫిస్కల్ పేరామీటర్స్ అన్నీ కూడా గంగలో కలపడం తప్ప మరొకటి కాదు. ఈ రాష్ట్రంలో పూర్తిగా ఫిస్కల్ ప్రుడెన్స్ కోల్పోయాం . భవిష్యత్తులో మన పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించండి. రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారయ్యే ప్రమాదం వుంది. ఆరోజు రాజశేఖర్ రెడ్డిగారు, రోశయ్యగారు చాలా విమర్శించారు. మీరు ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తెస్తున్నారు, లేకపోతే మరొక ఇనిస్టిట్యూషన్ నుంచి తెస్తున్నారని అన్నారు. ఆరోజు పేద వారి కోసం, పేదరికి నిర్మూలన కోసం, వెలుగు కార్యక్రమం కోసం రూ. 3250 కోట్లు ఆరోజు తెచ్చాం . డియఫ్ఐడి నుంచి తెచ్చాం . పేదరిక నిర్మూలన కోసం తెచ్చిన అప్పులు ఏమయ్యాయో ఈరోజు కనబడడం లేదు. మేము ఆనాడు అనేక రకాలైన డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ టేకప్ చేయడం జరిగింది. ఒకవైపు ఫిస్కల్ ప్రుడెన్స్‌ను మెయిన్‌టెయిన్ చేసుకున్నాం, మరొక వైపు డెవలప్‌మెంటు కూడా చూపించాం . ఈరోజు ఫిస్కల్ ప్రుడెన్స్ లేదు, ఫిస్కల్ పేరామీటర్స్ కోల్పోయాం . డెవలప్‌మెంటు కనబడడం లేదు. వెల్ఫేర్ స్కీములు కనబడడం లేదు. ఈరోజు వెల్ఫేర్ యాక్టివిటీస్ ఎక్కడ చూసినా కుంటుపడ్డాయని నేను చెప్పడం కాదు ప్రజలు చెబుతున్నారు, బలహీన వర్గాల వాళ్లు చెబుతున్నారు, యస్టీ, యస్సీ, బిసి లు చెబుతున్నారు, అధికార పార్టీలో వున్న వాళ్లే చాలా మంది చెప్పడం జరిగింది. ఇంత దారుణమైన పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ రాలేదు. ఇటువంటి పరిస్థితి నుంచి బయటపడేలా అప్పులు తీసుకరావడానికి పర్మిషన్ ఇవ్వాలని అడుగుతున్నారు, ఇది కరెక్టు కాదు. పర్మిషన్ ఇవ్వడం అవసరం లేదు. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో మనం దేశంలో 4th highest లో వున్నాం . ఎందుకు మీరు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకోలేకపోతున్నారు? ఎందుకు నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను కట్ చేయలేకపోతున్నారు? రెవెన్యూ ఎక్స్‌పెండిచర్, నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను కట్ చేస్తే ఫర్‌దర్‌గా లోను

తీసుకరావలసిన అవసరం లేదు. ఉన్న దాంతో సరైన కార్యక్రమాలు చేసుకోవచ్చు . ప్రాజెక్టులలో ఏదైతే కరప్షన్ ఉందని చెబుతున్నారో దాన్ని కట్టెయిల్ చేయవలసిన అవసరం వుంది. కరప్షన్ లేకుండా, నాన్–ప్లాన్ ఎక్స్‌పెండిచర్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకుంటే మనం fiscal prudence ను maintain చేయగలం . భవిష్యత్తులో మన ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండాల్సింది పోయి ఈరోజు దాదాపు నాన్ స్పెషల్ కేటగిరీ రాష్ట్రాలలో రానురాను దిగజారి పోతున్నాం . ఈరోజు ఆర్‌బిఐ రిపోర్టు చూస్తే మన పరిస్థితి అర్థమవుతుంది. దాదాపుగా పదో స్థానానికి వచ్చే పరిస్థితి వుంది. ఒకప్పుడు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి వుండేది. ఈనాడు ఆ పరిస్థితి లేదు. అందుచేత ఈ బిల్లు మన రాష్ట్ర ప్రతిష్టకు, ఫిస్కల్ మెజర్స్‌కు సంబంధించినది. ఈవిధంగా తీసుకరావడం కరెక్టు కాదు. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించండి, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించండి. మిగిలిన వాటితో ప్రాజెక్టులు పూర్తి చేయండి. వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు ఎక్కువ మొత్తాలను రిలీజ్ చేయండి. ఆవిధంగా చేస్తే బాగుంటుందని రోశయ్యగారిని, ప్రభుత్వాన్ని కోరుతూ, తర్వాత మళ్లీ మాట్లాడతాను.

సా.5.10

శ్రీ ఎమ్.ఎ.గఫూర్(కర్నూలు)ః మేడమ్ స్పీకర్, ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం 2005లో తెచ్చినప్పుడు ఆర్థిక మంత్రిగారు ఏమి చెప్పారంటే , దీనిని మంచి లక్ష్యంతో, క్రమశిక్షణతో చేస్తున్నామని అన్నారు. దీని వల్ల మాకు ఇన్‌సెంటివ్స్ వస్తాయి. ఈ చట్టం చాలా అవసరమని చెప్పారు. మేము ఆరోజు వ్యతిరేకించాము. కావాలంటే రికార్డ్సు చూడండి. ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టం ద్వారా మీ కాళ్లకు మీరే బంధనాలు వేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కు అవసరమైతే ఎక్కువగా ఖర్చు పెట్టడానికి వినియోగం చేయడానికి స్వేచ్ఛ ఉండాలి. అలా కాకుండా ఈ చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండగా మారుతుందని చెప్పాము. రోశయ్యగారికి ఆనాడు మేము చెప్పింది అర్థం కాలేదు. దీనిని ఇప్పుడు సవరించాలని అంటున్నారు. క్రింద పడితే కూడా వారిదే పై చేయిగా ఉండాలి. మేము మూడు సంవత్సరాలుగా మిగులుస్తూ వచ్చాము. అదంతా కలిసి ఇప్పుడు అప్పు చేస్తున్నామని వారు అంటున్నారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం లెక్కలు అయిపోయాయి. మీరు పొదుపు చేశారు. జిఎస్‌డిపి లో మీరు అలౌ చేసిన దానికంటే తక్కువ పర్సెంటేజ్ డెఫిసిట్‌తో పెట్టారు. ఇప్పుడెందుకు అవసరమైంది? ఈ చట్టం వల్ల ఇతరత్రా ఆదేశించే ఏజన్సీలకు అనుగుణంగా కేంద్రం మీద ఒత్తిడి తెస్తే కేంద్రం యొక్క ఒత్తిడికి మనం లొంగుతున్నాము. మనకు అప్పు కావాలి కాబట్టి మనం పోతున్నాము. మీరు పర్చేజ్ చేయండని అంటున్నారు. ఈ అప్పు ఎందుకు? పద్ధతి ప్రకారం స్టేట్ గవర్నమెంట్ అప్పు చేయడానికి మేము వ్యతిరేకం కాదు. ఏ రంగం కోసం ఖర్చు పెడుతున్నారు? ఇప్పుడున్న ఆర్థిక మాంద్యము గురించి దేశ వ్యాప్తంగా మేము డిమాండ్ చేస్తున్నాము. దీనిని స్క్రాప్ చేయమంటున్నాము. ఇప్పుడున్న ఆర్థిక మాంధ్యాన్ని ఎదుర్కోవాలంటే ఉత్పాదక రంగంలో ఎక్కువ ఖర్చు పెట్టాలి. ద్రవ్య వినియోగం జరగాలి. మాంద్యం మనలను ఆవహిస్తుంది. ఈ బిల్లు ఆటంకంగా ఉంటుందని మా పార్టీ సైద్ధాంతికంగా భావిస్తుంది. ప్రపంచ ఆర్థిక సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వరంగంలో ప్రజా వ్యయాన్ని పెంచే అవసరం ఏర్పడినందున దీనిని ప్రభుత్వం అధిక మూలధన వ్యయం ద్వారా సాధించవచ్చును. ఉద్యోగ ఉత్పాదన కొరకు ప్రజా వ్యయాన్ని పెంచడానికి ప్రభుత్వం అధిక మూలధనాన్ని సాధించడం కొరకు అన్నారు. ఉత్పాదక రంగంలో ఏమి చేయబోతున్నారనేది లేదు. దానికి సంబంధించి పాలసీ లేదు. డబ్బులు లేవు కాబట్టి డబ్బుల కోసం అప్పడుగుతున్నారు.

శ్రీ పి. కేశవ్ః అడ్వర్టయిజ్‌మెంట్సుకు మాత్రం డబ్బులుంటాయి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ః ఆర్థిక మంత్రిగారు చాలా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మీ సమర్థత పనికి రాలేదని ఒప్పుకోవాలి. డబ్బు అప్పు తేవడానికి వ్యతిరేకం కాదు, కాని తెచ్చిన డబ్బు దేనికి ఖర్చు పెడుతున్నారు? వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్సుకు సెకండ్ క్వార్టర్ డబ్బులు ఇంతవరకు రిలీజ్ కాలేదు. ఫస్ట్ క్వార్టర్ మాత్రమే ఇచ్చారు. సెకండ్ క్వార్టర్ రిలీజ్ కావడానికి జిఒలు వస్తున్నాయని అన్నారు. మైనారిటీ శాఖా మంత్రిగారు అత్యుత్సాహంగా ఉన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌లో ఎంత రిలీజ్ చేశారు? మా దగ్గర ఏడెనిమిది లక్షల మంది ముస్లిం పాపులేషన్ ఉంటే ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు రు.5 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఆ విషయంలోనే మీ గొప్పతనం అర్థం అవుతుంది. మాటలెన్నైనా చెప్పవచ్చు. ఆచరణలో దేనికెంత ఖర్చు పెడుతున్నారు? పిఎమ్ఆర్‌పై, సిఎమ్ఇపై, ఉద్యోగశ్రీ మొదలైనవి ఎన్ని స్కీములు అమలవుతున్నాయి? ఈ రోజున్న మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం రాష్ట్రంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పమనండి. మేము బలపరుస్తాము మాకు అభ్యంతరం లేదు. నిరుద్యోగ సమస్య, బయటి రంగాలలో రిట్రెంచ్‌మెంట్ ఎక్కడ చూసినా ఉద్యోగాలు దొరకని పరిస్థితి ఏర్పడింది. కనీసం కూలి పని దొరికే పరిస్థితి లేదు. బిల్డింగ్ ఇండస్ట్రీస్ అన్నీ క్రైసిస్‌లో ఉన్నాయి. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కోసం ఎంత ఖర్చు పెట్టినా మాకు అభ్యంతరం లేదు. వెల్ఫేర్ స్కీమ్స్‌కు సంబంధించి రు.200లు ఇవ్వడమొక్కటే తెలుసు మీకు. అది తప్ప డిపార్ట్‌మెంట్సులో వెల్ఫేర్ స్కీమ్స్ లేవు. రోడ్సు ఎలా ఉన్నాయి? జలయజ్ఞం పనులు తప్ప మిగిలిన పనులు స్పీడప్ కావడం లేదు. అప్పు తెచ్చి కాంట్రాక్టరుకు ఇస్తారు. మీరు చేసే వాటిలో చిత్తశుద్ధి లేదు.

మేడమ్ డిప్యూటి స్పీకర్ః గఫూర్‌గారు మీరు అటువైపు ఎవరిని చూస్తున్నారు?

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః గవర్నమెంట్‌ను చూస్తున్నాను మేడమ్. (ఈ దశలో సభలో నవ్వులు) ఈ బిల్లును సపోర్టు చేయడానికి మాకు అభ్యంతరం లేదు. ఒక సంవత్సరానికి మాత్రమే పర్మిట్ చేయమన్నారు. ఈ సంఖ్యలు మాత్రం అలాగే ఉండాలి. కాలం మాత్రం ఒక సంవత్సరం తీసుకుంటామని చెబుతున్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండ అవుతుంది. ఎఫ్ఆర్‌బిఎమ్‌ను ఎత్తివేసే పద్ధతిలో బిల్ తీసుకురండి మేము సమర్థిస్తాము. ఎఫ్ఆర్‌బిఎమ్‌ను సమర్థిస్తూ ఈ రూపంలో బిల్ తేవడం , మీరు తెచ్చే డబ్బులు ఎలా ఖర్చు పెడతారో తెలియని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి మేము మనస్ఫూర్తిగా దీనిని బలపరచలేక పోతున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, ఎఫ్ఆర్‌బిఎమ్‌కు సంబంధించి ఈ బిల్లును 2005లో ఇదే సభలో తీసుకువచ్చినప్పుడు అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తం చేశాము. గతంలో రోశయ్యగారు పదే పదే చెప్పారు. గత ప్రభుత్వాలు బాగా అప్పులు తెచ్చాయి. లోటు బాగా ఉండేది . ఈ రాష్ట్రంలో జిడిపి లోటును, రెవిన్యూ లోటును తగ్గించి ఆర్థిక క్రమశిక్షణను కొనసాగిస్థామని అనేక సందర్భాలలో చెప్పారు. నిరర్థకమైన, అన్యాక్రాంతమైన భూములను వేలం వేయడం ద్వారా రు.12వేల కోట్లు వస్తుందని అనుకున్నాము. ఇంకా ఇతర పద్దతుల ద్వారా రావలసిన ట్యాక్సులు రాలేదు. అందువల్ల అప్పులకు వెళ్ల వలసి వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత బడ్జెట్ నిర్వహణ చట్టం 2005 తెచ్చారో దానికి సంబంధించి ఈ సంవత్సరానికి సంబంధించి అని చెబుతున్నారు. రెండు మూడు సంవత్సరాలుగా అప్పులు తీసుకోవడానికి వెసులుబాటు ఉందో, దానికి సంబంధించిన అప్పు కూడా తీసుకుంటామని, అప్పు తెచ్చి మరల ఈ బడ్జెట్‌ను ఏదో ఒక రకమైన పద్ధతిలో ఇచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకుంటామనే పద్ధతిలో ఉన్నారు.

సా. 5.20

పత్రికలలో చూశాము. దాదాపు 18 వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చుకోడానికి అవకాశం వుందనేటటువంటిది పత్రికలలో మొట్టమొదట ఎలా వచ్చిందో తెలియదు. ఏ రకంగా మరి ప్రభుత్వం కొనసాగుతుందో నాకేమీ అర్థం కావడం లేదు. కానీ ఆ రకమైన పద్ధతులలో 18 వేల కోట్ల రూపాయలు తీసుకొనే అవకాశం వుందని మాత్రం తెలుస్తుంది. ఈ రోజు, ఈ బిల్లు సవరణ అనేటటువంటిది ప్రభుత్వం భావిస్తుంది. గతంలో కూడా మెజారిటీ వుంది కాబట్టి పాస్ చేసుకుంటామని పాస్ చేసుకున్నారు. అందువల్ల ఇప్పుడు తప్పనిసరిగా ఆర్డినెన్స్ తెచ్చుకోడానికి అవకాశం వున్నా మేము ఈ సభ నడుస్తుంది కాబట్టి సభ ముందు పెట్టాలని అనుకున్నామని అన్నారు, మంచి ఉద్దేశ్యమే. అయితే మేమనేది ఏమంటే ఇవాళ వున్నపళంగా మీరు తీసుకునేటటువంటి అప్పులకు సంబంధించి కూడా గత ప్రభుత్వ కాలంలో చాలా అప్పులు తీసుకువచ్చారు, 55 వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చారు, మొత్తం ఈ ఆర్థిక వ్యవస్థ అంతా చిన్నాభిన్నం చేశారు, అప్పులమయం చేశారని చెప్పారు. ఈ రోజు మీరు తీసుకువచ్చిన అప్పు ఎంత? 2004 నుండి ఇప్పటిదాకా ఎంత అప్పులు తీసుకువచ్చారు? ఏయే రంగాలపై ఖర్చు పెట్టారు? ఇప్పుడు కూడా ఎంత అప్పు తీసుకురావాలని అనుకుంటున్నారు? ఇది కూడా శాసనసభ ద్వారా ప్రజలకు చెప్పవలసిన బాధ్యత వుంది. బాధ్యత కలిగిన ప్రభుత్వంగా, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేటటువంటి ఆలోచన కలిగినటువంటి ప్రభుత్వంగా చెప్పడం సమంజసంగా వుంటుందని చెప్పి చెబుతున్నాను. పెద్దలు రోశయ్య గారు తప్పనిసరిగా ఏమి తీసుకురాబోతున్నారు? ఆ తీసుకువచ్చిన అప్పులు ఏయే రంగాలపైన ఖర్చుపెట్టబోతున్నారనేది కూడా చెప్పవలసిన అవసరం వుంది. ఇవాళ ఉత్పాదక రంగాలపైన ఖర్చు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తుందని వామపక్షాలు మొదటి నుండి చెబుతున్నాయి. అనుత్పాదక రంగాలపైన ఖర్చుపెట్టడం ద్వారా అది నీళ్లలో పోసిన పన్నీరు అవుతుంది. యస్‌సి,యస్‌టి వర్గాలకు సంబంధించిన విషయంలో కూడా సభలో చెప్పిన దానికి ఆ పద్దు క్రింద ఖర్చు పెట్టనటువంటి పరిస్థితి వుంది. ఇంకా ఇతర రంగాలకు చూసినప్పుడు కూడా ప్రభుత్వం ప్రయారిటీ సెక్టారులోని పద్దులలో ప్లాన్‌లో, నాన్-ప్లాన్‌లో ఖర్చుపెట్టనటువంటి పరిస్థితి వుంది. అందువల్ల ఇలాంటి వాటికి సంబంధించి కూడా సరైనటువంటి సమాధానం చెప్పడం ద్వారా, అసలు ఇప్పటిదాకా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకువచ్చారు? ఇక ఎంత తీసుకురావాలని అనుకుంటున్నారు? ఇప్పటిదాకా మీరు ఈ చట్టం పైన సవరణ తీసుకువస్తున్నారనే దాని పైన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి వుంటే బాగుండేది, స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. ఇప్పటిదాకా వున్న పరిస్థితుల పైన, ఆర్థిక వ్యవస్థ పైన, స్థితిగతుల పైన ఇచ్చి వుంటే బాగుండేది. ఏదైనా కూడా మళ్లీ ఈ రోజు సవరణ బిల్లును, మీరే బిల్లును తీసుకువచ్చారు, మళ్లీ మీరే దాని ద్వారాలను తెరుస్తున్నారు కాబట్టి మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. అందువల్ల దీనికి సంబంధించిన విషయంలో మేము మాత్రం సిపిఐ పార్టీగా ఈ అప్పులు తీసుకువచ్చేటటువంటిది కూడా మీరు ఉత్పాదక రంగంలో ఖర్చు పెడతారా, అనుత్పాదక రంగంలో ఖర్చు పెడతారా? మీరే వివరణ ఇస్తే బాగుంటుందని చెప్పి తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. హరీష్‌రావు : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ఈ రోజు గత బడ్జెట్‌లో భూముల అమ్మకం ద్వారా 12వేల కోట్ల రూపాయలు సేకరించాలని అనుకున్నాము, ఆ భూములు అమ్మకపోవడం వల్ల బడ్జెట్ డెఫిసిట్ అయింది. అందువల్ల ఈనాడు ఒక చట్టాన్ని తీసుకువచ్చి, గత మూడు,నాలుగు సంవత్సరాలుగా ఏదైతే బడ్జెట్‌లో మనం అప్పులు తీసుకోకుండా మిగిలిపోయిందో, ఆ అప్పులు ఇప్పుడు తీసుకొనే విధంగా పర్మిట్ చేస్తూ వారు ఈ రోజు చట్టం తీసుకువచ్చారు. అయితే దీనిని పాస్ చేసేముందు మేము ఆర్థిక శాఖా మంత్రిగారిని ఒక రెండు,మూడు విషయాలు తెలుసుకోదలచుకున్నాము. మీరు మొన్న బడ్జెట్

ప్రవేశపెట్టినప్పుడు దాదాపు ఒక లక్ష కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్నాము. ఒక లక్ష కోట్ల పైచిలుకు ఇది, చాలా గొప్ప బడ్జెట్ అని, బాగా పెంచామని గొప్పలు చెప్పడం జరిగింది. అయితే ఈ రోజు ఈ చట్టం ద్వారా ఆరు వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటామని అంటున్నారు. అసలు మొత్తం డెఫిసిట్ ఎంత? ఈ రోజు మరి కేవలం భూములను అమ్మకపోవడం ద్వారా 12 వేల కోట్ల రూపాయలు రాలేదా? ఇంకా వివిధ రంగాలలో రావలసినటువంటిది ఎంతెంత? మొత్తంగా మీరు అనుకుంటున్నటువంటి బడ్జెట్ ఎంత? ఎంత మీ అంచనాలకు తక్కువ వచ్చింది అనేటటువంటి వివరాలను చెప్పినట్లయితే ఇంకా స్పష్టంగా మేము మాట్లాడడానికి అవకాశం వుంటుంది. అందుచేత ఆరు వేల కోట్ల రూపాయలు తేవడానికి మరి మీ ప్రభుత్వం మొన్న బడ్జెట్‌లో పెట్టిన అన్ని పనులు చేయగలదా చేయలేదా? ఇంకా ఎంత తక్కువగా వుంటుంది? ఈ ఆరు వేల కోట్ల రూపాయలు సరిపోతాయా లేదా? ఇంకా తక్కువగా వున్నటువంటి దానిని ఏ విధంగా ఈ ప్రభుత్వం చేయబోతుందనే విషయాన్ని కూడా చెబితే ఇంకా సభ్యులు చాలా చక్కగా మాట్లాడడానికి, సరైనటువంటి సూచనలు చేయడానికి అవకాశం వుంటుంది. అయితే ఈ రోజు పరిస్థితి చూస్తుంటే శాసన సభ్యులుగా మేము ఏ డిపార్టుమెంట్‌కు వెళ్లినా సెకండ్ క్వార్టర్ రిలీజ్ కావడం లేదు. ఎందుకు రిలీజ్ కావడం లేదని అడిగితే మాకు సమాధానం రావడం లేదు. గతంలో మనం ఎప్పుడూ కూడా థర్డ్ క్వార్టర్‌కు బడ్జెట్ రిలీజ్‌లో ప్రాబ్లం చూసే వాళ్లము కానీ, రాష్ట్రంలో మొదటిసారిగా సెకండ్ క్వార్టర్ రిలీజ్ చేయడానికి కొన్ని నిబంధనలు పెట్టారు. మీరు ఫస్ట్ క్వార్టర్‌లో 80 శాతం యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపిస్తేనే సెకండ్ క్వార్టర్ పంపిస్తామని ఫైనాన్స్‌కు చెప్పినట్లుగా ఈ రోజు వస్తా వున్నాయి. మేము శాససభ్యులుగా వివిధ డిపార్టుమెంట్‌లకు ఎన్నో పనుల మీద వెళుతుంటే మరి ఇంకా సెకండ్ క్వారర్ రిలీజ్ కాలేదండీ, ఈసారి గవర్నమెంటు ఎప్పుడూ లేని విధంగా 80 శాతం యుటిలైజేషన్ ఇస్తేనే ఇస్తామని చెబుతున్నారు. దీని వల్ల ఏమర్థమవుతుందంటే మీ యొక్క అంచనాలు పూర్తిగా కింది మీదైనాయా? ఒక వైపు రోశయ్య గారు చాలా తలపండిన మేధావి, బ్రహ్మాండమైనటువంటి అనుభవం వుందని అన్నారు. మరి అనుభవంలో ఎక్కడైనా తేడా వచ్చిందా? ఈ బడ్జెట్‌లో ఈ విధమైనటువంటి పరిస్థితులు వచ్చాయి. ఈ భూములు అమ్ముకోవడంలో తేడా వచ్చిందా? ఇంకా ఎక్కడైనా తేడా వచ్చిందా అనేటటువంటి వివరాలను కూడా ఒకసారి చెప్పాలని చెప్పి మీద్వారా రోశయ్య గారిని కోరుతున్నాను. అదే విధంగా ఇందాక పెద్దలు రోశయ్య గారు మాట్లాడుతూ అక్కడక్కడా వున్న భూములను అమ్ముతున్నామని అన్నారు. అక్కడక్కడా కాదు సార్, ఎక్కడెక్కడ వున్న భూములను అమ్ముతున్నారు? భూములు ఎక్కడెక్కడ వున్నాయి అని వెతికి, వెతికి అమ్మే ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం. నిరర్థకమైనటువంటి భూములను అమ్మితే మాకు అభ్యంతరము లేదు. రేపు భవిష్యత్ అవసరాలకు కనీసం ఏ మాత్రం అవకాశం లేకుండా ఈ ప్రభుత్వం భూములు అమ్మేస్తుంది. చివరకు కొన్ని గజాలలో వున్న భూములు, 300 గజాలు, 500 గజాలు వుంటే కూడా అమ్ముతున్నారు. రేపు మనుషులు చనిపోతే కనీసం బొంద పెట్టడానికి కూడా, శ్మశానవాటికలకు కూడా స్థలాలు లేకుండా అమ్ముతుంటే మళ్లీ రేపు కొనుకోవాలా? ఇప్పటికే కొన్ని పట్టణాలలో ఇబ్బంది వస్తుంది. ముస్లింలకు సంబంధించి ఎక్కడైనా గ్రేవ్‌యార్డ్స్ కోసం ల్యాండ్ ఇవ్వాలని, మేము ల్యాండ్ ఇవ్వాలని అడిగితే ఎక్కడా కనీసం ఒక్క గజం ల్యాండ్ కూడా దొరకడం లేదు. వాళ్లకు ల్యాండ్ ఇవ్వడానికి ప్రభుత్వపరంగా అవకాశం కూడా లేదు. ఈ విధంగా మన పెద్దలు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ భూములను అక్కడక్కడా కాపాడి రిజర్వ్ చేసి పెడితే, ఆ భూములన్నీ కూడా వెతికి, వెతికి అమ్మడమనేది సరైనటువంటిది కాదు. మనకు రోజు,రోజుకూ జనాభా పెరుగుతుంది, అవసరాలు పెరుగుతున్నాయి. మనం ఏదో గొప్పలకు పోయి బడ్జెట్ పెంచుకోవడం కోసం భూముల అమ్మకం ద్వారా డబ్బులు వస్తాయి, ఇక్కడ డబ్బులు వస్తాయి అని ఇప్పుడు మీరు కనుక కాలం వెళ్లదీసుకొని పోతే భావి తరాల వారు మనలను క్షమించేటటువంటి అవకాశం వుండదు. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములను కాపాడే

ప్రయత్నం చేయాలని ఇప్పుడు మేమున్నాము, మా పార్టీ గట్టిగా వుంది. ఏదో ఖర్చు పెడుతన్నాని చూపిస్తే భావి తరాల వారికి మనం అన్యాయం చేసినవాళ్లమవుతాము. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇంకొక విషయం కూడా వుంది. ఈ మధ్య కాలంలో చిన్న రాష్ట్రాలు అయితే అభివృద్ధి చెందవని, చిన్న రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అక్కడక్కడా మాట్లాడుతున్నారు. ఈ మధ్య కొత్తగా మూడు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. దానికి సంబంధించి నేను ఏమి చెప్పడం లేదు. ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసినటువంటి జియస్‌డిపి వివరాలు ఒకసారి మీ ద్వారా సభ దృష్టికి తేవాలని. అందరిలో ఎన్నో అపోహలు వున్నాయి, వాటిని ఒకసారి తొలగించాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ మధ్య కొత్తగా ఏర్పడినటువంటి ఉత్తరాంచల్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ మూడు రాష్ట్రాలకు జియస్‌డిపి ఏ విధంగా వుంది అనేది ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా వాళ్లు మొన్న లెవంత్ ప్లాన్ అప్రూవల్ చేసే సందర్భంగా టెంత్ దానికి సంబంధించిన వివరాలు అన్నీ కూడా వాళ్లు అధికారికంగా విడుదల చేయడం జరిగింది. ఒకసారి మనం చూస్తే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి The targetted growth rate 6.1, వాళ్లు సాధించింది ఎంత అంటే 9.2, మరి అదే దాని పేరెంట్ స్టేట్ మధ్యప్రదేశ్ చాలా పెద్ద రాష్ట్రం. మధ్యప్రదేశ్‌కు టార్గెటెడ్ గ్రోత్ రేటు వచ్చి 7.0, వాళ్లు సాధించినటువంటిది 4.3. అదే విధంగా బీహార్ చాలా పెద్ద రాష్ట్రం. బీహార్ నుండి కొత్తగా ఏర్పడినటువంటి జార్ఖండ్‌కు టార్గెటెడ్ గ్రోత రేటు 6.9 అయితే, మరి ఆ రాష్ట్రం 11.1 సాధించింది. దాని పేరెంట్ స్టేట్ అయినటువంటి బీహార్‌ను చూసినట్లయితే వారికి ఇచ్చినటువంటి టార్గెటెడ్ గ్రోత్ రేటు 6.2 అయితే, బీహార్ సాధించింది 4.7 శాతం. అదే విధంగా చివరగా దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్. ఉత్తర ప్రదేశ్ నుండి కొత్తగా ఏర్పడినటువంటి ఉత్తరాంచల్ యొక్క టార్గెటెడ్ గ్రోత్ రేటు కూడా 6.84 అయితే ఉత్తరాంచల్ సాధించినటువంటిది 8.8 శాతం. మరి ఉత్తరప్రదేశ్‌కి ఎంత వచ్చిందనేది చూస్తే వారికి ఇచ్చినటువంటి గ్రోత్ రేటు 7.6 శాతం కాగా వారు సాధించింది కేవలం 4.6 శాతం. ఈ విధంగా మనం చూసినట్లయితే చిన్న రాష్ట్రాలలో గ్రోత్ రేట్ అనేది చాలా మంచిగా వుంటుంది బెటర్ గవర్నెన్స్ ద్వారా, ప్రజలకు చక్కటి పరిపాలన అందించడం ద్వారా, వాళ్లకు వున్నటువంటి రిసోర్సెస్‌ను చక్కగా ఉపయోగించుకోవడం ద్వారా ఈ జియస్‌డిపి, ఇంత మంచి గ్రోత్ రేటును చిన్న రాష్ట్రాలు సాధించుకుంటున్నాయనే విషయాన్ని ఒకసారి ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

సా. 5.30

ఈ చట్టానికి మేము వ్యతిరేకం కాదు. ఈ 6 వేల కోట్ల రూపాయలు వచ్చినా, ఈ మధ్య కాలంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల, ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ఉత్పాదక రంగాల మీద ఫలితాల వచ్చే విధంగా ఖర్చుపెట్టినట్లు అనిపించడం లేదు. ఈనాడు కొత్త ప్రాజెక్టులు ప్రారంభించారు. చాలా సంతోషం. అవి ప్రకటనల కోసమో, ఆర్భాటాల కోసమో ప్రారంభించడం జరిగిందా అని అడుగుతున్నాను. ప్రారంభమైన ప్రాజెక్టులకు కొన్నింటికి బడ్జెట్ తెచ్చి వాటిని పూర్తి చేసి, ప్రజలకు నీళ్లు ఇస్తే బాగుంటుందో లేదో తెలియజేయాలి. కాలువలు తవ్వి నాలుగు చోట్ల లిఫ్ట్స్ పెట్టి, మేము చేస్తున్నామని కలర్ ఫోటోలు తీసి టీవిలలో అడ్వర్టైజ్‌మెంట్స్ ఇచ్చుకున్నంత మాత్రాన అభివృద్ధి అవ్వదు. నిజంగా ప్రజాహితం కోరుకుంటే ప్రారంభించినటువంటి కార్యక్రమాలను పూర్తి చేసి ఆ ఫలితాలను ప్రజలకివ్వండి. ఎన్నికలు వస్తున్నాయని కొత్త పథకాలను ప్రజలకు చూపించి, పచ్చ రంగులతో ప్రచారం చేసి విజయం సాధించాలనుకోవడం తప్పు. రాష్ట్ర అభివృద్ధిని, సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, ఫలాలను భావితరాలకు అందే విధంగా తీసుకొచ్చే అప్పును ఖర్చుపెట్టినట్లయితే బాగుంటుందని మనవి చేస్తూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఈ అమెండ్‌మెంట్‌కి సంబంధించి అనేక విషయాలు తెలియజేయాలి. మేము అసెంబ్లీకి కొత్త, రోశయ్య గారు చాలా అనుభవజ్ఞులు, వారికి చాలా ఎక్స్‌పీరియెన్స్ ఉంది. మన రాష్ట్రానికి 1991 సంవత్సరంలో 6740 కోట్ల రూపాయల అప్పు ఉండేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరానికి ఆల్‌మోస్ట్ ఆ అప్పు యాభై వేల కోట్లా రూపాయలు పెరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నలభై నాలుగు లక్షల 564 కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చారు. గతంలో రాష్ట్రం అప్పుల పాలయ్యిందని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు అప్పు తీసుకొచ్చి స్నో రాసుకుంటున్నారు, పౌడర్ వేసుకుంటున్నారని చెప్పి అన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో తెచ్చిన ఈ అప్పు ఎక్కడికిపోయిందో ప్రజలకు చెప్పాలని కోరుతున్నాను. మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాము. అప్పుల విషయంలో మాత్రం నాల్గవ స్థానంలో ఉన్నాము. రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఈ అమెండ్‌మెంట్‌ను ఆమోదిస్తే అప్పులలో మనం వెస్ట్ బెంగాల్‌ను కూడా డామినేట్ చేసి ఆల్‌మోస్ట్ మూడవ స్థానానికి వచ్చే పరిస్థితి ఉంది. ఈరోజు ప్రభుత్వం ఇస్తున్నటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో అవి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెడుతున్నారు. ఆ విధంగా చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల మీద భారం పడుతుందని మనవి చేస్తున్నాను. ఎఫ్.ఆర్.బి.ఎం చట్టంలో నిబంధనలు ఏవైతే ఉన్నాయో, వాటిని as it isగా అమలు చేస్తే మన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం చేయవలసిన రుణాల మాఫీ, వడ్డీ మాఫీ వచ్చే అవకాశం ఉంది. ఈ అమెండ్‌మెంట్‌ను మనం ఆమోదించి మనం అప్పు తెచ్చుకున్నట్లయితే కేంద్రప్రభుత్వం నుండి మనకు వచ్చే రుణమాఫీ, వడ్డీ మాఫీ పోయే ప్రమాదం ఉందా లేదా తెలియజెయాలని కోరుతున్నాను. ఇప్పటివరకూ రాష్ట్రప్రభుత్వం 44,565 కోట్ల రూపాయల అప్పు తెచ్చారా లేక ఇంకా ఎక్కువ తెచ్చారా అనే విషయం చెప్పాలి.

ఈ అమెండ్‌మెంట్ చేయడం వల్ల ఎంత అప్పు దొరుకుతుంది, ఎంత అప్పు తీసుకురాబోతున్నారు? తెచ్చినటువంటి అప్పుతో ఏమి చేయబోతున్నారో ప్రజలకు చెప్పాలి. అసలు ఎంత డబ్బు అప్పు తెద్దామని అనుకుంటున్నారు? మీరు ఎంత అర్హత పొందుతున్నారో చెప్పాలి. 9657 కోట్ల రూపాయల ద్రవ్య లోటు ఉందని రోశయ్య గారు చెప్పారు. అది పెరిగే అవకాశం ఉందని నేను భావిస్తున్నాను. మీరు కొత్తగా అప్పు తీసుకొస్తే ద్రవ్య లోటు ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇది వాస్తవమా కదా చెప్పాలి. ప్రతి సంవత్సరం అప్పుల మీద వడ్డీ ఎంత చెల్లిస్తున్నాము? రాబోయే రోజులలో తీసుకోబోయే అప్పు మీద ఎంత వడ్డీ చెల్లిస్తామో చెప్పాలి. నా ఆరోపణ ఏమిటంటే, రిజర్వ్ బ్యాంక్ నార్మ్స్ ప్రకారంగా కాక ఈ చట్టాన్ని మార్చినట్లయితే ఇన్‌ఫ్లేషన్ పెరిగే అవకాశం ఉందా లేదా? ఇన్‌ఫ్లేషన్ పెరిగితే మీరు ఏ విధమైన చర్య తీసుకోబోతున్నారు? రూపాయి విలువ తగ్గే అవకాశం ఉందా లేదా? మీరు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ అని డాబుగా చెప్పారు. మీరు అప్పు తెచ్చుకోవడం కోసమే మీరు దానిని ఎన్‌హ్యాన్స్ చేసి చూపించారేమో అని అనిపిస్తుంది.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులకు శంఖుస్థాపన చేశారు. వారు చెప్పిన దాని ప్రకారం ఆ ప్రాజెక్టును నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రాజెక్ట్ అంచనా 38,500 కోట్ల రూపాయలు. దీనిని నాలుగు సంవత్సరాలలో పూర్తి చెయ్యాలంటే ప్రతి సంవత్సరం ఆ ఒక్క ప్రాజెక్టుకే పది వేల కోట్ల రూపాయలు కేటాయించాలి. అది సాధ్యం కాదు. ఆచరణసాధ్యం కాని ప్రాజెక్టులతో ప్రజలను మోసం చేస్తున్నారనే విషయం నిజం అవునా కాదా చెప్పాలి. 38,500 కోట్ల రూపాయలు సుజల శ్రవంతి ప్రాజెక్ట్ కి ఖర్చుపెడతామని నాలుగు పేజీల అడ్వర్టైజ్‌మెంట్ మీకు వ్యతిరేకంగా రాసే పేపర్‌లో ఇచ్చారు. ఈ ప్రాజెక్టుకు ప్రతి సంవత్సరం పది వేల కోట్ల రూపాయలు కేటాయించాలంటే మన ఆర్థిక పరిస్థితి ఎక్కడికి పోతుందని

అడుగుతున్నాను. గత సంవత్సరం బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు 13,014 కోట్ల రూపాయలు కేటాయించగా అందులో పన్నెండు కోట్ల రూపాయలు విడుదల చేశారు. ఈ సంవత్సరం 16,500 కోట్ల రూపాయలు కేటాయించగా ఇప్పటివరకూ 600 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఒక లక్షా యాభై మూడు వేల కోట్ల రూపాయలు జల యజ్ఞానికి ఖర్చుపెడతామని ఇప్పటి వరకూ ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. లక్ష కోట్ల బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెంచితే కాని మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. అసలు రోశయ్య గారు, ముఖ్యమంత్రి గారు ఇద్దరూ కలిసి ఎప్పుడైనా మాట్లాడుకుంటారో లేదో నాకు తెలియదు. రోశయ్య గారి పర్మిషన్ తీసుకోకుండా ముఖ్యమంత్రి గారు హామీలిస్తున్నారు, ప్రకటనలు చేస్తున్నారు. ఫైనాన్స్‌కి సంబంధించి ఒక కీ రోశయ్య గారి దగ్గర, ఒక కీ ముఖ్యమంత్రి గారి దగ్గర ఉంటాయి. రెండు తాళాలు ముఖ్యమంత్రి గారు లాగేసుకున్నట్లు అనిపిస్తుంది. అందుకే రోశయ్య గారు ఈ మధ్య భయపడుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఆర్థిక భారాన్ని పెంచుతున్నారు. ఆ కీ ఆయన దగ్గర పెట్టుకోకపోవడంతో లెక్కలు లేకుండా పోతున్నాయి.

నోట్లు ముద్రించే అవకాశం రోశయ్య గారికి ఇస్తే తప్పకుండా ఈ పథకాలన్నీ విజయవంతం అవుతాయి. రిజర్వ్ బ్యాంక్‌తో, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి మన రాష్ట్రానికి ప్రత్యేకంగా నోట్లు ముద్రించే అవకాశం తెచ్చుకుంటేనే ఈ కార్యక్రమాలు విజయవంతరం అవుతాయి. లేకపోతే, ఇప్పుడున్న పరిస్థితులలో ఏమి చేసినా ఇవి పూర్తి కావు. ఒక్క ప్రాజెక్టుకే పది వేల కోట్ల రూపాయలవుతాయని అన్నాను. ఇన్ని ప్రాజెక్టులు, ఇన్ని కార్యక్రమాలను పూర్తి చెయ్యాలంటే డబ్బు ఎక్కడి నుండి తెస్తారు? అప్పుల మీద ఆధారపడి ఉన్నారా, భూముల అమ్మకాల మీద ఆధారపడి ఉన్నారా అని అడుగుతున్నాను. ఏ రకంగా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దబోతున్నారు? ఏ రకంగా మీరు అధిగమించగలుగుతున్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి.
సా.5.40

ఉదాహరణకు అంగన్‌వాడీ టీచర్లకు గత ఏడు నెలలుగా జీతాలు లేవు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం ఇస్తున్నారు తప్ప మన రాష్ట్ర వాటానుంచి వారికి ఇచ్చేది ఏమీ లేదు. అదే విధంగా అనాథ పిల్లలు ఆశ్రయం పొందుతున్న విక్టోరియా హోంలో బియ్యం కొనుగోలుచేయడానికి కూడా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే, లోకాయుక్త జోక్యం చేసుకొని విక్టోరియా హోమ్‌లోని పిల్లలను వంట సామాగ్రి కొరకు నిధులు విడుదల చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు డైట్ కార్యక్రమానికి కూడా డబ్బులు ఇవ్వడంలో జాప్యం జరుగుతుంది. ప్రభుత్వోద్యోగులకు జీతాల కోసం, ఇతర బెనిఫిట్స్ చెల్లించడంకోసం బహిరంగ మార్కెట్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుంచి 2500 కోట్ల రూపాయలు అప్పు తీసుకొని ఉద్యోగులకు వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లింపు చేస్తున్నారు.

ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినా కూడా మూడవ విడత నిధులు విడుదల చేయకపోతే ఉస్మానియా ఉద్యోగులు సమ్మె చేయాల్సి వచ్చింది. ఉద్యోగులందరూ, బోధన, బోధనేతర సిబ్బందితో సహా సమ్మె చేస్తే రోశయ్యగారు అప్పుడు నిధులు విడుదలకు ఆదేశాలు జారీచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర ఉద్యోగులకు నెల ప్రారంభమైన వారం రోజుల తరువాత వేతనాలు చెల్లించారు. మీ దగ్గర ఉన్న నిధులను అడ్జస్ట్ చేసుకోండి, తరువాత చూద్దాం, బడ్జెట్‌లో తరువాత చూద్దాం అన్నారు. బడ్జెట్‌లో వేతనాలకు కేటాయించిన మొత్తం కూడా విడుదల చేయడంలో ఆలస్యం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

వికలాంగులకు ఫించన్ల గురించి ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటిస్తూ వైకల్యాన్ని బట్టి 500, 600, 700 రూపాయలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ గత నెలలో విడుదల చేసిన జీవోలో కేవలం అయిదు వందల రూపాయలు మాత్రమే మంజూరు చేస్తున్నట్లుగా ఉంది. హోంగార్డులకు రోజువారీ వేతనం వంద రూపాయలనుంచి రెండు వందల రూపాయలకు పెంచుతామని చెబుతూ రెండేళ్లనుంచి వారిని ఊరిస్తున్నారు. ఇంతవరకు హోంగార్డులు వేతనాలు పెరుగుతాయని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఎదురుచూస్తున్నా వారికి జీతాలు మాత్రం పెరగడంలేదు. ప్రభుత్వ అడ్వర్‌టైజ్‌మెంట్లకు మాత్రం నిధుల కొరతలేదు. పత్రికలో, ప్రచార మాధ్యమాల్లో ప్రకటనలకోసం కేవలం ఒక్కరోజులో పదహారు కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. అప్పులు తీసుకొచ్చి ఒకరోజు పదహారు కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేయడం అంటే ఈ ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఈరోజు శాసనసభకు వస్తూ బస్సుమీద ఒక ప్రకటన చూశాను. అందులో ముఖ్యమంత్రిగారు నవ్వుతూ ఉన్న ఫోటో పేస్ట్ చేశారు. " పరుగులు తీస్తున్న ప్రాజెక్టులు, ఉరకలు వేస్తున్న పంట చేలు'' అని ఆ ప్రకటనలో రాశారు. ప్రాజెక్టులు ఎక్కడ పరుగులు తీస్తున్నాయో నాకు అర్థం కావడంలేదు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉన్నా, మన ముఖ్యమంత్రిగారు ప్రకటనల విషయంలో మాత్రం కోతలు పెట్టడంలేదు. ప్రకటనలకోసం మూడువందల యాభై కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలలోపు ఆ నిధులను ఖర్చుపెట్టడంకోసం రోశయ్యగారు విపరీత ప్రయత్నం చేస్తున్నారు. ఆయా పత్రికలు మనకు పడకపోయినా ఫర్వాలేదు, డబ్బులు మన పేపర్‌కు ఇద్దాం అనుకుంటూ, ప్రకటనలకు కోతలు లేకుండా చేస్తున్నారు. మన వద్ద నిధులు లేకపోయినా, అప్పులు తీసుకొచ్చి పత్రికలకు ప్రకటనలకోసం నిధులను దుర్వినియోగం చేయడం అవసరమా అని అడుగుతున్నాను. ప్రకటనల్లో రాయలేదు గానీ, రాసినట్లుగా మనం అర్థం చేసుకోవాలి. ప్రకటనలకు తప్ప మిగిలిన అన్నింటికి ఖర్చులు తగ్గించుకోండని చెబుతున్నారు. అన్ని రకాలుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన సవివరమైన నివేదిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ఇవ్వాల్సిందిగా మీద్వారా కోరుతూ, ప్రజానీకం అనుమానాలను నివృత్తి చేయాల్సిందిగా ఆర్థికమంత్రి రోశయ్యగారిని మరోసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావు(తాడికొండ) : అధ్యక్షా, ఈరోజు గౌరవ ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్‌బియం యాక్ట్ అమెండ్‌మెంటు అవసరాన్ని, బాధ్యతను తెలియజేస్తుంది. గౌరవసభ్యులందరికీ నా మనవి ఏమంటే అంతర్జాతీయంగా ప్రస్తుతమున్న పరిస్థితుల్లో, దేశంలో ఉన్న పరిస్థితులను కూడా గమనంలోకి తీసుకోవాలి. బాధ్యతగల శాసనసభ్యులమైన మనమందరం ప్రజలయొక్క ఆశలను, అవసరాలకు తీర్చడంకోసం రెప్రజెంట్ చేస్తున్నాం . వారి బాగోగులను, వారి అభివృద్ధిని కాంక్షిస్తూ, ఆర్థికశాఖమంత్రిగారు ఎంత మంచి ఉద్దేశంతో, పెద్ద మనస్సుతో ఈ సవరణను ప్రవేశపెట్టారో ఆ ఉద్దేశాన్ని మనం గమనించి ఆమోదించవలసిన అవసరముంది. దీనిలో ఎలాంటి భేషజాలకు పోకుండా మంచి హృదయంతో రోశయ్యగారు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. రోశయ్యగారి గురించి మరలా చెప్పాల్సిన అవసరం లేదు. బహుశా భారతదేశంలోని రాష్ట్రాలలో అందరు ఆర్థికమంత్రులకంటె నిష్ణాతులైన వ్యక్తి. ఎంతో క్రమశిక్షణ కలిగిన వ్యక్తి, మన రాష్ట్ర ఆర్థికవ్యవస్థను నడిపించడంలో ఎంతో అనుభవమున్న వ్యక్తి. నాకున్న అనుభవంతో నేను గమనించిన విషయం ఏమంటే సుదీర్ఘకాలంనుంచి రాజకీయాల్లో ఉంటూ ఆర్థికశాఖామంత్రిగా అనేక విషయాల్లో ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతూ, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఆయనకు చేదోడువాదోడుగా ఉంటూ రోశయ్యగారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చిన విషయం మనకు తెలుసు. రోశయ్యగారి వద్దనుంచి డబ్బు వృథా అవుతుందా? ఈ డబ్బును దేనికి

ఖర్చుపెడుతున్నారని చాలామంది సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మనకందరకూ తెలుసు, రోశయ్యగారి దగ్గరనుంచి వృథాగా ఖర్చు పెట్టడం అనేది సాధ్యమవుతుందా? ఆయనను ఒప్పించడం ఎవరి తరమైనా అవుతుందా అని ఆలోచించాలని కోరుతున్నాను. ఆయన కమిట్‌మెంట్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి పైసాను ప్రజలకోసం వెచ్చిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంవైపు నడిపిస్తూ, మన రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శవంతంగా తయారవుతుందంటే వారి అంకితభావాన్ని మనం గమనించాలి.

మన రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో గ్రోత్ రేటు ఎలా ఉందో, ఈ ప్రభుత్వ హయాంలో ఎలా ఉందో మనం గమనించాలి. 1994 నుంచి 2004వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెరుగుదల రేటు 5.7 శాతం ఉంటే ఈ ప్రభుత్వ హయాంలో పెరుగుదల రేటు 10.63 శాతం ఉంది. అదే విధంగా దేశంలో సగటున తొమ్మిది శాతం పెరుగుదల రేటు ఉంటే మన రాష్ట్రంలో పెరుగుదల రేటు 9.4 శాతంగా ఉంది. మన రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శవంతంగా ఉన్న విషయాన్ని మనం గమనించాలి. ఎఫ్ఆర్‌బిఎంను 2005లో ప్రవేశపెట్టిన తరువాత ఈ సవరణద్వారా ఫిస్కల్ డిసిప్లిన్ ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడుపుకున్న సాంప్రదాయం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిననాటినుంచి రోశయ్యగారు ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఒక యాక్టును ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వంలో జరిగినట్లుగా కాకుండా దుబారా తగ్గించాలని, గత ప్రభుత్వ హయాంలో దుబారా వ్యయంతో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, ఆ పరిస్థితులనుంచి రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని, రోశయ్యగారు ఎఫ్ఆర్‌బిఎంను ప్రవేశపెట్టడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా యాక్ట్ పారామీటర్లకు, నియమనిబంధనలకు అనుగుణంగా నడిపిస్తూ అందరి మన్ననలు పొంది, ఈరోజు మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వ్యక్తి. అభివృద్ధి కార్యక్రమాలతోబాటు, మౌలిక వసతులైన రోడ్లు తదితర రంగాలకు నిధులు సమృద్ధిగా కేటాయించారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కార్యక్రమంకింద ఎనభై లక్షల ఇండ్లు కట్టాలని, వారికి కూడా స్థిరాస్తులు కల్పించాలని నిర్ణయం తీసుకొన్నారు. అటువంటి ఆస్తులను సాధించాలంటే బడ్జెట్‌లో ప్రొవిజన్స్ కావాలి. ఉదాహరణకు మౌలికసౌకర్యాల కల్పనకోసం మా నియోజకవర్గంలో రోడ్లు, తాగునీటి సదుపాయాల కల్పనకు ఎంత మొత్తం వెచ్చించినదీ ప్రత్యక్షంగా చూసి పరిశీలించవచ్చు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మా నియోజకవర్గంలో సరైన రోడ్లులేక ప్రజలు చాలా అవస్తలు పడేవారు. ఎన్నికలకు ముందు అభ్యర్థిగా నియోజకవర్గంలో పర్యటించేటపుడు ప్రజలు ఒకటే డిమాండ్ చేసేవారు. మీరు శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మంచి రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరేవారు. శాసనసభ్యునిగా ఎన్నికైన నాలుగు సంవత్సరాలలో నేను నా నియోజకవర్గంలో 95 శాతం గ్రామాలకు రోడ్లు, తాగునీటి సౌకర్యం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో వారి అనుగ్రహంతో సాధించి ఇచ్చానని మీద్వారా చెప్పుకోగలుగుతున్నాను. ప్రతి ప్రాంతంలో మేనేజ్‌మెంట్ ప్రొవిజన్‌తో మౌలికవసతులు అభివృద్ధి చేయాలని, ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలని, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలని ముఖ్యమంత్రిగారి, ఆర్థికమంత్రిగారి ఉద్దేశం. నా నియోజకవర్గంలో మూడు ఎత్తిపోతల పథకాలు నిర్మించాను.
సా.5.50

చాలా మంది ఇంకా ప్రాజెక్టుల నిర్మాణం చేయలేదని చెబుతున్నారు. మూడు లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు నేను ఎంఎల్ఏ అయిన తరువాత శంఖుస్థాపన చేసుకొన్నాం . వాటిని నెల రోజుల్లో ప్రారంభం చేయబోతున్నాం. ఇన్ని ప్రాజెక్టుల నిర్మాణం ఇన్ని రోడ్ల నిర్మాణాలు, ఇన్ని మంచి నీళ్లు ఇచ్చే కార్యక్రమాలు, పేద

వాళ్లకు ఇన్ని ఇళ్లు కట్టించే కార్యక్రమాలు చేస్తున్నామంటే ఆ బడ్జెట్ ప్రొవిజన్ ఆ బడ్జెట్ మెయిన్‌టెనెన్స్ రోశయ్య గారికే చేతనవుతుంది. ముఖ్యమంత్రి గారి దక్షతకే చేతనవుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులంతా విశాల హృదయంతో ఆలోచించాలి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో లయబిలిటీస్, ఎసెట్స్ ఎలా ఉండేవో ఒకసారి ఆలోచించుకోండి. గతంలో టిడిపి హయాంలో 45 శాతం నుంచి 100 శాతం ఉంటే ఇప్పుడు 152 : 100 శాతం మన రాష్ట్ర ప్రభుత్వం సాధించింది. అంటే ఎంత అద్భుతంగా ఎసెట్స్ నిర్మాణం ఈ రాష్ట్రంలో జరుగుతున్నది, ఎంత అద్భుతంగా ప్రభుత్వం యొక్క వ్యవస్థ నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో సభ్యులంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకని ఈ ఎఫ్ఆర్‌బీయం యాక్టు ఎమెండ్‌మెంట్‌కి అందరూ అంగీకరించి రోశయ్య గారు ప్రవేశ పెట్టిన ఈ ప్రొవిజన్ తీసుకోవడం ద్వారా మంచిగా నిధులను సేకరించి, రిసోర్సెస్ పెంచుకొని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ప్రవేశపెట్టిన అనేకమైన ప్రాజెక్టులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కి సహకరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి సహకరించాలని గౌరవ సభ్యులను కోరుకుంటూ నేను సెలవు తీసుకొంటున్నాను.

డా. కె.రోశయ్య : మేడమ్, ఈ బిల్లుపై ఆరుగురు గౌరవ సభ్యులు మాట్లాడారు. మాజీ ఆర్థిక శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారికి ఆర్థిక శాఖ గురించి బాగా తెలుసు, అనుభవం కలిగినటువంటి వారు. న్యాయవాది కూడా కాబట్టి ఇంకా లోతుగా విషయాలు కూడా తెలుసు. వారు రెండు మాటలు చెప్పారు. అసలు ఫైనాన్స్ బిల్లుకి సంబంధించి ఆర్డినెన్స్ ఇవ్వడానికే వీలు లేదని. అది బహుశా వారు పరిశీలన చేయకుండా చెప్పి ఉంటారని నేను అనుకొంటున్నాను. కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ 213 లో చాలా క్లియర్‌గా చెప్పారు. Power of Governor to promulgate Ordinance during recess of Legislature, if, at any time except when the Legislative Assembly of a State is in session or where there is a Legislative Council in a State except when both the Houses of Legislature are in session, the Governor is satisfied that circumstances exist which render it necessary to him to take immediate action, he may promulgate such Ordinance as the circumstances appear to him to require. వారు బహుశా చూడలేదేమో తప్ప ఆయన చూసి చెప్పారని నేను అనలేదు. చూస్తే చెప్పి ఉండేవారు కాదు. రెండవ మాటగా సప్లిమెంటరీ డిమాండ్లు వేరు, ఎఫ్ఆర్‌బీఎం ఎమెండ్‌మెంట్ వేరన్నారు. నేను స్పష్టంగా చెప్పాను. రెండింటినీ కలిపి చెప్పలేదు. రెండూ ఒక్కటే అనే మాట పొరపాటున కూడా చెప్పలేదు. సప్లిమెంటరీ డిమాండ్లనేవి మనం ఒరిజనల్ ఎస్టిమేట్స్‌లో తేడాలు వచ్చినప్పుడు end of the year అని కూడా చెప్పాను. తరువాత సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో ఈ సంవత్సరంలో చేసిన మార్పులను కూడా పొందుపరచి సప్లిమెంటరీ డిమాండ్లు పెడతామని చెప్పాను. రెండూ క్లబ్ చేసి చెప్పలేదు. మరొకమాట ఏమిటంటే రామకృష్ణుడు గారు చాలా వివరాలు చెప్పారు. అసలు.......

శ్రీ యనమల రామకృష్ణుడు : సార్, ఫైనాన్స్ మినిస్టర్ గారు క్లారిఫై చేస్తున్నారు. సప్లిమెంటరీ గ్రాంట్స్‌కి వేరే ప్రొవిజన్ కాన్‌స్టిట్యుయన్సీలో ఉంది. There is no dispute on that. సప్లిమెంటరీ గ్రాంట్స్ ఇవ్వడానికి ప్రతి గవర్నమెంటుకి పవర్ ఉంది. కానిస్టిట్యూషన్ మనల్ని ఎంపవర్ చేస్తుంది. దాంట్లో డిస్ప్యూట్ లేదు. ఆర్డినెన్సుకి సంబంధించినంత వరకు రాజ్యాంగంలో పవర్ ఉంది. గవర్నమెంటులో ఆర్డినెన్సు తీసుకు రావచ్చు. ఇక్కడ ఉన్న డిఫరెన్సు ఏమిటంటే ఆర్డినెన్సు తీసుకు వచ్చి వెంటనే ఇంప్లిమెంటు చేసుకొని తరువాత ర్యాటిఫికేషన్‌కి బిల్లు రూపంలో శాసనసభకు వస్తారు. కానీ ఇక్కడ నేను చెప్పింది ఈ బిల్లు ఎఫ్ఆర్‌బీయంలో ఆ ప్రొవిజన్ వీలు పడదు. ఎందుచేతనంటే ప్రయర్ అప్రూవల్ తీసుకోవాలని ఉంది. ఎందుచేతనంటే ఒక ఆర్డినెన్సు ఇష్యూ చేసినా మళ్లీ సభలో బిల్లు పెట్టి చేసుకోవచ్చు. మనం ఇమిడియేట్‌గా యాక్షన్‌లోకి వెళ్లడానికి ఆర్డినెన్స్ ఇష్యూ చేస్తాం. ఇమిడియెట్‌గా యాక్షన్‌లోకి వెళ్లడానికి, ఆర్డినెన్స్ ఇవ్వడానికి దీంట్లో వీలు లేదని నా

పాయింటు. సెక్షన్ 11(3) చాలా క్లియర్‌గా ఉంది. Except as provided under this Act, no deviation in meeting the obligations on the part of the State Government under this Act, shall be permissible without approval of the Legislature. అందుచేత ఇక్కడ ఉన్న డిఫరెన్స్ ఏమిటంటే ఆర్డినెన్స్ ఇచ్చుకోవడానికి మనకేమీ అభ్యంతరం లేదు, ఆర్డినెన్స్ ఇచ్చుకోవడానికి మనకు ప్రొవిజన్ ఉంది, ఆర్టికల్ ఉంది, రాజ్యాంగం ఉంది, ఆర్డినెన్సులు చాలా ఇస్తాం. దీనికి సంబంధించినంత వరకు ఆర్డినెన్స్ ఇచ్చుకున్నప్పటికీ కూడా గవర్నమెంట్ యాక్ట్ చేయడానికి లేదు. శాసనసభ అనుమతి తీసుకోవాలి. ఏవన్నా డీవియేషన్స్ ఉంటే కంపల్సరీగా లెజిస్లేచర్ అప్రూవల్ ఉంటే తప్ప ఆ డీవియేషన్స్ కమిట్ అవడానికి స్కోప్ లేదని నేను చెప్పాను తప్ప, ఆర్డినెన్స్ ఇవ్వడానికి లేదని నేను చెప్పలేదు. అందుచేత ఎఫ్ఆర్‌బీయం యాక్ట్ ప్రకారం ప్రత్యేకంగా దీనికి లెజిస్లేచర్‌కి తీసుకొని వస్తే తప్ప, లెజిస్లేషన్ తీసుకొని వస్తే తప్ప ఆర్డినెన్స్ ద్వారా చేసుకోవడానికి లేదనేది it is an implication.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను గౌరవనీయులు రామకృష్ణుడు గారు చెప్పిన మాటతో ఏకీభవించాను తప్ప నేనేమీ విభేదించలేదు. మేము తప్పేమీ చేయలేదు. ఆర్డినెన్స్‌కు వెళ్లకుండా మేము శాసనసభ ముందుకు వచ్చామని అన్నాను. మీరసలు ఆర్డినెన్స్ ఇవ్వడానికే లేదని మీరు .......

శ్రీ డి.నరేంద్ర కుమార్ : దీనికి సంబంధించి రామకృష్ణుడు గారు చెప్పారు.

డా.కె.రోశయ్య : దీనికి సంబంధించేనండి. నేను వేరే సంగతి మాట్లాడటం లేదు. ఇదే సంగతి మాట్లాడుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, నేనెందుకు ఆర్డినెన్స్ గురించి మాట్లాడానంటే ఫైనాన్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ మాకు ఆర్డినెన్స్ ఇచ్చుకోవడానికి అవకాశం ఉన్నా ఆర్డినెన్స్ ఇవ్వకుండా బిల్లు తెస్తానంటే వెల్‌కమ్. దాంట్లో ఎవరికీ అనుమానం లేదు. కాకపోతే ఆర్డినెన్స్ ఇచ్చి యాక్ట్ చేయడానికి లేదనేది నా క్లారిఫికేషన్. అందుచేత అవకాశం లేదు కాబట్టి బిల్లు తీసుకు రావలసి వచ్చింది.

డా.కె.రోశయ్య : అధ్యక్షా, ఏ కేసు కన్నా వెళ్లండి. నేను డబ్బు తీసుకొన్నాను, ప్రామిసరీ నోట్ రాసిచ్చాను. రామకృష్ణుడు గారు అడ్వకేట్‌గా ఉంటే, రామకృష్ణుడు గారూ మీరు నాకు సాయం చేయాలి, నేను ~~ఈ~~ డబ్బు ఎగ్గొట్టదలచుకున్నానంటే, yes you have got a strong case అనంటారు. అవునా? కాదా? నాకు డబ్బిచ్చినాయన రామకృష్ణుడు గారి దగ్గరకి వెళ్లి రామకృష్ణుడు గారూ నేను రోశయ్య గారికి అప్పిచ్చాను నాకు నోట్ రాసిచ్చాడు ఇప్పుడు ఠలాయిస్తున్నాడనంటే you have got a very strong case అని అంటారు. అట్లా చెబితే ఎలాగ? రామకృష్ణుడు గారి మీదున్న గౌరవంతో వారు రెండు మాటలు మాట్లాడితే అవి జవాబు చెప్పకుండా ఉంటే నన్ను నేను కించపరచుకున్నట్లు అవుతుందనే భావం తప్ప విమర్శించాలని గానీ మరొకటి గానీ కాదు. I am trying to clarify your doubt in my own way. అంత కంటే ఏమీ లేదు.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, లాయర్ వారి వద్దకు వచ్చే క్లైంట్‌ని బట్టి చెబుతాడు. రోశయ్య గారు లాయరే కాదు ఆయన ఎట్లా చెబుతారు? లాయర్ కానప్పుడు ఒక పక్షం వైపు ఉండాలి తప్ప రెండు పక్షాల వైపు ఎట్లా ఉంటారాయన?

(సభలో నవ్వులు)

డా.కె.రోశయ్య : జవాబు నుంచి నన్ను పక్కకు తప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బహుశా రామకృష్ణుడుగారికి న్యాయవాదిగా తెలిసే ఉండాలి. కుర్ర న్యాయవాదికంటే బాగా అనుభవంకలిగిన గుమస్తా చాలా ప్రాపర్‌గా గైడ్ చేయగలగుతాడు. అవునా? కాదా?

(సభలో నవ్వులు)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రోశయ్యగారి ముందు నేను చాలా చిన్నవాణ్ణి. గుమస్తాతో ఆయన్ను ఆయన పోల్చుకోవడం కరెక్ట్ కాదు. రోశయ్యగారు చాలా పెద్దాయన. ఆ ప్రకారంగానే ఆయన చెబితే బాగుంటుంది.

సా.6.00

శ్రీ . కొణిజేటి రోశయ్య : అధ్యక్షా, నేను పెద్దవాణ్ణి అనే దాంట్లో వివాదం లేదు. నేను వయస్సులో పెద్దవాణ్ణే. సరే అనుభవం, చదువు అనంటే మీకు (శ్రీ యనమల రామకృష్ణుడు గారిని ఉద్దేశించి) ఎక్కువగా వుండొచ్చు. నేనేమో పెద్దబాలశిక్ష చదువుకున్న వాణ్ణి.

(సభలో నవ్వులు )

సరే అది వదిలిపెడదాం. సార్, ఒక విషయం రామకృష్ణుడు గారు మాట్లాడారు. మిత్రులు గఫూర్ గారు కూడా ఒక మాట చెప్పారు. ఇదివరలో కూడా చెప్పాం ఎఫ్ఆర్‌బీఎం మన కాళ్లకు మనం బంధం వేసుకోవడం వద్దు. దీన్ని స్క్రాప్ చేయండి అని అప్పుడు చెప్పాం, అప్పుడు వినకపోతే వినకపొయ్యారు, ఇప్పుడు అమెండ్‌మెంట్ ఎందుకసలు, స్క్రాప్ చేయండి అని వారికున్న ఉద్దేశం వారు చెప్పారు. వెంకట్‌రెడ్డి గారేమో... మీరు తెచ్చేటువంటి డబ్బు అదనంగా ఏదైతే వుందో, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌గా పెట్టండి, అభివృద్ధి చెందేందుకు దోహదపడేలాగా వుండాలని ఒక సలహా చెప్పారు. హరీష్ రావు గారేమో.. అసలు మొత్తం వివరాలు ఇవ్వాల్సింది, ఇచ్చుంటే బాగుండేది, మొత్తం లోటెంత అన్నారు. మొత్తం లోటు వర్కవుట్ చెయ్యలేదు, సంవత్సరాంతానికి చెయ్యగలుగుతాము. ఇప్పుడు మనం ప్రతిపాదించినటువంటి అమెండ్‌మెంట్ ద్వారా సుమారు రు. 6 వేల కోట్లకు లోబడినటువంటి రీతిలో.... రు. 5,966 కోట్లు. ఒక కోటి అటో, ఇటో వుంటుంది. ఇది బారో చెయ్యడానికి మనం పర్మిషన్ అడగడం కోసం, ఈ అమెండ్‌మెంట్ తీసుకొచ్చాం. పోతే, వారు ఇంకోమాట కూడా చెప్పారు. చిన్న రాష్ట్రాల్లో హెచ్చుగా గ్రోత్ వుందనే మాట. కంపారిటివ్‌గా పక్కనే వున్నటువంటి పెద్ద రాష్ట్రాల్లో anticipated growth rate లేదని ప్లానింగ్ కమీషన్ వారు రిపోర్టు ఇచ్చారనే మాట కూడా చెప్పారు. ఆ రిపోర్టులో వున్నటువంటి వాస్తవాన్ని ఎవరూ కూడా కాదనేదానికి ఆస్కారం లేదు, వాటిని తప్పకుండా అంగీకరిస్తాం. కిషన్‌రెడ్డి గారు మొత్తం అసలు వివరాలు చెప్పండని అన్నారు. మా వరప్రసాద్ గారు సపోర్టు చేస్తూ మాట్లాడారు. అధ్యక్షా, నేను ఒక్కటి మనవిచేస్తున్నాను. యాక్చ్యువల్‌గా మనం ఒక్కసారి వెనక్కు తిరిగి చూస్తే, ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రావడం కొత్త కాదు. 1956 దగ్గర నుంచి 1982 చివరి వరకు కూడా, దాదాపుగా 38 ఏళ్లు పరిపాలన తరువాత ఆనాడు రెవిన్యూ సర్ప్లస్ రు. 128 కోట్లతో ఇచ్చివెళ్లాం. 38 సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేసినటువంటి పార్టీ, ఆదాయం లేదప్పుడు, పెద్దగా అభివృద్ధి లేదు. ఇవాళ వున్నటువంటి పరిస్థితులు లేవు. కానీ వున్నంతలో ఖర్చుపెట్టి, రు. 128 కోట్ల సర్ప్లస్‌ను క్రియేట్ చేసి వెళ్లాము. అంతేకాదు, ఆనాడు అసెట్స్ లయబిలిటీ రేటు కూడా చూడమని కోరుతున్నాను. అసెట్స్ 101 శాతం వుంటే, లయబిలిటీలు 100 శాతమున్నాయి. సాధారణంగా అంతర్జాతీయంగా మీరు

ఎక్కడైనా చూడండి. ఇవి రెండూ సమతుల్యంగా వుంటే, ఆర్థిక వ్యవస్థ చాలా చక్కగా వున్నట్లు. అవి కాకుండా అసెట్స్ పడిపోయి, అప్పులు బాగా పెరిగిపోతే ఊబిలో పడినట్లు అవుతుందనేది ప్రపంచమంతా గుర్తించినటువంటి సత్యం. దాని తరువాత టీడీపీ ఏకంగా 9 సంవత్సరాలు పరిపాలన చేసింది. అంటే ఏదేళ్లైనా చంద్రబాబు గారు 9 ఏళ్లు కాబట్టి, 9 ఏళ్లు, 9 ఏళ్లు అనడం అలవాటైపోయింది. 9 సంవత్సరాలు పనిచేస్తే, డెబ్ట్ ఎంత పెరిగిందంటే రు. 21,994 కోట్లకు పెరిగింది. 38 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సర్ప్లస్ రు. 128 కోట్లుంటే, ఈ 9 ఏళ్లలో రు. 21,994 కోట్లు రెవిన్యూ డెఫిసిట్ వచ్చింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, 1994 నుంచి 2004 వరకు పది సంవత్సరాల్లో రు. 22,797 కోట్లు వుంది. - Against the total fiscal deficit for that period is Rs. 50,925 crores. అంటే ఏమిటి? తెచ్చినటువంటి అప్పులో సుమారుగా సగానికంటే కొంచెం తక్కువగా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టారు, మిగిలిన డబ్బంతా కూడా రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ క్రింద ఖర్చు అయిపోయింది. ఇది రామకృష్ణుడు గారు కూడా ఒకసారి రిఫర్ చేసుకుని అంగీకరిస్తారు. దీంట్లో నేను మార్చేది లేదు, వారు మార్చేది లేదు. అలాగే ఇది పర్సెంటేజీల్లోకి లెక్కవేస్తే, 44.77 శాతం బారోయింగ్స్‌కు, తెచ్చిన వాటిలో నుంచి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కు వెళ్లింది. తరువాత, అసెట్ లయబిలిటీ రేషియో ఆ 9 ఏళ్ల కాలంలో ఎట్లా పడిపోయిందంటే, 45 శాతం అసెట్స్ అయితే, డెబ్ట్ వంద శాతానికి పెరిగింది. 45 పైసలు వుంటే, రూపాయి అప్పు పెరిగింది. ఇంత విచిత్రమైనటువంటి పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదు. మళ్లా ఆ పరిస్థితిని ఇవాళ మేము చక్కదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం. 1994 నుంచి 2004 వరకు ఆ పదేళ్ల కాలంలో ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మొత్తం రు. 56,020 కోట్లైతే, ఆనాడు జిఎస్‌డీపిలో పర్సెంటేజ్ వైజ్‌గా 4.39 %. Revenue deficit as percentage of GSDP for the period 1994-2004 was 1.61 % and the fiscal deficit for the same period was 4.13 %. నేను ఎందుకు మనవిచేస్తున్నానంటే ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో ఈ ప్రభుత్వం మార్పు తెస్తుందని చెప్పాం, మార్పు తెచ్చాము. తెచ్చినటువంటి మాట అంకెల్లో మీకు కనపడుతుందనే మాట మనవి చేస్తున్నాను.

నేను గౌరవ సభకు మనవి చేస్తున్నాను. మంచో చెడో 1989 నుంచి 1994 వరకు ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ పరిపాలన చేస్తే, నాలుగు సంవత్సరాలకు పైగా నేను ఆర్థిక శాఖను చూసేటువంటి అవకాశం కలిగింది. మా అయిదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజూ కూడా రిజర్వ్‌బ్యాంకు దగ్గరకి వెళ్లి ఒక్క రూపాయి కూడా వేస్ అండ్ మీన్స్‌లో కానీ, అసలు ఓ.డి. అనే ప్రశ్నే ఆ రోజుల్లో లేదు. అలాగే ఇప్పుడు కూడా. నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాల కాలంలో ఆర్థిక వ్యవహారాల నిర్వహణ చాలా సమర్థవంతంగా జరుగుతుందని చెప్పేందుకు గట్టి నిదర్శనం అని నేను మనవిచేస్తున్నాను. ఒక్క రోజు వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లకుండా.... ప్రొవిజన్ వున్నప్పటికీ కూడా స్పెషల్ వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లకుండా కార్యక్రమాలు నడుపుతున్నాం.

గతసారి, రామకృష్ణుడు గారు ఇక్కడే కూర్చుని నవ్వుతూ ఒక మాట అన్నారు. ప్రొవిజన్ పెడితే మీరు వాడుకోవడం చేతకానివాళ్లు... మేం వాడుకున్నాం తప్పేంటని అన్నారు. సరే దానికేదో నేను సమాధానం చెప్పాను కానీ, మళ్లా ఆ సమాధానం నేను రిపీట్ చేయదలుచుకోలేదు. నేను వేస్ అండ్ మీన్స్‌ను ఎట్లా ఉపయోగించుకున్నాను అనేదానికి ఒక మాట మనవి చేస్తున్నాను. 1999-2000 సంవత్సరంలో 292 రోజులు రు. 7,756.32 కోట్లు. వేస్ అండ్ మీన్స్ అంటే చేబదులు, చేబదులు అయిన తరువాత ప్రామిసరీ నోట్‌తో బదులు.. ఈ రెండూ కలిపి వున్నాయి. వేస్ అండ్ మీన్స్ ఎప్పుడూ కూడా రు.7,756 కోట్లు వుండదు. అంటే చాలా అధికంగా ఆ సంవత్సరంలో ఓ.డి.కి వెళ్లారు. 2001-2002 లో 295 రోజులు, total amount availed

అది వేస్ అండ్ మీన్స్ కానివ్వండి, ఓ.డి. కానివ్వండి రు. 9,925.25 కోట్లు. 2002-2003 లో 336 రోజులండి. సంవత్సరానికి వున్నది 365 రోజులు. బహుశా హాలిడేస్ తీసివేస్తే, 336 కూడా వుంటాయో, వుండ వో ! 336 రోజులు రు. 11,256.90 కోట్లు వేస్ అండ్ మీన్స్ క్రింద వాడారు.
సా. 6.10

2002-03 వ సంవత్సరంలో 96 రోజులు మాత్రమే వాడారు. కొంచెం జాగ్రత్త పడ్డారు. రూ. 4224.36 కోట్లు. 2003-04లో 181 రోజులకు పెరిగింది. స్పీడ్ కొంచెం పెరిగింది. Amount borrowed Rs. 7356.10 Crores. తరువాత మావన్నీ బ్లాంకే. ఈ నాలుగు సంవత్సరాల ఏడు నెలల కాలంలో ఎప్పుడూ వెళ్ళలేదు. కొంచెం కూడా వెళ్ళ లేదు. వారేదో తప్పు చేశారు, మేము ఒప్పు చేశామని వాదించడానికి కాదు, దీనికైనా ఒక పద్ధతి వుంటుందని మనవి చేస్తున్నాను. వున్నంతలో సర్దుకోవడం మేము నేర్చుకున్నాం. ఆదాయం ఎంత వుంటుంది? ఖర్చు ఎంత పెట్టాలి? వున్నదో, లేదో ఖర్చు పెట్టి కొంచెం ఆడంబరంగా చేసి చివరికి లెక్క చూపించేటప్పటికి ఏమి చేయమంటారు, ఆదాయం కంటె ఖర్చు పెరిగిపోయింది కాబట్టి రిజర్వుబ్యాంకు నుండి అప్పు తెచ్చామని అనడం ఇదివరలో వుండేది. యాక్చువల్ ఫిస్కల్ డెఫిసిట్ ఇప్పటివరకు రూ. 40580.62 కోట్లు. FRBM ప్రకారం ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రొజెక్టడ్ ఫిగర్స్‌తో కలిపి రూ. 46546.81 కోట్లు వరకు మనం పెట్టుకోవచ్చు. కాబట్టి రూ. 5966 కోట్ల పైచిలుకు అడుగుతున్నాం. అప్పుగా తెచ్చిన డబ్బును capital expenditure క్రింద పెట్టాలి. 1999-2000 వ సంవత్సరం నుండి 2003-04 సంవత్సరాల వరకు అంటే ఐదేళ్ళ కాలంలో టోటల్ బారోయింగ్స్ రూ. 34865.11 కోట్లు . హాఫ్ బడ్జెట్ బారోయింగ్స్ గురించి ఇక్కడ ప్రస్తావన చేయడం లేదు. బడ్జెట్ బారోయింగ్స్ గురించే మాట్లాడుతున్నాను. దానికి గాను capital expenditure రూ. 15853.65 కోట్లు . అంటే పెర్సెంటేజి లెక్క వేసుకుంటే 45.47 శాతం. తెచ్చిన అప్పులో capital expenditure క్రింద పెట్టింది on an average 45.47% . రాజశేఖర్‌రెడ్డి గారి నేతృత్వంలో 2004 వ సంవత్సరం మే 14 వ తేదీన ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2004-05 నుండి 2008-09 ఆర్థిక సంవత్సరం వరకు బడ్జెట్ ఎస్టిమేట్స్‌తో కలిపి మేము తెచ్చినటువంటి అప్పు రూ. 33435.67 కోట్లు. దయచేసి ఫిగర్స్ నోట్ చేసుకోవాలని అందరిని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం రూ.34865.11కోట్లు అప్పు తెచ్చారు. వాళ్ళు పెట్టిన capital expenditure రూ. 15853.65 కోట్లు. మేము అప్పు చేసింది వారికంటే వెయ్యి కోట్ల రూపాయలు తక్కువ అయినా ఖర్చు ఎంత పెట్టామంటే రూ. 53605.69 కోట్లు. percentage కి వచ్చేటప్పటికి 160.32 శాతం ఈ రాష్ట్రప్రభుత్వం capital expenditure క్రింద పెట్టింది.

(ట్రెజరీ బెంచస్ నుండి హర్షధ్వానాలు)

దీనిని బట్టి ఏ ప్రభుత్వం సరదా కార్యక్రమాల కోసం ఖర్చు పెడుతోంది, ఏ ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖ వికాసానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయనే మాట ఈ అంకెలు చెపుతాయనే మాట మీకు మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, నార్మల్‌గా బడ్జెట్‌లో గ్రోత్ కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. 2004-05 వ సంవత్సరంలో రూ. 51142 కోట్లతో మొదలై 2008-09 సంవత్సరం వచ్చేసరికి బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.1,00,437 కోట్లు చేరిందని మనవి చేస్తున్నాను. కాని, దీనిలో కొంత తగ్గుతుందనే మాట ఇంత క్రితమే చెప్పాను. అలాగే తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో వారి బడ్జెట్ 1994-95 సంవత్సరానికి రూ.10965 కోట్లతో ప్రారంభమై 2003-04 వ సంవత్సరం నాటికి రూ. 43,480 కోట్ల వరకు వుంది. దేశంలో ఉత్తర ప్రదేశ్, బీహార్ లాంటి పెద్ద రాష్ట్రాల కన్నా దేశ ఆర్థికరాజధానిగా పిలువబడే ముంబై నగరాన్ని కలిగిన మహారాష్ట్ర ఆర్థిక స్థోమత

కలిగిన రాష్ట్రం అని మిత్రులు హరీష్‌రావు గారు చెప్పారు. అన్ని మిగిలిన రాష్ట్రాల కంటె మన approved annual plan చాలా ఎక్కువగా వుందనే మాట మనవి చేస్తున్నాను. 10 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో total annual approved paln రూ.59333 కోట్లు. పది సంవత్సరాలలో రూ.59333 కోట్లు ప్రణాళిక మొత్తమైతే మా ఐదు సంవత్సరాల కాలంలో ప్రణాళిక మొత్తం రూ.122941 కోట్లు . ఎంత గ్రోత్ సాధించామో, ప్లానింగ్ కమీషన్ మన ప్రణాళికలను ఏ విధంగా ఆమోదించిందో చూడండి. దేశంలో అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పథంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఈ ఐదు సంవత్సరాలుగా అగ్రగామిగా వుందనే మాట మీకు మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచస్ నుండి హర్షధ్వానాలు)

హాఫ్ బడ్జెట్ బారోయింగ్స్ గురించి శ్రీ రామకృష్ణుడు గారికి బాగా తెలిసి వుంటుంది. Approved borrowings కాకుండా ప్లానింగ్ కమీషన్ ఎప్పటికప్పుడు ఇచ్చేది కాకుండా అదనంగా అప్పు చేసేది. ఇదివరలో APSEB వుండేది. 1999-2000 వ సంవత్సరంలో APSEB additional గా బడ్జెట్ బారోయింగ్స్ కాకుండా అదనంగా రూ. 4913 కోట్లు అప్పు తెచ్చింది. అలాగే ఇయర్ వైజ్‌గా ఫిగర్స్ వున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05 వ సంవత్సరానికి రూ.737 కోట్లు , 2005-06 వ సంవత్సరానికి రూ.455 కోట్లు, 2006-07 సంవత్సరానికి రూ.1600 కోట్లు, 2007-08 సంవత్సరానికి రూ.125 కోట్లు మేము కూడా అప్పు చేశాము. వారు మా కంటే సమర్థులు కాబట్టి హాఫ్ బడ్జెట్ లో కూడా రూ.7460 కోట్లు అప్పు చేస్తే మేము అంతగా అప్పు పుట్టని వారం కాబట్టి మా ఐదు సంవత్సరాల కాలంలో హాఫ్ బడ్జెట్ బారోయింగ్స్ రూ.2917 కోట్లు. నరసింహ్మయ్య గారూ, మీ ప్రాంతంలో ఏమంటారో తెలియదు కాని మా వైపున గ్రామాల్లో చిన్నప్పటి నుండి వినే మాట ఏమిటంటే అన్నీ వున్నటువంటి వాళ్ళు అణగిమనిగి వుంటారు అని. అంటే అన్నీ వున్న విస్తరి అణగిమనిగి వుంటుంది. ఏమి లేని విస్తరి గాలికి ఎగిరెగిరి పడుతుంది. అలాగే మరొక సామెత కూడా వుంది. కొంచెం ఆర్థికంగా వున్నవాడు, ఖర్చు పెట్టడానికి దురలవాట్లకు అలవాటు పడిన వాడు, ప్రొద్దునే లేచినప్పటి నుండి శ్రమ పడకుండా ఉదయమే 11.00 గంటలకు లేచి కొంచెం షేవ్ చేసుకొని మంచి సిల్క్ షర్ట్ వేసుకొని జల్సాగా వుండే వాడు ఒకడుంటాడు. అతని అన్న కేమో ప్రొద్దునే లేచి పొలం వెళ్ళి మట్టి పిసుక్కొనే సంసారం వుంటుంది. తండ్రి ఇద్దరికి చెరొక 10 ఎకరాలు సమానంగా ఇచ్చాడు. మట్టి పిసికి కష్టపడే వాడేమో సంవత్సరానికి ఒక ఎకరం చొప్పున అదనంగా కొంటూ పోతుంటే మరొకడు సిల్క్ షర్ట్ వేసుకొని, త్రీ స్టార్ సిగరేట్ చేతిలో పట్టుకొని రోజు రిక్షాలో జల్సాగా తిరిగే వాడు, రాత్రి 7 గంటలు అయిన తరువాత ఎక్కడికి పోతాడో తెలియదు, ఇంటికి ఎప్పుడు వస్తాడో తెలియదు. వీడి 10 ఎకరాల పొలం అయిపోయింది. చివరి రోజుల్లో బంగారపు గొలుసు వేసుకుని బజార్లలో తిరిగే వాడిని అతని స్నేహితుడు ఒక రోజు అడిగాడు. ఇదివరకు ఎన్నడులేనిది బంగారపు గొలుసు వేసుకున్నావేంటి అని అడిగితే బజారులో అప్పు పుట్టాలంటే కొంచెం దర్జాగా వుండాలని చెప్పాడు. కాబట్టి అప్పు పుట్టాలంటే కూడా దర్జాగా వుండాలని మనకు అర్థమౌతోంది.

శ్రీ పి. కేశవ్: మా ప్రభుత్వ కాలంలో అలా ఏమి చేయలేదు.

శ్రీ కె. రోశయ్య: చూడు కేశవ్, నేను సామెత చెప్పాను కాని మిమ్ములను అనలేదు. మమ్ములను అనడం లేదు.

శ్రీ డి. నరేంద్ర: భూములను అమ్ముకుంటున్నారు కదా.

శ్రీ కె. రోశయ్య: నరేంద్రా, ఇది సందర్భం కాదని భూముల జోలికి వెళ్ళలేదు కాని అది కూడా చెప్పమంటే చెపుతాను.

సా. 6.20

ఏమి చెప్పినా కూడా లిఖిత పూర్వకమైనటువంటి ఆధారాలతోనే నేను మనవి చేస్తున్నాను. ఏదో గాలి మాటలతో చెప్పడం లేదు. మేము ఎకరం భూమినైనా సరే పబ్లిక్ ఆక్షన్ లోనే అమ్ముతున్నాము. ఇదివరకు ఎవరో ఫలానా రావు అనే మహానుభావుడు ఇక్కడ కంపెనీ పెట్టాడట. ఆయన స్పోర్ట్సుమెన్‌ను తయారు చేస్తానని అన్నాడు. మనకు కూడా స్పోర్ట్సుమెన్ కావాలికదా. పాపం అప్పటి ప్రభుత్వం నమ్మింది. అయితే అతనికి 900 ఎకరాలు ఉన్న భూమిలో నాలుగువందల ఎకరాలు ఎకరం రు.50,000లు చొప్పున, 500 ఎకరాలు ఎకరం రు. 25,000లు చొప్పున ఇచ్చారు. 7 స్టేడియమ్స్‌ను, గెస్ట్‌హౌస్‌లను వాడుకోమన్నారు. కరెంటుఫ్రీ, వాటర్ ఫ్రీ అన్నారు. ఎందుకయ్యా అంటే నలుగురు స్పోర్ట్సుమెన్‌లను తయారు చెయ్యడానికి.

(శ్రీ డి.నరేంద్ర, రామకృష్ణుడుగారికి మాట్లాడే అవకాశమివ్వమని ఛైర్మన్‌ను కోరారు.)

నరేంద్ర కూర్చో, నీకు ఇంకా చాలా వివరాలు ఇస్తాను. నేను చాలా పరిమితంగా ఈ సవరణ చట్టానికి సంబంధించి నాలుగు మాటలు చెపుదామనుకుంటున్నాను.దయచేసి నువ్వు మాట్లాడకు. రామకృష్ణుడుగారికి ఒకసారి కాదు, మూడుసార్లు అవకాశమిచ్చాము.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః పేదల భూములను లాక్కుని ఎస్ఇజడ్‌లకు ఇచ్చారు. ఆర్థికమంత్రి రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేస్తున్నారు.

ఛైర్మన్ ః నరేద్రగారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం )

డా. కె.రోశయ్య ః అధ్యక్షా, వాళ్ల చరిత్ర అంతా బహిర్గతమవుతుందని అడ్డుతగిలే ప్రయత్నం చేస్తున్నారు. నేను చాలా మర్యాదగా మాట్లాడుతుంటే మీరిలా మధ్యలో అడ్డు తగలడం ఏమీ బాగాలేదు.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలోనుండి లేచి నిల్చున్నారు.)

రామకృష్ణుడుగారూ, సభ నడిచే తీరు ఇదేనా? అమెండ్‌మెంట్ బిల్ మీద మాట్లాడుతుంటే మీ వాళ్లే భూములగురించి మాట్లాడారు. అందుకు వివరణ ఇస్తుంటే ప్రవర్తించే తీరు ఇదేనా? అధ్యక్షా, వాళ్లు వాస్తవాలను జీర్ణించుకునే పరిస్థితిలో లేరు.

( ఈ దశలో టిడిపి సభ్యులు పోడియం దగ్గరకు వెళ్లారు. )

నేను మాట్లాడినదాంట్లో సీక్రెట్ ఏమీ లేదు. ఇందులో ప్రతి విషయం ట్రాన్స్‌పరెంట్‌గానే ఉన్నది. అధ్యక్షా, వారు వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరు. వారిని సభలోనుండి బయటకు పంపించి ఇతర కార్యక్రమాలపై మాట్లాడుకుందాము, అందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్ : (టిడిపి సభ్యులను ఉద్దేశించి) దయచేసి మీరు వెళ్లి మీమీ స్థానాలలో కూర్చోండి. నేను మైక్ ఇస్తాను. రోశయ్యగారిని పూర్తి చెయ్యనివ్వండి తరువాత మీకు తప్పకుండా అవకాశమిస్తాను. ఫైనాన్స్ మినిస్టరు గారి స్టేట్‌మెంట్ అయిపోయిన తరువాత మీకు అవకాశమిస్తాను. దయచేసి మీమీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(టిడిపి సభ్యులు తమతమ స్థానాలకు వెళ్లారు. )

డా. కె.రోశయ్య : వేరే సమయం తీసుకొని ఛైర్మన్ గారి అనుమతితో ఏ టాపిక్ మీద కావాలంటే ఆ టాపిక్ మీద మాట్లాడుకుందాము. ప్రతి మాట రికార్డ్ అయి ఉంది. మీరు ఇచ్చిన జీ.వోలు పంపిస్తాను, అవన్నీ చూసుకోండి. అధ్యక్షా, స్కాలర్ షిప్స్, స్టైఫండ్స్‌కు సంబంధించి చాలా తగ్గిస్తున్నారు, సరిగ్గా విడుదల చెయ్యడంలేదని మిత్రులెవరో మాట్లాడారు.

శ్రీ ఎం . ఏ గఫూర్ : మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించిన నిధులు ఫస్ట్ క్వార్టర్ విడుదల చేశారు, మిగతావి ఇంకా రిలీజ్ చెయ్యలేదు.

డా. కె. రోశయ్య : నేను మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ అని నేను ప్రత్యేకంగా తీసుకోలేదు, ఆ డీటైల్స్ కావాలంటే రేపు ఉదయం మైనారిటీ కార్పొరేషన్‌కు గానీ, బీసీలు, ఎస్సీలకు గానీ అందచేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. నేను మామూలుగా ఎస్సీ, బీసీ, ట్రైబల్, మైనారిటీల స్కాలర్‌షిప్స్, స్టైఫండ్స్ కు సంబంధించిన టోటల్ చెబుతున్నాను :

2001-02వ సంవత్సరంలో రు.219కోట్లు, 2002-03లో రు.237కోట్లు, 2003-04లో రు.256కోట్లు, 2004-05లో రు.263కోట్లు, 2005-06లో రు.398కోట్లు, 2006-07లో రు.576కోట్లు, 2007-08 లో రు.882కోట్లు, 2008-09 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రు.1370కోట్లు ఇవ్వడం జరిగింది.

అలాగే పెన్షన్లకు సంబంధించి ఓల్డేజి పెన్షన్లు, వికలాంగులకు, మరియు విడో పెన్షన్లు అన్నీ కలిపి 2001 -02 వ సంవత్సరంలో రు.84 కోట్లు ఇచ్చాము. 2004 చివరి వరకు రాష్ట్రంలో అన్ని రకాల పెన్షన్లు కలిపి మొత్తం 18 లక్షల మందికి ఇవ్వడం జరిగింది. ఆ సంవత్సరం అన్ని పెన్షన్లు కలిపి రు.157 కోట్ల రూపాయలు. గతంలో రు.75లు ఉన్న పెన్షన్‌ను రు.100లు చేశాము. అదేవిధంగా రు.100లు ఉన్న పెన్షనును రు. 200లకు పెంచడం జరిగింది. వాటిని ఇయర్‌వైజ్‌గా నేను మనవి చేస్తాను. 2001-02లో రు.84 కోట్లు ఇవ్వడం జరిగింది.

సా.6.30

2002-03లో 159 కోట్ల రూపాయలు, 2003-04లో 144 కోట్ల రూపాయలు, 2004-05లో157 కోట్ల రూపాయలు, 2005-06లో 244 కోట్ల రూపాయలు, 2006-07లో 803 కోట్ల రూపాయలు, 2007-

08లో 948 కోట్ల రూపాయలు, 2008-09లో బడ్జెటు ఎస్టిమేట్స్ 1391 కోట్ల రూపాయులు. అంటే ఎక్కడ 84 కోట్ల రూపాయలు ఎక్కడ 1391 కోట్ల రూపాయలు, తమరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ రకంగా ఒకవైపున అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు పెడుతూ దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే దాంట్లో మరొకవైపున సొసైటీ వెల్ఫేర్‌కు కూడా ప్రాధాన్యాత ఇస్తున్నాము. మిత్రులు ఇందాక మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు మీరు 5 సంవత్సరాలలో పూర్తి చేస్తారా అని పూర్తి చేయాలనే భావన ఆకాంక్ష, కాని అనేకమైన అడ్డంకులు వస్తూవుంటే తమరికి కూడా తెలుసు. మొట్టమొదట కోర్టుకు అన్నారు. సుప్రీం కోర్టు వరకు వ్యవహారం వెళ్లింది. తరువాత దీంట్లో అవినీతి అన్నారు. మళ్లీ కోర్టుకు వెళ్లి దీనిని ఆపాలన్నారు. సెంట్రల్ పర్మిషన్సు లేవు అన్నారు. ఇవి అన్ని అధిగమిస్తు వెళుతున్నాము. బహుశ కిషన్‌రెడ్డిగారు మీకు అనుభవం వుండి వుంటుంది. బహుశ మీరు చిన్న పిల్లాడుగా వుండవచ్చు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మనం నిర్మాణం చేసుకున్నటువంటి ప్రాజెక్టు. పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పట్టిందో చూడండి, ఆ నాడు సాంకేతిక పరిజ్ఞానం వేరు,పరిజ్ఞానం ఒకటే కాదు. మామూలు టెక్నాలజి కూడా లేదు. ఇవాళ కొంచెము వేగవంతమైనటువంటి రీతిలో ప్రాజెక్టుల నిర్మాణం చేసుకోడానికి అవకాశం వచ్చినా చాలా దశాబ్దాలు కడతావున్నారు. టైమ్ రెడ్యూస్ చేసుకుంటున్నాము. అన్ని అవరోధాలను అధికమించి వెళ్లవలసి వస్తుంది. ఇది ఒక కఠోరమైన యజ్ఞం . ఈ యజ్ఞం సఫలీకృతం కావాలని కోరుకుంటున్నాము. ఈ రాష్ట్రాన్ని సుసంపన్నమైనటువంటి సస్యశ్యామలమైనటువంటి రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందు అడుగువేస్తున్నాము. కనుక ఈ ఎమెండుమెంటు చాలా చిన్నది. 6 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన అడిషనల్ బారోయింగ్‌కు ఎఫ్ఆర్‌బిఎం వాళ్ల పిరియడ్ మా పిరియడ్‌లో కన్నా కూడా కొంచెము మోతాదు ఎప్పుడు ఎక్కువ ఉండేది. మేము కొంచెము తగ్గించి సక్రమంగా ఉన్నాము. గఫూర్‌గారు చెప్పారు ఎఫ్ఆర్‌బిఎం ఎందుకు తీసుకొచ్చారు మన కాళ్లకు మనం బందం వేసుకోవడం అని, ఆర్థిక క్రమశిక్షణ కావాలి టిడిపి రెజ్యూమ్‌లోనే రామకృష్ణుడుగారు కూడా ప్రస్తావించారు. వారు ప్రయత్నం మొదలు పెట్టారు. కాని ఆ ప్రయత్నం మేము వచ్చిన తరువాత చట్ట రూపం ధరించింది. కుటుంబంలో కాని, ఒక వ్యవస్థలో కాని, ప్రభుత్వంలో కాని, ఆర్థికంగా వ్యవహారాలు నిర్వహణ కోసం క్రమ పద్దతిలో కొన్ని గైడ్‌లైన్సు పెట్టుకోకపోతే చాలా అడ్డదిడ్డంగా జరిగిపోతాయి. అందువల్ల మనం ఎఫ్ఆర్‌బిఎం తీసుకొచ్చి మనం మన కాళ్లకు బందంవేసుకున్నామని భావన కాని కొన్ని నియమాలు పెట్టుకున్నాము. ఆ నియమాలు అతిక్రమించకుండా వుండాలని అనుకుంటాము. అసహ్యమైనటువంటి పరిస్థితి ఏదన్నా వస్తే ఇప్పుడు ఎలా అయితే ఆంతర్జాతీయ రంగంలో ఫైనాన్షియల్ క్రైసెస్ వచ్చి దాని ప్రభావం మన మీద పడకూడదని ప్రయత్నం చేస్తున్నాము. కేంద్రంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా కాని ప్లానింగ్ కమీషన్ కాని, ఫైనాన్సు మినిష్టర్ కాని, ప్రధానమంత్రి కాని, అత్యంత మేధావులు, సమర్దులైన ఎకానమిస్టులు అయివుండి కూడా కొంత పడుతుంది. వాళ్లు క్రెడిట్ బాగా పెంచుతున్నారు. ఇందాక ఒక గౌరవ సభ్యులు చక్కటి సలహా ఇచ్చారు. ఫండింగ్ బాగా పెరగాలని, ఇప్పుడు నేను నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు అయినటువంటి మాంటెక్ సింగ్ అహ్లు వాలియా ఎప్పుడు అయితే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో మాంద్యం వచ్చింది. మన దేశం జాగ్రత్తపడాలి ఇతర దేశాల నుంచి వచ్చే పెట్టుబడులు తగ్గే అవకాశం వుంది. తగ్గితే ఉత్పాదక రంగంలో నిరుద్యోగసమస్య తలఎత్తుతుంది. ఉత్పాదక రంగంలో దెబ్బతగిలితే మనకు వచ్చే ట్యాక్సెస్ రెవెన్యూస్ పడిపోతాయి. అలాగే ఎక్స్‌పోర్ట్సు కూడా బయట దేశాలకు వెళ్లేవి వాటి మీద కూడా ప్రభావంపడి ఎక్స్‌పోర్ట్సు ఆగిపోయే ప్రమాదం వుంది. ఆ రంగంలో కూడా దెబ్బతింటాము. కనుక వీటిఅన్నిటిని జాగ్రత్తపడాలి అంటే పబ్లిక్ సెక్టార్, పబ్లిక్ రంగంలో, ప్రయివేటు రంగంలో కాని ఇన్‌వెస్టుమెంటు ఎక్కువ పెట్టి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా డెవలప్‌చేసి పని బాగా కల్పించి ఉధాహరణకు ఎన్ఆర్ఇజిపి వుంది మ్యాగ్జిమమ్ వాడుకుంటున్నాము. ఇవాళ దేశంలో ఆంధ్రప్రదేశ్

అగ్రగామిగా వున్నది. కొంచెము ఎఫర్టుపెట్టి ఇంకా ఎన్‌ఆర్‌ఇజిపిని మన ప్రయోజనకరంగా వాడుకొని, పని చూపించి నిరుద్యోగానికి ఆస్కారం లేకుండా చెడుప్రభావం తీవ్రంగా పడకుండా మన రాష్ట్రాన్ని మనం కాపాడుకొనేదానికి సమిష్టిగా అందరం కలిసి ప్రయత్నం చేద్దాము. మీరు కూడా కలిసి రండి, కలిసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకొనివెళదామని కోరుతూ మరొకసారి ఈ ఎమెండుమెంటు బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూరు):అధ్యక్షా, రోశయ్యగారు భూముల కేటాయింపులు గురించి మాట్లాడుతూ బిల్లిరావుగారు గురించి చెప్పారు. రోశయ్యగారు గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. అదే బిల్లిరావుగారు ముఖ్యమంత్రిగారితో కలసి ఒక సమావేశంలో పాల్గొన్నారు ఫోటోలు కూడా అందరికి వచ్చినాయి. ఇప్పుడు ఆయన ఎక్కడ ఉన్నాడో ఏమిటో అనేది కలక్టరు దగ్గర ఉన్నాడో ఏమిటో ఆయన బిల్లు కలక్టరు దగ్గర ఉన్నాడో వాళ్లకి కూడా తెలుసు. 500 ఎకరాలు ఇచ్చారని రోశయ్యగారు చెబుతున్నారు. స్టేడియంలు లీజ్‌కు ఇచ్చారని చెప్పారు. నేను అడుగుతున్నాను రోశయ్యగారిని ఈ రాష్ట్రంలో మీ ప్రభుత్వం వచ్చిన 4 సంవత్సరాల కాలంలో ఎస్‌ఇజడ్‌లు కావచ్చు, హౌసింగ్ బోర్డు కావచ్చు, ఐఐసి కావచ్చు, వేటికైనా లక్ష ఎకరాలు ఇచ్చారు. కోట్ల రూపాయల విలువచేసే భూములను 10, 20 లక్షల రూపాయలకు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. మీరు ఇవాళ 5వేలు, 6 వేల కోట్ల రూపాయల రుణం కోసం వెళతావున్నారు. మీరు ఆర్థిక మంత్రిగా ఈ రాష్ట్రంలో వివిధ ఏజన్సీలకు హోల్‌సేల్‌గా అమ్మే ప్రయత్నం చేస్తావున్నప్పుడు కనీస బాధ్యత మీకు వుందా లేదా? కాని నివారించవలసిన అవసరం వుంది. దాదాపు లక్ష ఎకరాలు అంటే ఇవాళ ఉన్న రేట్లతో చూసుకుంటే 3 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే పరిస్థితి వుంది. మీరు నామ మాత్రం ధరకు ఇచ్చి వాళ్లు అందరిని ఏమి లేని వాళ్లని కూడా కోటీశ్వరులను చేశారు. ఆయన 5, 10 లక్షల రూపాయలు పెట్టారని చెప్పారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్సు, ఆరోగ్యశ్రీ కి ఇచ్చింది పెట్టినపెట్టుబడి అంతా వరసగా3 సంవత్సరాలు నష్టాల్లో వున్న కంపెనీ 5 లక్షల రూపాయలతో వాళ్లు ఇవాళ కోట్ల రూపాయలకు ఏ విధంగా వెళ్లారు. ఇది గురివిందగింజ సామెత లాగా చేయడం అనేది కరక్టు కాదు. నేను ఇంకొకటి అడుగుతున్నాను. పేద వాళ్ల దగ్గర భూములు ఇక్కడ ఉండకూడదు. మీ నియోజకవర్గం చూసుకుందాము. ఇవాళ పెద్దఎత్తున భూసేకరణ జరుగుతావున్నది. పేద వాళ్ల దగ్గర వున్న ఎసైన్డ్ భూములను కంపెనీల కోసం ఇచ్చి వేస్తున్నారు. ఈ మధ్య కాలంలో చీరాల ప్రక్కన రామాపురం గ్రామంలో పేద వాళ్ల దగ్గర వున్న అసైన్డు భూములను అమ్ముకోడానికి లేకపోతే ఎటువంటి రిజిస్ట్రేషన్ జరగకూడదని ఆర్డర్ ఇచ్చారు. అంటే పేద వాళ్లు భూములు అమ్ముకోకూడదా, పెరిగిన భూమి విలువతో అమ్ముకుంటే పేదవాడికి నాలుగు రూపాయలు వస్తే ప్రభుత్వం ఎందుకు ఈ విధంగా చేయాలి. వాళ్లకి కావలసిన కంపెనీలకు లాభం చేయడానికి లక్షల రూపాయలు విలువచేసే భూములను దారాదత్తం చేసే ప్రయత్నం చేస్తావున్నారు. నేను రోశయ్యగారిని ఇంకొకటి అడుగుతున్నాను ఆయన చెబుతున్నారు పౌడర్లు, స్నోలు అనిచెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మసాజ్ సెంటర్ పేరుతో నానక్‌రామ్‌గుడాలో 15 ఎకరాలు విలువైన భూమిని ఇచ్చారు. అంటే అప్పుడు ఆర్థిక మంత్రిగారికి ఈ రాష్ట్రం గురించి లెక్కలేదా ఈ రాష్ట్రంలో ఉన్న ఆదాయం వీటి గురించి గుర్తుకు రాలేదా? ఇవాళ రోజు వారి పేపర్లో వస్తున్నాయి. రకరకాలైన ఆర్టికల్సు వస్తున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల పేర్లతో భూ ధోపిడి జరుగుతావుంది. లేని వారుసులు పుట్టుకొస్తావున్నారు. ఈ మధ్యనే ఒక పెద్ద ఎత్తున క్వొష్చన్ వచ్చింది రాజుగారి భూమరిది అని, మరి రాజుగారు ఎవరు?, భూమరిది ఎవరు? రోశయ్యగారు ఈ రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ మీద ఆర్థిక అవసరాల మీద ఆయన కనుక వుంటే అవి అన్ని వెలికితీస్తే, ఇవాళ కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రిగారియొక్క ఎకానమీ బాగుంది. ఈ రాష్ట్రాన్ని మటుకు దివాలా తీస్తున్నారు.

సా.6.40

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నా మనవి ఒకటే. నేను బిల్లుకు పరిమితమై, బిల్లు మీద మిత్రులు ఎవరైతే ప్రసంగించారో, దాని మీద మాట్లాడుతున్నాను. నరేంద్ర గారు యువకుడు కాబట్టి ల్యాండ్ సంగతి చెప్పు, ల్యాండ్ సంగతి చెప్పు అని అన్నారు. వద్దులే అయ్య అంటునే, చెప్పాల్సి వచ్చింది. ఏమైనా సబ్జెక్టులో డివియేట్ అయి డిస్కషన్ చేసుకోవద్దు. మరొక సమయం పెట్టుకొని అవన్నీ మాట్లాడుకుందాము. మీరు కొన్ని చెప్పారు. ఒక మాట అన్నారు. ఎవరికో బిల్లి రావు గారికి ఇస్తే, మీరు ప్రభుత్వంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలు అవుతుంది కదా, మీరు ఏమి చేస్తున్నారని అన్నారు? సార్, వీరు అగ్రిమెంట్‌లో మా షేరు ఎఫెక్ట్ కాకుండా ఏ కారణముతో ఎవరి వల్ల అడ్డం వచ్చినా, లండన్ కోర్టులో కేసు వేయాలని కండిషన్ పెట్టుకున్నారు. ఏమి చేద్దామంటారు? గవర్నమెంట్‌లో ఎవరు వున్నా, లండన్ కోర్టుకు తాకట్టుపెడితే, నన్ను లండన్‌కు కోర్టుకు వెళ్లమంటారా? లక్ష ఎకరాలలో గుజరాత్‌లో ఎన్ని SEZ లు వున్నాయో చూడండి. స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో గుజరాత్ ప్రోగెస్ ఎట్లా జరుగుతుందో గమనించండి. మన రాష్ట్రంలో కూడా వేరే చర్చ పెట్టు,. సార్, ఈ బిల్లును ఆమోదించమని మరొకసారి కోరుతున్నాను. ఆ చర్చ కావాలంటే మరొకసారి తమరు అనుమతి ఇస్తే, మరొకసారి టైమ్ పెట్టుకొనవచ్చు.

(శ్రీ వై. రామకృష్ణుడు నుంచి అంతరాయం)

ఛైర్మన్: రామకృష్ణుడు గారు మీకు అవకాశం ఇచ్చాను. మీరు అవకాశం ఉపయోగించుకోలేదు. ఇందాక నేను మిమ్మల్ని అడిగాను. మీరు వారికి ఇవ్వమన్నారు. చిన్న బిల్లు రెండు గంటలు అయిపోయింది. సరే, చెప్పండి.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఇప్పుడు ఆర్థిక శాఖ మంత్రి గారు బిల్లు పెట్టారు. బిల్లులో వుండే contents గురించి మాట్లాడి, ఈ రోజు ఎందుకు పెట్టామో, దానికి సరైన సమాధానం కరెక్టుగా చెప్పి వుంటే, ప్రాబ్లమ్ లేదు. అనేకసార్లు మీరు మాట్లాడారు. మేము మాట్లాడాము. రేపు కూడా ల్యాండ్స్ గురించి మాట్లాడుకుందాం, దాంట్లో ప్రాబ్లమ్ ఏమి లేదు. కాని, నేను సూటిగా ఆర్థిక శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రోజు బడ్జెట్‌లో దాదాపు 9,657 కోట్ల రూపాయలు పై చిలుకు ఫిస్కల్ డెఫిసిట్ పెట్టారు. ఇది కాకుండా ఈ రోజు మరల 6 వేల కోట్ల రూపాయలు అప్పు చేస్తామని అంటున్నారు. అంటే ఇంచు మించు ఇది దాదాపు 15 వేల కోట్ల రూపాయల పై చిలుకు అప్పు అవుతుంది. నెంబర్ వన్ క్వశ్చన్ అధ్యక్షా? ఈ 15 వేల కోట్ల రూపాయల అప్పు అసలు ఆంధ్రప్రదేశ్ పుట్టిన తర్వాత ఒక సంవత్సరంలో 15,050 కోట్ల రూపాయలు ఎప్పుడైనా ఏ గవర్నమెంట్ అయిన అప్పు చేశారా అనేది ఒకటి చెప్పాలి? రెండవది ఈ రోజున జియస్‌డిపి లో డెడ్ స్టాక్ పర్సేంటేజ్ to GSDP కి ఈ 15,050 కోట్ల రూపాయలు పెరగడం వల్ల, ఈ సంవత్సరం మీ డెడ్ స్టాక్ జియస్‌డిపి లో ఎంత భాగం, అది కూడా చెప్పాలి. అదే విధంగా మూడవది వచ్చేటప్పటికి ఈ డెడ్ స్టాక్ ఎప్పుడైతే పెరుగుతుందో, దాని వల్ల ఎఫ్ డి ఎంత పెరుగుతుంది? పెరుగడం వల్ల ఆర్ డి ఎంత పెరుగుతుంది? ఇవి అన్ని పెరగడం వల్ల మీ ఫిస్కల్ పేరామీటర్స్ అన్నీ కూడా ఈ సంవత్సరం కంప్లీట్‌గా కొలాప్స్ అవుతున్నావా, లేవా? fiscal prudence దెబ్బతింటుందా? లేదా? వీటికి సమాధానం చెప్పడం లేదు అధ్యక్షా? వీటికి సమాధానం చెప్పాలని అడుగుతున్నాము. వేరే ఇష్యూ గురించి చెప్పారు. ఆర్ డి గురించి చెప్పారు. 1993-94 వ సంవత్సరంలో మీకు ఆర్ డి లేదంటే revenue deficit డబ్బు లేదు. అవి అన్ని చెప్పాలంటే చాలా వున్నాయి. ఈ రోజు నేను చాలా క్యాటగరికల్‌గా అడుగుతున్నాను.

ఒక వైపు ఫిస్కల్ డెఫిసిట్ విపరీతంగా పెరుగుతుంది. దాదాపు ఈ ఎస్టిమెట్ ప్రకారంగా చూసుకుంటే, డెడ్ స్టాక్ పర్సేంటేజీ టు జియస్‌డిపి కు చూసుకుంటే, ఆర్‌బిఐ రిపోర్టు ప్రకారంగా ఈ సంస్థ 2007-08 వ సంవత్సరంలో 40 percent of జియస్‌డిపి డెడ్ స్టాక్ వుంది. ఆర్‌బిఐ ప్రకారంగా 2007-08 వ సంవత్సరం వారు ఇచ్చిన రిపోర్టులో వుంది. బడ్జెట్ ఎస్టిమేట్ బేస్ చేసి తీసుకుంటే , అంటే 2007-08 వ సంవత్సరంలో 40 శాతం ఆఫ్ జియస్‌డిపి డెడ్ స్టాక్ వుంటే, ఈ సంవత్సరం 15,500 కోట్ల రూపాయలు అప్పు చేస్తే, ఈ సంవత్సరం ఎంత పర్సేంటేజీ పెరుగుతుందంటే ఇంచు మించు 50 శాతం నుంచి 60 శాతం వరకు జియస్‌డిపి కి పెరిగేటటువంటి ప్రమాదం వుంది. అంటే మీరు ఇప్పటి ఎంటిఎఫ్ ప్రకారంగా ఇది 32 శాతం, 33 శాతం కంటే ఫిస్కల్ డెఫిసిట్ దాటడానికి లేదు. అదే విధంగా 30 శాతం, 32 శాతం కంటే డెడ్ స్టాక్ దాటడానికి లేదు. పేరామీటర్స్ అన్నీ కూడా అధిగమించి, దాదాపు ఒక డెడ్ స్టాక్ జియస్‌డిపి లో ఇంచు మించు 50 నుంచి 60 శాతం వరకు పెరుగుతుంటే, ఫిస్కల్ డెఫిసిట్ యే దాదాపు 5 శాతం, 6 శాతం పెరుగుతుంటే, మీరు ఎట్లా fiscal prudence చెబుతున్నారో, మీరు ఒకసారి సమాధానం చెప్పవల్సిన అవసరం వుందని కూడా నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా economic పారామీటర్స్ చూస్తే , మీరు ఇచ్చినటువంటి సాక్షి పేపరులోని వివరాల ప్రకారం చూస్తే, 2007-08 వ సంవత్సరంలో ఫస్టు హాఫ్ అగ్రికల్చర్ సెక్టార్ 10.2 వుంటే, ఇది దాదాపు ఈ సంవత్సరము ఫస్టు హాఫ్ 4.8 శాతానికి పడిపోయింది. అదే విధంగా పారిశ్రామిక సెక్టార్‌లో చూస్తే 7.65 శాతం వుంటే, అది 5.4 శాతానికి పడిపోయింది. అదే విధంగా సర్వీస్ సెక్టార్‌లో చూస్తే 10.61 శాతం వుంటే, అది 8.7 శాతానికి పడిపోయింది. overall జియస్‌డిపి ఫస్టు హాఫ్‌లో ఇంచు మించు 9.70 శాతం 2007-08 వ సంవత్సరంలో వుంటే, ఈ సంవత్సరం 7.02 శాతానికి పడిపోయింది. అంటే మొత్తానికి జియస్‌డిపి 2.05 శాతానికి పడిపోయింది. దీనికి ఏమి సమాధానం చెబుతారంటే చెప్పడం లేదు. అదే విధంగా ఫిస్కల్ డెఫిసిట్ కూడా చెప్పడం లేదు. డెడ్ స్టాక్ చెప్పడం లేదు. ఎకానమీ ఫస్టు హాఫ్ లో పడిపోయింది. సెకండ్ హాఫ్‌లో ఇంకా పడిపోయే ప్రమాదంలో వుంది. ఈ రోజున మనం చూస్తే మన ఎకానమీ దెబ్బతినే పరిస్థితికి వచ్చినప్పుడు ఎకనమిక్ పేరామీటర్స్ పడిపోతున్నాయి. అదే విధంగా ఫిస్కల్ పేరామీటర్స్ పడిపోతున్నాయి. ఈ రెండింటికి సమాధానం చెప్పకుండా, గతంలో అది జరిగింది, ఇది జరిగిందని చెప్పడం కరెక్ట్ కాదు. దీనికి సమాధానము చెప్పవలసినటువంటి అవసరం వుందని కూడా మంత్రి గారికి చెబుతున్నాను. అదే విధంగా వెల్ఫేర్ యస్టీ, యస్సీ, బిసి, మైనారిటీ నేను కూడా బడ్జెట్ డాక్యుమెంటేషన్ బేస్ చేసుకోనే చెబుతున్నాను. ల్యాండ్ ఎక్స్‌పెండిచర్ 2003-04 వ సంవత్సరం 9.88 శాతం ప్లాన్ ఎక్స్‌పెండిచర్ వుంటే, టోటల్ ల్యాండ్ ఎక్స్‌పెండిచర్‌లో ఈ వీకర్ సెక్షన్‌కు సంబంధించిది, అదేవిధంగా 2008-09 వ సంవత్సరానికి వచ్చే సరికి 5.68 వుంది. ఈ విధంగా ఎంత డిఫరెన్స్ వుందో దాదాపు 4 శాతం టోటల్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో తగ్గిపోయింది. ఈనాడు వీకర్ సెక్షన్‌కు ఇచ్చే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ దాదాపు 4 శాతానికి తగ్గిపోయిందంటే, మేము ఘనంగా చేశాము, బలహీన వర్గాలకు అంటే ఏమి చేశారు? ఈనాడు బిసి విద్యార్థులకు ఏదైతే ఫీజు రీఇంబర్స్‌మెంట్ వుందో ఇప్పటి వరకు అవలేదు. ఉన్నత విద్యలో గాని, వృత్తి విద్యలో గాని అవలేదు. అందుచేత మీరు చేసే దానికి, దీనికి మంత్రి గారు సమాధానం చెప్పవలసిన అవసరం వుందని నేను కోరుతున్నాను. నాన్-ప్లాన్ నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ ఆర్‌బిఐ రిపోర్టులో 2007-08 వ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమెట్‌లో మనం చూస్తే, భారత దేశంలో మనం 4వ highest placeలో వున్నాము. అంటే మనం ఏ విధంగా నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్ increase అవుతుందనేటటువంటి దానికి పెద్ద ఉదాహరణ

అధ్యక్షా, ఇవి అన్నియూ బేస్ చేసుకొని ఆర్‌బిఐ రిపోర్టులో outstanding liabilities చూస్తే ఇందాక నేను చెప్పాను. 2003-04 వ సంవత్సరంలో 34.3 శాతం వుంటే, 2008 వ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమెట్‌లో చూస్తే,

40.3 శాతం ఆర్‌బిఐ రిపోర్టులో వుంది. ఇది కావాలంటే స్టేయిట్ ఏదైతే బడ్జెట్ స్టడీలో వున్నాయో చూసి, చెప్పవలసిందిగా కోరుతున్నాము. అదే విధంగా నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌లో నాన్ స్పెషల్ కేటగిరీలు స్టేజెస్ ఏవైతే వున్నావో దానిలో చూస్తే, నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ విషయంలో మనం 3వ స్థానంలో వున్నాము. మన కంటే మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు అత్యధికంగా వున్నాయి. దాని తర్వాత మనం వున్నాము. అదే South Indiaలో చూస్తే, మనమే నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ విషయంలో కూడా అత్యధికంగా వున్నాము. ఇది మీ రిపోర్టు కాదు, మా రిపోర్టు కాదు. ఇది ఆర్‌బిఐ రిపోర్టు. అదే విధంగా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కూడా మనం 3వ స్థానంలో వున్నాము. అదే South Indiaలో చూస్తే, మనమే నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విషయంలో కూడా highest వున్నాము. ఇవి అన్ని మరిచిపోయి మేము ఏదో అభివృద్ధి చేశాము. మేము ఏదో వెల్ఫేర్ చేశాము, ఖర్చు పెట్టామంటే, మీరు ఏదైతే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింద చూపించారో, 55 వేల కోట్ల రూపాయలలో, 54 వేల కోట్ల రూపాయల్లో దాంట్లో ఎక్కువ మొబిలైజేషన్ advance కి, కాంట్రాక్టర్ చేతిలో పోయింది తప్ప, గ్రౌండ్ లెవల్‌లో ఏమి వర్క్ కావడం లేదనేటటువంటిది, అదే విధంగా నేను ఏదైతే అడిగానో, డెడ్ స్టాక్ తదితర వాటికి క్లారిటి ఇవ్వవల్సిన అవసరం వుంది. క్లారీటి అడుగుతున్నాను.

(శ్రీ నోముల నర్సింహయ్యచే అంతరాయం )

ఛైర్మన్ః నోముల నర్సింహయ్య గారు రామకృష్ణుడు గారు అని అడిగారు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఇది అప్పుకు సంబంధించిన అంశం సార్, 9 వేల కోట్ల రూపాయల నుంచి 6 వేల కోట్ల రూపాయలు అదనంగా ఇచ్చేది, 16 వేల కోట్ల రూపాయల నుంచి 17 వేల కోట్ల రూపాయలు సార్ ఇది. మనం టైమ్ చూసుకోవల్సిన విషయం కాదు. ఇది బిల్లు, చేస్తున్నటువంటి అప్పు, దానికి ఏ రూపకంగా వుంటుందని అడగడం కోసం అంటే మీరు తొందర పడితే ఎట్లా? దయచేసి కాస్త టైమ్ ఇవ్వండి.

ఛైర్మన్ః నోముల నర్సింహయ్య గారు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, తమరి ద్వారా నేను పెద్దలు రోశయ్య గారిని వివరణ అడిగేదేమిటంటే, మీరు తెచ్చిన బిల్లులోనే స్పష్టంగా చెప్పారు. ఉద్యోగ ఉత్పాదన కొరకు ప్రజా వ్యయాన్ని పెంచుటకు గాను ప్రభుత్వముచే అధిక మూల ధనవ్యయము సాధించుట కొరకు, ఇప్పటి దాక ఇస్తున్నటువంటి ఉద్యోగ అవకాశాలు ఏవి? ఉపాధి అవకాశాలు ఏది? మీకు అదనంగా ఈ మాంద్యంలో ఎకానమీకల్ క్రైసిస్ మీకు తెలుసు. అదనంగా ఏమి చేయబోతారనేది, మీరు చెప్పుతారని అనుకుంటే, మీ ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించి రాజీవ్ ఉపాధి శ్రీ కి సంబంధించి ఎంత మందికి అప్పులు ఇస్తామని, ఇంత మందికి టార్గెట్ చేశారో ఒకసారి మీరు చూసుకోండి.

సా . 6 . 50

మీరు అదనంగా ఇచ్చే ఉపాధి ఏమిటి చెప్పండి . దాని రూపం తెలియకుండా చెర్లో గేదెను తోలి కొమ్ములకు బేరాలు పెడితే, కొమ్ములు కనిపించుతాయి తప్ప గేదెలు కనిపించవు . రామకృష్ణుడుగారు క్యాటగారికల్‌గా అడిగారు . 2008-09 ఆర్థిక సంవత్సరానికి గాను గత సంవత్సరాలలో

తక్కువ తీసుకున్న మొత్తాన్ని ఇప్పుడు అప్పుగా తీసుకోవడం , క్లోజ్ కాబడిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దానికి పర్మిజబిలిటి ఉంటుందా ? అట్లా ఉంటే, దీనికి సంబంధించి మీరు ఎప్పుడూ ఒక మాట చెబుతూ ఉంటారు, చెబుతూ ఆపివేశారు కాబట్టి నేను కూడా దాని గురించి చెప్పను . మీరు అటువైపు నుండి తక్కువ తీసుకున్నదానిని ఎక్కువ తీసుకుంటామని అంటున్నారు . ఎంత తీసుకుంటారు . ప్రజా ఉద్యోగ ఉపాధికి సంబంధించిన అంశాలు ఏమిటి ? ఫైనల్‌గా నేను మిమ్ములను కోరేది , ఒక్కొక్కదానికి మనం అంచనా వేసుకుని లక్ష కోట్ల బడ్జెట్‌కు ప్లాన్ చేసుకున్నామని మీరు అంటున్నారు . ఇప్పటికి డిసెంబరులోకి వచ్చాము . చివరి క్వార్టరు మిగిలింది . ఇప్పటివరకు కొంచెం అటు ఇటుగా అప్‌టు డేటుగా ఉన్నామని అంటున్నారు . ఎక్కడెక్కడ ఏ రంగాల నుండి ఎంత తక్కువ అయిందో చెప్పమని అడిగితే, మేము ఇంత ఎక్స్‌పెక్ట్ చేశాము, మా అంచనా తల్లక్రిందులై ఇక్కడ ఇంత తగ్గింది అని చెప్పడానికి సిద్ధంగా లేరు . మీరు ఆ వివరాలు ఇస్తే మంచిది . మీరు చెప్పిన లెక్కలు మూలధనానికి సంబంధించి చాలా పెరిగిపోయింది . ఎక్స్‌పెండిచర్ ఇంకా పెరిగింది అంటే, మీరు లక్ష కోట్లు జలయజ్ఞానికి ఖర్చుపెట్టామని చెప్పి, రు . 35 కోట్లు ఖర్చుపెట్టారు . కోటి ఎకరాలు సేద్యంలోకి తీసుకుని వస్తామని చెప్పారు ఎంత వచ్చింది ? మాకు పరిమితి కావాలని అంటున్నారు . ప్రతిపక్షంలో ఉన్నపుడు మాకు సలహా ఇచ్చేవారు కదా . ఇది అనుత్పాదక వ్యయం కాదా ? ప్రాజెక్టులు అమలులోకి రాకుండా, సుప్రీం కోర్టు దగ్గరకు పోయినా, హైకోర్టు దగ్గరకు పోయినా అనుత్పాదకంగా అది మిగిలిపోయింది కదా ? దానిని ఎప్పుడు పూర్తిచేస్తారనే ఆలోచన లేకుండా పోయిందనే విషయం గమనించాలి . రోశయ్యగారి లెక్కలు మా దగ్గర ఎప్పుడూ చెబుతుంటారు . చాలా తెలివైన వాడు లెక్కలు చెబితే ఇంకొకరికి అర్థం కాదు . చాలా కరక్టు అనిపిస్తుంది . మా రామకృష్ణుడు గారు ఏదో లెక్క చెప్పగానే వారొక లెక్క చెప్పారు . ఒక తెలివైన రాజుగారి కొలువులో అతితెలివైన మంత్రిగారు లెక్కలు తీసుకు రమ్మని చెప్పారుట . ఆ లెక్కలు ఏమిటంటే కాకుల లెక్కలు . ఫలానా వూళ్లో ఎన్ని కాకులు వున్నాయో లెక్క పెట్టుకుని రమ్మని చెప్పారట . అతి తెలివైన వాడు గానీ ఎత్తులు జిత్తులు తెలియనివాడు, లెక్క పెడదామంటే ఒకటి వాలుతున్నది, మరొకటి ఎగిరిపోతున్నది, ఎంతైనా దొరకడంలేదు . ఆ రోజు మొత్తం ఐపోయింది, ఆయన ఇచ్చిన గడువు దగ్గరకు వచ్చింది . ఇంకొకడు ఇంకొకడు చాలా న్యాక్ వున్నవాడు వచ్చి అడిగితే ఇప్పటివరకు నాకు లెక్క తెలియలేదు అని చెప్పాడుట . అరే వెధవ నువ్వు తప్పు చెబుతున్నావు, ఇక్కడ 1050 కాకులు ఉన్నాయని చెప్పు . రాజు గారు లెక్క పెట్టుకుని తక్కువ వచ్చినయ్యి అంటే వెళ్లి పోయినయ్ అను, ఎక్కువ వచ్చినయ్ అంటే పక్క వూరి నుండి వచ్చి వాలినయ్ అని చెప్పు అన్నాడుట . ఈ లెక్కలకు సంబంధించి ఎవరడిగారు ? మీరు చేయబోయే అప్పుకు సంబంధించి బడ్జెటుకు సంబంధించి సంక్షేమం మీద పెట్టేది అనుత్పాదకం కాదు, ప్రజలకు అంతో ఇంతో అది ఆదాయాన్ని పెంచుతుంది . గతంలో తక్కువ వుంది . పోయిన సంవత్సరం సంక్షేమం మీద మనం చూస్తే అనుకున్నదానికంటే తక్కువ మీరు ఇచ్చిన అంచనా కంటే ఖర్చు తక్కువ అయింది . ఇప్పుడు కూడా అది చేయబోతున్నారా ? చెప్పండి . అటువైపు చెప్పకుండా, వాళ్లు అది చేశారు అని ఇంకా ఎన్ని రోజులు అరిగిపోయిన రికార్డు వేస్తుంటారు ? వేయకండి .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, ఇంకొక చిన్న బిల్లు కూడా ఉంది . పెద్దలు నర్సింహయ్యగారు అనుభవంతో చెప్పేమాటలు జాగ్రత్తగా విన్నానుకానీ ఆయన చెప్పినట్లు లెక్కలు వేయలేదు . నాకున్న పరిజ్ఞానంతో లెక్క చెప్పగలుగుతాను . ఏ ప్రాజెక్టయినా, సంవత్సరం, సంవత్సరం ఖర్చు పెట్టకుండా

ఏదన్నా ప్రాజెక్టు రెడీ అవుతుందా ? ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నపుడు అనుత్పాదక ఉత్పాదనకు ఎట్లా దారితీస్తుంది, నీళ్లు రావు కదా అంటే ఎట్లా ? కొంత సమయం పడుతుంది . టైం బౌండ్ చేయాలని, అనుకున్నట్లుగా ముగించాలని అనుకున్నాము . మనం 1 . 30కి హౌస్ ఐపోతుంది అనుకుంటే సాయంత్రం ఎన్ని గంటల వరకు ఉంటున్నది . చిన్నబిల్లు అనుకున్నాము, ఆరు గంటలకు వెళ్లి పోతామని అనుకుని వేరే కార్యక్రమాలు పెట్టుకున్నాము . ఇప్పుడు ఏడు గంటలయింది, ఇంకెంతసేపు కూర్చోబెడతారో తెలియదు . ఏమైనా అనుకోవడం వేరు, అమలు జరగడం వేరు, మేము ఖర్చుపెడుతున్నది క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్, ఉత్పాదనకు, ఉద్యోవకాశాలకు ఎలా పెరుగుతాయి అన్నారు, ఖర్చు పెట్టకుండా, యాక్టివిటీ లేకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేయకుండా ఉంటే నిరుద్యోగం పెరిగే ప్రమాదం ఉంది . దానిని నివారించడానికే ఖర్చు పెడుతున్నాము . ఇది అనుత్పాదకం కాదు . ప్లాన్డ్ ఎక్స్‌పెండిచర్ శాతం సంవత్సరం వారీ చెప్పాను . మేము తెచ్చిన అప్పులో సగం కాదు, ముప్పాతిక కాదు, అప్పుకు రెట్టింపుగా అంటే ఇంకొక 50, 60 శాతం కలిపి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెడుతున్నాము . రామకృష్ణుడు గారు చెప్పింది మన డెడ్‌స్టాక్ పెరిగిపోతుంది అన్నారు . మనకు జిడిపిలో 35 శాతం వరకు కూడా పర్మిషన్ ఉంది. That is the permitted level. మనకు 27.29 శాతం ఉంది . ఈ రు . 6000 కోట్లు కలిపితే 35 శాతం our percentage will touch at 27.53. We are very well within the limit. రెండవది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్టు ఉటంకించారు . I will be happy, if you can spell out the same R.B.I. report. డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌లో సోషల్ సెక్టారు ఎక్స్పెండిచర్‌లో ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో ఆంధ్రప్రదేశ్ పొజీషన్ ఏమిటి ? దయచేసి ఒకసారి ఆలోచించండి . సేమ్ ఆర్‌బి ఐ రిపోర్ట్ 2007-08 Andhra Pradesh State is ranked as No.1 position in respect of per capita plan expenditure, social sector expenditure and the developmental expenditure. పర్ క్యాపిటా ఎక్స్‌పెండిచర్ గానీ మనం రేటింగ్ పడిపోయింది అనుకోనవసరం లేదు . మనం ఆ రేటింగ్‌లో ఇప్పుడు కూడా వున్నాము . ముందు ముందు నిలుపుకోవాలనే తహతహతోనే అంతర్జాతీయంగా వచ్చిన ఉపద్రవాలుగానీ, ప్రమాదాలు గానీ అనివార్యంగా వాటిఘాయలు భారతదేశంలో అంతర్భాగమైన మనమీద కూడా కొంతపడుతుంది కాబట్టి వాటన్నింటినుండి నివారణ పొందేదానికే ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది . దయచేసి ఈ ఎమెండ్‌మెంట్ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతున్నాను .

GOVERNMENT BILLS
THE ANDHRA PRADESH FISCAL RESPONSIBILITY AND BUDGET MANAGEMENT (AMENDMENT) BILL, 2008 (L.A. BILL NO.33 OF 2008).

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula and Long Title :**

CHAIRMAN: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్లు నెం.32 ) (ఆమోదించబడినది)

SRI PONNALA LAKSHMAIAH: Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: The Motion moved.

సా.7.00

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, ఈ బిల్లును మేము వ్యతిరేకించేది ఏమీ లేదు. మేము సమర్థిస్తున్నాము. ఫార్మర్స్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి, ఎంఎల్‌ఏలతోపాటుగా ఎంఎల్‌సిలకు కూడా సభ్యత్వాన్ని కల్పిస్తున్నాము, వారికి కూడా కొన్ని విధులు వుంటాయని చెబుతున్నారు. చాలా మంచిదే, మేము సమర్థిస్తున్నాము. అయితే చాలా చెరువులకు సంబంధించి అనేకమైన ఇబ్బందులు వస్తున్నాయి, ఇతరత్రా అనేక రకాలైన ఇబ్బందులు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వస్తున్న డబ్బులు చాలా స్వల్పం .

ఇక ఈ కమిటీలను గురించి చూసుకున్నట్లయితే, కనీసం 3 నెలలకు ఒకసారైనా ఆఫీసర్లు సంబంధిత ఎంఎల్‌ఏలతో మీటింగ్ పెడితే బాగుంటుంది, కాని ఆ విధంగా పెట్టింది లేదు. ఆ ప్రాంతంలో మీరు ఎంత డబ్బు కేటాయించారు, విడుదల చేసారు, ఎంత ఖర్చయింది, ఇంకా ఎంత ఖర్చు కాలేదు అనే వివరాలను చూస్తున్నారా అంటే లేదు. ఏనుగు దంతాలలాగ బయటకు కనిపించేది ఒకటి, లోపల మేసేది మరొకటి. ఎటువంటి సమీక్షా వుండడం లేదు. ఎంఎల్‌ఏల మీటింగ్‌లో సమీక్షిస్తున్నారా అనేది చెప్పండి. ఆ డబ్బులు ఖర్చు పెట్టే చోట్ల మమ్మల్ని ఆఫీసర్లు విశ్వాసంలోకి తీసుకుంటున్నారా అనేది చెప్పండి. ఎక్కడా ఆ విధంగా చేయడం లేదు. అన్ని రకాలుగా తప్పుదోవ పట్టించడం కోసమే జరుగుతున్నది తప్ప ఎక్కడా సమీక్షించబడలేదు. ఎక్కడా సమీక్ష

లేకుండా పోయింది. ఇప్పటికే మంత్రి గారి మీద మోయలేని భారం వేశారు, వారు ఇక మోయలేరు. ఇక అధికారులకు అది పట్టనే పట్టదు. వారు ఐ.బి.ఇంజనీర్లు కాని ఎవరైనా కాని. రెవ్యూ లేకుండా చేయడం సరి కాదు, దానివల్ల ఉపయోగమే లేదు. రెవ్యూ చేయకపోవడంతో మొత్తమంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి.దేముడు (చింతపల్లి): అధ్యక్షా, ఈ బిల్లును మేము వ్యతిరేకించడంలేదు, మంచిదే. అయితే తమరి ద్వారా రెండు విషయాలను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

నా తోటి శాసన సభ్యులు వరప్రసాదరావు గారు ఒక మాట అన్నారు. మా కాన్‌స్టిట్యుయెన్సీకి రండి, మాకు సాగునీటికి కాని, త్రాగు నీటికి కాని, రోడ్లకు కాని ఎటువంటి సమస్యా లేదు, వచ్చి చూడండని అన్నారు. మా ఏజన్సీ ప్రాంతం గురించి మేము ప్రతిసారీ అడుగుతున్నాము. మీరు పెద్ద పెద్ద ప్రాజక్టులను కడుతున్నారు కాని మా ఏజన్సీ ప్రాంతానికి ఒక మినీ రిజర్వాయర్‌ను కూడా కట్టలేదు. అది కోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్నది కాదు, కేవలం లక్షలలో అయిపోయేది. నా నియోజకవర్గంలో కొయ్యూరు మండలంలోని రావళ్ల గ్రామం వద్ద కేవలం రు.40 లక్షల ఖర్చు అయ్యే మినీ రిజర్వాయర్‌కు సంబంధించిన ఫైలు 1, 2 సంవత్సరాల నుంచి అక్కడా ఇక్కడా తిరుగుతున్నది, ఇంత వరకూ దాని అతీ గతీ లేదు. దాని గురించి ఒకసారి ఆలోచించమని మంత్రి గారికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఇక యూజర్ కమిటీ ప్రెసిడెంట్లును కూడా మండల సమావేశాలకు పిలిస్తే బాగుంటుంది, ఉపయోగంగా వుంటుంది. అందరికీ ఆనరోరియమ్ ఇస్తున్నారు, వారికి కూడా ఆనరోరియమ్ ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ శాసన సభ్యులు నరసింహయ్య గారు, దేముడు గారు కొన్ని విషయాలను గురించి చెప్పారు. రాష్ట్రంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అసోసియేషన్లు, ప్రాజక్ట్ కమిటీలు – మొట్టమొదటిసారిగా ప్రాజక్ట్ కమిటీల స్థాయి వరకూ ఎన్నికలు జరిగింది మన రాష్ట్రంలోనే. దాదాపు 23 ప్రాజక్ట్ కమిటీలు, 323 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 8028 ప్రాథమిక వాటర్ యూజర్స్ అసోసియేషన్లు, మొత్తం 10748 కమిటీలు వున్నాయి.

నరసింహయ్య గారు ఏమన్నారంటే, రెవ్యూలు జరగడం లేదన్నారు. ప్రాజక్ట్ కమిటీలలో శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు సభ్యులుగా వుంటారు. ఈ ఎన్నికలు సెప్టెంబరులో జరిగాయి. ఇది డిసెంబరు 3వ తేది. అయినప్పటికీ, మేజర్ ప్రాజక్ట్‌లలో, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్, కెసి కెనాల్, తుంగభద్ర ప్రాజక్ట్ హెచ్ ఎల్‌సి, ఎల్ఎల్‌సి, జిడిఎస్, ఎస్ఆర్‌బిసిలలో ప్రాజక్ట్ కమిటీలకు ఎన్నికలు జరిపిన తరువాత సమావేశాలు జరిపి దానిని సమీక్షించడం జరుగుతుంది. మిగతా వాటిలో ఆయా సంబంధిత ప్రాజక్ట్ కమిటీల అధ్యక్షులు గెలిచి ఈ సమావేశాలు నిర్వహిస్తారని, వారికికూడా డైరక్షన్లు ఇచ్చి త్వరితగతిన చేపట్టాలని కోరుతున్నాము.

అదే విధంగా వాటర్ సెస్ కలెక్షన్లు 2006-07లో రు.65 కోట్లు, 2007-08లో రు.75 కోట్లు, ఈ సంవత్సరం దాదాపు రు.70 కోట్లు, క్యాటగిరీ ఎ క్రింద ప్రొవైడ్ చేయబడ్డాయి. దాని క్రింద కొంత అమౌంట్

ఖర్చు పెట్టబడుతోంది. ఇదే కాకుండా మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ లేని విధంగా ఈ మెయిన్టెనెన్స్‌కు, రిపేర్ల కోసం, వాటిని బలోపేతం చేయడానికి ఈ కమిటీల ఆధ్వర్యంలో మరొక రు.300 కోట్లను బడ్జెట్‌లో కేటాయించాము. దాంట్లో ఇప్పటికే రు.180 కోట్లు ఇప్పటికే శాంక్షన్లు ఇవ్వబడ్డాయి.

వివిధ ప్రాజక్టుల స్థాయిలలో ఈనాటి వరకూ అయిన ఖర్చు సుమారు రు.130 కోట్లు అదనంగా బడ్జెట్ కేటాయింపుల ద్వారా వచ్చిన అంశాలని వారికి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ వాటర్ సెస్ కలెక్షన్ దాదాపుగా రు.175, 200 కోట్ల మేరకు వసూలు కాకపోయినప్పటికీ, అవసరాన్ని చూసుకుని, ఈ 4 సంవత్సరాలలో ఆయకట్టుకు నీరు ఇస్తున్న సందర్భంలో వచ్చిన ఇబ్బందులను తొలగించడానికి మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రు.300 కోట్లను కేటాయించి, రు.180 కోట్లకు శాంక్షన్స్ ఇవ్వడంతోపాటుగా, రు.130 కోట్ల మొత్తం వివిధ సంఘాల ద్వారా ఖర్చు చేయబడిన విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో ఏ మాత్రమూ తేడా లేదు. ఈ బిల్లు శాసన మండలి సభ్యులను ఈ కమిటీలలో చేర్చేందుకు ఉద్దేశించబడింది కాబట్టి మిగతా విషయాలకు సంబంధించి మీరు ఏమడిగినా, ఎప్పుడడిగినా ఇవ్వడానికి మేము సిద్ధంగా వున్నాము.

శ్రీ జి. దేముడు : ఏజన్సీ ఏరియాలకు ఏమీ ఇవ్వడంలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రాజక్ట్ ఏరియాలలో వున్న ప్రాజక్ట్ కమిటీలకు కాని, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు కాని, అవసరం వున్న చోట్ల మా దృష్టికి తీసుకువస్తే, రు.300 కోట్లను కేటాయించి ఇప్పటికి రు.180 కోట్లను ఇచ్చాము, ఇంకా డబ్బు వున్నది, అవసరమైతే మిగతా మొత్తాన్ని కూడా ఇస్తాము, మీరు ప్రపోజల్స్ పంపించండి. దయచేసి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIR MAN: The Question is

" That the Andhra Pradesh Farmers' management of Irrigation systems (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the bill was considered.

రా.7.10

**Clause – 2, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: The question is:

" That Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN: I shall now request the Minister for Major and Medium Irrigation to move the motion for passing the bill.

SRI PONNALA LAKSHMAIAH: Sir, I beg to move:

That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 (L.A. Bill No 32 of 2008) be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 (L.A. Bill No 32 of 2008) be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## వివరణ

## సంతోష్‌నగర్ చౌరస్తాలో వికారుద్దీన్ అనే " సిమి " ఏజెంట్ పోలీసులపై జరిపిన కాల్పులను గురించి

CHAIRMAN: I shall now request the Hon'ble Minister for Home to give statement.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు, షుమారు మ.1 గంట ప్రాంతంలో జరిగిన సంఘటన. గౌరవ సభ్యులందరి కోర్కె మేరకు జరిగిన సంఘటన వివరాలు, సభకు నాకు తెలిసిన సమాచారాన్ని తెలుపుతున్నాను. ఈ సమాచారం కాపీలను కావాలంటే తరువాత అందచేయడం జరుగుతుంది.

సంతోష్‌నగర్ ఎక్స్ రోడ్ ఆ ప్రాంతంలో షుమారు మ. 1గంట ఆ ప్రాంతానికి మా ముగ్గురు ఇంటలిజెన్స్ పోలీసులు ఒక సమాచారం వస్తే ఆ ప్రాంతానికి వెళ్లారు. ఆ ప్రదేశంలో గత ఒకటిన్నర, రెండు సంవత్సరాల నుండి వికారుద్దీన్‌అనే ఒక 'సిమి' ఏజెంట్, అతని మీద ఒక కేసు కూడా ఉంది. ఒకటిన్నర సంవత్సరం నుండి అతను అజ్ఞాతంలో ఉన్నారు. అతని మీద నిఘా ఉంచి, ఈ రాష్ట్రంలో కాకుండా పలు రాష్ట్రాల్లో అతని మీద నిఘా ఉంచి అన్వేషణ సాగిస్తున్నాము. అందులో భాగంగా ఈరోజు వచ్చిన సమాచారం మేరకు ఒక టెలిఫోన్ కాల్ వస్తే ఆ ప్రదేశానికి ముగ్గురు పోలీసులు బయలుదేరితే అతను గమనించి పక్కకు పోవడానికి ప్రయత్నించడం, ఆ క్రమంలో అతని దగ్గర ఉన్న నాటు పిస్టోల్‌తో ఫైర్ చేయడం వెంటనే అక్కడ పక్కన ఉన్న అనుచరులు దానిని గుంచుకొని వారూ ఫైర్ చేయడం జరిగింది. వెళ్లిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్‌లో రామరాజు, హెడ్ కానిస్టే బుల్ పొట్టలో బులెట్ గాయం అయింది. చాలా తీవ్రంగా ఆయన స్పృహ కోల్పోయి ఉన్నారు. ఇప్పుడు అపోలో ఆసుపత్రిలో ఉన్నారు. అతని పక్కన ఉన్న జాఫర్‌అనే కానిస్టే బుల్‌కు చేతికి గాయంఅయి వెంటనే ఔట్‌పేషంట్‌గా బయటకు వచ్చారు. రామరాజు హెడ్‌కాన్స్‌టేబుల్ పరిస్థితి చాలా క్రిటికల్‌గా ఉంది. వారికి ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు ఏర్పాటు చేస్తున్నాము. ముగ్గురు, నలుగురు అక్కడనుండి వెంటనే పారిపోయారు. వారి కోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు అయ్యాయి. ఉన్నతాధికారులు, ఇతర ఎక్స్‌పర్ట్ పోలీసులు నగరం సైబరాబాద్ మొత్తంగా వారి కొరకు గాలింపు జరుగుతోంది. అంతేకాకుండా, మొత్తం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరంలో పెట్రోలింగ్ టీమ్స్ పికెటింగ్స్ అన్నీ ఏర్పాటు చేసి ఇటువంటి పరిస్థితులు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది. వారి కోసం అన్వేషణ జరుగుతోంది. ఇది ప్రిలిమినరీ సమాచారం. ఇంకా అధికారులు ఈ విషయంలో సమీక్ష జరుపుతూ పూర్తి అధ్యయనం చేస్తున్నారు. సమాచారం పూర్తిగా వచ్చిన తరువాత గౌరవసభ్యులకు తెలియచేస్తాము.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 4th December, 2008.

(Then the House adjourned at 7.16 p.m. to meet again at 8.30 a.m., on Thursday, the 4th December, 2008)